# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము, మార్చి **4, 2003**

**11**వ శా. స. X స. వాల్యూం -- II నంబరు -- **6**

శక సంవత్సరము - **1924,** ఫాల్గుణం - **13**

**TUESDAY, THE 4th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- II No. - 6**

13 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**మంగళవారము, మార్చి 4, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. ప్రభుత్వ తీర్మానము

భారత క్రికెట్ జట్టును అభినందిస్తూ

7. సభా కార్యక్రమము

8. 2003-04వ సం.పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

(సాధారణచర్చ)

9. 2003-04వ సం.పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు, ఓడరేవులు

అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్నతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XXXIII (33) – పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల

అభ్యర్థన నెం. XXXV(35) – ఇంధనము

(ప్రతిపాదించబడినవి)

----------

## సభా కార్యక్రమము

MADAM SPEAKER: The notice of adjournment motion given by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding non-implementation of the agreed demands by the Government with the Joint Council of Action Committee of Junior College Lecturers has been disallowed.

The notice of adjournment motion given by Sri N. Narasimhaiah and others regarding non implementation of the agreed demands by the Government with the Joint Council of Action Committee of Junior College Lecturers has also been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) :- అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైనది. ఎగ్జామ్సును వదిలిపెట్టి ఆందోళనకు దిగుతున్నారు. ఎగ్జామ్సున్నాయి. కనీసం అంగీకరించినవి, ఒప్పుకున్నవి ఒక స్టేట్‌మెంటు ఇవ్వమనండి. ఎందుకంటే పరీక్షలు దగ్గరకొచ్చాయి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, ఒక స్టేట్‌మెంటివ్వమనండి. గతంలో ఇస్తామన్నారు. జీతాలులేవు . కొత్త ఎపాయింటుమెంట్సు లేవు.

SRI Y. RAMAKRISHNUDU :   I have noted down.  I will look into it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఒంగోలు సహకార డైరీలో అవినీతి

ప్రశ్న నెం. 111(6186)

సర్వశ్రీ ఎం.వి. మైసూరారెడ్డి(కమలాపురం), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), పి. రామచంద్రారెడ్డి(పీలేరు), టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల), కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు), సంబాని చంద్రశేఖర్(పాలేరు) – గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ఒంగోలు, సహకార డైరీలో అవినీతి ప్రబలివున్న విషయం వాస్తవమేనా?
ఆ. చాలా కాలంగా కొందరు అధికారులు, రాజకీయ నాయకులు దురుద్దేశంతో ఆ డైరీలో జరుగుతున్న వ్యవహారాలను ఉపేక్షిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ. అయితే, ఆ సహకార డైరీని కాపాడటానికి తీసుకునే చర్యలు ఏమిటి?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ నిమ్మల క్రిష్టప్ప) :-**

అ. ఇప్పటి వరకు ఒంగోలు డైరీలో అవినీతి చర్య జరిగినట్లు దృష్టికి రాలేదు.
ఆ. సక్రమంగా తమ బాధ్యతలను నిర్వర్తించని కొంతమంది అధికారులను పరిపాలనా పరమైన లోపాలపై సస్పెండ్ చేయడం జరిగింది.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకర్ మేడమ్, మంత్రి గారు సమాధానం చెబుతూ, కరప్షన్ మా దృష్టికి రాలేదన్నారు. పత్రికలలో పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ప్రకాశం డైరీ సేల్సు విభాగంలో అంతులేని అవినీతి జరిగిన విషయం మంత్రి గారి దృష్టికి ఎందుకు రాలేదో నాకు అర్థం కావడం లేదు. తేదీ 15.10.2002 న 16,500 లీటర్లు, తేది.17.10.2002 న 9,500 లీటర్లు, తేది. 11.11.2002న 9,500 లీటర్లు పాలు చెడిపోయాయి. ప్లాంటు మేనేజరు పూర్తిగా దీనికి కారణం అంటున్నారు. ఆయన సీజనులో అక్కడ నివాసం ఉండకుండా విజయవాడలో కుటుంబం పెట్టుకుని అక్కడకు వెళ్లి వస్తున్నారు. వారి అసమర్థత వల్లనే పాలు చెడిపోయి రూ.30 లక్షల నష్టం వచ్చిందంటున్నారు. గణేష్ మార్కెటింగ్ ఏజెన్సీ కి ఇచ్చినందు వల్ల రూ.19 లక్షల విలువైన సంస్థకు చెందిన అమ్మకాల డబ్బు జమ చేయలేదని అంటున్నారు. ఒంగోలులో ఒక కమిషను ఏజెంటు నుంచి రూ.4 లక్షలు జమ కావలసి వుందని తెలుస్తోంది. ఈ విషయాలు వారి దృష్టికి వచ్చాయా లేదా? మేనేజరు స్థాయి గల

అధికారి ఒకరు సేల్సు కమిషను ఏజెంటుగా నియమించబడినారు. దీనికి సంబంధించిన దుకాణం అద్దె, విద్యుత్ బకాయిలు యూనియన్ చెల్లిస్తోంది. 2 ట్యాంకర్సును ఉపయోగించి, మిగిలిన వాటిని మూల పెట్టడం వల్ల ఊరకనే ఉంచి ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు వారికి ఇచ్చారని ఉంది. ఇంత ప్రజాధనం దుర్వినియోగం అవుతూవుంటే ప్రభుత్వం ఏం చేస్తోందో తెలియదు గానీ, బాటిల్‌లో పాలు నింపడానికి రూ.15 కోట్ల ఖర్చుతో ఫ్రాన్సు నుంచి ఒక యంత్రాన్ని దిగుమతి చేసుకున్నారు. దానిని ఇంతవరకూ ప్యాకింగ్ విప్పలేదు. మరెందుకు దానిని కొన్నారు? రూ.15 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అవుతూవుంటే ప్రభుత్వం ఊరకనే కూర్చుందా? దాని కోసం ఇంజనీర్లు చూడాల్సింది పోయి, ఎపి డైరీ ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి, విశాఖపట్నం డైరీ ఛైర్మన్ తులసీరావు, డైరీ ఎండి దయాచారి వీరంతా కలిసి ప్యారిస్ టూరు పోయారు. వారు చూసి, ఈ మెషిన్‌ను రూ.15 కోట్లు వెచ్చించి కొన్నారు. ఇంతవరకూ దీనిని ఉపయోగించ లేదు. ఇవన్నీ చాలా ఉన్నాయి. సభ సమయం వృధా అవుతుంది కాబట్టి, మంత్రి గారు ఒక అధికారిని ఎవరినైనా వేసి, విచారణ చేయిస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- మైసూరారెడ్డి గారు చెప్పినట్లు, దగ్గర దగ్గర రూ.15 కోట్లు పెట్టి టెట్రా ప్యాక్ టైపులో సీసాలలో పాలు నిలవ చేయాలని ఒక యంత్రం కొనుగోలు చేశారు. ఇంతకు ముందు హౌసులో వచ్చింది. మదర్ డైరీలో ఇటువంటి ఒక యంత్రం కోట్ల రూపాయలతో కమిషను వస్తుందని కొన్నారు. కొన్నాక ఉపయోగపడలేదు. టెట్రాప్యాక్ మార్కెట్‌లో ఫెయిల్ అయ్యింది. మదర్ డైరీ గాని, విజయ డైరీ గాని ఇందులో సక్సెస్ కాలేదు. ఈ పరిస్థితిలో మార్కెట్ సర్వే చేశారా? రూ.15 కోట్లు ఇన్వెస్ట్ చేసే ముందు ఈ పాలు మార్కెట్‌లో అమ్ముడు పోతాయా పోవా అనేది చూశారా? మార్కెట్ సర్వే చేయకుండా రూ.15 కోట్లు ఖర్చు చేసి యంత్రం కొన్నారని ఫొటోలతో సహా పత్రికలలో వచ్చింది. మరి మంత్రి గారు రోజూ పత్రికలు చూస్తారనుకుంటాను. జమ కాని రూ. 32 లక్షల సొమ్ము, చెడిపోయిన పాలు 35,250 లీటర్లు అని కూడా పత్రికలలో వచ్చింది. ట్యాంకర్సులో కమిషను. ఇట్లా పుంఖానుపుంఖాలుగా పత్రికలలో డైరీ అవినీతి గురించి వచ్చింది. నాకు ఒక అనుమానం. ఒక ప్రైవేటు డైరీని ఎంకరేజ్ చేయడానికి ఈ డైరీని కావాలనే ఈ రకంగా అధికారులు నష్టాల ఊబిలోకి నెడుతున్నారా? లేకపోతే ప్రతిసారీ ప్రతి 6 నెలలకు, సంవత్సరానికి జిఎం లను మారుస్తున్నారు. అలా మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది? వారి అవినీతి మీద ఒక సీనియర్ ఐఎఎస్ అధికారి చేత ఎంక్వయిరీ చేయిస్తారా? అట్లాగే గుంటూరు సంగం డైరీలో అవినీతి గురించి కూడా పేపర్లలో వచ్చింది. గుంటూరు, ప్రకాశం రెండింటి మీద కలిపి ఒక అధికారి చేత ఎంక్వయిరీ చేయిస్తారా?

ఉ 8 . 40

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ, పాలు చెడిపోయిన విషయం మా దృష్టికి తెచ్చారు . ఇది పత్రికలలో వచ్చింది . అక్టోబరు, 2002 మిల్క్ చిల్లింగ్ సెంటర్‌లో 25,540 లీటర్ల పాలు చెడిపోయిన విషయం వాస్తవం . అక్కడ చిల్లింగ్ కెపాసిటీ 4 వేల లీటర్లు మాత్రమే ఉంది . రోజుకు 10 వేల లీటర్ల వరకు పాల సేకరణ జరిగింది కాబట్టి అవి సక్రమంగా చేయలేకపోవడం, ట్రాన్స్‌పోర్టేషన్ వలన ఇబ్బంది రావడంతో కూడా పాలు చెడిపోవడం జరిగింది . దానిపై సంబంధిత అదికారులను సస్పెండ్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . గణేష్ మార్కెటింగ్ ఏజెన్సీ బకాయి వసూలు చేయలేదని చెప్పారు . దానికి అమ్మకాలు చేసిన దాంట్లో ఆలస్యంగా డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవం . అమ్మడం, కొనుగోలు చేయడం రోజువారీ జరిగే వ్యవహారం డబ్బులు బకాయిలు వారు పే చేయడం జరుగుతూ ఉంటుంది . డబ్బు వసూలు చేశాము , ఇంకా కొంత చేయాలి . ఆలస్యంగా వసూలుచేసిన సంబంధిత అధికారిని సస్పెండ్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . చిలకలూరిపేటలో ఉన్న ఏజెంటు అధికారి బంధువును అపాయింట్ చేశారని , అతని వలన కరంటు చార్జీల పేమెంటు విషయంలో ఇబ్బంది వచ్చిందని అన్నారు . అక్కడ ఏజెంట్లు ఎవరూ ముందుకు రాని సందర్భంలో ఇన్సెంటివ్స్ ఇచ్చి అతనిని అపాయింట్ చేశాము తప్ప తదుపరి ఇద్దరు ముగ్గురు ముందుకు రావడం ఇన్సెంటివ్స్ క్లోజ్ చేసి యధావిధిగా నడపడం జరుగుతున్నదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . బాట్లింగ్‌యూనిట్‌కు రు

15 కోట్లు వచ్చింది కొనుగోలు చేశారని చెప్పారు . దీనిపై సెపరేట్ క్వశ్చన్ పోస్టింగ్ చేయబడింది . ఆరోజు దీనిపై తప్పకుండా వివరంగా సమాధానం చెబుతానని తెలియజేస్తున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మేడమ్, ఇది డైరీలో జరిగిన అవినీతికి సంబంధించిన విషయం . మంత్రిగారికి ఐడియా ఉందో లేదో గానీ చెడిపోయిన పాల నుండి వెన్నతీసి అమ్ముతారు . ఈ 30 వేల లీటర్ల పాల నుండి తీసిన వెన్న మొత్తం ఏదో ఒకపేరుమీద డైరీలో జరిగే అవినీతికి సంబంధించి సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ వేస్తారా ? ఇందులో జరిగిన అవినీతిని కప్పిపెట్టాల్సిన పనిలేదు, వారిని వెనకేసుకున రావలసిన పనిలేదు . ప్రకాశం జిల్లా, గుంటూరు జిల్లా సంగం జాగర్లమూడి డైరీ, ఏదయితే అభ్యంతరం ఏమిటి ? సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయించాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అధ్యక్షా, పాలు చెడిపోయిన విషయం వాస్తవం . డిపార్ట్‌మెంట్ అధికారుల ల్యాప్సెస్ ఉన్న విషయం వాస్తవం . అధికారిని సస్పెండ్ చేయడం వాస్తవం . ఇంకా ఏమి కావాలని లక్ష్మీ నారాయణగారు కోరుతున్నారో నాకు అర్థం కావడంలేదు . ఒక ప్లాంటు మదర్ డైరీకి, మరొక ప్లాంటు ఒంగోలు డైరీకి కొనలేదు . మదర్ డైరీకి ఒకటే ప్లాంటు కొన్నాము . దీనిపై సెపరేట్‌గా క్వశ్చన్ వస్తుంది కాబట్టి అప్పుడు దీనిపై వివరంగా సమాధానం చెబుతాను . దీనిపై ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు . ఇది మ్యాక్స్ యాక్ట్ క్రింద ఉంది . దీనిపై ఫిర్యాదు చేయాలంటే రిజిస్ట్రార్‌కు గానీ, ట్రిబ్యునల్‌కు గానీ చేయాలి తప్ప గవర్నమెంట్‌కు దీనిపై ఎటువంటి అధికారం లేదు .

డా ఎం వి మైసూరా రెడ్డి : అధ్యక్షా, మేము వేసిన ప్రశ్న డైరీలో అవకతవకలు జరిగాయి, దీనిపై ఏమిచర్యలు తీసుకున్నారు అన్నారు . వెలుగులోకి వచ్చిన విషయాలు మంత్రిగారు ఒప్పుకున్నారు . ఇటువంటి సంఘటనలు రెండు మూడు జరిగి డైరీ ఆర్థికపరిస్థితి అధ్వానంగా తయారయింది . కొన్ని అవకతవకలు మాత్రమే మేము ఉదహరించాము . ఇలాంటివి జరుగుతున్నాయి కాబట్టి దీనిపై సీనియర్ ఐఏఎస్ అధికారిని పంపండి . ప్రభుత్వం ఎందుకు కప్పిపుచ్చాలి ? డైరీలో అవినీతి చర్యలు జరుగుతున్నాయి అన్నాము . దీనిని అరికట్టడానికి, అవినీతికి సంబంధించిన వ్యవహారం కాబట్టి ఇందులో రు 15 కోట్ల మెషినరీ కొనుగోలు విషయం ఉంది కాబట్టి ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించి ఎంక్వయిరీ చేయించితే ఇంకా డీటెయిల్స్ బయటకు రావడానికి అవకాశం ఉంటుంది . రికవరీ కూడా కొంత ఒప్పుకునారు, కొంత జరగలేదని అంటున్నారు . మేము వెలుగులోకి వచ్చిన విషయాలును కోట్ చేశాము . ఆ డైరీ పరిస్థితి బాగాలేదు . దానిపై ఎంక్వయిరీ వేయించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడండి . ఇందులో మంత్రిగారు ఇబ్బంది పడాల్సిన అవసరం ఏమిటి ?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, వేరే ప్రశ్న అని చెప్పవద్దు . టెట్రాప్యాక్ తయారీకి గాను రు 15 కోట్లతో యంత్రం తెప్పించిరంగారెడ్డి జిల్లా హైదరాబాదు డైరీకి సంబంధించిన దాంట్లో అక్కడ వున్నవారిని పంపి ట్రైనింగ్ ఇప్పించి వారిని కాదని ఒంగోలుకు తరలించి అక్కడ ట్రైనింగ్ పొందినవారు లేరని ఆ మెషినరీని వేస్ట్‌గా పడేసి, ప్రభుత్వానికి, డైరీకి నష్టం తెస్తున్న విషయం వాస్తవం కాదా ? అటు ఇటు కాకుండా చేశారు . దీనివిషయంలో స్పష్టంగా చెప్పండి . ఇంకొక ప్రశ్న రెండవసారి వచ్చినపుడు వివరంగా చెబుతామని మంత్రిగారు అంటున్నారు . ఇప్పుడు చెప్పకుండా మిగిలిపోయినవి ఉంటే అప్పుడు అడుగుతాము .

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అధ్యక్షా, మైసూరా రెడ్డిగారు ఎంక్వయిరీ కావాలని అడిగారు . స్పెసిఫిక్‌గా ఫలానా కంప్లయింట్ ఉందని ఏదయినా ఉంటే దానిపై ఎంక్వయిరీకి మేము ఆర్డర్ చేస్తాము . అన్నింటిమీద ఏమీ లేకుండా ఎంక్వయిరీ వేయడం ఎంతవరకు సమంజసం ఆలోచన చేయాలి . ఈ రు 15 కోట్లకు సంబంధించింది సెపరేట్ పోస్టింగ్ అయింది ఆ రోజు ఆన్సర్

చేస్తాను .  దాంట్లో ముఖ్యమంత్రిగారు స్వయాన రు 15 కోట్లు యంత్రం కొనుగోలు చేసిన దానిపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేశారు . అది ఎంక్వయిరీలో ఉంది . పోస్టింగ్ అయినరోజు తప్పకుండా సమాధానం చెబుతాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ఎందుకు కొన్నారు ఏమి జరిగింది అని అడగాలి . మెషీన్ కొన్నారు . దానిని నడపడానికి ట్రైనింగ్ ఇచ్చారు . దానిని యూజ్ చేయకుండా అక్కడ నుండి ఒంగోలుకు తరలించారు . చేసిన తరువాత అక్కడ కూడా ఇంప్లిమెంట్ చేయడంలేదు . ఇక్కడ ఎందుకు చేయలేదు అంటే టెక్నీషియన్స్ లేరు అంటున్నారు . ఎందుకు కొనుగోలు చేశారు ? దీనిని వాడని దానికి బాధ్యత ఎవరిది ? ట్రైనింగ్ ఇప్పించిన వారిని ఎందుకు ఉపయోగించుకోవడంలేదు అనే మాట చెప్పండి .

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : వాస్తవంగా ఈ మెషీన్ హెచ్‌డిఎస్‌టి ప్లాంట్ మదర్ డైరీకి కొనుగోలు చేశారు . మద్రాసుకు షిప్‌లో వచ్చిన ఈ మెషీన్‌కు ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు ఎక్కువ అవుతుందనే ఉద్దేశ్యంతో , ఒంగోలులో పాల ఉత్పత్తి పరిస్థితి బాగుంది, సదుపాయాలు బాగున్నాయనే ఉద్దేశ్యంతో అక్కడ అన్‌లోడ్ చేయడం జరిగింది తప్ప వినియోగించడంలేదు . ఫిట్ చేయడం జరగలేదు . అందులో కొన్ని ఇబ్బందులు వచ్చాయి . డబ్ల్యు టి వో అమలు అయినదాని వలన పాల ఎగుమతి చేసే అవకాశం లేదు . మెషీన్ ఫిట్ చేసి ఉపయోగం లేదని దానిని ఫిట్ చేయలేదు . ఫిట్ చేసినా హెచ్‌డిఎస్‌టి ప్లాంటు ద్వారా తయారుచేసిన పాలు ప్రధాన ప్రాంతాలలో అమ్మకం చేయడానికి అవి రెండుసార్లు స్టెరిలైజ్ చేయడం వలన పాలరంగు మారుతుంది, అమ్మకాలు ఉండవు అని, దానివలన పెద్ద ప్రయోజనకరంగా ఉండవనే ఆలోచనతో చేశాము . ఆ రోజు ఫ్రాన్స్ గవర్నమెంట్ , భారతప్రభుత్వం రెండు చేసుకున్న ఒప్పందం ప్రకారం దిగుమతి చేసుకున్నాము . 20 సంవత్సరాలలో రు 15 కోట్లకు వడ్డీ రూపేణా భారతప్రభుత్వానికి చెల్లించేవిధంగా దిగుమతి చేసుకున్నాము .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఇది వడ్డీ లేకుండా ఇచ్చిన మొత్తం . వడ్డీతో ఇవ్వాలని ఎట్లా చెబుతారు ? టెట్రాప్యాక్ పాల అవసరం ఉన్న దానికంటే , దానిని ప్యాక్ చేయడానికి ఎప్పుడయినా వాడడానికి అవకాశం ఉంటుంది . వేరే ప్రాంతాల నుండి తెచ్చి ప్రైవేటువారు అమ్ముతున్నారు . మనకు మార్కెట్ లేదని అనడం భావ్యం కాదు . డబ్ల్యు టి వోకు దీనికి సంబంధం లేదు . ఇక్కడ అవసరాలకు కొని వారికి శిక్షణ ఇప్పించి రంగారెడ్డి జిల్లా నుండి తీసుకుని వెళ్లవలసిన పరిస్థితి ఏమిటి ? ముందే తెలంగాణా, ఆంధ్ర అనే సమస్య ఉంది . ఎందుకు తీసుకుని వెళ్లారు ? తీసుకుని వెళ్లినదానిని యూజ్ చేస్తున్నారా ? చేయడంలేదు . కారణం చెప్పండి .

ఉ.8.50

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మైసూరా రెడ్డిగారూ, ఇంద్రసేనా రెడ్డిగారూ అడిగిన దానికి స్పష్టంగా చెప్పకుండా మంత్రిగారు దాటవేస్తున్నారు. నేను మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. ఇది పాడి, పంటకు సంబంధించిన విషయం. మంత్రిగారి సమాధానంలోనే వుంది, 'సక్రమంగా బాధ్యతలను నిర్వర్తించని కొంతమంది అధికారులను పరిపాలనా పరమైన లోపాలపై సస్పెండ్ చేయడం జరిగింది' అన్నారు. 'అవినీతి మా దృష్టికి రాలే'దట. మరి ఏది మీ దృష్టికి వచ్చింది ? రైతులు సరఫరా చేసే పాలకు కనీస ధర రాకపోవడం వల్ల డెయిరీ ఫాం లను మూసివేసుకుంటున్నారు. ఇది దేని వల్ల వచ్చింది ? మీరు తెప్పించిన యంత్రాల వల్లా ? ఆ కారణాలు ఏమిటో మంత్రిగారు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి గారు చెబుతూ మనం తీసుకున్న రుణం ఇంటరెస్ట్ ఫ్రీ అని అన్నారు, అది వాస్తవం కాదు. 12.5 % వడ్డీతోసహా 20 సంవత్సరాలలో తిరిగి చెల్లించే విధంగా వారితో మనం చేసుకున్న ఒప్పందమని ఇంద్రసేనారెడ్డి గారు తెలుసుకోవాలి. నోముల నర్సింహయ్య గారు కారణమేమిటని అంటున్నారు. నేను రెండే రెండు విషయాలు

చెప్పాను. పాలు చెడిపోయిన విషయం ఒకటి, సక్రమంగా ఏజన్సీస్ నుంచి డబ్బులు వసూలు చేయకపోవడం ఒకటి, ఈ రెండు కారణాలూ వున్నాయి. హెచ్.డి.ఎస్.టి. ప్లాంట్‌ను ఉపయోగించుకోవడానికి పనికి రాదని మాకు రిపోర్ట్స్ అందాయి. అందువల్ల ఏ విధంగా తదుపరి అమ్మకాలు చేయాలి, లేక ఆ ప్లాంట్‌ను ఎక్కడ ఉపయోగించాలి అనేది కన్‌సల్టెంట్స్‌ను అడిగి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, మంత్రిగారి సమాధానం చూసి మాకు ఏడ్వాలో, నవ్వాలో అర్థం కావడం లేదు. డెయిరీ అనేది వ్యాపార సంస్థ. దానికి రు.15 కోట్లు ఖర్చుతో ఒక యంత్రాన్ని తెచ్చారు, దానికయ్యే ఇంటరెస్ట్ 12.5 % అని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. ఎవరి సొత్తు ? అప్పు తెచ్చినపుడు, దానికి వడ్డీ కట్టాల్సి వచ్చినపుడు ఆ మెషీన్‌ను ఉపయోగించి, దాని మీద వచ్చిన ఆదాయంతో ఆ అప్పును తీర్చవలసిన అవసరం వుంది. ఆ యంత్రం అవసరం లేనపుడు దానిని ఫిక్స్ చేయడమెందుకు, మళ్లీ విదేశాలకు వెళ్లడం ఎందుకు, దానిని ఉపయోగించాలా వద్దా అనేది ఆలోచించడం దేనికి ? మీరు కన్‌సల్టెన్సీ అంటున్నారు. మంత్రిగారు ఈ విధంగా చెప్పడం బాగోలేదు. ఆయన అవినీతిని ఒప్పుకుంటున్నారు, యంత్రం కొనడం తప్పేనని అంటారు, డబ్బు ఇవ్వడం కూడా తప్పేనని అంటారు, అన్నీ ఒప్పుకుంటారు, అసలు మాత్రం ఏమీ చెయ్యరు. ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిని వేసి క్షుణ్ణంగా పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : గౌరవ సభ్యులు మైసూరా రెడ్డి గారు 'అవినీతిని ఒప్పుకుంటున్నారు' అన్నారు. నేను చెప్పింది, డిపార్ట్‌మెంటల్ లాప్సెస్ వున్నాయి, ఇద్దరు ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేయడం జరిగింది అని. కాని ఆయన 'అవినీతిని ఒప్పుకుంటున్నారు', 'అవినీతిని ఒప్పుకుంటున్నారు' అని పదే పదే చెప్పడం మంచిది కాదు. స్వయంగా ముఖ్యమంత్రి గారే విజిలెన్స్ ఎంక్వైరీకి ఆర్డర్ వేయడం జరిగింది. వారి రిపోర్ట్ వచ్చిన తరువాత సరియైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఏదైనా ప్రత్యేకంగా ఒక డెయిరీలో అవినీతి జరిగినట్లుగా మీకు తెలిసి వుంటే, మాకు వివరాలను అందజేయండి, ఏ అధికారిచేత ఎంక్వైరీ చేయించమంటే ఆ అధికారిచేత ఎంక్వైరీ చేయిస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మనం కొన్న మెషినరీని వాడాలి కదా. కొన్న మెషినరీని ఎందుకు వాడడం లేదు ? మీరు ట్రైనింగ్ ఇచ్చిన వారు ఇక్కడున్నారు, మెషినరీ అక్కడకు వెళ్లింది. ఇప్పుడు విజిలెన్స్ ఎంక్వైరీ వేసారు. వారు తప్పు జరిగిందని రిపోర్ట్ ఇచ్చినట్లయితే, ఆ మెషినరీ గతేమిటి ? దానిని మనం వాడకుండా వుంటామా ? మెషీన్‌ను మనం ఎందుకు వాడడం లేదో చెప్పండి. రు.15 కోట్లు పెట్టి కొన్న మెషినరీకి సంబంధించి మళ్లీ కన్‌సల్టెన్సీ ఎందుకు ?

మేడమ్ స్పీకర్ : ఒకటే ప్రశ్న, మీరు అడిగిందే అడుగుతున్నారు, వారు చెప్పిందే చెబుతున్నారు. ఇక నేనేం చేయను ?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మంత్రిగారు ప్రాపర్‌గా రియాక్ట్ అయితే ప్రాబ్లమే వుండదు. చాలా ఇష్యూస్‌ను మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. ఒక మెషినరీ విషయమే కాదు, పాలు చెడిపోవడం గురించి , ట్యాంకర్స్ విషయంతో ముట్టిన కమీషన్స్, ఇంకా చాలా ఇష్యూస్ ఇందులో వున్నాయి. ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారిచేత ఎంక్వైరీ చేయించమని కోరుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : ఆల్‌రెడీ హెచ్.డి.ఎస్.టి. ప్లాంటు కొనుగోలుకు సంబంధించి విజిలెన్స్ వారితో ఎంక్వైరీకి ఆర్డర్ వేయడం జరిగింది. ఇంకా ఏమైనా అవినీతి కార్యక్రమాలు డెయిరీలో జరుగుతూ వున్నట్లయితే, మా దృష్టికి తీసుకు రండి, నేను తప్పకుండా ఎంక్వైరీ చేయిస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః దానిని యూజ్ చేయడంలో మన చేతకానితనం వుందని అనుకుందాము. ఎప్పుడు యూజ్ చేస్తారో చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, డిపార్ట్‌మెంటల్‌గా దానిని ఎగ్జామిన్ చేస్తున్నారు, అది చాలా డిఫికల్ట్ టాస్క్. ఆ మెషిన్‌ను అనవసరంగా ఇంపోర్ట్ చేసారు, బాధ్యులపై యాక్షన్ తీసుకుంటున్నాము. అదే విధంగా దానిని ఏమి చేయాలో ఆలోచిస్తున్నాము. ఇంతకు ముందు మినిస్టర్ గారు చెప్పినట్లుగా అడ్మినిస్ట్రేటివ్ లాప్సెస్ ఎవరి మీద వున్నాయో వారి మీద యాక్షన్ తీసుకుంటాము, ఆల్‌రెడీ ఇద్దరిని సస్పెండ్ చేసారు. విజిలెన్స్ రిపోర్ట్ రాగానే తగు విధంగా యాక్షన్ తీసుకుంటాము. మీ దగ్గర కూడా సమాచారం వుంటే ఇవ్వండి, దానిని కూడా పరిగణనలోకి తీసుకుని యాక్షన్ తీసుకుంటాము.

## బి.సి. విద్యార్థులకు విద్యార్థి వేతనాలు

ప్రశ్న నెం.112(5904-పి)

సర్వశ్రీ జి.జైపాల్ యాదవ్(కల్వకుర్తి), ఎన్. స్వామిదాస్(తిరువూరు), వై.ఎల్లారెడ్డి(మక్తల్), ఎం.చంద్రశేఖర్(జడ్చెర్ల) - గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) వెనుకబడిన తరగతుల విద్యార్థులకు నియతకాలికంగా స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం జరుగుతున్నదా ?

ఆ) విద్యార్థుల సంఖ్య ప్రకారం, జిల్లావారీ కేటాయింపులు చేయడం జరుగుతున్నదా ?

ఇ) హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు ఏవైనా ప్రత్యేక నిధులను ఇస్తున్నదా ?

ఈ ) ఇతర జిల్లాలకు ప్రత్యేక నిధులను ఇవ్వకపోవడానికి గల కారణాలేమిటి ?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్యశాఖామాత్యులు ( శ్రీ ఎన్.నరసింహారావు )ః**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి.జైపాల్ యాదవ్ ః అధ్యక్షా, బి.సి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశం ఇది. మొదటి ప్రశ్నకు జిల్లాలవారీగా కేటాయింపులు జరుగుతున్నాయని మంత్రిగారు చెప్పడం జరిగింది. అయితే ఈ రాష్ట్రంలో 2.30 లక్షల మంది బి.సి. విద్యార్థులు కాలేజీలలో అప్లికేషన్స్ పెట్టుకోవడం జరిగింది. ఇప్పటివరకూ జనవరిలో విడుదల చేయవలసిన ఫోర్త్ క్వార్టర్ అమౌంట్ సుమారు రు.15 కోట్లు విడుదల చేయలేదు. దానివల్ల కరువు కాటకాలతో రాష్ట్రం బాధ పడుతున్న సందర్భంలో ఈ విద్యార్థులు చదువుకోడానికి ఇబ్బందికరంగా వుంది కాబట్టి రు.15 కోట్లనూ వెంటనే విడుదల చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. అదే

విధంగా ఈ రు.15 కోట్లనూ విడుదల చేస్తే 90 వేల మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందడానికి అవకాశం వుంది. మొత్తం 2.30 లక్షల మందిలో 1.40 లక్షల మందికి ఇంకొక రు.30 కోట్లను అదనంగా విడుదల చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇంజనీరింగ్ కాలేజీలలో చదివే బి.సి. విద్యార్థులకు రు.10,000 ఇవ్వాలని ప్రభుత్వం ఒక జి.ఒ.ను ఇస్యూ చేసింది. ఈ రోజు ఇంజనీరింగ్ కాలేజీలలో చదివే ఎస్.సి./ ఎస్.టి. విద్యార్థులకు రు.42,000 ప్రభుత్వ పరంగా చెల్లించడం జరుగుతోంది. కాని ఇంజనీరింగ్ కాలేజీలలో చదివే బి.సి. విద్యార్థులకు ఈ రు.10,000/- కూడా విడుదల కాలేదు. అందువల్ల ఇంజనీరింగ్ కాలేజీలలో చదివే బి.సి. విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని స్థాయిలలోనూ రిజర్వేషన్ కేటాయించడం జరిగింది కాబట్టి, ఈ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేసి ఈ రాష్ట్రంలో వున్న బి.సి. విద్యార్థులను అన్ని స్థాయిలలోనూ ఆదుకోవాలని ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు తన సమాధానాన్ని 50 : 50 గా ఇచ్చారు. రెండింటికి 'అవునండీ' అన్నారు, రెండింటికి 'కాదండీ' అన్నారు. స్కాలర్ షిప్స్ విషయంలో ప్రాంతానికీ ప్రాంతానికీ, కాలేజీకీ, కాలేజీకి తేడా వుంది. ఎందుకంటే, గవర్నమెంట్ కాలేజీలలో చదివే ఎస్.సి., ఎస్.టి. లకు స్కాలర్‌షిప్స్ వస్తున్నాయి, బి.సి.లకు మాత్రం రెగ్యులర్‌గా ఇవ్వడం లేదు. అదే విధంగా వారికి స్కాలర్‌షిప్స్ ఇచ్చేందుకు సంవత్సర కాలం పడుతోంది. కొన్ని కాలేజీలలో ట్యూషన్ ఫీజ్‌లో 1/4 వంతు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా 10, 15 సార్లు రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది. కొన్ని కాలేజీలకు 50% మాత్రమే ఇస్తున్నారు.

ఉ.9.00

ఎందుకు తేడా వస్తోంది. కొన్ని పాఠశాలల్లో నూరు శాతం ఇస్తున్నారు. ఎయిడెడ్ పాఠశాలల్లో 50 శాతం మాత్రమే స్కాలర్‌షిప్స్ శాంక్షన్ అవుతున్నాయి. ఏమయినప్పటికీ ప్రాంత ప్రాంతానికి, కళాశాల, కళాశాలకు తేడా ఎందుకు వస్తోంది? ఇవ్వనటువంటి స్కాలర్‌షిప్స్‌ని ఎప్పటిలోపు రెగ్యులరైజ్ చేస్తారు. 15 సంవత్సరాల బాకీని ఎప్పుడు రెగ్యులరైజ్ చేస్తారు.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): ఎకడమిక్ ఇయర్ దాదాపు ప్రారంభమవుతోంది. నాలుగవ క్వార్టర్ ఇవ్వాలి. ఇవ్వకపోవడంవల్ల కొన్ని వేల మంది విద్యార్థులు తమ విద్యా సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ఎప్పటిలోపు రు.15 కోట్లు ఫోర్త్ క్వార్టర్ ఇచ్చి వారిని కాపాడుతారు. జిల్లాలవారీగా ఏ ప్రాతిపదికన ప్రభుత్వం ప్రైవేట్ కళాశాలలకు స్కాలర్‌షిప్ శాంక్షన్ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇస్తున్నారా?

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): ఈనాడు బి.సి ఉపకార వేతనాలు ప్రభుత్వ పాఠశాలలకు, కొన్ని కళాశాలల్లో చదివే విద్యార్థులకు, కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు త్వరగా అందుతున్నాయి. ఈనాడు ప్రైవేట్ కళాశాలల్లో కొంతవరకూ డబ్బు ఉన్నవారు చాలా మంది చదువుతున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో పూర్తిగా పేదవారు చదువుతున్నారు. కాబట్టి ఎక్కువ ప్రాధాన్యత ఈ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే ఆలోచన ఉన్నదా. రెండవది, ఈనాడు ఈ బి.సి విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ మెరిట్ ప్రాతిపదికన ఇస్తున్నారు. దీనివల్ల నిజమయిన పేదవారికి ఇది అందడం లేదు. దీనిని ఆలోచన చేసి ఇన్‌కమ్ బేస్ పెట్టుకొని నిజమయిన పేదవారికి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః  మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో జిల్లాలవారిగ బిసి విద్యార్థుల సంఖ్య స్పష్టంగా చెప్పాలి. ఇప్పుడు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థుల సంఖ్య ఎంత? నల్గొండ జిల్లాలో 1 కోటి 83 లక్షల పేమెంట్ చేయవలసి ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇప్పుడు కరువుతో అలమటించే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడం కష్టం . కాబట్టి ఎప్పటిలోగా చేస్తారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః  మొదటి, రెండవ ప్రశ్నకు సమాధానంగా అవును  అని  ఇచ్చారు.   కానీ Amounts being allocated in accordance with number of studentsకి అవునని  అన్నారు. ఒకవైపు ఈ సంవత్సరం దాదాపు 2 లక్షల 30వేల మందికి ఇంకా స్కాలర్‌షిప్స్ 9 మాసాలయినా ఇవ్వలేదు. వచ్చే సంవత్సర బడ్జట్‌లో అంటే ప్రెజెంటేషన్ బడ్జట్‌లో రు.15 కోట్లు తగ్గించారు. ఒకవైపు ఇంతవరకూ ఇవ్వలేదు. వచ్చే సంవత్సరం దానిలో తగ్గిస్తే రెగ్యులర్‌వారికి, అప్లికేషన్స్ పెట్టిన వారికి ఏ విధంగా ఇస్తారు. ఇక రెండవది  గతంలో విడుదల చేసిన జివొయంయస్ 402/72 ఉంది. దానిని సమగ్రంగా అమలుచేయడం లేదు. ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్ లేదు. కేవలం రు.12 కోట్లు మాత్రమే ఇచ్చి మిగతాది ఎప్పుడు ఇస్తారు.

శ్రీ ఎన్. నరసింహారావు(బందరు)ః  జైపాల్‌యాదవ్‌గారు బి.సి విద్యార్థుల స్కాలర్‌షిప్స్ జిల్లాలవారీగా ఇవ్వమన్నారు. అది చెబుతాను. ముఖ్యంగా చాలా మంది సభ్యులు వివేకానందరెడ్డిగారు, లక్ష్మణ్‌గారు, అచ్చన్నాయుడుగారు, రాజయ్యగారు స్కాలర్‌షిప్స్  శాంక్షన్ చేసే విధానం చెప్పమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని జిల్లాలో ఉన్న అప్లికేషన్స్ కలెక్ట్ చేసిన తరువాత  జిల్లాలో ఉన్న దాని ప్రకారంగా అలోకేట్  చేస్తాము. కొంత ముందు దానినిబట్టి చేస్తే, జిల్లాలవారీగా ఇస్తే, క్రితం సంవత్సరం ఉన్న దానిని ఈ సంవత్సరానికి టార్గెట్‌గా పెట్టుకొని ఆ సంవత్సరం కొంత వరకు రిలీజు అవుతాయి. ఆ విధంగా శాంక్షన్ ఎక్కువగా ఇవ్వడం జరుగుతుంది. గత నాలుగైదు సంవత్సరాల నుండి చూస్తే, 1997-98 లో రు. 36 కోట్ల  86 లక్షలను 1 లక్ష 30 వేల మందికి మాత్రమే ఇవ్వడం జరిగింది. 1999-2000 కు రు.38 కోట్లు బడ్జట్ అయితే పాఠశాలలు పెరుగుతున్నాయి, బి.సి విద్యార్థుల సంఖ్య పెరిగినందుకు ఎక్కువ మంది రావడం వల్ల అప్లికేషన్స్ పెరగడంవల్ల 2000-2001లో ముఖ్యమంత్రి రు.25 కోట్లు ఈ స్కాలర్‌షిప్స్ నిమిత్తం బడ్జట్ పెంచి  రు.63 కోట్ల 83 లక్షలు 2000-01లో చేశారు. అప్పటి నుండి షుమారుగా 3 లక్షల మందిని టార్గెట్ పెట్టి అన్ని జిల్లాల్లో ఇవ్వడం జరుగుతోంది. దానిలో భాగంగా గత సంవత్సరం ఈ అలొకేషన్ చూసినట్లయితే శ్రీకాకుళంలో 2కోట్ల 70 లక్షల 90 వేల మందికి రు.95 వేలు 16,469 మంది విద్యార్థులకు 109 కాలేజీలను కవర్ చేయడం జరిగింది. మొత్తం సమాచారం మెంబర్స్ అందరికి పాస్ చేస్తాను. ఎందుకంటే 23 జిల్లాల విషయం చెబితే కష్టం. ఇప్పటికి షుమారుగా 1,93,495 మందికి రు.48 కోట్ల 41 లక్షల 77 వేలు రిలీజు చేయడం జరిగింది. ఫోర్త్ క్వార్టర్ రిలీజు చేస్తున్నాము. గతంలోకాకుండా ఇప్పుడు స్కాలర్‌షిప్స్ విధానంలో కొత్త రిఫార్మ్స్ వస్తున్నాయి. అందులో భాగంగా విద్యార్థి ఫొటోతో, వారి హౌజ్ హోల్డ్ డాటా అంతా అందులో ఇన్‌కార్పొరేట్ చేసి వోటర్ నెంబరు అప్లికేషన్‌లో పెట్టి వారు కూడా సేవింగ్స్ అకౌంట్ ఓపెన్ చేసిన తరువాత ఈ స్కాలర్‌షిప్‌ను అందులో ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుంది. దానివల్ల ఆలస్యం అవుతుందన్న మాట వాస్తవం. ఆర్ట్స్ కాలేజ్‌వారికి  సెప్టెంబరు 30 లోపల అప్లికేషన్స్ పెట్టుకోవడానికి టైమ్ సరిపోతుంది. కానీ ప్రొఫెషనల్ కోర్స్ నవంబరు/డిసెంబరులో అడ్మిషన్స్ ఉంటే అక్కడ అప్లికేషన్స్ పెట్టడం వల్ల ఆలస్యం అవుతోంది.  ఈ స్క్రుటినైజ్, ఫార్మాలిటిస్ ఇవన్నీ అయ్యేవరకు జనవరి/ఫిబ్రవరి అవుతుంది. మిగిలిన అమౌంట్ అందరికి ఇవ్వాలనే టార్గెట్ ఉంది. జిల్లాలవారీగా ఇచ్చేదానిలో హైదరాబాదు సిటి విషయానికి వస్తే, 519 కళాశాలలు ఉన్నాయి. దానివల్ల ఎక్కువ మందికి ఇవ్వవలసిన అవసరం ఉంది. వరంగల్ యూనివర్సిటిలో కళాశాలలు ఎక్కువగా ఉన్న చోట విద్యార్థులు ఎక్కువగా ఉంటారు. అక్కడ ఆ ప్రాధాన్యతలో ఇవ్వడం జరుగుతుంది. ఏ వ్యత్యాసం లేదు. ప్రైవేట్ కాలేజీల్లో ఎయిడెడ్ కాలేజీలకు ఇస్తున్నారని అంటున్నారు, అలా

కాదు. మొదట ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రిఫరెన్స్ఇచ్చిన తరువాత ప్రైవేట్ కళాశాలల వారికి ఇవ్వడం జరుగుతుంది. దీనికి కమిటి ఉంది . జిల్లాలో జాయింట్ కలెక్టర్, డి.బి.సి.డబ్ల్యు., డి.డి.సోషల్ వెల్ఫేర్ ముగ్గురు కూర్చొని వచ్చిన స్కాలర్షిప్స్ని స్క్రూటిని చేసి ఆర్ట్స్ సంబంధించిన సబ్జక్ట్స్కి రు.33,000, ప్రొఫెషనల్ కోర్సెస్కి రు.44,000 వారి ఇన్కమ్ చూసిన తరువాత శాంక్షన్ చేయడం జరుగుతుంది.

ఉ.9.10

## తెలుగు పండిట్ శిక్షణ కోర్సు

ప్రశ్న నెం.113(6091)

సర్వశ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి), కె. లక్ష్మణ్ – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః–

అ) తెలుగు ఎం.ఏ అర్హతగల విద్యార్థులను తెలుగు పండిట్ శిక్షణ (టి.పి.టి) కోర్సు చేయుటకు అనుమతించాలని ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?
ఆ) ఈ సంవత్సరాన్ని అనగా 2002–03 సంవత్సరాన్ని టిపిటి కోర్సుకు సంబంధించి జీరో ఇయర్గా ప్రభుత్వం ప్రకటించనున్నదను విషయం వాస్తవమేనా?
ఇ) విద్యార్థుల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**పాఠశాల విద్యాశాఖామంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వరరావు ):**

అ) అవునండి
ఆ) ఇ) ఈ కోర్సు కాలపరిమితిని అడ్మిషను విధి విధానాలను 2000 సంవత్సరంలో మార్చినందువలన ఆ విద్యా సంవత్సరంలోమార్పు వచ్చింది. 2001–02 సంవత్సరం అడ్మిషన్లను 2002 జూన్లో చేసినందున ఆ కోర్సు 2003 మార్చ్/ఏప్రెల్నాటికి పూర్తి కావలసి ఉన్నందున ఈ సమయంలో ఎటువంటి మార్పు చేయడానికి వీలు పడదు. ఇట్టి అనిశ్చిత పరిస్థితి ఇకముందు ఏర్పడదు. విద్యా సంవత్సరాన్ని తగిన విధంగా క్రమబద్ధీకరించడమవుతున్నది.

డా.కె.లక్ష్మణ్ః మంత్రిగారు సమాధానం చెబుతూ, ఈ సంవత్సరానికి టి.పి.టి.కి సంబంధించి కోర్సునీలుకాదని చెప్పడం జరిగింది. ఏ కారణాల చేత ఈ సంవత్సరాన్ని " జీరో ఇయర్ "గా ప్రకటించడం జరిగింది. ఈ రాష్ట్రంలో తెలుగు ప్రాధాన్యత ఉన్న ఈ ప్రాంతంలో తెలుగు నేర్చుకోవడానికి ఉబలాటపడేవారికి ఏ అధికారుల కారణంగా జీరో ఇయర్‌గా ప్రకటించడం జరిగింది. వారి మీద ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా? యం.ఏ. తెలుగు చదివిన వారికి టి.పి.టి.కి గత నాలుగు సంవత్సరాలుగా వారికి అర్హత కల్పించలేదు. ఎన్.సి.టి.ఇ., నెపంతో అర్హత కల్పించకుండా ఇప్పుడు కల్పిస్తున్నారు. ఆ నాలుగు సంవత్సరాలు వేలాది మంది విద్యార్థులు తమ అవకాశం కోల్పోయారు. వారికి ఏ విధంగా ప్రభుత్వం న్యాయం చేస్తుందనేది తమ ద్వారా మంత్రిగారు తెలియచేయాలి.

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః గౌరవసభ్యులు అడిగినట్లుగా గతంలో తెలుగు పండిట్ కోర్సు 5 నెలలు ఉండింది. తరువాత సంవత్సరంలో రెండు బ్యాచ్‌లు జరిగిన సంధర్భాలు ఉన్నాయి. 1997లో ఎన్‌సిటిఇ పరిధిలోకి తీసుకోవాలనే నిబంధనతో తీసుకురావడంవల్ల కొంత జాప్యం జరిగింది. తరువాత కళాశాలలు ఎన్‌సిటి పరిధిలోకి తీసుకురావడం కోసం ఆ అప్లికేషన్స్ అన్ని పెట్టుకొని ప్రాసెస్ ప్రారంభం అయింది. 1999లో జి.వొ.యం.యస్. నెంః54 ద్వారా ఎంట్రన్స్ పరీక్షల పెట్టుకొని దానిని రెగ్యులేట్ చేయాలనే దాని మీద ఎన్‌సిటి సిలబస్‌ని ఎస్‌ఇఆర్‌టి ద్వారా ప్రిపేర్ చేయనున్నా సంధర్భంలో కొంతవరకూ ఈ ఎంట్రన్స్ మొదలయిన వాటికి టైమ్ అయిన మాట వాస్తవం. 1999 వరకూ రెండు బ్యాచ్‌లు నడిచాయి. జనవరిలో 2000లో ఒక బ్యాచ్ వచ్చింది, ఫిబ్రవరి 2002లో ఒక బ్యాచ్ వచ్చించి, మే 2003 ఒక బ్యాచ్ రాబోతుంది. ఇక నుండి ఖచ్చితంగా దీనిని రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. జూన్‌లో అకడమిక్ ఇయర్ ప్రారంభమయి ఏప్రిల్,మే నెలల్లో పరీక్షలు అయ్యేటట్లుగా స్థిరీకరించడం జరిగింది. ఇకమీదట ఇబ్బందులు కలగకుండా ప్రతి సంవత్సరం బ్యాచ్‌లు అయ్యేట్లు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర)ః అధ్యక్షా, తరువాత రెండు ప్రశ్నలు హౌజింగ్‌కి సంబంధించిన ప్రశ్నలు. చాలా ముఖ్యమయినవి. కాబట్టి రెండు ప్రశ్నలు క్లబ్ చేయండి. టైమ్ సేవ్ అవుతుంది.

మేడమ్ స్పీకర్ః వొ.కె. ఐవిల్ క్లబ్ ఇట్. క్వశ్చన్ నెంః 114, 115.

## బలహీన వర్గాల గృహనిర్మాణ పథకం క్రింద కేటయింపు పొందిన వారి నుండి బకాయిలను రాబట్టుట

ప్రశ్న నెం.114(7282 )

సర్వశ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి) – గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) గతంలోబలహీనవర్గాల గృహ నిర్మాణ పథకం క్రింద నిర్మించిన గృహాల కేటాయింపుదారుల
నుండి బకాయిలు వసూలు కానిమాట నిజమేనా?
ఆ) బకాయిల వసూలును ప్రోత్సాహకంగా ఓ.డి.ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టిన మాట నిజమేనా?
ఇ) అయితే, ఆ విధంగా సాధించి ఫలిలు ఏమిటి?

**గృహ నిర్మాణ శాఖామంత్రి ( శ్రీ పి. రామసుబ్బారెడ్డి ):**

అ) అవునండీ, పెద్ద మొత్తంలో బకాయిలు వున్నాయి.

ఆ) అవునండి

ఇ) ఓటియస్ పథకాన్ని ప్రవేశపెట్టే ముందు రుణ వసూలు 7 శాతంగా వుంది. ఓటిఎస్‌ను అమలుపరచిన తరువాత రుణాల వసూలు తీరు మెరుగైంది. 2001-02, 2002-03 ఆర్థిక సంవత్సరాలలో గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణ కార్యక్రమాలలో ఓటిఎస్ పథకాన్ని అమలుపరచడం ద్వారా కార్పొరేషను రూ.33.30 కోట్ల మొత్తాన్ని వసూలు చేసింది.

## డ్వాక్రా సంఘాల మహిళలకు గృహాల కేటాయింపు

ప్రశ్న నెం.115( 6491)

సర్వశ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట), ఆనం వివేకానంద రెడ్డి - గౌరవనీయులైన గృహ నిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గృహిణి పథకం క్రింద డ్వాక్రా గ్రూపు మహిళలకు గృహాలను కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ పథకం క్రింద నెల్లురు జిల్లాలో మహిళలకు కేటాయించిన గృహాలు ఎన్ని?

**శ్రీ పి. రామసుబ్బారెడ్డి :-**

అ) అవునండి

ఆ) ఈ పథకం క్రింద డ్వాక్రా మహిళలకు నెల్లూరు జిల్లాలో 1000 గృహాలను కేటాయించడమయినది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం గృహ నిర్మాణాల పథకంలో లబ్ధిదారులు తాము ఇన్‌స్టాల్‌మెంట్స్‌గా చెల్లించవలసిన బకాయిలు సకాలంలోహౌజింగ్ కార్పొరేషన్ క్రింది స్థాయి అధికారులు వర్క్ ఇన్స్‌పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు వసూలు చేయనందున బకాయి లు పెద్దగా పేరుకుపోయాయన్న మాట వాస్తవమేనా? నెల నెలా వంద, నూట ఇరవై వసూలు చేయకపోవడంవల్ల నాలుగైదు సంవత్సరాల బకాయిలు పెరిగి ఒకేసారి వేలాది రూపాయలు కట్టవలసి రావడం వల్ల సామాన్య,మధ్య తరగతివారు కట్టలేని ఇబ్బంది పడిన మాట తమ దృష్టికి వచ్చిందా?బకాయిలు వసూలు చేయనందున ఆర్థిక రంగ సంస్థలు హడ్కోవంటి సంస్థలు తిరిగి రీఫైనాన్స్ చేయడానికి మళ్లీ నిధులు విడుదల చేయడానికి విముఖత చూపే మాట వాస్తవం. గత 10 సంవత్సరాలుగా సంవత్సరం వారీగా టార్గెట్ ఎంతవసూలు చేస్తున్నారు. సాలీనా ఎంత వసూలు అయ్యింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: జి.వో.యం.యస్. నెం: 384 క్రింద రు.10,000 సబ్సిడితో దాదాపు ప్రతి జిల్లాకు 1000 ఇళ్లు కట్టిస్తామన్నారు. జి.వో ఇష్యూ అయి దాదాపు మూడు, నాలుగు నెలలైంది. ఇప్పటికి మా నెల్లూరు జిల్లాలో ఒక్క దానికీ అప్లికేషన్ తీసుకోలేదు. అదే విధంగా, రు.10,000 సబ్సిడి అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ షేర్ ఎంత? స్టేట్ గవర్నమెంట్ షేర్

ఎంతఅని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.అదే విధంగా ఈ ఇళ్ల అలాట్మెంట్కి పెట్టిన కండీషన్స్ ఒకసారి చూసినట్లయితే ఈ జి.వో. 384లో కనీసం ఒక్క ఆడపిల్ల పుట్టి ఉండాలి. రు.32,000 కన్నా సంవత్సర ఆదాయం పెరగరాదు. టౌన్కి 20 కి.మీ. దూరంలో ఉండాలి. 20 కి.మీ దూరం అంటే అక్కడంతా అడవులే ఉంటాయి. 5 సంవత్సరాల లోపల ఈ రుణాలు తీర్చాలి. అసలు ఏమీ గతి లేక రుణాలు తీసుకుంటున్నారు. వారికి ఈ కండీషన్స్ పెడితే ఏ విధంగా వారురుణాలు తీరుస్తారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకూ ఈ మూడు నెలల నుండి ఎన్ని ఇళ్లు కట్టే ప్రయత్నం చేశారు. సెల్ ఫోన్స్ ఈ డ్వాక్రా మహిళలకు ఇస్తామన్నారు. ఎంత మందికి ఇవ్వబోతున్నారు.

( అంతరాయం )

వీరంతా సెల్ ఫోన్స్ వద్దన్నారు. దాని గురించి పని లేదు. చెవుల్లో తామరపూలు ఎప్పుడు పెడతారనేదాని గురించి చెప్పమనండి.

శ్రీ కె. అచ్చన్నాయుడుః గృహ నిర్మాణంలో దేశంలో మన రాష్ట్రం అగ్రగామిగా ఉంది. ఈ డ్వాక్రా సంఘాలకు ఇళ్ల కేటాయింపులో అన్ని జిల్లాల్లో డ్వాక్రా మహిళలు అన్ని జిల్లాల్లో ధరఖాస్తులు పెట్టుకున్నారు. మంజూరులో ఒక్కనెల్లూరు జిల్లాకు ఇచ్చామన్నారు. మిగతా జిల్లాల్లో డ్వాక్రా మహిళలకు ఇళ్లు మంజూరు చేసే ఆలోచన ఉందా? ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఇప్పుడు మనం ఒక్కోఇంటికి రు.17,500 లు ఇస్తున్నాము. సిమెంటు, ఇసుక మొదలైనవాటి ధరలన్నీ పెరిగాయి. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ సంవత్సరం ఇస్తున్న ఇళ్లకు కొద్దిగా పెంచే ఆలోచన ఉందా, ఎందుకంటే, పేదవారికి కట్టుకోవడానికి అవకాశం ఉంటుంది దీని మీద ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. డ్వాక్రా మహిళలు అన్ని జిల్లాలలో అప్లయి చేశారు. కాబట్టి మిగతా జిల్లాల్లో మంజూరు చేసే ఆలోచన ఉన్నదా?

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి(ప్రొద్దుటూరు)ః గృహ నిర్మాణాల కేటాయింపులలోదాదాపు 1లక్ష రూపాయల వరకూ అవకతవకలు జరిగాయి. గ్రామాలలో కొంత మంది ఇళ్లు కట్టుకోకుండా డబ్బులు తీసుకుంటున్నారు. పాత ఇళ్లు చూపించి చేస్తున్నారు. మంత్రిగారి సొంత ఊళ్లో చాలా ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. అందరూ డబ్బు లు తీసుకున్నారు. ఇళ్లు కట్టుకోవడంలో పాత ఇళ్లను చూపించి డబ్బులు తీసుకుంటున్నారు. ఒకరికే రెండు, మూడు ఇళ్లు కూడా మంజూరు చేస్తున్నారు. బలహీనవర్గాల వారికి ఒక్కో ఇల్లు మాత్రమే ఇవ్వాలని గైడ్లైన్స్ ఉన్నాయి. ఒక్కోరికి రెండు, మూడు ఇళ్లు మంజూరు చేసి డబ్బులు తీసుకుంటున్నారు. మంత్రిగారి ఊళ్లోనే కొన్ని వందల ఇళ్లకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మంజూరు చేశారు. దానికి సంబంధించి కమిటి వేస్తే బాగుంటుంది.

ఉ.9.20

బినామి పేర్లతో ఇళ్లు, డబ్బులు తీసుకొన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో అవకతవకలు జరుగుతుంటే ఎట్లా? అవకతవకలపై ముఖ్యమంత్రి గారు ఒక కమిటిని వేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. పుష్పలీల(ఇబ్రహీంపట్నం) :- అధ్యక్షా, ఈ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా ఉండి, మహిళలను ఆదర్శవంతులనుగా తీర్చిదిద్దాలని 'డ్వాక్రా' గ్రూపులను ముందుకు తీసుకువెళుతోంది. మహిళల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి

తీసుకొని, వారిని ముందుకు తీసుకు వెళ్లాలన్న ఉద్ధేశ్యంతోనే డ్వాక్రా గ్రూపులు పనిచేస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు ఎన్నో రకాలైన కార్యక్రమాలను రూపొందించడమే కాక వారిని ముందుకు తీసుకువెళుతున్నారు. మహిళలకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు ముఖ్యమంత్రి గారు చేపడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- ప్రశ్న అడగమనండి.

శ్రీమతి కె. పుష్పలీల :-పక్కా ఇళ్ల విషయంలో మహిళలకు ప్రాధాన్యతనిచ్చి, ఇళ్ల పట్టాలను ఇచ్చారు. అలాగే 'డ్వాక్రా' మహిళలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో వారికి ప్రాధాన్యతను ఇస్తూ, వారి పేరునే పట్టాలు ఇచ్చే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ రోజు ఇళ్లు ఇచ్చే కార్యక్రమంలో డ్వాక్రా మహిళలకు ప్రాధాన్యతనిచ్చి ఇళ్ల స్థలలు కేటాయించే కార్యక్రమంలో వారికి మరింత ప్రాధాన్యతను ఇవ్వాలని ముఖ్యమంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. మహిళలకు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి సభ్యులు మాట్లాడుతూ, సెల్ ఫోన్స్ విషయం చెప్పారు. చెవులో పువ్వులుపెడుతున్నారన్న విధంగా వారు ఏదేదో వ్యంగ్యంగా, ఓర్వలేక చెపుతున్నారు. సెల్ ఫోన్స్ తదితరాలు ఇచ్చి వీరికి సరైన పద్ధతిలో ముఖ్యమంత్రిగారు బుద్ధి చెప్పాలని కోరుతున్నాను. మా మహిళలు ముందుకు వెళుతుంటే, ఓర్వలేకనే వీరు ఏదేదో చెపుతున్నారు. మహిళలను తప్పకుండా అభివృద్ధి చేయడానికి గాను అన్ని సౌకర్యాలు వసతులు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి (రాయదుర్గ్):- అధ్యక్షా, మంత్రిగారు తన సొంత నియోజకవర్గంలో ఎన్ని గృహాలు కేటాయించారు. అందులో తన సొంత గ్రామంలో ఎన్ని కేటాయించారు. తన సొంత గ్రామంలో, నియోజకవర్గంలో ఎన్ని బకాయిలను రాబట్టారు ? గత మూడున్నర సంవత్సరాలుగా ఈ శాసనసభలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం, గృహ నిర్మాణ పథకం క్రింద, గృహాలు సక్రమంగా కేటాయించ లేదు. కాబట్టి, ఈ మూడు సంవత్సరాలుగా మనం కేటాయించవలసింది ఎంత? ఎంత కేటాయించాము. ఈ బడ్జెటులో నైనా ఫరధర్‌గా కేటాయించడానికి ప్రతిపాదన ఉందా?

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) :- అధక్షా, ఈ ఓ.టి.ఎస్. పథకం క్రింద ఎవరైతే డబ్బు కట్టారో, వారు పట్టాలు కుదవ పెట్టుకొంటే, అవి తిరిగి, కొంత మందికి రాలేదని ఆరోపణలు ఉన్నాయి. ఎవరికైతే పట్టాల తిరిగి ఇవ్వాల్సి ఉందో వారికి ఇవ్వలేదు. ఇప్పించే ప్రయత్నం చేస్తారా? రాష్ట్రంలో ఈ సంవత్సరం 'గృహిణి ' పథకం క్రింద ఎంత మంది డ్వాక్రా మహిళలకు గృహాలు నిర్మించాలని నిర్ణయం తీసుకొన్నారు. రాబోయే రోజుల్లో వీటిని పెంచే ఉద్ధేశ్యం ఉందా?

శ్రీ బి. సారయ్య (వరంగల్):- అధ్యక్షా, అర్బన్ ఏరియాల్లో ఈ డ్వాక్రా మహిళలకు ఇతర బడుగు, బలహీన వర్గాల వారికి ప్రత్యేక ఇళ్ల స్థలాలు ఇచ్చే ఆలోచన ఉందా? అర్బన్ ఏరియాల్లో ప్రభుత్వానికి సంబంధించిన భూములు లేవు. ప్రయివేటు భూములనైనా ఖరీదు చేసి ఇచ్చే ఆలోచన ఉందా? ఉంటే, గత నాలుగు సంవత్సరాల నుండి అర్బన్ హౌసింగ్ స్కీమ్ ఎందుకు ఇవ్వడం లేదు. ఈసారైనా ఇచ్చే అవకాశం ఉందా? లేదా?

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు వారికి అందుబాటులో ఉన్న సమాచారం ఇచ్చారు. బకాయిల విషయంలో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. పూర్తి కాని ఇళ్లకి, లెంటల్ స్థాయిలో ఉన్న ఇళ్లకి గాను మీరు బకాయిలు వసూలు చేయు నిమిత్తం అధికార్లను పంపిస్తున్న మాట వాస్తవమా ? కాదా ? నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. వాటిని మీ ద్వారా వారికి

పంపిస్తాను. లెంటల్ లెవల్, బేస్‌మెంట్ లెవల్ లో ఉన్నవి ఎన్ని ? మొదలు పెట్టకుండా ఉన్నవి ఎన్ని? మూడు సంవత్సరాల్లో ఇస్తామని అన్నారు. ఎన్ని ఇళ్ల ఇచ్చారు. మీరుచెప్పిన ప్రకారంగా ఒక ఎమ్.ఎల్.ఏ. 1500 ఇళ్లని అలాట్ చేయాలి. అసలు మీరు ఇచ్చినవి ఎన్నో వివరాలు తెలియజేయాలి. అవకతవకలు జరుగుతున్న మాట వాస్తవం. వీటి విషయంలో ఒక హౌజ్ కమిటిని వేసి మీ పారదర్శకతను, నిజాయితీని నిరూపించుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ):- అధ్యక్షా, గృహనిర్మాణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇచ్చినన్ని ఇళ్లు దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా చేసింది. పక్కా ఇళ్ల నిర్మాణంలో ఎమ్.ఎల్.ఏ.ల ప్రమేయం, రాజకీయ ప్రమేయం ఉండేది. అటువంటి వాటికి అతీతంగా ఎక్కువగా మహిళా సంఘాలకు ఇళ్లు సీనియారిటీపై ఇచ్చి చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జిల్లాల్లో సమంగా ఇళ్లు కేటాయిస్తున్నారా? లేక జిల్లాలో ఉన్న గ్రూపుల సంఖ్యని దృష్టిలో పెట్టుకొని మళ్లీ నిర్ణయం చేస్తున్నారా ? తెలియజేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని సంశాలను అయిడెంటిఫై చేశారు. ఈ సంవత్సరం ఎన్ని సంఘాలకు ఇళ్లు ఇవ్వదలచుకొన్నారో ప్రభుత్వం తెలియజేయాలి. ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు ఇచ్చారు? ఎన్ని పూర్తి అయ్యాయి.

శ్రీ ఎమ్. ధర్మారావు (హన్మకొండ):- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా హౌసింగ్ స్కీమ్ మహిళలకు వర్తింపజయడానికి ప్రభుత్వం తగు విధానాన్ని పాటిస్తున్నందుకు అభినందిస్తున్నాను. హౌసింగ్ స్కీమ్‌లో చాలా లొసుగులు ఉన్నాయి. గతంలో హౌసింగ్ శాఖ మంత్రి మాట్లాడుతూ, ఇళ్లను నిర్మాణ స్థాయి నుండి అంటే బేస్‌మెంట్, లెంటల్, రూఫ్ స్థాయిల్లో డిజిటల్ ఫోటోలను తీయించి పేమెంట్ చేయడం జరుగుతుందని చెప్పారు. కానీ, పేమెంట్ నిరంతరాయం గా కొనసాగుతోంది. హౌసింగ్ కార్యాలయం ముందు పైరవీ కారులు ప్రతి రోజు స్థానం కల్పిస్తున్నారు. ఎమ్.ఎల్.ఏ.ల వద్దకు పది, 20 మంది లబ్ది దారులు వచ్చి లెటర్స్‌ని తీసుకువెళ్లడం జరుగుతోంది. ప్రతి పనికి మా దగ్గరకు రావడం దురదృష్టకర మని తెలియజేస్తున్నాను. అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు. వారు ఫీల్డ్‌కి వెళ్లకుండా, కేవలం కార్యాలయంలో కూర్చొని చెక్స్ వ్రాయడానికి, సంత కాలు పెట్టడానికి పరిమిత మవడం వల్ల ఇబ్బంది వస్తోంది. ఈ లోపభూయిష్టమైన విధానాన్ని ప్రక్కన బెట్టడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, మా నియోజక వర్గంలోని వీకర్ సెక్షన్ కాలనీకి అప్పటి మంత్రి శివప్రసాద్ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించినప్పుడు ఆ కాలనీ ఎంతో దయనీయంగా ఉందని, వెంటనే రిపేర్స్ చేయాలని అక్కడున్న అధికారులను ఆదేశించినప్పటికి, ఇంకా పూర్తి చేయలేదని వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. రికవరీల నిమిత్తం ఇప్పటి వరకు ప్రజర్‌వస్తోంది. రిపేర్స్ పెండింగ్‌ఉన్నాయి. వీటిని చేయడానికి ఏమేమి చర్యలు తీసుకొంటున్నారు. వికర్ సెక్షన్స్ కాలనీల్లో మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. కానీ, కేవలం 210 ఎస్.ఎఫ్.టి. లోనే కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు. అంటే That is nothing but a hut. 210 ఎస్.ఎఫ్.టి.ని పెంచే ప్రతిపాదన ఉందా?

నందనవనం ప్రాజక్టు పేరుతో 1200 కుటుంబాలను తరలించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అక్కడున్న వారిని free of cost రిహాబిలిటేట్ చేస్తామని చెప్పడం జరిగింది. దీని విషయమై చెప్పాలి. నా నియోజకవర్గంలోని మెజంజాహి మార్కెట్ లో ఉన్న స్థలంలో గుడిసెలు వేసుకొన్న వారిని ఖాళీ చేయించి, ఆ స్థలాన్ని బి.జె.పి. పార్టీ ఆఫీసుకి అలాట్ చేశారు. ఈ గుడిసె వాసులను రిహాబిలిటేట్ చేస్తారా? చేయకపోతే, చేయకపోవడానికి కల కారణం ఏమిటో ముఖ్యమంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లి):-అధ్యక్షా, రాష్ట్రంలో డ్వాక్రా మహిళా సంఘాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటోంది. 'గృహిణి' పథకాన్ని ఈ సంవత్సరం ప్రవేశపెట్టి, అందరికి గృహాలు కేటాయించేందుకు ప్రయత్నిస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. జిల్లాల వారిగా వెయ్యి వెయ్యి ఇళ్లు ఇస్తున్నారు. కాని, కొన్ని జిల్లాలో డ్వాక్రా సంఘాలు అధిక సంఖ్యలో ఉండడం వల్ల, చాలా మంది మహిళలు ఎక్కువగా గృహాలు కావాలని అడుగుతున్నారు.
ఉ.9.30

మా చిత్తూరు జిల్లాలో డ్వాక్రా సంఘాలు చాలా వున్నాయి. కాబట్టి ఎక్కడైతే ఎక్కువ సంఘాలు వున్నాయో అక్కడ గృహిణి పథకం కింద ఎక్కువ ఇళ్లు ఇవ్వవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- మేడమ్ స్పీకర్, మంత్రి గారిని 2003-04 సంవత్సరానికి ఆర్‌పిహెచ్ కోటా ఇస్తున్నారో లేదో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఒకవేళ ఇచ్చినట్లైతే మీరు ఇస్తున్నటువంటి యూనిట్ కాస్ట్ రూ. 17,500 లను పెంచే ప్రతిపాదన ఉందా? ఆర్‌పిహెచ్ కోటా ఇచ్చినపుడు ఐవై స్కీము కింద కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు కూడా కవర్ చేయడం జరుగుతోంది. దీనిలో ఓసి లకు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. కాబట్టి ఎస్‌సి లు రానపుడు ఇతర కమ్యూనిటీ వారికి ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా? అలాగే రెడ్డి గారు చెప్పారు, మంత్రి గారి సొంత జిల్లాలో జె.ఇ . నాగేశ్వర రావు పై చాలా ఎలిగేషన్స్ వున్నాయని. అక్కడ అతను 14 సంవత్సరాలుగా వుండి చాలా అక్రమాలకు పాల్పడుతున్నాడు. ఈ విషయం పత్రికలలో కూడా వచ్చింది. అతనిని బదిలీ చేసినప్పటికీ మంత్రి గారి ప్రెజర్‌తో 14 సంవత్సరాల నుంచి అతను అక్కడే వుండి, కంటిన్యూ అవుతున్నారని సమాచారం వుంది. అసలు అతను ఈ విధంగా ఇంత కాలంగా కంటిన్యూ కావడానికి కారణాలు ఏమిటి? కడప జిల్లాలో హౌసింగ్‌లో చాలా ఎలిగేషన్స్ వున్నాయి. 15 పాయింట్స్ వున్నాయి. వాటిని ప్రూవ్ చేయడానికి మేము సిద్ధంగా వున్నాము. కాబట్టి హౌసింగ్ విషయంలో జరుగుతున్న అక్రమాలపై ఎంక్వయిరీ వేస్తారాని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి. సాయి కల్పన (గిద్దలూరు):- మేడమ్ స్పీకర్, వీకర్ సెక్షన్స్ వారికి ఇళ్లను అలాట్ చేయడం జరిగినప్పటికీ , రెండు సంవత్సరాలుగా వారి ఆర్థిక పరిస్థితులు సరిగా లేక వారు ఇళ్లను కట్టుకోవడం లేదు. అందుకోసం ఆల్టర్నేట్ ప్రపోజల్స్ ఇచ్చి కాస్ట్ పైజ్ కాకుండా , తక్కువకు ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి ఆ విధంగా వీరిని కూడా ఈ ప్రపోసల్స్‌లో కవర్ చేసే విధంగా అవకాశం వుందాని తమ ద్వారా మంత్రి గారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర్ రావు (బుగ్గారం) :- అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారిని కోరేది, నెల్లూరుకే కాకుండా ఈ కార్యక్రమాన్ని అన్ని జిల్లాల డ్వాక్రా మహిళలకు వర్తింపజేయాలి. అలాగే తమరు రూ. 17,500 ఇస్తున్నారు. బ్యాంకు కాతా తాలూకా హెడ్ క్వార్టర్‌లో పెట్టాలని చెబుతున్నారు. నా నియోజక వర్గంలో తాలూకా హెడ్ క్వార్టర్ లేదు. నా నియోజక వర్గంలో మహిళలు,
మేమూ అంతా జగిత్యాల పోయి బ్యాంక్ ఖాతాలు తెరువాల్సి వుంటుంది. అందువల్ల మాకు చాలా ఇబ్బంది కరంగా వుంది. మాకు మండల హెడ్ క్వార్టర్ వుంది. కాబట్టి అక్కడ ఈ ఖాతాలను ఓపెన్ చేసుకునే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా తమరు ఇస్తున్న రూ. 17,500 లతో ఇళ్లను కట్టుకోలేక పోతున్నారు. దయచేసి దీనిని మరో రూ. 5,000 పెంచినట్లైతే బాగుంటుందని , అప్పుడే ఇళ్లు కట్టుకునే అవకాశం వుంటుందని, ఆ విధంగా చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. ఎస్. అరుణ (గుంటూరు-2):- మేడమ్ స్పీకర్, నా నియోజక వర్గం గుంటూరు -2 లో ఐఎవై కింద 500 ఇళ్లు ఇవ్వడం జరిగింది. స్వర్ణ భారతీ నగర్ అని చాలా చక్కగా కట్టుకోవడం జరిగింది. అందులో ఒక్కొక్క ఇంటి నురచి రూ. 2,500 చొప్పున రోడ్ల నిర్మాణం కోసం పెట్టడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకూ సక్రమంగా రోడ్లను వేయలేదు. ఆ విషయమై మంత్రి గారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :- మేడమ్ స్పీకర్, మీ ద్వారా మంత్రి గారిని మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. నేడు అతి తీవ్రమైన కరువు వుంది. ఈ కరువు దృష్ట్యా ఇళ్ల బకాయిలను రద్దు చేస్తారా? తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో 1999 లో సంవత్సరానికి 7 లక్షల ఇళ్ల నిర్మాణం తెలుగు దేశం లక్ష్యం అని అన్నారు. ఇది 4 వ సంవత్సరం గడుస్తున్నది. అంటే ఒక్కొక్క నియోజక వర్గంలోనూ దాదాపు 11 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టవలసి ఉంది. కానీ ఇంతవరకూ 1500 ఇళ్లను మాత్రమే ఇవ్వడం జరిగింది. జన్మభూమిలో 500 ఇళ్లు, తెలుగు దేశం పార్టీ ఎమ్ఎల్ఏకి 500 ఇళ్లను, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్ఎల్ఏకు 500 ఇళ్లు నిర్మించే అవకాశం వస్తుంది. మరో 500 ఇళ్లను ఆ నియోజక వర్గంలో ఎన్నికలలో నిలబడి ఓడిపోయిన తెలుగుదేశం అభ్యర్థికి ఇచ్చారు. వారు ఎన్నికల ప్రణాళికలో 7 లక్షల ఇళ్లను ఇస్తామని చెప్పారు. ఎందుకు ఇవ్వలేకపోయారు? మీ మిట ప్రకారం 35 లక్షల ఇళ్లు ఇవ్వాలి. కనీసం నాలుగు సంవత్సరాలు గడచిన తర్వాత 28 లక్షల ఇళ్లు అయినా ఇవ్వాల్సి వుంది. అవి ఎప్పుడు ఇస్తారు? బ్యాక్‌లాగ్ ఇస్తారా? ఇవ్వకపోతే మీరు క్షమాపణ చెబుతారా? ఎందుకంటే మీరు ప్రజలకు మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. కాబట్టి ఆ విధంగా చెప్పాలి. మీరు ఇప్పుడు ఇస్తున్న యూనిట్ కాస్ట్ రూ. 17,500 వుంది. అది చాలా తక్కువగా వుంది. కాబట్టి కనీసం రూ. 4 లేక రూ. 5 వేలు పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. రాజ్య లక్ష్మి (సిర్‌పూర్):- అధ్యక్షా, ఈ రోజు చాలా గ్రామాలలో ఈ డ్వాక్రా మహిళా గ్రూపులు విన్నాయి. వారు అనేక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రధానంగా గృహిణులు మా వద్దకు వచ్చి తమకు కూడా ఇళ్లు నిర్మిస్తారాని అడుగుతున్నారు. అనేక విధంగా కష్టపడి పనులు చేసుకుంటున్న మహిళలకు అవసరాలు సరిగా లేవు. కాబట్టి వారికి గృహాలు నిర్మించాలని తమ ద్వారా కోరుతున్నాను. కాబట్టి డ్వాక్రా మహిళలకు ప్రత్యేకంగా ఈ ఏర్పాట్లు చేస్తారాని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. జగన్మోహన రావు (బొబ్బిలి):- మేడమ్, 1994-99 సంవత్సరాలలో ఎమ్ఎల్ఏల కోటా ఇచ్చినపుడు కొన్ని ఇళ్లు కట్టడం జరిగింది. కొన్ని కట్టలేదు. అటువంటి వారికి ఇప్పుడు మళ్లీ ఇళ్లు కట్టుకునే విధంగా అవకాశమూ, అధికారమూ ఇస్తారాని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి జోహర్, మోచర్ల (ఆచంట):- అధ్యక్షా, ఈనాడు గృహ నిర్మాణం విషయంలో ఎస్‌సి, ఎస్‌టి , బిసి లు అధిక శాతం ఇళ్లు నిర్మాణం చేసుకున్నారు. ముఖ్యంగా నా నియోజక వర్గంలో చాలా మంది ఇళ్లు నిర్మించుకోవడం జరిగింది. అందుకుగాను సభా ముఖంగా నేను మనస్ఫూర్తిగా మంత్రి గారిని అభినందిస్తున్నాను. నిజానికి ఎస్‌సి పీపుల్ గృహనిర్మాణం చేసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడవలసి వుంటుంది. వారు ఇళ్లను నిర్మించుకోలేరు. ఈ ప్రభుత్వం వారు గృహాలను నిర్మించుకునే అవకాశం కల్పించారు. అందువల్ల వారికి మేమంతా చాలా రుణపడి వుంటాము. అంతే కాకుండా నా నియోజక వర్గంలో లోను విషయంలో చూసినట్లైతే రూ. 25 లక్షల రికవరీ చేయడం జరిగింది. 1975-76 సంవత్సరాలలో ఇళ్లు కట్టుకున్న వారికి ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదు. ఆ పట్టాలు ఇచ్చే ఏర్పాట్లను ఈ ప్రభుత్వం ఏమైనా చేస్తుందాని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పిన్నమనేని వేంకటేశ్వర రావు (ముదినేపల్లి):- అధ్యక్షా, ఐఎవై స్కీము కింద కేటాయించిన ఇళ్లను జిల్లాల వారీగా పంపిణీ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే రూ. 17,500 ఇళ్ల కోసం ఇస్తున్నారో అది డెల్టా ఏరియాలో, మా ఏరియాలో సరిపోదు. అక్కడ ఇల్లు కట్టాలంటే రూ. 26 వేలు అవుతుంది. కాబట్టి ఏరియా వైజ్‌గా ఈ మొత్తాన్ని పెంచే ప్రతిపాదన ఉందాని ప్రశ్నిస్తూ, తప్పకుండా దానిని పెంచే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ పి . బ్రహ్మయ్య (రాజంపేట):- కడప జిల్లాలో 1979-80లో అన్ని నియోజకవర్గాలలో దాదాపు 160 ఇళ్లు కేటాయించారు . అవి ఇప్పుడు నివాసయోగ్యంగా లేవు . ఈ ఇళ్లు సరిగా లేవు . బొంబులుగాని, వేసిన కొయ్యలుగాని బాగా లేవు . అవి కూలిపోవడం వల్ల హౌసింగు వారు ఇప్పుడు మళ్లీ ఇవ్వడం లేదు . కాదు అంటున్నారు . ఆ విషయాన్ని కూడా మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను .

శ్రీ డి.ఎస్ . రెడ్యానాయక్(డోర్నకల్):- పేమెంటులో చాలా డిలే అవుతున్నది . ఇళ్లు కట్టిన వ్యక్తికి పేమెంటు నఅయ్యేవరకు 6 నెలలు అవుతున్నది . ఎఇ, డిఇ, బ్యాంకు ఎడ్జస్టుమెంటు అయి బెనిఫిషరికి రావడానికి 6 నెలలు పడుతున్నది . దానిని సింప్లిఫై చేస్తారా? రెండవది- 7 -8 సంవత్సరాల క్రితం ఇంటికి 15 వేలు ఇస్తున్నారు . దానిని పెంచాలి . అప్పటికి ఇప్పటికి మెటీరియల్ రేటు పెరిగింది . దీనిని పెంచే యోచన వుందా?

శ్రీ సి .సి . వెంకట రాముడు (హిందూపూర్):- అధ్యక్షా, లబ్దిదారులు అనుకున్న కాలంలో కట్టలేకపోతున్నారు . వారికి స్థోమత లేదు . కాబట్టి, వున్న ఆల్టర్‌నేటివ్ చేంజెస్ చేయడానికి కలక్టరుకు అధికారాలు వుండేవి . ఎండికి రావడం వల్ల చాలా కాలం పడుతుంది . కలక్టరుకు అధికారాలు ఇవ్వాలని కోరుతున్నాను . అర్బన్ హౌసింగులో ఆడవారి పేరిట పట్టా ఇవ్వడం జరుగుతున్నది . వారు ఇళ్లు కట్టిన తరువాత అమ్ముకుంటున్నారు . ఇది గవర్నమెంటు దృష్టికి రాకపోయినప్పటికి , కనీసం లోను చెల్లించేవరకు అ్నయనా అమ్మకుండా చూడాలి .

శ్రీ కె . గణపతిరావు (ఉనుకూరు):- యూనిట్ రేటు పెంచే అవకాశం ఏమైనా వుందా? ప్రస్తుతం ఈ రేటు మీద పేద ప్రజానీకానికి ఇళ్లు కట్టుకునే పరిస్థితిలో లేరు . ముఖ్యంగా, బిసి, ఎస్‌సి , ఎస్‌టి. లకు ఇచ్చిన వెయ్యి ఇళ్లు ఖాళీగా వున్నాయి . ఆ రకంగా యూనిట్ కాస్టును రు . 25 వేలకు పెంచాలని కోరుతున్నాను . అట్లాగే, పాత కాలనీలలో ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో రిపేర్ చేయకపోవడం వల్ల ఆ ఇళ్లలో వుండలేని పరిస్థితి ఒవుంది . ప్రత్యేకంగా ఈ ఎస్‌సి, ఎస్‌టి లకు రు . 2 వేలు నుంచి 4 వేలు రిపేర్ గ్రాంటు కింద ఇవ్వవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ పి . రామసుబ్బారెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా ప్రశ్నలు హౌసింగు డిపార్టుమెంటుకు సంబంధించి చాలా విషయాలు అడిగారు . మొదట శ్రీ బుచ్చయ్య చౌదరిగారు రికవరి ఏ విదాంగా వుంది, రికవరి కాని మాట వాస్తవమా అని అడిగారు . ఒటిఎస్ పథకం అమలుపరచిన తరువాత రికవరి ఏమేరకు వుంది? ఎన్ని బకాయిలు వున్నాయి . టోటల్ బకాయిలు జిల్లా వైజ్‌గా అడిగారు . ఒటిఎస్ పథకం అమలు జరుపకముందు బకాయిలు వసూలు కావడం లేదు . చాలా తక్కువ పర్సెంటు వుంది . కొన్ని సంవత్సరాల నుంచి వసూలు కాలేదు . 1.2 పర్సెంటు రికవరి అయ్యాయి . చాలా

తక్కువగా వున్నాయి . బకాయిలు చాలా ఎక్కువగా వున్నాయి . రికవరి చేయాలనే ఉద్దేశ్యంతో బీదవారికి ఇచ్చిన పక్కా గృహాలు, బలవంతం లేకుండా ప్రభుత్వం వసూలు చేయాలని ఉద్దేశ్యంతో ఒటిఎస్ . పథకం అమలు చేశాము . అర్బన్ స్కీము ఇవ్వడం జరిగింది . ది . 24.1.2000న 1997లో ఈ అవకాశం కల్పించాము . కొత్తవాటిలో రికవరి బాగా కావడం జరిగింది . తరువాత రూరల్ హౌసింగులో ఇస్తే బాగుంటుందని ప్రతిపాదనలు వచ్చాయి . రూరల్ హౌసింగులో ఒటిఎస్ . పథకాన్ని అమలు చేశాము . ది . 19.1.2001న జీవో ఇష్యూ చేశాము . ఇప్పటివరకు ఈ రూరల్ , అర్బన్ హౌసింగు స్పెషల్ స్కీమ్సుకు సంబంధించి జీవో ఇష్యూ చేశాము . అది కూడా ది . 24.9.2002లో ఇష్యూ చేశాము . రికవరి బగా వుంది . పబ్లిక్ నుంచి రిప్రజెంటేషన్స్ రావడం వల్ల 31.3.2003 వరకు ఎక్సుటెండు చేశాము . ఇంతవరకు ఒటిఎస్ పథకం కింద లోను రికవరి చూస్తే, గతంలో ఇప్పటివరకు కూడా టోటల్‌గా మొత్తం డిమాండు కూడా 7 పర్సెంటు మాత్రమే వసూలు అయింది . 2001, 2002, 2003లో 33 కోట్లు దాదాపు ఈ ఒటిఎస్ పథకం ద్వారా రికవరి అయింది . టోటల్‌గా గృహ నిర్మాణ కార్యక్రమం గమనించాలి . రూరల్ ఏరియాలో డిమాండు 1295 వుంటె, 129 కోట్లు మాత్రమే కలక్టు చేశాము . 1166 కోట్లు బ్యాలెన్సు వుంది . అర్బన్‌లో డిమాండు 240 కోట్లు వుంది . కలక్షన్సు రు . 43 కోట్లు రావడం జరిగరిది . బ్యాలెన్స్ 192 కోట్లు వుంది . ఈవిధంగా టోటల్‌గా దాదాపు 1358 కోట్లు బకాయిలు లబ్దిదారుల నుంచి రాలసి వుంది . ఈరోజు ఒటిఎస్ పథకం ద్వారా కొంత ఎక్కువ రికవరి జరిగింది . ఇప్పుడు 11 పర్సెంటు రీచ్ అయ్యాము రికవరిలో . కరువు పరిస్థితుల దృష్ట్యా – ఈ లోను రికవరిలో గత సంవత్సరం 2001లో 40.22 కోట్లు రికవరి వచ్చింది. ఈసారి కూడా లోను రికవరిలో కరువు పరిస్థితి దృష్ట్యా బలవంతం చేయకపోవడం వల్ల రికవరి తగ్గింది . ఒటిఎస్ . పథకం ద్వారా రికవరి బాగా వుంది . జిల్లాల వారిగా వివరాలు శ్రీ బుచ్చయ్య చౌదరిగారు అడిగారు . వివరాలు వున్నాయి . దీంట్లో చూస్తే, రూరల్, అర్బన్ స్కీము కింద టోటల్‌గా రికవరి మొత్తం 129 కోట్లు వుంది . అదేవిధంగా అర్బన్ కింద 48.23 కోట్లు వుంది . రూరల్‌లో 10 పర్సెంటు, అర్బన్‌లో 20 పర్సెంటు రికవరి జరిగింది . జిల్లా వారిగా వివరాలు వున్నాయి. కాని, టైము లేదు . గతంలో లోను రికవరి చాలా తక్కువగా వుండేది . కొన్ని చోట్ల వసూలు కూడా కాలేదు . ఇప్పుడు వున్న పరిసితిలో ప్రెజరు చేయడంలేదు కాబట్టి, ఇప్పుడు తగ్గిపోయింది . ఈ సంవత్సరం కూడా లోను రికవరి లో బకాయిలు వున్న మాట వాస్తవం . ఈరోజు ఇది ఆర్థిక భారం అయినప్పటికీ హౌసింగు కార్యక్రమాలు కొన్ని వందల కోట్లు లోను తీసుకోవడం, సిబ్సిడి కింద ఇవ్వడం జరిగింద . ఎన్ని ఇబ్బందులు వున్నాకూడా ఈ స్కీమును కొనసాగిస్తున్నాము . ఇయర్ వైజ్ రికవరి వివరాలు సభ్యులకు తెలియచేస్తాను . అన్ని వివరావలు వున్నాయి . కొన్ని చెపుతాను . 1985–86లో రూరల్ ఏరియాలో లాస్ వుంది . అర్బన్‌లో కాలేదు . డిమాండు చాలా వుంది . సభ్యులు అడిగారు తెలియచేస్తున్నాను . అందరు కూడా తెలుసుకోవడం కూడా మంచిది . ఏవిధంగా రికవరి వుంది తెలుపుతున్నాను . 1998–99లో 0.90 కోట్లు డిమాండు వుంటె, కలక్షన్ ఒన్లి 1.47 కోట్లు వుంది . ఈవిధంగా చాలా తక్కువ రికవరి వుంది . గౌరవ సభ్యులందరు కూడా ఆలోచనచేయాలి . ఇంకా రికవరి అయితే, మిగతా వారికి కూడా ఇచ్చే అవకాశం వుంటుంది . కాని, ఎన్నో ఇబ్బందులు వున్నాయి . అయినా గవర్నమెంటు– ఈ స్కీమును ముఖ్యమంత్రిగారు కొనసాగిస్తున్నారు . గౌరవసభ్యులు చాలా సమస్యలను అడిగారు .

శ్రీ డి . నాగేందర్ ః– కాపీ ఇవ్వండి .....

శ్రీ పి . రామ సుబ్బారెడ్డిః– అన్ని వివరాలు తెలియచేస్తాను .

ఉ.9.50

అదేవిధంగా వివేకానందరెడ్డిగారు డ్వాక్రా స్కీమ్స్‌గురించి చెప్పారు. డ్వాక్రా మహిళలకు ఈ స్కీమ్ ఏవిధంగా ఇస్తున్నారని, నెల్లూరు జిల్లాలో ఎన్ని ఇచ్చారని అడిగారు. క్రెడిట్ కమ్ సబ్సిడి స్కీమ్‌గురించి ఈ స్కీమ్ అమలుచేస్తున్నాము. నెల్లూరులో 1000 పక్కా గృహాలు ఇచ్చాము. ఇందులో 7,500 సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తుండగా, రూ.2,500 స్టేట్ గవర్నమెంట్ సబ్సిడీ ఇస్తున్నది. మిగిలిన రూ.30,000 బ్యాంకర్స్‌నుండి లోన్ తీసుకుంటున్నారు. మొత్తం యూనిట్ కాస్ట్ రూ.40,000. గైడ్‌లైన్స్ ఏవిధంగా ఉన్నాయని గౌరవసభ్యులు అడిగారు. డ్వాక్రా గ్రూప్స్ ఐడెంటిఫై చేయటానికి పి.డి., డి.ఆర్.డి.ఎ.కు గైడ్‌లైన్స్ పంపటం జరిగింది. 'ఎ' కేటగిరీక్రింద ఉన్న డ్వాక్రా గ్రూప్స్ సెలెక్ట్ చేయాలని ఉంది. అందులో సీనియారిటి ఆఫ్ ది గ్రూప్, సేవింగ్స్ ఏవిధంగా ఉన్నాయి, కంటిన్యువస్‌గా పొదుపు చేస్తున్నారా లేదా, వారి యాక్టివిటీస్ బాగున్నాయా లేదా వంటి నార్మ్స్ ఇవ్వటం జరిగింది. దాని ప్రకారం డ్వాక్రా గ్రూప్స్‌ను పి.డి., డి.ఆర్.డి.ఎ. ఐడెంటిఫై చేస్తారు. గ్రూప్‌లో ఏయే మెంబర్స్‌కు ఇవ్వాలనేది ఆ గ్రూప్‌వారికే వదిలిపెట్టటం జరిగింది. ఆ గ్రూప్‌లో ఎవరికైతే పక్కా గృహాలు లేవో వారే డిసైడ్ చేసుకుని ముందుకువస్తే పి.డి., డి.ఆర్.డి.ఎ., బ్యాంకర్స్ కూర్చుని లోన్ టైఅప్‌గురించి మాట్లాడిన తరువాత కలెక్టర్‌గారు శాంక్షన్ ఇస్తున్నారు.

వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ టౌన్‌కు 20 కిలోమీటర్లు దూరంగా ఇస్తున్నారన్నారు. మునిసిపాలిటీలు, హైదరాబాదువంటి అర్బన్ మెట్రోపాలిటన్ సిటీస్‌లో 20 కిలోమీటర్ల తరువాత ఇవ్వాలని అనుకుంటున్నాము. ఇవికాక మిగిలినచోట్ల అన్ని ఏరియాస్ కవర్‌చేయటానికి ఉంది. రూరల్ ఏరియాస్‌లో ఇవ్వటానికి అవకాశం ఉన్నది. చాలమంది సభ్యులు పక్కగృహాల కన్‌స్ట్రక్షన్ విషయంలో డిలే అవుతోందని చెబుతున్నారు. కొంతమంది కట్టుకోవటం లేదని, పేమెంట్ డిలే అవుతోందని చెబుతున్నారు. వీటన్నింటికీ కారణాలు గౌరవసభ్యులందరూ గమనించాలి. యూనిట్ కాస్ట్ సరిపోకపోవటంవల్ల పక్కా గృహాల కన్‌స్ట్రక్షన్ డిలే అవుతోన్నదని, కట్టుకోవటంలేదని చాలామంది చెబుతున్నారు. గ్రామాల్లో పేమెంట్ డిలే అవుతోందని అంటున్నారు. పేమెంట్ విషయంలో ప్రొసీజర్ సింప్లిఫై చేయటం జరిగింది. గతంలో బిల్‌వేసి రికార్డ్ చేసిన తరువాత జిల్లాకు వచ్చి అక్కడనుండి క్లియరెన్స్ వచ్చిన తరువాత ప్రిన్సిపల్ బ్యాంక్‌కు పంపించి అక్కడనుండి క్రింది బ్యాంక్‌కు రావలసి ఉండేది. అవన్నీ సింప్లిఫై చేయటం జరిగింది.

శ్రీ డి. నాగేందర్: వీరికి సంబంధం లేనివి చెబుతున్నారు. పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సర్.

శ్రీ పి. రామసుబ్బారెడ్డి: ఆవిధంగా పేమెంట్ డిలేకాకుండా ప్రొసీజర్ సింప్లిఫై చేయటం జరిగింది. పేమెంట్స్ డిలే కావటంలేదు, డబ్బుల ప్రాబ్లం లేదు. మొత్తం అన్ని జిల్లాల్లో డబ్బులు ఉన్నాయి. సిస్టమ్ కూడా సింప్లిఫై చేయటం జరిగింది. ఇంకా ఎక్కడైనా డిలే జరుగుతోందంటే, అధికారులు నిర్లక్ష్యం చేస్తుంటే సిటిజన్స్ ఛార్టర్ ద్వారా ప్రజలకు అంతా తెలియచేస్తున్నాము. ప్రతి ఎమ్.ఆర్.ఓ. ఆఫీస్‌లో, ఎమ్.డి.ఓ. ఆఫీస్‌లో, హౌసింగ్ ఆఫీస్‌లో అధికారుల ఫోన్ నంబర్లు పెడుతున్నాము. ఆ గ్రామంలో ఉన్న పెద్ద ఎవరైనా ఫోన్‌చేసి డిలే అయినా, అధికారులు రాకపోయినా తెలియచెప్పవచ్చును. డి.ఇ. ఆఫీస్‌నుండి ఎమ్.డి. ఆఫీస్‌వరకు ఫోన్ నెంబర్స్ ఆ సిటిజన్స్ ఛార్టర్‌లో పెట్టి చర్యలు తీసుకుంటున్నాము. ఈవిధంగా కార్యక్రమాలు అన్నీ జరుగుతున్నాయి.

కొంత డిలే అయి కట్టుకోకపోవటం వాస్తవమే. దానికి కారణం లోకల్‌గా అవసరమైన సర్టిఫికేట్స్, అతిపేదవారు అయినవారు యూనిట్‌కాస్ట్ సరిపోక కట్టుకోకపోవటం మాత్రమే. గౌరవసభ్యులు యూనిట్ కాస్ట్ పెంచమని చెప్పారు. యూనిట్‌కాస్ట్ పెంచే విషయమై గవర్నమెంట్ ఈనాడు పరిశీలిస్తోంది. దాంట్లో ఏవిధంగా చేయాలనేది ఆలోచిస్తున్నాము. ఆ జిల్లాలోనే కాకుండా మిగిలిన జిల్లాలో డ్వాక్రా గ్రూప్స్‌కు కూడా ఇస్తున్నారని అంటున్నారు. 22 జిల్లాలకు ఇవన్నీ ఇవ్వటం జరిగింది. డ్వాక్రా గ్రూప్స్ ఎలాట్‌మెంట్ కూడా ఐ.ఎ.వై. అప్‌గ్రెడేషన్ స్కీమ్ క్రింద, స్టేట్ గవర్నమెంట్ సబ్సిడి రెండూ కలిపి ఇస్తున్నారు కాబట్టి

ఆ జిల్లాలో ఉన్నటువంటి ఎమౌంట్స్‌నుబట్టి ఇవ్వటం జరిగింది. జిల్లాలవారీగా చూస్తే శ్రీకాకుళంలో 740, విజయనగరంలో 784, విశాఖపట్టణంలో 1000, ఈస్ట్‌గోదావరిలో 1000, వెస్ట్‌గోదావరిలో 1000, కృష్ణాలో 1000, గుంటూరులో 1000, ప్రకాశంలో1000, నెల్లూరు జిల్లాలో 1000, చిత్తూరు జిల్లాలో 913, కడప జిల్లాలో 520, అనంతపురం జిల్లాలో 920, కర్నూలు జిల్లాలో1000, మహబూబ్‌నగర్ జిల్లాలో 1000, రంగారెడ్డిలో 672, మెదక్‌లో 886, నిజామాబాద్‌లో 1000, ఆదిలాబాద్‌లో 1000, కరీంనగర్‌లో 1000, వరంగల్‌లో 1000, ఖమ్మంలో 1000, నల్గొండ జిల్లాలో 1000 ఈవిధంగా 'గృహిణి' స్కీమ్‌క్రింద ఎలాట్‌మెంట్ ఇవ్వటం జరిగింది. ఆ ప్రాసెస్ అంతా జరగుతోంది. గైడ్‌లైన్స్ ఇచ్చాము. బ్యాంక్స్‌తో టైఅప్ చేసి ఆ కార్యక్రమం చేయటం జరుగుతోంది.

వరదరాజులురెడ్డిగారు మిగిలిన సభ్యులు మాట్లాడుతూ మంత్రిగారి ఊరిలో కొన్ని వందల ఇళ్లు ఇచ్చారని, కొన్ని కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని చెప్పారు. అది వాస్తవం కాదు. మంత్రి గ్రామంలో అవినీతి జరిగినా, ఎక్కడ అవినీతి జరిగినా చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వరదరాజులురెడ్డిగారు చెప్పినట్లుగా వందల ఇళ్లు నేను ఇవ్వటం జరగలేదు. నేను వచ్చిన తరువాత కోట్ల రూపాయలు దుర్వినియోగం అయిందనే మాట కూడా వాస్తవం కాదు. ఎక్కడైనా వారు చెప్పినట్లుగా అవినీతి జరిగితే దానిపై ఎంక్వైరీచేసి తప్పకుండా చర్య తీసుకోవటం జరుగుతుంది. పేదవారి కోసం ఈనాడు ఇచ్చే పక్కాగృహాలు దుర్వినియోగం అయితే ప్రభుత్వం పెట్టే ప్రతి పైసాపై ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, అదేవిధంగా ఎమ్.ఎల్.ఎ.గా ఉండే గౌరవసభ్యుడు ఎవరైనా తప్పు చేస్తే వారిపై నెగెటివ్‌గా వస్తుంది. దానివల్ల లాభం జరగకపోగా పూర్తిగా నష్టం జరుగుతుంది. కాబట్టి ఆవిధమైన ఆలోచన చేయకూడదు. ఆవిధంగా ఎక్కడైనా జరుగుతుంటే ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకుని అవినీతి జరగకుండా సక్రమంగా జరగటానికి వీలుగా చర్యలు తీసుకోవాలి. ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చేసే దీంట్లో ఈవిధంగా జరిగితే గవర్నమెంట్‌కు, లోకల్‌గా ఉండే ప్రజాప్రతినిధులకు చెడ్డపేరు వస్తుంది. ప్రజలలో ఉన్నవారు, సమాజంలో బాగా పేరు రావాలనుకునేవారికి అది జరిగితే సహించే ప్రసక్తే లేదు. అన్ని చర్యలు తీసుకుంటామని సభద్వారా మీ అందరికీ తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈ స్కీమ్‌గురించి మంత్రిగారు డీటెయిల్డ్‌గా చెప్పారు. ఒక ఇన్నోవేటివ్ స్కీమ్ క్రింద డ్వాక్రా మహిళల కోసం 'గృహిణి' స్కీమ్ తీసుకుని చేయటం జరిగుతోంది. ఇందుకోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.7,500, మనం రూ.2,500 సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన రూ.30,000 బ్యాంక్‌లోన్ ఇప్పించి, మొత్తం కలిపి రూ.40,000తో ఈ స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఇళ్లు కావాలన్న వారికల్లా ఇళ్లు ఇప్పించగల ఇన్నోవేటివ్ స్కీమ్ ఇది. గవర్నమెంట్ గ్యారంటీ కూడా లేకుండా డ్వాక్రా గ్రూప్‌లే గ్యారంటీ ఇచ్చి ముందుకుపోయే పరిస్థితి ఉన్నది.

మిత్రులు వివేకానందరెడ్డిగారు ఇప్పుడు సభలో లేరు. వారు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్‌లకు సెల్‌ఫోన్‌లు కూడా ఇస్తున్నారు, అవి అవసరమా అని అడిగారు. డ్వాక్రా గ్రూపులగురించి కొంత చులకనగా మాట్లాడినప్పుడు నాకు బాధ కలుగుతుంది. వాస్తవాలు ఈ సభ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ విషయాలను సభ ముందు ఉంచుతున్నాను. మనకు మొత్తం 4,36,579 సంఘాలు ఉన్నాయి. 58,00,500 మంది సభ్యులు ఉన్నారు. ఈనాడు వేరియస్ టైమ్స్‌లో మనం వారికి ఇచ్చింది రూ.625 కోట్ల రివాల్వింగ్ ఫండ్ కాగా ఈనాడు వారివద్ద రూ.1,411 కోట్ల రివాల్వింగ్ ఫండ్ ఉంది. రూ.1,411 కోట్లు సొంత డబ్బు ఉన్న ఆర్గనైజేషన్ ఏదైనా ఉందంటే అది మొట్టమొదటగా డ్వాక్రాయేనని మీకు తెలియచేస్తున్నాను. యావరేజ్ సేవింగ్స్ పర్ గ్రూప్ రూ.1939, యావరేజ్ గ్రేడ్స్ పర్ గ్రూప్ రూ.29,221, యావరేజ్ కార్పస్ ఫండ్ రూ.32,376 వారివద్ద ఉన్నది. ఇందులో సభ్యులు ఉన్నవారు చాలా పేదవారు. వారందరినీ ఎనలైజ్ చేస్తే ఎస్.సి.లు 17%, ఎస్.టి.లు 5.2%, బి.సి.లు 54%, మిగిలినవారందరూ 23.8% ఉన్నారు. వీరందరూ పేద మహిళలే, చదువుకోని మహిళలే. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారంతా కూడా పట్టుదలతో ముందుకు వచ్చి ఈ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసుకుని 'గృహిణి' వంటి ఎఫెక్టివ్ కార్యక్రమాలను తీసుకుని ముందుకుపోగలుగుతున్నారు. కొన్ని సర్వేలు ఈ ఆర్గనైజేషన్ ఎంత స్ట్రాంగ్‌గా ఉందో తెలియచేస్తున్నాయి. ఓ.ఆర్.జి. మార్గ్,

నాబార్డ్ మొదలగువారు కొన్ని సర్వేలు కండక్ట్ చేశారు. డ్వాక్రా గ్రూపుల్లో ఉండే మహిళలు 98% మంది ప్రతినెల సేవింగ్స్ చేస్తున్నారని, రోజుకు ఒకసారి వీరంతా కూర్చుని ఏవిధంగా చేయాలనేది వారికివారు చర్చించుకుని కార్యక్రమాలు చేపడుతున్నారని ఆ సర్వేలు చెబుతున్నాయి.
ఉ. 10.00

అదేమాదిరిగా 98 శాతం మంది small family nominee విధానాన్ని పాటిస్తున్నారు. ఆవిధంగా 98 శాతం డ్వాక్రా గ్రూప్ మహిళలు కుటుంబ నియంత్రణ పాటిస్తూ ముందుకుపోతున్నారు. ఇమ్యూనైజేషన్ విషయానికి వస్తే ఈ గ్రూప్ మహిళలు వంద శాతం ఇమ్యూనైజేషన్‌చేయిస్తున్నారు. అదేవిధంగా డికేడల్ గ్రోత్ రేట్ జాతీయ స్థాయిలో 2.5 శాతం మాత్రమే తగ్గితే ఆంధ్రప్రదేశ్‌లో 10.5 శాతం తగ్గిందంటే దానిక్కారణం ఈ డ్వాక్రా గ్రూప్ మహిళలేనని తెలియజేస్తున్నాను. అదేవిధంగా కుకింగ్ గ్యాస్ కనెక్షన్లు ఈ గ్రూప్ మహిళలు 80 శాతం మంది తీసుకున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 80 శాతం డ్వాక్రా గ్రూప్‌మహిళలు 900 కోట్ల రూపాయల వరకు బ్యాంక్ లోన్స్ తీసుకున్నారు. వాటిని రీపేమెంట్ చేయడంలో ఇండస్ట్రీస్ రంగంతో సహా మరే రంగంలోనూ లేని విధంగా వీరి నుండి రికవరీ శాతం 98 శాతం వుంది. అందుకే బ్యాంకులు సాధారణంగా ఇచ్చే 12 శాతం వడ్డీ రేటును ఈ డ్వాక్రా గ్రూప్ మహిళలకు 12 శాతం నుండి 9.5 శాతానికి తగ్గించి ఇవ్వడానికి ముందుకొచ్చారు. అదే విధంగా ఈనాడు ఈ మహిళా గ్రూపులు 450 రకాలైన వివిధ ప్రొడక్ట్స్‌ను తయారు చేస్తున్నారు. వివేకానంద రెడ్డి గారు మాట్లాడుతూ వారికి సెల్ ఫోన్లు కూడా ఇచ్చే వ్యవహారం ఎంతవరకు వచ్చిందన్నారు. ఈనాడు వారు 450 రకాలైన ఉత్పాదనలు తయారు చేస్తూ నెలకు వెయ్యి నుండి మూడు వేల వరకు ఆదాయం సంపాదించుకోగలుగున్నారు. వారి ఆదాయం పెంచడం కోసం అవసరమైతే సెల్ ఫోన్లు కూడా ఇవ్వాలనుకుంటున్నాము. ఇవి వారి సొంతం కోసం కాకుండా కమ్యూనిటీగా వాడుకుం టారు. ఏన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ డ్వాక్రా మహిళల గురించి నిన్న కాంగ్రెస్ పార్టీ వారు విమర్శిస్తూ మాట్లాడడం జరిగింది. వారు నీతి, నిజాయితీతో నిరంతర శ్రమతో కష్టపడి పని చేస్తూ మంచి నాయకత్వాన్ని అలవరచుకొని ఆదర్శంగా వుంటే అలాంటివారిని చూసి మనం నేర్చుకోవలసిన అవసరముంది. అలాంటి వారి గురించి తప్పుగా మాట్లాడి వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా జోక్‌గా గాని, నవ్వులాటగా గాని మాట్లాడి వారిని నష్టపరచడం ఎంత మాత్రం మంచిది కాదు. వీలైతే మీకు చేతనైన సహాయం చేయండి. అంతే కాని వారిని అడ్డు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, వారి గురించి తప్పుగా కామెంట్స్ చేయవద్దని మరొకసారి కోరుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు క్వశ్చన్ సరిగా చూసినట్లు లేదు. ప్రస్తుతం ఈ హౌస్ ముందున్నవి రెండు క్వశ్చన్స్. ఆ రెండు క్వశ్చన్స్ కూడా హౌసింగ్‌కు సంబంధించినవి. హౌసింగ్ తప్ప మిగతాదంతా మాట్లాడారు. అదొక్కటి తప్ప మిగిలిన విషయాలన్నీ మాట్లాడారు. అధ్యక్షా, సమయం దుర్వినియోగం చేసింది ఎవరనేది కళ్లకు కట్టినట్లు మీ దృష్టికి వచ్చింది కదా! నిన్న కాని ఈ రోజు కాని సభా సమయాన్ని వృథా చేసింది నూటికి నూరు పాళ్లూ మేము కాదు అధికార పక్షమని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, సమస్యల్లా...హౌసింగ్‌కు సంబంధించి. 1999వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి సంవత్సరం ఏడు లక్షలు ఇళ్లు కట్టిస్తామని వాగ్దానం చేశారా, లేదా? సంవత్సరానికి ఏడు లక్షల చొప్పున గడచిన మూడున్నర సంవత్సరాలకు ఇరవై నాలుగో, ఇరవై ఐదో లక్షల ఇళ్లు కట్టవలసివుంది. మీరు ఇప్పటికి నాలుగు లక్షల ఇళ్ల కంటే ఎక్కువ కట్టని మాట వాస్తవమేనా? అట్లాగే తీవ్రమైన కరువుతో వున్న ప్రస్తుత పరిస్థితుల్లో లబ్దిదారులకు బకాయిలు కట్టమని అడగడం న్యాయమా? ఈ కరువు పరిస్థితుల దృష్ట్యా అయినా బకాయిలు అడిగే కార్యక్రమాన్ని పూర్తిగా ఆపేస్తారా? ఇప్పుడున్న యూనిట్ కాస్ట్ రు.17,500/-లు ఏమాత్రం చాలడం లేదండీ! ఈ యూనిట్ కాస్ట్‌ను రు.40 వేలకు పెంచడానికి తగు చర్యలు తీసుకుంటారా? అట్లాగే కడప జిల్లాకు సంబంధించి చాలా మంది గౌ.సభ్యులు స్పెసిఫిక్‌గా allegations పెట్టారు అక్కడ చాలా దుర్వినియోగం జరిగిందని. కడప జిల్లాకు సంబంధించి Housing Department లో జరిగిన దుర్వినియోగం వెలికి తీయడానికి ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపిస్తారా? ఎక్కడైనా rehabilitation క్రింద చేపట్టే హౌసింగ్ ప్రోగ్రామ్‌లో

డబ్బు వసూలు చేయకపోవడం ఆనవాయితీ. సుప్రీమ్ కోర్టు కూడా అలా వసూలు చేయరాదని చెప్పింది. కాని హైదరాబాదు నగరంలో చేపడుతున్న నందనవనవం ప్రాజెక్టు క్రింద రు.40వేలు, రు.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దానిని ఇప్పటికైనా ఆపుతారా? ఇచ్చిన వాగ్దానం మేరకు గడచిన మూడున్నరేళ్లలో దాదాపు 24, 25 లక్షల ఇళ్లు కట్టవలసివుండగా ఇప్పటికి నాలుగు లక్షలు కూడా కట్టలేదు. కాబట్టి మిగిలిన20 లక్షల ఇళ్లను ఈ సంవత్సరంలో అయినా కడతారా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, క్వశ్చన్ ఒకసారి చూస్తే... గృహిణి పథకం క్రింద డ్వాక్రా సంఘాల మహిళలకు గృహాలను కేటాయిస్తున్న విషయం వాస్తవమేనా? అయినచో, ఆ పథకం క్రింద నెల్లూరు జిల్లాలో మహిళలకు కేటాయించిన గృహాల సంఖ్య ఎంత? అని వుంది.

శ్రీ డి.నాగేందర్ః అధ్యక్షా, ఆ క్వశ్చన్ కంటే ముందున్న క్వశ్చన్ కూడా చదవమనండి. ఆ రెండు క్వశ్చన్లను క్లబ్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రి గారు హౌసింగ్‌కు సంబంధించిన అన్ని డిటెయిల్స్ చెప్పారు. డ్వాక్రా మహిళలకు కేటాయించిన ఇళ్ల గురించి ప్రస్తావన వచ్చింది కాబట్టి డ్వాక్రా మహిళలు ఏవిధంగా strengthen అయ్యారు, ఏవిధంగా వారికి repayment capacity వచ్చింది, ఏ విధంగా ఈ హౌసింగ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి డ్వాక్రా గ్రూపులు గ్యారంటీ ఇచ్చే పరిస్థితికి చేరుకున్నారన్న వివరాలు నేను చెప్పడం జరిగింది. దాన్ని irrelevant అనడం సమంజసం కాదు హౌసింగ్ ప్రోగ్రామ్ చేపట్టడానికి కావలసిన బడ్జెట్ వుంది. ఎవరెన్ని మాట్లాడినా వాస్తవాలు ఇలా వున్నాయి. 1995 వరకు ఆంధ్ర రాష్ట్రంలో కట్టిన ఇళ్ల సంఖ్య 19,84 వేలు కాగా 1995 నుండి 23 లక్షల, 4 వేల 529 ఇళ్లు కట్టడం జరిగింది. ఈ విధంగ ఆ భారత దేశంలో ఇంత పెద్దయెత్తున ఇళ్లు కట్టే కార్యక్రమాన్ని ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో తప్ప మీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న అన్ని రాష్ట్రాలలో కలిపినా కూడా ఇన్ని ఇళ్లు కట్టలేదని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. అదేవిధంగా Weaker Section Housing కు 2001-02లో రు.429 కోట్లు, 2002-03లో రు.517కోట్లు, 2003-04లో రు.534 కోట్లు పెట్టాము. అయితే ఇప్పుడే మిత్రులు చెప్పారు. ఇటీవలి కాలంలో వరుసగా కరువులు ఏర్పడడం వల్ల చాలామంది రీపేమెంట్ బకాయిలు సరిగా చెల్లించలేని పరిస్థితుల్లో వున్నారు. అందువల్ల ఆలస్యమువుతున్నది తప్ప గవర్నమెంట్ బడ్జెట్ లేకపోవడం వల్ల కాదని తెలియజేస్తున్నాను.
ఉ.10.10

ఆత్మ విమర్శ చేసుకోవలసింది మీరే, మేము కానే కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న అన్ని రాష్ట్రాలలో ఎన్ని ఇళ్లు కట్టారో అన్ని ఇళ్లను మన ఒక్క రాష్ట్రంలో కట్టాము. నాబార్డు క్రింద హడ్కో నుంచి, మిగతా ఏజన్సీల నుంచి తీసుకున్న డబ్బును ప్రతి సంవత్సరమూ తప్పకుండా పే చేయాలి. పే చేయకపోతే డబ్బులు రావు. బెనిఫీషియరీస్ ఫెయిల్ అయి, వాళ్లు కట్టకపోతే ప్రభుత్వమే దాన్ని పే చేసి మళ్లీ రుణాలు తీసుకొచ్చి ఈ స్కీమును కంటిన్యూ చేస్తున్నాం, తెలుగుదేశం ప్రభుత్వం డిటర్‌మైండ్‌గా వుంది, తప్పకుండా ఈ స్కీమును కంటిన్యూ చేస్తూ ముందుకు పోతామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, తమరి ద్వారా గ్రౌండ్ రియాలిటీస్‌ను మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చి వాటికొరకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఒటిఎస్‌లో వడ్డీలు తీసేసి తీసుకున్నా నెలనెలా నూరు, నూట ఇరవై రూపాయల చొప్పున ఈ ఇన్‌స్టాల్‌మెంట్ వుంటే పే చేయవచ్చు. కాని క్రింది స్థాయిలో వుండే వాళ్లు నెలనెలా తీసుకోకపోవడం వల్ల అవి పేరుకపోతున్నాయి. కరువున్న ప్రాంతాలలో తీసుకోమని చెప్పడం లేదు కాని, వేరే ప్రాంతాలలో మాత్రం రెగ్యులర్‌గా తీసుకుంటే బాగుంటుంది. చిన్నచిన్న మంత్లీ ఇన్‌స్టాల్‌మెంట్స్ అయితే వారికి సరిపోతుంది, దాని మీద శ్రద్ధ పెడతారా? రెండవది, హౌసింగ్ విషయంలో పేమెంటు చాలా లేటు అవుతోంది.. మీకు కూడా తెలుసు. కారణాలేమైనా చిన్న ఇళ్లు అయినా 8 నెలలకు కూడా

పూర్తి కావడం లేదు. సరిగా కడితే రెండు నెలల్లో పూర్తి చేయవచ్చు . ఉదాహరణకు కృష్ణ గారి నియోజకవర్గంలో ఒక ఏరియాలో రెండు నెలల్లో యాభై ఇళ్లు పూర్తి చేశారు. కాబట్టి మోడల్‌గా కొన్ని కాలనీలను తీసుకుని సకాలంలో ఇళ్లు పూర్తి చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సిమెంటు, స్టీలు, కార్‌పెంట్రీ మొదలైనవన్నీ కూడా పెరిగాయి కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకుని ఇళ్ల సంఖ్యను తగ్గించైనా వ్యాల్యూను పెంచడానికి ప్రయత్నం చేస్తారా? బ్యాంకులు కొన్ని చోట్ల సహకరించడం లేదు. వ్యాంబే, గృహిణి స్కీములకు సంబంధించి బ్యాంకులు ముందుకు రావడం లేదు. గతంలో స్టేట్ లెవెల్ మీటింగును దాని మీద ఏర్పాటు చేశారు. ఆవిధంగా మరొకసారి మీటింగును కాల్ ఫర్ చేసి బ్యాంకులు ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, పది వేల రూపాయల సబ్సిడీతో, సెంట్రల్ గవర్నమెంటు అదే విధంగా సెంట్రల్ గవర్నమెంటు ఫండ్స్ కలుపుకుని మొత్తం రు. 40 వేలతో ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది చాలా మంచి స్కీము. అయితే దానికి విధిగా ఓపెన్ ప్లాటు కావాలి లేదా రిజిస్ట్రేషన్ కావాలి, లేదా గవర్నమెంటు ఇచ్చిన ప్లాటైనా వుండాలి, అదే విధంగా ఒకే దగ్గర వుండాలనే కొన్ని రీస్ట్రిక్షన్స్ పెట్టడ ం వల్ల కొంత ఇబ్బంది వుంది. ఎవరైనా సరే, వున్న గుడిసెను గాని, పెంకుటిల్లును గాని తీసేసి కొత్త ఇళ్లు కట్టుకోవడానికి అవకాశం ఇస్తే వాటి ఎగ్జిక్యూషన్ ఈజీగా వుంటుంది. డ్వాక్రా గ్రూపుల వారరదరూ కూడా ఒకే దగ్గర వుండరు. రాబోయే రోజుల్లో ఈ సమస్య ఎదురవుతుంది కాబట్టి దాన్ని సరిజేసి ఎవరైనా సరే వున్న ఇళ్లను మార్చి, స్కాటర్డ్ ఇళ్లు అయిన సరే, కొత్త ఇళ్లు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలి. గవర్నమెంటు కొన్ని క్వార్టర్స్‌ను కట్టింది, ఎవరికోసం అయితే కట్టారో వాళ్లు ఆ ఇళ్లల్లో నే వుండరు. వాళ్ల పేర్ల పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని గతంలో ప్రభుత్వం చెప్పింది. అది ఇంకా పూర్తి కాలేదు. వన్ టైము క్రింద పే చేయడానికి వాళ్లంతా సిద్ధంగా వున్నారు. చాలా డబ్బు రావడానికి అవకాశం వుంది. కాబట్టి దీన్ని కూడా చేయాలి. హైదరాబాదు సిటీలో వ్యాంబే స్కీముకు సంబంధించి ప్లేస్ ప్రాబ్లం వుంది. పొరుగున వున్న రంగారెడ్డి జిల్లా లో ప్రభుత్వ భూమి వుంది. ముందు అక్కడ ఇళ్లను నిర్మించండి, ఆ తర్వాత ఇక్కడి నుంచి మురికివాడలను అక్కడికి షిఫ్ట్ చేస్తే సమస్యలుండవు. ఆ రకంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, అధికార పక్ష సభ్యులైన బుచ్చయ్య చౌదరిగారి చెప్పినట్లు యూనిట్ కాస్ట్‌ను పెంచవలసిన అవసరం వుంది. కొంతమంది ఎస్.సి, ఎస్.టి., బిసి లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోకుండానే వదలేస్తున్న పరిస్థితి వుంది. ఐఏవై నే ప్రిఫెర్ చేస్తున్నారు మనం ఇచ్చే దాని మీద విరక్తి చెంది. బకాయిలను కూడా నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. వాటిని ఆప వలసిన అవసరం వుంది. 80శాతం గ్రూపులకు ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. 4.5లక్షలలో 80 శాతమంటే మూడు లక్షల వరకు వుంటుందని అనుకుంటున్నాను. కాని మంత్రిగారు ఇచ్చిన ఆన్సర్‌లో అది లేదు. సగం గ్రూపులే వున్నాయి. వాస్తవంగా గ్రౌండ్ రియాలిటీస్ చూస్తే బ్యాంకర్స్ సహకరించడం లేదు. నేను స్వయంగా చెప్పినా సరే, మా మండల అధికారి చెప్పినా బ్యాంకర్స్ డబ్బును ఇవ్వడం లేదు. లబ్ధిదారుల భర్తలో, కొడుకులో అప్పులు జేసి వుంటే వాటిని అందులో డెడక్ట్ చేసుకుని ఇస్తున్నారు. ఇబ్బందికరమైన పరిస్థితి వుంది. మనం ఇచ్చే పది వేలతో ఏదో కొంత పని చేసుకునే వాళ్లు చేసుకుంటున్నారు. వలస వెళుతున్న వారికి సెకండరీగా ఉపయోగపడుతోంది మనం ఇచ్చేది. ప్రైమరీగా ఉపయోగపడే విధంగా చేయండి. బ్యాంకర్స్ ముందుకు రావడం లేదు, ఆ విషయాన్ని పరిశీలించండి. కేటాయింపులు అసలు జరుగలేదని అనడం అన్యాయమన్నారు. కేటాయింపులు జరిగాయా? నేను స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ ఇస్తాను కావాలంటే. కేతుపల్లి మండలంలో అసలు వాడు ఇళ్లు పూర్తి చేయలేదు, లింటల్ వరకు కూడా రాలేదు, రుణాల వసూలుకు సంబంధించి నోటీసులు పంపించారు. దీనికి సంబంధించి గతంలో శ్వేతపత్రం విడుదల చేశారు. దాని విషయమై ఒకసారి హౌస్‌లో కూడా చర్చించాం . అదే విధంగా ఇప్పుడు కూడా ఇళ్లు పూర్తి కాకుండా వున్న విషయం గురించి అటువంటి శ్వేతపత్రాన్ని విడుదల చేయండి .

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ప్రశ్న డీవియేట్ అయితే వెంటనే మైక్ కట్ చేయండి. గౌరవ ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నారు. ఇందులో ఎటువంటి కాంట్రోవర్సీ లేదు. ఈనాడు హైదరాబాదు సిటీలో – అర్బన్ ఏరియా కాబట్టి యూనిట్‌కు రూ. 60వేలు పొందుతున్నాం . అందులో 30శాతం సబ్సిడీ వస్తోంది, రూ. 24వేలు బ్యాంకు ద్వారా వస్తోంది, రూ 6వేలు బెనిఫిషియరీ పెట్టుకుంటున్నాడు. ఈవిధంగా పొందడం చూస్తే మేము చాలా అదృష్ట వంతులమని అనుకుంటున్నాను. ఐడెంటిఫై చేసిన మురికివాడలకు ఒకసారి ముఖ్యమంత్రిగారు సర్‌ప్రైజ్ విజిట్ గాని, మరొక కార్యక్రమానికి గాని వచ్చినపుడు, ఆ ప్రాంతంలో వెళుతుంటే ఆపి తీసుకెళ్లాను. అక్కడ ఒక బిల్డింగ్ కూలిపోతే ప్రతి ఒక్కరికి రూ. 60వేలు మేము డిమాండ్ చేస్తే ఇస్తామన్నారు కాని అక్కడ ఇంతవరకు రిహాబిలిటేషన్ జరుగులేదనే విషయాన్ని చెబుతున్నాను. నందనవనం ప్రాజెక్టు క్రింద ఓవర్‌నైట్‌లో 12 వందల కుటుంబాలను షిఫ్ట్ చేశారు. వాళ్లను ప్రభుత్వం రిహాబిలిటేట్ చేయడంలేదని, ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదనే విషయం మా దృష్టికి వచ్చింది. మా సిఎల్‌పి నాయకులు రాజశేఖర్ రెడ్డిగారు జనవరి ఒకటో తేదీన ఆ ప్రాంతాన్ని విజిట్ చేశారు. అప్పుడు వాళ్లు వ్యక్తం చేసిన ఆవేదనను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం . కాబట్టి కనీసం రిహాబిలిటేషన్ క్రింద చేసిన వాళ్లకైనా ఫ్రీగా ఇళ్లు ఇస్తారా? లేదా? అని కాంగ్రెస్ పార్టీ తరపున కేటగారికల్‌గా అడుగుతున్నాము.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మేము అడిగిన ప్రశ్నలను కొంచెం నోట్ చేసుకోమనండి లేదా వాటిని గమనంలోనైనా వుంచుకోమనండి. చాలా స్పెసిఫిక్‌గా అడిగాము. పోయిన 1999 సంవత్సరంలో జరిగిన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం ఏడు లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పిన మాట వాస్తవం అవునా? కాదా? ఈ అసెంబ్లీలో మీరు పెట్టిన ఎకనామిక్ సర్వే రిపోర్టు ప్రకారమే పేజీ 196 లో చెప్పారు, 2000–2001 లో 1,43,606 ఇళ్లు, 2001–2002 లో 2,12,050 ఇళ్లు, 2002–2003 లో 31.10.2003 వరకు ఏడు నెలలకు 1,76,693, ఒక వేళ మిగతా అయిదు నెలలకు సంబంధించి మరో 70వేలు కలుపుకున్నా – 5.31 లక్షలకు మార్చి వరకు ఈ 70వేలు కలుపుకున్నా అది ఏడు లక్షల ఇళ్ల కంటె తక్కువగానే వుంటుంది.

ఉ.10.20

అధ్యక్షా, మూడు సంవత్సరాలకు ఆరు లక్షలు కట్టామని చెబుతున్నారు. I am taking about April, 2000. అటువంటి అప్పుడు మీరు చెప్పిన మూడు సవత్సరాలకు ఏడు లక్షల ఇళ్ల చొప్పున సంవత్సరానికి అంటే మూడు సంవత్సరాలకు ఇరవై లక్షల ఇళ్లు కట్టవలసి వుంటే మీ లెక్క ప్రకారం ఆరు లక్షలు, అంటే తక్కువ. IAY మరియు మిగితా ప్రోగ్రామ్స్ అంటే బి.డి కార్మికులకు సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చినవి అన్ని కలుపుకొని ఆరు లక్షలు. రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి not even four lakhs వుంటుందో లేదో నాకు అనుమానం . అప్పుడు మీరు చెప్పిన వాగ్దానం మీరు నిలబెటుకోకపోవడం వాస్తవమా కాదా? ఆరు లక్షల ఇళ్లకు కనీసం రెండు లక్షలు కూడా కట్టించకుండా వుంటే కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ అన్ని కలుపుకొని మీ targets లో మీ performance కనీసం one-third అయినా లేకపోతే మీరు రాష్ట్రప్రజలకు క్షమాపణ చెప్పవలసి వుంటుంది. కనీసం ఇప్పటికైనా వచ్చే సంవత్సరంలో 2003-2004 సంవత్సరానికి అయినా మీరు కట్టించవలసిన ఏడు లక్షలతోబాటు బ్యాక్‌లాగ్ గా వున్న పద్దెనిమిది లక్షల ఇళ్లు కట్టడానికి ఇప్పటికైనా ముందుకు వస్తారా లేదా? నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. నాకు మీరు జవాబు చెప్పండి. డ్వాక్రా మహిళలకు సంబంధించి, మహిళలందరికి సంబంధించి వాళ్లను ముందుకు తీసుకుపోయే కార్యక్రమం ముందుకు రావాలని కోరుతున్నాను. డ్వాక్రా స్కీమ్ ఇంప్లిమెంట్ చేసింది ఎవరో మనందరికి తెలుసు. శ్రీ పి.వి. నరసింహరావు గారు ప్రధాన మంత్రిగా వుండగా చేశారు. దానిగురించి డ్వాక్రా మహిళల గురించి సాధికారతగా ఇంకా ఎక్కువ పెంచవలసి వుంటుంది. ఇంకా గొప్పగా, ఇంకా పెద్దఎత్తున చేయమని కోరుతున్నాను. ఇది ఇలా లేకపోవడం చాలా దురదృష్టకరం . State gross domestric forest మొత్తం తగ్గిపోతుంది. నేను చాలా స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. Unit cost, number of houses పెంచుతారా లేదా? ఇప్పుడు వున్న కరవు పరిస్థితి దృష్ట్యా మీరు బకాయిల వసూళ్లు నిర్బంధంగా ఆపివేస్తారా లేదా?

నాగేందర్ గారు అడిగినట్లు నందనవనం అనేది పూర్తిగా రిహాబిలిటేషన్ స్కీమ్ కాబట్టి అక్కడ మీరు బకాయిలు మానుకుంటారా లేదా? తరువాత చాలా paradoxes వున్నాయి. గ్రామాలలో గడచిన కొన్ని సంవత్సరాలలో బీద వారికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. అవి గవర్నమెంటు వారే కట్టించి ఇవ్వాలి కదా. వారు కట్టించుకోలేనటువంటి పరిస్థితి వుండగా MROలు ఇళ్లు కట్టుకోలేదని వారి ఇళ్ల స్థలాలను cancel చేస్తామన్నారు. ఇది ఎంత పారడాక్స్ అంటే బీద వాళ్లు వాళ్లంతట వాళ్లు ఇళ్లు కట్టుకోలేరు కదా. అలా cancel చేయడం అన్యాయం కదా. కనీసం ఈ సంవత్సరం అయిన ఈ కార్యక్రమాన్ని మీరు పూర్తి చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్ర నాయుడు గారు: అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు enhancement పెంచితే బాగుంటుందని చెప్పారు. చాలా మంది సభ్యులు కూడా అడిగారు . 17,500 రూపాయలు చాలవు, ఇది పెంచితే బాగుంటుందని అది పరిశీలనలో వుంది. Appropriate time చూసుకొని announce చేస్తాము. డ్వా క్రా బ్యాంక్ ఏదైతే వుందో ఈ డ్వాక్రా గృహిణి ఇళ్లకు బ్యాంక్ లోన్ arrange చేయమన్నారు. అది కూడా రెవ్యూ చేస్తాము. దానిని కూడా టై అప్ చేయడానికి అవకాశం వుంది. Administration లో చాలా వరకు స్ట్రీంలైన్ చేశాము ఆ విధంగా కూడా పేమెంట్స్ కాని , ఇళ్ల నిర్మాణం విషయమై పేమెంట్స్ ఏ విధంగా ఇవ్వాలి అని supervision కూడా చేశాము. డీ సెంట్రలైజ్ చేశాము. దాని వల్ల చాలా వరకు మెరుగు అవుతుంది పేంబే ఇళ్లు రంగారెడ్డి జిల్లాలో ఇస్తే బాగుంటుందని ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. రు.7400 /- లాస్ట్ ఇయర్ శాంక్షన్ చేశాం . కాబట్టి ఎక్కడెక్కడ హౌజ్ సైట్స్ తీసుకుంటే అక్కడ కట్టే పరిస్థితి వుంది. నేను కూడా announce చేశాను. one time settlement క్రింద గవర్నమెంట్ ఎప్పటినుండో వున్న ఉద్యోగుల కోసం ఇవ్వాలని అది కూడా స్ట్రీంలైన్ చేశాము. హోం మినిస్టర్ గారిని, ఇంద్రసేనా రెడ్డి గారిని అడిగి ఏదైనా రిప్రజెంటేషన్ ఇచ్చి స్ట్రీంలైన్ చేయడం జరుగుతుంది. అదే విధంగా నోముల నరసింహయ్య గారు చెప్పింది, 80 % బ్యాంక్ లోన్స్ ఇవ్వలేదన్నారు. మా లెక్క ప్రకారం 98 % రీపేమెంట్ వచ్చింది. ఈ రోజు అందరికంటే 9.5 లోయెస్ట్ ఇంట్రస్ట్ రేటు ఎవరికి ఇస్తున్నామంటే అది డ్వాక్రా మహిళలకే. ఎందుకంటే రీపేమెంట్ పర్ఫెక్ట్ గా వుంది. SBI or Andhra Bank కాని ఈ రెండు ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ఇది ఇస్తారు. Misuse చేస్తునామన్నారు. ఏదైనా స్పసిఫిక్ కేస్ వుంటే తప్పకుండా action తీసుకుంటాము. అంతేకాని మొత్తం ప్రోగ్రామ్ని డైల్యూట్ చేయడం కరెక్టు కాదు. నాగేందర్ గారు మాట్లాడారు ముఖ్యమంత్రి గారు నాతో వచ్చారంటే మా వాళ్లు నవ్వారు. అంతవరకే గాని మీరు రాలేదని నవ్వడం లేదు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను మనము చూస్తున్నాము. బడ్జెట్లో పెట్టినప్పుడు election manifesto లో కూడా తెలుగు దేశం పార్టీ ఏదైతే రీపేమెంట్ వస్తుందో ప్రజలు కట్టిన డబ్బులు మరియు గవర్నమెంట్ ఇచ్చిన డబ్బులు రెండు కలిపి ఏడు లక్షల ఇళ్లు కట్టాలని ముందుకు వెళ్లాము. అయితే various కారణాల వల్ల బడ్జెట్ ఎక్కడా తగ్గించలేదు? నేను అదే రిపీట్ చేసింది. 2001-2002 లో 489 , 2002 -2003 లో 517, 2003 -2004 లో 534 ఖర్చు పెట్టాము. మనము నాబార్డ్ దగ్గర తీసుకొచ్చాము. వాళ్లకు డబ్బులు పే చేయకపోతే మొత్తం ఇచ్చే డబ్బులు కూడా స్టాప్ చేస్తారు. మీరు అర్థం చేసుకోవలసింది ఒకటి వుంది. పన్నెండు వందల కోట్ల రూపాయలు వీకర్ హౌజింగ్ societys క్రింద మాకు రావాలి. చాలామంది కట్టలేకపోయారు. కట్టలేనటువంటి వారినుండి మేము ఫోర్సిబుల్గా మేము వసూలు చేయలేదు. ఎందుకంటే కరవు వచ్చింది. నలుగై సంవత్సరాలుగా కరువు వుంది కాబట్టి కలెక్షన్ చేయలేదు. అయినా కూడా బడ్జెట్ పెంచుకొని ముందుకు పోతున్నాం . ఆ విధంగా చేసినటువంటి కొంత టార్గెట్లో ఇది అవ్వవచ్చు అంతేకాని commitment లు ఎక్కడా లేవు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా కూడా ఇంత పెద్దఎత్తున ఇళ్లు కట్టలేదు. మీరు దీనిగురించి ఏదైనా information వుంటే ఇవ్వండి. Information ఇవ్వగలిగితే చాలా సంతోషం . మేము పరిశీలిస్తాము. మనందరికి తెలుసు ఆంధ్రప్రదేశ్కు housing award క్రింద ఆంధ్రప్రదేశ్కు best performing State award వచ్చింది. దీనికి మీరు గర్వపడకుండా ఏవో మాటలు చెబుతున్నారు. మనము constraints లో ఎంత బాగా చేశాం, అని చెప్పగలిగితే మీకు మంచి పేరు వస్తుంది కదా. నేను ఎందుకు చెప్పాను అంటే డ్వాక్రా గురించి నిన్న ఇదే హౌజ్లో వాళ్లు కించపరిచే విధంగా మాట్లాడారు. నేను బాధపడి చెప్పాను

తప్పు దీనికి డీటెల్స్ అవసరం లేదు. హౌజింగ్‌లో కాని డ్వాక్రా కాని ఏదైనా బాగా చేశాం అంటే మేము చేశామని చెబుతున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు భారతదేశంలో మొత్తం ఎన్ని ఉన్నాయో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా అంతకంటే ఎక్కువ వున్నాయని చెప్పడం మనందరికి గర్వకారణమని నేను తెలియజేస్తున్నాను.

ఉ.10.30

1411 కోట్ల రూపాయలు, భారతదేశంలో ఎక్కడా రివాల్వింగ్ ఫండ్ లేదు, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో ఉంది . ఆ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం 7 సంవత్సరాల నుంచి స్ట్రీమ్‌లైన్ చేసింది. వారికి కనీస వసతులు ఇచ్చాం, ఈ విధంగా వారిని ప్రోత్సహించి ముందుకుపోగలుగుతున్నామని మీకు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది, డ్వాక్రా విషయంలోగాని, హౌజింగ్‌లోగాని వీకర్ సెక్షన్స్ కోసం గాని ఏమేమి చేయాలో చేయడానికి సిద్ధంగా ఉన్నామని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి వేణుగోపాల్‌రెడ్డిః- ప్రాణాలు పోయాయి, ఎన్ని ఇళ్లు ఇచ్చారు?

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ః- అధ్యక్షా, ఎన్నికల మానిఫెస్టోలో ప్రతి సంవత్సరం 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పి వాగ్దానం చేసినప్పుడు మీరు 7 లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారా లేకుంటే సంవత్సరానికి ఇన్ని కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెడతామన్నారా? వారి దగ్గరనుంచి రీపేమెంట్స్ వస్తేనే కడతాము, లేకుంటే లేదు అని ఏమైనా కమిట్‌మెంట్ ఇచ్చారా? ఈనాడు ఏరో ఒక విధంగా కారణాలు వెతుక్కోవడం, సంజాయిషీలు చెప్పుకోవడంతో సమస్యలు తీరవు. డ్వాక్రా మహిళలకోసం చాలా చాలా చెప్పారు. ఇదైనా చెప్పమనండి, అసలు డ్వాక్రా స్కీము పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉండగా ప్రారంభించింది కాదా? ఔనో, కాదో చెప్పమనండి.

(అంతరాయం)

ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన మహిళలలో చాలా గొప్ప నైతిక బలం ఉంది . అలాంటి నైతిక బలంవల్లే దూబగుంట నుంచి మొదలుపెట్టిన సారా వ్యతిరేక ఉద్యమం మొత్తం రాష్ట్రాన్ని దావానలంలా కాల్చివేసింది. అలాంటి మహిళలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏవిధంగా మోసం చేసిందో, మొత్తం సారా నిషేధానికి ఏవిధంగా గండికొట్టిందో మహిళాలోకం మరిచిపోలేదు. మహిళలను మీరు ఏమేరకు గౌరవంగా చూసుకొంటున్నారో చెప్పాలంటే మొన్న టోనీబ్లెయిం మహబూబ్‌నగర్‌కు వచ్చినప్పుడు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన చీరెలను ఆయన వెళ్లగా వెనక్కు తీసుకొన్న విషయం వార్తా పత్రికలు బాగానే ప్రచురించాయి. మన రాష్ట్రంలో మాదిరిగా మిగతా రాష్ట్రాలలో ఎక్కడైనా ఈ విధంగా ఇళ్లు ఇవ్వడం జరగలేదు అంటున్నారు. ఒక చిన్న విషయం మిగిలిన రాష్ట్రాలలో ఎక్కడైనా ప్రతి సంవత్సరం 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పారా? చెప్పి కట్టించకుండాపోయారా? కడియం నియోజకవర్గంలో రాజమండ్రి దగ్గర శాటిలైట్ సిటీని నిర్మిస్తామన్నారు, దానికి చంద్రానగర్ అని పేరు పెట్టారు. చంద్రాబాబు నాయుడుగారు ఉన్నా లేకపోయినా చంద్రబాబు నాయుడిగారి పేరు చిరస్మరణీయంగా నిలిచిపోవాలని 10 వేల ఇళ్లు కడతామని చెప్పి మూడు సంవత్సరాల క్రితం మునిసిపల్ ఎలక్షన్స్ ముందు ఇదే ముఖ్యమంత్రిగారు పునాది రాయి వేశారు. అయితే ఈమధ్యనే మా పార్టీవారు, స్థానిక శాసన సభ్యుడితో సహా పునాది రాళ్లున్న మూడు చోట్ల కూడా మూడు చెట్లు నాటించారు ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరుస్తుందేమో అని. అయినా ఏమాత్రం స్పందించలేదు. మీరు ఏవిధంగానైనా నవ్విపొండి, మాకేమి లెక్క అంటున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను, గత రెండు సంవత్సరాల నుంచి కట్టించవలసిన బ్యాక్‌లాగ్ ఇళ్లు 15 లక్షలు, దానితోపాటు ప్రస్తుత సంవత్సరం ఇవ్వవలసిన 7 లక్షల ఇళ్లు – మొత్తం 22 లక్షల ఇళ్లు కట్టిస్తారా లేదా? కరువులో ఇలాంటి ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేసినా బోలెడంత పని ఉంటుంది, ఉపాధి కలుగుతుంది, రాష్ట్రానికి సంబంధించిన పేద ప్రజలకు మేలు చేసినట్టు ఉంటుంది. అందువల్ల బ్యాక్‌లాగ్‌తో కలిపి ఈ సంవత్సరం ఎలాట్ చేసిన 7 లక్షల ఇళ్లను – అంటే మొత్తం 22 లక్షల

ఇళ్లను కట్టిస్తారా లేదా? లేదా ఈ రాష్ట్ర ప్రజలకు మేము ఎన్నికలప్పుడు వాగ్దానం చేశాము, ఆ వాగ్దానాలలో కనీసం మూడవ భాగమైనా నెరవేర్చలేకపోయామని ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెపుతారా లేదా?

డా. కె. లక్ష్మణ్ : అధ్యక్షా, నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని రెండు విషయాలు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. నేను గౌరవ ప్రతిపక్షనాయకులు వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారంత విశాల హృదయంతో మాత్రం ఈ కోర్కెలు కోరడం లేదు. రాష్ట్రమంతా ఈరోజున కరవుతో ఉంది. అందువల్ల లోన్స్ రికవరీని రీషెడ్యూల్ చేయడానికి ప్రభుత్వం ముందుకువస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. టోటల్‌గా అప్పులన్నిటినీ మాఫీ చేయమని అనడంలేదు. చిన్న కోరిక మాత్రం కోరుతున్నాను. రీషెడ్యూల్ చేసి వన్ టైం సెటిల్‌మెంట్‌కు కూడా కనీసం సంవత్సర కాలం పొడిగించినట్లయితే వారికి ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి ఆవిధంగా ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇక ఇంతకుముందు గౌరవనీయులు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్టు వాల్మీకి అంబేద్కర్ పథకాన్ని అమలుచేయాలంటే హైదరాబాదులో స్పేస్ ప్రాబ్లం ఉంది కాబట్టి ఆల్‌రెడీ ప్రభుత్వ స్థలంలో ఉన్నటువంటి డ్వాక్రా మహిళలకు గృహిణి పథకం క్రింద రూ. 40 వేలతో ప్రభుతవ్వం ఇళ్లు శాంక్షన్ చేస్తే బాగుంటుంది. హైదరాబాదులో స్పేస్ ప్రాబ్లం ఉంది కాబట్టి గ్రూప్ హౌజింగ్ స్కీమ్ క్రింద డ్వాక్రా మెంబర్స్ బెనిఫిట్ పొందాలంటే ఆ పరిధిలోకి తీసుకువస్తే బాగుంటుంది. అదేవిధంగా గత రెండు సంవత్సరాల క్రితం వరదలలో చాలామంది ఇళ్లు కోల్పోయారు, ప్రధానంగా నా నియోజకవర్గమైన ముషీరాబాద్‌లో చాలా మంది ఇళ్లు కోల్పోయారు. అక్కడ కూడా జాప్యం జరుగుతోంది. బాంబేలో రూ.30 వేల సబ్సిడీతో కేంద్ర ప్రభుత్వం ఒక చక్కటి పథకాన్ని ఇచ్చింది. ఇక్కడ స్పేస్ ప్రాబ్లం ఉంది కాబట్టి ఈ పథకం క్రింద ఇండ్లు మంజూరు చేసినట్లయితే హైదరాబాదులో 5 వేల టార్గెట్ ఏదైతే ఉందో దానిని పూర్తి చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు దయచేసి దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంతకుముందు ఇంద్రసేనారెడ్డిగారు అడిగినప్పుడు కూడా చెప్పాను. ఎక్కడా బలవంతపు వసూళ్లు లేవు. ఈరోజున రూ.1200 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఫోర్సిబుల్‌గా కలక్షన్స్ చేయడంలేదు కాబట్టే వచ్చే రికవరీస్ కూడా తగ్గాయి. రేపు కూడా ఫోర్సిబుల్ కలక్షన్స్ ఉండవని తెలియజేస్తున్నాను. ఒన్ టైం సెటిల్‌మెంట్‌కు ఒన్‌మోర్ ఇయర్ ఎక్స్‌టెన్షన్ అడిగారు, అది కూడా ఇస్తాం . రంగారెడ్డి జిల్లాలో గృహిణి మాదిరిగా ఇక్కడ రూ.40 వేలతో ఐ.ఎ.వై. క్రింద ఇవ్వవచ్చు, సైట్ ఉంటే ఇవ్వవచ్చు. రూ.50 వేలకు పోవచ్చు, ఇంకా ఎక్కువ పోవడానికి కూడా అవకాశం ఉంది. సబ్సిడీ మీద సీలింగ్ ఉంది కాని మిగిలిన వాటికి పోవచ్చునని తెలియజేస్తున్నాను. నేను చెప్పిందంతా సభలో ఉన్నవారంతా ఒప్పుకొంటున్నారు, ఎవరికి ఏమాత్రం అనుమానం లేదు. భారతదేశంలో ఇళ్లు కట్టే కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందనేది నిర్వివాదాంశం . ఈ విషయాన్ని ఎవరూ డిస్‌ప్యూట్ చేయలేదు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా పార్లమెంట్‌లో చెప్పినట్టు భారత దేశంలో ఎక్కువ ఇళ్లు కట్టించింది ఆంధ్ర రాష్ట్రంలోనే, ఒకప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ. 250లతో, రూ. 400 లతో గుడిసెలు కట్టే పరిస్థితి నుంచి ఈనాడు శాశ్వతమైన గృహాలను నిర్మించుకోగలుగుతాం అని నిరూపించగలిగింది తెలుగు దేశం ప్రభుత్వం అని చెప్పడం జరిగింది ఇది ఎవరూ మరచిపోలేరు. అదేమాదిరిగా ఈరోజు నేను చాలా స్పష్టంగా ఇంకొక మాట చెప్పాను. పేదవాళ్లు కష్టాలలో ఉ న్నారు, వారికి ఇళ్లు కట్టించాలి అని . మామూలుగా గవర్నమెంట్ ఆదాయాన్ని డిసైడ్ చేసినప్పుడు మనకు రావలసిన రికవరీస్ ఎంత, బడ్జెట్‌లో ఎంత పెడతారు – ఈ రెండూ చూసుకొని 7 లక్షల ఇళ్లు కడతామన్నారు. ఇక పరిస్థితి చూస్తే గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర కరవు ఉంది, ప్రతి సంవత్సరం కరవే ఉంది. అందువల్ల ఫోర్సిబుల్ కలక్షన్స్ చేయలేదు. ఒక లక్ష ఇళ్లకు సబ్సిడీ రూ. 70 కోట్లు అవుతుంది. ఈ రోజున మనం పెట్టిన డబ్బు చూస్తే 429,518,534. లోన్ తీసుకొన్న వారు తిరిగి చెల్లించాలి, అయితే వారు తిరిగి చెల్లించకపోయినా మనం హడ్కోకు చెలించడానికి బడ్జెట్‌లో పెట్టాం . ఎందుకంటే డబ్బు తీసుకొన్నవారు తిరిగి చెల్లించకపోతే డిఫాల్టర్స్‌వల్ల మళ్లీ డబ్బు రాదు కాబట్టే ముందు మనం పెట్టిన బడ్జెట్‌లోంచి హడ్కోకు పే చేస్తున్నాం, తరువాతే ఇళ్లు కడుతున్నాం . ఈనాడు ఇది ఒక కంటిన్యూస్ ప్రాసెస్. ఆరు సంవత్సరాలుగా హడ్కో ఆంధ్రప్రదేశ్‌ను ప్రశంసిస్తూ కంటిన్యూస్‌గా బెస్ట్ స్టేట్ ఎవార్డ్ ఇస్తే ఇంకా మీకు తృప్తిలేకుండా ఉంటే నేను ఏం

చెప్పాలో అర్థం కాకుండా ఉంది. ప్రపంచం మొత్తం అభినందిస్తున్నారు, భారతదేశం మొత్తం అభినందిస్తున్నారు, కాని కాంగ్రెస్ పార్టీవారు మాత్రం హర్షించలేకపోతున్నారు ......

(''షేమ్, షేమ్'' అని అధికార పక్ష సభ్యుల నుంచి)

అది వారి సాంప్రదాయం, వారి విజ్ఞతకే వదలిపెడుతున్నాను.

(కాంగ్రెస్ పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఉ.10.40

(అంతరాయం)

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎన్ని రకాలుగా మాట్లాడినా ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకొనే ఆలోచన మాకు లేనే లేదు అనే పద్ధతికి చాలా అన్యాయమైన పద్ధతిలో మాట్లాడుతున్నారు. సంవత్సరానికి 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి అందులో మూడవ భాగం చెప్పిన వాగ్దానం మేరకు నిలబెట్టుకోలేకపోయినందుకు.............

( '' షేమ్, షేమ్'' అని కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, బయట అపాయింట్‌మెంట్సు ఇచ్చాను, రెండు గంటలు ఈ సబ్జెక్టు మీద మీరు అవకాశం ఇచ్చారు. నేను సమాధానం చెప్పాను, కనీస మర్యాద లేకుండా సభ్యులుగా అమర్యాదగా మాట్లాడడం ఇది సభా సాంప్రదాయం కాదు. గౌరవంగా ఈసభను నడుపుకోవలసిన అవసరం వుందని నేను చెబుతున్నాను. సమాధానాలు అన్నీ చెప్పాను. వారి ఇష్టం వచ్చినట్లు వారు చేసుకోవచ్చు అబ్జెక్షన్ లేదు. కాని నేను బయకుపోయేటప్పుడు వెనకాల నుంచి వెకిలి చేష్టలు ఇది కాంగ్రెస్ పార్టీకి తగును తప్పా వేరే పార్టీ వారు ఎవ్వరు చేయలేరు. వారికి హుందా తనం లేదు, సభా గౌరవం లేదు, ఇక్కడ సభా నాయకుడని కూడా లేకుండా ఈ పార్టీలో ఇంకొకరైనా గుర్తించలేని పరిస్థితిలో వారు ఉన్నారు అంటే మీ పార్టీ యొక్క సంస్కృతి అని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. అధ్యక్షా, మీ పర్మిషన్‌తో నేను వెళుతున్నాను.

( '' షేమ్, షేమ్'' అని కాంగ్రెస్‌పార్టీ సభ్యుల నుంచి )

మేడమ్ స్పీకర్: మీరు ప్రొటెస్టు చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు ఉండాలా అండీ, కూర్చోండి.

డా. వై.ఎస్.రాజశేఖరెడ్డి: అధ్యక్షా, సభను ఎన్ని రకాలుగా తప్పుదోవ పట్టిస్తున్నారో అనే విషయం మీ కళ్ల ముందే కనబడింది. కాంగ్రెస్ పార్టీ అధికారలో ఉన్నప్పుడు 500, 2 వేల రూపాయలతో గుడిసెలు కట్టించారని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. 1980లో ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈయనగారు మంత్రిగా ఉన్నారు అది మర్చి పోతే ఎట్లా? ఆ రోజు ఈయనగారు మంత్రిగా ఉన్న విషయాన్ని మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని అనడం సభను తప్పు దోవను పట్టించే

ప్రయత్నం తప్ప మరొకటి కానే కాదు. ఇప్పటికి ముఖ్యమైన సమస్య కన్‌క్లూడ్ కాకముందే ** ★★ అది సభను అమర్యాద పర్చినట్లా? అది సభను అగౌరపర్చినట్లా, అధికార పార్టీ వైఖరికి నిరసనగా ఎన్నికల మ్యానిఫెస్టోలో బలహీనవర్గాలకు 7 లక్షల ఇళ్లు కట్టిస్తామని ఆచరణలో అందులో 30 శాతం కూడా కార్యాచరణలో నిలబెట్టుకోలేని దయనీయమైన ఈ ప్రభుత్వ పరిస్థితికి నిరసనగా కాంగ్రెస్ శాసన సభా పక్షం వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

(" షేమ్, షేమ్" అని అధికార పార్టీ సభ్యుల నుంచి)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పినా పేమెంటు విషయంలో, అవినీతి విషయంలో స్పష్టత రాలేదు. కట్టిన ఇళ్లు విషయంలో చేసిన వాగ్దానాలు విషయంలో స్పస్టత లేకుండా చేయడం అనేది ఓడ ఎక్కినదాకా ఓడమల్లయ్య అని ఓడ దిగి న తరువాత బోడిమల్లయ్య అనడం తప్పితే మరొకటి కాదు, దీనిని ప్రభుత్వం పరిశీలించకపోవడానికి నిరసనగా సిపిఎం పార్టీ తరుపున మేము వాకౌట్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పినా పేమెంటు విషయంలో, అవినీతి విషయంలో స్పష్టత రాలేదు. కట్టిన ఇళ్లు విషయంలో చేసిన వాగ్దానాలు విషయంలో స్పస్టత లేకుండా చేయడం అనేది ఓడ ఎక్కినదాకా ఓడమల్లయ్య అని ఓడ దిగి న తరువాత బోడిమల్లయ్య అనడం తప్పితే మరొకటి కాదు, దీనిని ప్రభుత్వం పరిశీలించకపోవడానికి నిరసనగా సిపిఎం పార్టీ తరుపున మేము వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఎం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, రాజమండ్రి నగరానికి సంబంధించి గౌరవ ప్రతిపక్షనాయకులు ఒక అవాస్తమైన విషయం చెప్పారు. చంద్రానగర్‌కి ఫౌండేషన్ వేసిన మాట యధార్ధమే, రాజమండ్రి నగరానికి 10 వేల ఇళ్లకు నిర్మాణానికి శాంక్షన్ చేసి ఇప్పటికి 5 వేల ఇళ్లకు అనుమతి ఇచ్చారు, దాంట్లో మొదటి ఫేజ్ క్రింద 3,200 ఇళ్లకు ఇచ్చారు. తప్పుడు అవగాహనకు వెళ్లడం తప్పా ఒక బ్రహ్మాండమైన పెద్ద స్కీమ్, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ లేనివిధంగా టేక్‌అప్ చేయడం జరిగింది. ప్రతిపక్షనాయకులు చెప్పింది అవాస్తవమని చెప్పి తెలియచేస్తున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:అధ్యక్షా, మన పార్లమెంటరీ సాంప్రదాయంలో సమయం అనేది పార్లమెంటరీ ప్రాక్టీస్ ప్రకారంగా జరగడం లేదు. Madam Speaker, I want to make a submission through you to this august House. ఈ సెషన్ అంతా చూస్తూవుంటే చెప్పవలసిన విషయాలు నాన్చి, నాన్చి చెబుతారు. సభలో అందరి హక్కులు హరించుకుపోతున్నాయి తమరు పార్లమెంటరీ ప్రిన్సిపుల్సుని ఇక్కడ జరిగేటట్లు చేయగల్గితే ఏ డిబేట్‌కు అయినా ఎన్ని గంటలు కేటాయిస్తారు? ఏ పార్టీకి ఎంత సమయం వస్తుంది తమరు కొంత సమయం విశాలంగా వారికి అందించుకోవచ్చు. The principle that governs is, all political parties will get time in proportion to their strength in the House. ఇది మేజర్ సమస్యగా అయిపోయింది. క్వొశ్చన్ అవర్ కూడా ఉండడం లేదు. డిబేట్ జరగడం లేదు. నిన్న ఫైనాన్సు మినిష్టర్

** Expunged as ordered by the Chair

రిప్లయి కూడా కాలేకపోయింది. ఇవాళ మాకు డ్రౌట్ రావాలి, ఇది కూడా పోస్టుపోస్డు అయ్యే భయం నాకు పడతావుంది. రాష్ట్రంలో చాలా కరువు పరిస్థితి వుంది, ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరుగుతూవుంది, ప్రజలకు ఈ చట్ట సభలపై నమ్మకం సడిలిపోతుంది, దయచేసి అది అయినా చేయండి, లేకపోతే ప్రతి రోజు బుల్టిన్ ఇక్కడ పెట్టివేయండి, ఎవరు ఎంత సమయం తీసుకున్నాము, ప్రజలకు అయినా సభ్యులకైనా తెలిసే విధంగా ఉంటుంది. బుల్టిన్ ఇక్కడ పెడితే బాగుంటుంది తమరి దృష్టికి గౌరవ సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

శ్రీ పి.రాము సుబ్బారెడ్డి:అధ్యక్షా, ఇన్‌స్టాల్‌మెంటు కాస్టు ఆర్‌పిహెచ్ నెలకు 120 రూపాయలు ఉంటుంది. అర్బన్ హౌసింగ్‌కు 180 రూపాయలు ఉంటుంది. ఇళ్ళు పూర్తి అయిన వాటికి, ఇప్పుడు కరువు వచ్చింది కాబట్టి ఇన్‌స్టాల్‌మెంటు వసూలు చేయవద్దు అని ఇస్తే వసూలు చేయమని స్పెసిఫిక్‌గా చెప్పామండి, ఎక్కడ బలవంతంగా వసూలు చేయడం లేదు.జిల్లాలో క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చాము. రికవరీ పే చేసినా తరువాత పట్టాస్ రిటర్ను ఇవ్వడం లేదని అంటున్నారు. పట్టాస్ మిస్ అయినా మళ్లీ తిరిగి ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రికవరీ అయిన తరువాత బెనిఫిషరీస్‌కు చెప్పమని ఆదేశాలు ఇచ్చాము. రాజమండ్రిలో వాంబే క్రింద మూడు వేల ఇళ్లు శాంక్షన్ చేశాము, బ్యాంకర్సుతో టైఅప్ చేసుకొన్నారు, కొన్ని ప్రారంభించడం జరిగింది.

ఉ. 10.50

ఇంద్రసేనా రెడ్డిగారు ' వ్యాంబే'క్రింద డ్వాక్రా కి స్కాటర్డ్‌గా కట్టే అవకాశం ఉందా అని అడిగారు. సైట్ ప్రాబ్లమ్ ఉంటే ఆ విధంగా కట్టడానికి అవకాశం ఉంది. ఎటువంటి ఇబ్బందీ లేదు. ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వడంలో డిలే అవుతోంది అన్నారు. 10 జిల్లాలలో ఎక్కడా నిధులకు కొరత లేదు. అడ్వాన్స్‌గా జాగ్రత్త తీసుకుని, పేదలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పక్కా గృహాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకుని, ఈ స్కీముకు డబ్బు డిలే కాకుండా, కార్యక్రమం వీలయినంత సింప్లిఫై చేసి చేస్తున్నాము. ఎక్కడయినా నిర్లక్ష్యం చేసి పేమెంట్ డిలే చేస్తే, ఆ అధికారుల మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం): మేడమ్, ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు మొహం చాటేసి పోతున్నారని అన్నారు. రెండు గంటలకు పైగా ఈ ప్రశ్నకు సంబంధించి జవాబులు చెప్పించారు. అడిగిందే అడిగారు. పాడిందే పాడారు. వేరే విషయం లేదు. ఆదొక పద్ధతి అయిపోయింది వారికి. ముఖ్యమంత్రిగారు వేరే ప్రోగ్రామ్ ఉందని, మిమ్మల్ని రిక్వెస్ట్ చేసి వెళ్లారు. ఇక్కడ వారి ప్రవర్తన చూస్తే, ఏ విధంగా ఉందో, ఎంత అసభ్యంగా ఉందో, చూసే వారు ఏ విధంగా అనుకుంటారో అనే ఆలోచన లేకుండా, ** ★★ మాట అనడం చాలా దురదృష్టకరం. రికార్డ్ చూసి, ఎక్స్‌పంజ్ చెయ్యాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: They are expunged from the records.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి): ప్రతపక్ష నాయకులు వెడుతూ తెలుగుదేశం మేనిఫెస్టోను చింపి,శాసన సభలో ఎగరేసి పోవడం వారి సంస్కారానికి నిదర్శనం. అటువంటి పరిస్థితులు మళ్లీ వస్తే, తెలుగుదేశం సభ్యులం చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.116(7195) is postponed at the request of the Member. Now, onwards, I will allow only single supplementaries.

---

** Expunged as ordered by the Chair

## పింఛనుదారులకు డి.ఎ. చెల్లింపు

ప్రశ్న నెం.117(7182)

SRI, N. NARASIMHAIAH AND SRI S. RAJAIAH - Will the Minister for Finance and Planning be pleased to state:

a) Whether the Government are aware of the widespread resentment due to non-payment of D.A. to the pensioners to compensate the rise in the cost of living; and

b) If so, whether the Government will reconsider its policy and release the D.A. to the pensioners also?

**MINISTER FOR FINANCE & PLANNING (SRI Y. RAMAKRISHNUDU):**

a) Yes, sir.

b) The matter is pending in the Supreme Court of India.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ విషయంలో మాత్రం ఫైనాన్స్ మంత్రిగారు మంచి సమాధానం ఇచ్చారు. మొదటి ప్రశ్నకు అవును అన్నారు. మేము స్పెసిఫిక్‌గా అడిగాము. ఇప్పుడు గల పరిస్థితులలో పెరిగిన వ్యయాన్ని భరించలేక, రిటైర్ అయిన ఉద్యోగులు బాధ పడుతున్నారు అంటే దానిని ప్రభుత్వం గమనించకుండా ఉంది. సుప్రీంకోర్టుకు వెళ్లారనే కారణం చూపి తప్పుకోకుండా ఇప్పుడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డి.ఎ పెరగలేదనేది, మూడు విడతల డి.ఎ చెల్లించడం లేదనేది గమనించాలని కోరుతున్నాను. వారు రాస్తున్న ఉత్తరాలలో ఒక సెంటెన్స్ వినండి. ఈనాడు పత్రిక ద్వారా వచ్చింది. '' ఎం ఎల్ ఎలు ఏ ఒక్కరూ కూడా అసెంబ్లీ సమావేశాలకలో ఈ అంశం ప్రస్తావించలేదు, కన్సల్టెంట్స్‌కు కోట్లాది రూపాయలుఇస్తున్నారు, సీనియర్ సిటిజన్స్ అయిన మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చారు'' అని చెప్పారు. ఈ విషయం మరచిపోతే, తల్లిదండ్రులకు అన్నం పెట్టని వారిని గ్రామాలలో ఏ విధంగా తిడతారో, ఆ రకంగా మనల్ని కూడా దూషిస్తారు. వారు సుప్రీంకోర్టుకు వెళ్లడం అనేది అడ్డం కాదు. వారికి రావలసినవి వెంటనే ఇస్తే ఙ్ఛిఢ్ఛటు ట్ఛుఫీఢ్టా ఠీఙ్టీజిఫీటృఠ్ట్ ఙ్ఛిజీట ఛ్ఛిటు. మీరు దానికి సిద్ధమా?

శ్రీ వై. రామకృష్ణుడుః మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పాను. వారి బాధను నాకు రిప్రజంటేషన్‌గా ఇచ్చారు. అందుకే ఎస్ అని చెప్పాను. ఈ కేసు సుప్రీం కోర్టులో ఉంది. తేలిన తరువాత the Government will have its own view.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇది అన్యాయం. ఎన్ని ఉత్తరాలు వచ్చాయో చూడండి. చెప్పడానికి వీలు లేనన్ని వచ్చాయి.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారికి వాటిని ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇస్తాను. వారిని స్పెసిఫిక్‌గా ఎస్యూరెన్స్ ఇవ్వమనండి.

శ్రీ వై. రామకృష్ణుడుః ఇది నా దృష్టికి రెండు, మూడు సార్లు వచ్చింది. గవర్నమెంట్ పరిశీలిస్తున్న సందర్భంలో వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టు డెసిషన్ వచ్చిన తరువాత గవర్నమెంట్ ఆలోచిస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ప్రొటెస్ట్ చెబుతాను. సీనియర్ సిటిజన్స్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా, సుప్రీం కోర్టు తీర్పు రావాలంటూ సమస్యను పక్కకు పెట్టి, వారిని ఇబ్బంది పెడుతున్నందుకు నిరసన వ్యక్తం చేస్తున్నాను.

## ''ట్రేసర్'' క్రిమిసంహారక మందు కొరత

ప్రశ్న నెం.118 (6096)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి(కోయిలకుంట్ల) – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో ట్రేసర్ అనే క్రిమి సంహారక మందు దొంగ రవాణా అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ) అక్రమ వ్యాపారస్తులు పంజాబ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల నుండి సదరు క్రిమి సంహారక మందులను దిగుమతి చేసుకుని, మన రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయిస్తూ క్రిమి సంహారాలకు కృత్రిమ కొరతను సృష్టిస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే బాగా గిరాకీ వున్న సదరు క్రిమి సంహారకాలను సాధారణ ధరలకు రైతులకు లభ్యం చేసేటట్లు చూడడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు)ః**

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) ఈ క్రిమి సంహారక మందులను లభ్యంగా వుంచడానికి ఈ క్రిందా చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

1. వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఈ క్రిమి సంహారకాలను ఉంచడానికి కృషి చేయడమవుతున్నది.
2. రాష్ట్రంలోని డీలర్ల వద్ద తగినంత పరిమాణంలో క్రిమి సంహారకాలను లభ్యంగా ఉంచవలసిందిగా తయారీదార్లను కోరడమవుతుంది.

మేడమ్ స్పీకర్ః ఉపోద్ఘాతం వద్దు. ప్రశ్న అడగండి. 11 గంటలవుతోంది. ఫైనాన్స్ మినిస్టర్ రిప్లయ్ ఉంది. డ్రౌట్ మీద డిస్కస్ చెయ్యాలి కనుక ప్రశ్న వెయ్యండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః మీరు చెప్పింది పాటిస్తాను. మీ ఆజ్ఞను శిరసావహించాలి. మొదటి ప్రశ్నకు లేదు అన్నారు.అగ్రికల్చర్ శాఖ మంత్రిగారికి చాలా చక్కటి అవగాహన వ్యవసాయం మీద ఉంది అనుకున్నాను. వారేమో లేదు అని చెప్పారు. క్వశ్చన్‌లో రాష్ట్రంలో ట్రేసర్ అనే క్రిమి సంహారక మందు దొంగ రవాణా అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అంటే లేదు అన్నారు.

మేడమ్ స్పీకర్ః గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రశ్న వేసిన తరువాత మంత్రిగారు జవాబు ఇస్తారు.మళ్లీ ఎందుకు ప్రశ్న చదువుతారు?

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: క్వశ్చన్ అర్ధం చేసుకోకుండా జవాబు ఇచ్చారేమోనని అనుమానం. ఈ జవాబు విచిత్రంగా ఉంది. సమాధానం చూస్తుంటే మంత్రిగారికి ట్రేసర్ అంటే తెలుసా, లేదా అనే అనుమానం మాకు వచ్చింది.
ఉ.11.00

'ట్రేసర్' అంటే ఏమిటి? దాని ప్రయోజనం ఏమిటి? దాన్ని ఎక్కువగా ఏ పంటలపైన వినియోగిస్తారు? మన రాష్ట్రంలో గతంలో ఒక లీటర్ ఎంత రేటుకు అమ్మారు? మన రాష్ట్రంలో ఎంతకు అమ్మించారనేది క్లియర్‌గా చెప్పమనండి.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు: మేడమ్ స్పీకర్, నేను ఎ, బి, ప్రశ్నలకు చాలా స్పష్టంగా సమాధానం చెప్పాను. మొట్టమొదటిసారిగా 2001-02లో ఈ మందును దిగుమతి చేసుకోవడం జరిగింది. ఫస్ట్ టైమ్ అమెరికా నుండి వచ్చింది. బాంబే కంపెనీ వారు మార్కెటింగ్ చేశారు. మొదట మన రాష్ట్రానికి 10 వేల లీటర్లు మాత్రమే ఎలాట్‌మెంట్ జరిగింది. కానీ రైతుల నుండి వచ్చిన అధిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆ మందు తయారీదారులను మనం ఒత్తిడి పెట్టిన మీదట 21 వేల లీటర్ల దాకా మన రాష్ట్రానికి వచ్చింది. మన రాష్ట్రంలో 2000- 01 సంవత్సరంలో వివిధ జిల్లాలలో 21 లీటర్స్ పంపిణీ అయింది. ఈ సంవత్సరం 45 వేల లీటర్స్ సరఫరా అయింది. ఇప్పటికి డిస్ట్రిబ్యూటర్, స్టాకిస్ట్స్ దగ్గర 9,796 లీటర్స్ వుంది. ఈ మందు కొరత లేదని, యితర రాష్ట్రాల నుండి దొంగరవాణా అవుతున్నదనేది వాస్తవం కాదని చెప్పాను. రామకృష్ణారెడ్డిగారు ట్రేసర్ అంటే ఏమిటి, దేనికోసం వాడతారని అడిగారు. ట్రేసర్ అనేది భూమిలో కొన్ని మైక్రో ఆర్గానిజమ్స్ మీద రీసెర్చ్ చేసి,దీన్ని బయో పెస్టిసైడ్‌గా అమెరికాలో తయారు చేయడం జరిగింది. పత్తి, మిరప, ఆపరాలు పంట మీద హెలికో వెప్పా అంటే శనగపచ్చ పురుగును నిర్మూలించడానికి అది దోహదం చేస్తుందనేది రీసెర్చ్‌లో కనుగొని, పై పెస్టిసైడ్‌ను అమెరికాలో తయారు చేయడం జరిగింది. దీని యొక్క ప్రయోజనాలు ఏమంటే , ముఖ్యంగా ఇది మార్కెట్‌లోకి వస్తే పర్యావరణానికి పెద్దగా నష్టం రాదు. హెలికో వెప్పా పై చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ప్రకృతిలో పంటలకు మేలు చేసే కీటకాలు కొన్ని, హాని చేసే కీటకాలు కొన్ని వుంటాయి. దీన్ని వాడడం వల్ల మేలు చేసే కీటకాలకు పెద్దగా హాని కలుగదు. క్రాప్ రెసిస్టెన్స్ దెబ్బతినే అవకాశాలు కూడా పెద్దగా లేవు. పంటలు వేసినప్పుడు కొన్ని సందర్భాల్లో పశువులు మేస్తే వాటి ఆరోగ్యానికి హానికలిగే పరిస్థితి వుంటుంది. ఇందులో అది చాలా స్వల్పం . ఫిష్‌కు, బర్డ్స్‌కు నష్టం తక్కువగా వుంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అయినాయి. వీటిని ప్రధానంగా పత్తి, మిరప, ఆపరాలు పంటలకు వాడతారు. ఖరీదు 100 మిల్లీలీటర్స్‌కు 2001-02లో రు. 1026 కాగా 2002-03 సంవత్సరంలో రు. 1160 అధ్యక్షా. ధర చాలా ఎక్కువ. ఇది కంపెనీ నిర్ణయించిన ధర . దీన్ని సక్రమంగా అందించడం కోసం చర్య లు తీసుకున్నాము. అప్పట్లో ట్రేసర్ కోసం, అవాక్స్ కోసం లాఠీఛార్జ్ చేసే పరిస్థితులు వున్నాయి. డిపార్ట్‌మెంట్ ద్వారా దీన్ని మార్కెట్ కమిటీలకు కేటాయించి, జెడి అగ్రికల్చర్ ద్వారా పత్తి, మిరప రైతులకు స్లిప్పులు వ్రాసి డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లో సరిపడ స్టాక్ వున్నాయి. వచ్చే సీజన్‌లో కూడా తగినంత పొసెషన్ చేయడం కోసం కొనడం జరిగింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: మేడమ్ స్పీకర్, మంత్రిగారు సమాధానం చెప్పారు. వారి రెండు సమాధానాలు కరెక్టే . పత్తి, మిర్చి పైన వేస్తారు. కొన్ని మందులు ఉపయోగకరంగా లేకపోవడం వల్ల ట్రేసర్ తెచ్చారు. దాన్ని డిలోస్టిల్ అనే కంపెనీ తయారు చేసి అమ్మారు. మీరే అంటున్నారు లీటర్ రు. 10,000 పైచిలుకు అని. భారతదేశంలోని అగ్రికల్చర్ విషయం నాకు తెలుసు. నేను నేషనల్ అవార్డ్ కూడా తీసుకున్నాను. రు. 500 కి మించి ఏ మందు లేదు. రు. 10 వేలకు లీటర్ అమ్ముతే , పంట నష్టపోతే రైతుకు మందు ఖరీదు కూడా రాదనే విషయం తెలుసా? అది మంచి మందు కూడా కాదు. అది ప్రమాదకరమైన మందు.

రాష్ట్ర రైతాంగం నష్టపోతోంది. ప్రశ్న అడగనీయకుండా బెల్ కొడితే ఎలా?

మేడమ్ స్పీకర్: అగ్రికల్చర్ డిమాండ్ సందర్భంగా అడగండి.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: లీటర్ రు. 11,000 అని మీరే చెబుతున్నారు. ప్రపంచంలో ఎక్కడా లీటర్ రు. 11 వేలు లేదు. మన రాష్ట్రంలోనే ఈ రేటు వుంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ వంటి చోట్ల రు. 6000, రు. 7000కి తెచ్చారు. మన రాష్ట్రంలోని ఒక్క గుంటూరు జిల్లాలోనే రు. 15 కోట్ల మార్కెటింగ్ జరిగింది. 'లేదండీ' అన్నారు జవాబులో. ఎంక్వయిరీ చేయించండి. లేనట్లయితే ఈ సభ ఏమి చెప్పినా ఒప్పుకుంటాను.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, ఖరీదు ఎక్కువనే దాంట్లో ఏమాత్రం సందేహం లేదు. రైతులు కావాలని కొనుక్కుంటున్నప్పుడు, మనం వద్దని నిరోధించలేము. ఇది ఫ్రీ మార్కెట్. బలవంతం ఏమాత్రం లేదు. వాస్తవానికి అదే కొని వాడాలనేది మా అభిప్రాయం కాదు. సమగ్ర సశ్యరక్షణ పద్ధతులు పాటించండి.

(ఇంటరప్షన్స్)

రైతులు కావాలి, కావాలి అని గొడవ పడితే, మమ్మల్ని ఏమి చేయమంటారు? ఇవ్వమంటారా, వద్దంటారా? ఇస్తే విమర్శ చేస్తారు. ఇవ్వకపోతే విమర్శ చేస్తారు. సమగ్ర సశ్యరక్షణ పద్ధతులు పాటించండి. క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలని మేక్సిమం ప్రయత్నం చేస్తున్నాము. 1995-96లో 10,957 మెట్రిక్‌టన్స్ టెక్నికల్ గ్రేడ్ పెస్టిసైడ్స్ వాడితే , దాన్ని ఈ సంవత్సరం 3,400 మెట్రిక్ టన్స్‌కు తగ్గించాము. ఇంకా తగ్గించాలని, ఇటువంటి ఖరీదైన మందుల వినియోగం బాగా నిరుత్సాహపరచాలనేది మా అభిప్రాయం . రైతులు కూడా ఆలోచన చేసుకోవాలి. వీటికోసం మొట్టమొదట చాలా ఆందోళన జరిగింది. రెండు నెలలు వాడిన తరువాత సరియగు ఫలితాలు రాలేదు. పత్తి క్వాలిటీ తగ్గిందని అర్థం చేసుకొని వాడకం మానారు. రైతులందరూ రియలైజ్ అయి మానివేయడానికి మరికొంత సమయం పడుతుంది.
ఉ.11.10

MADAM SPEAKER: Question No.119(6689) postponed at the request of the Member.

**తెనాలిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ**

ప్రశ్న నెం. 120(7083)

శ్రీమతి జి. ఉమ(తెనాలి) – మున్సిపల్, పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ః

(అ) గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో 1962 లో ప్రారంభమయిన భూగర్భ మురుగు పారుదల వ్యవస్థ పని చేయడం లేదనే విషయం వాస్తవమేనా ?
(ఆ) అయితే, ఈ వ్యవస్థ పనిచేసేటట్లు చూడడానికి తీసుకున్న చర్యలేమిటి ?

**మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ బి. వి. మోహన్ రెడ్డి ):**

(అ) అవునండీ

(ఆ) ప్రాథమిక దర్యాప్తును నిర్వహించడమయింది. ప్రస్తుత వ్యవస్థను బాగు చేయడానికి సుమారు రూ. 6.00 కోట్లు ఖర్చవుతుంది. మురుగు కాలువలలో మురుగు నీరు ఆటంకం లేకుండా ప్రవహించడానికి వీలుగా అడ్డంకులను తొలగించడానికి ఆ మునిసిపాలిటీ ఇటీవల తాత్కాలిక ఏర్పాట్లు చేసింది. ఇందు నిమిత్తం రూ. 1.10 లక్షల ఖర్చుతో మురుగును తొలగించే యంత్రాన్ని సేకరించింది.

డా. జి.ఉమ : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ సహకారంతో తెనాలి పట్టణంలో 1962 వ సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ప్రారంభించడం జరిగింది. దీనికి సంబంధించి పంపింగ్ స్టేషన్, ట్రీట్‌మెంట్ ప్లాంట్, పైప్స్ ను ఆనాడు 52 లక్షల రూపాయల ఖర్చుతో కొనుగోలు చేయడం జరిగింది. అయితే అది పూర్తిగా పనిచేయలేని స్థితిలో ఉంది. దానిని పనిచేయించే విధంగా మున్సిపాల్టీ వాళ్లు తాత్కాలిక చర్యలు తీసుకున్నప్పటికీ, పూర్తి స్థాయిలో పని చేసే విధంగా ప్రభుత్వ పరంగా ఎప్పటిలోగా చర్యలు తిసుకొంటారు ? అలాగే దానికి కావలసిన నిధులను ప్రభుత్వ పరంగా కేటాయించవలసిందిగా తమరి ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల డ్రైయిన్స్‌లో ఉన్న మురుగునీరు జంపని డ్రైయిన్‌లో పూర్తిగా నిలువ ఉండటం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్న పరిస్థితి ఈనాడు తెనాలి పట్టణంలో ఉంది. కాబట్టి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌ.మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా తెనాలిలో 1962 లో అండర్ గ్రౌండ్ డ్రైయినేజ్ సిస్టమ్‌ను ప్రారంభించడం జరిగింది. దానిని మూడు బ్లాక్స్‌లో పెట్టుకొని చేయడమయింది. దీనిని 1985 లో పబ్లిక్ హెల్త్ వారు మున్సిపాల్టీకి అప్పగించడం జరిగింది. అయితే ప్రస్తుతం ఈ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల తాత్కాలికంగా డ్రైనేజ్ వ్యవస్థ పనిచేయించాలంటే దానికి ఆరు కోట్ల రూ.లు కావలసి ఉంటుంది. అదే విధంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్ మొదలైన వాటిని కూడ పనిచేయించాలంటే మరో 20 కోట్ల రూ.లు అవుతుంది. ఈ పథకం చేపట్టడానికి అక్కడ ఉన్న మున్సిపాల్టీ వారు 30 శాతం భరించినట్లయితే, మిగిలిన 70 శాతాన్ని హడ్కో ద్వారా ప్రభుత్వం లోన్ ఇప్పించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుంది.

## ప్రకాశం జిల్లాలోని గిద్దలూరుకు మినీ ఇండోర్ స్టేడియం

స్వల్పవ్యవధిప్రశ్న నెం. 120-ఎ(7615-ఐ)

శ్రీమతి పి. సాయి కల్పన, శ్రీమతి పి. రాజ్యలక్ష్మి – గౌ. క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ)ప్రతి నియోజక వర్గంలో మిని ఇండోర్ స్టేడియంను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?
(ఆ)అయితే, ప్రకాశం జిల్లా గిద్దలూరులో సదరు స్టేడియంను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైన ఉందా ?

క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి (శ్రీ పి. రాములు ):

(అ) లేదండీ
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పి. సాయి కల్పన : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు లేదని సమాధానం ఇచ్చారు. ఈ మధ్యకాలంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌ను బూస్ట్ అప్ చేయాలని చెప్పి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసుకొని, ఒక ఛాలెంజ్‌గా తీసుకొని నేషనల్ గేమ్స్‌ను కండక్టుచేసి, అందరి ప్రశంసలు పొందారు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు. అయితే పట్టణాలకే పరిమితం కాకుండా మండల స్థాయిలో ఉండే బాలబాలికలు గేమ్స్ పైన ఇంటరెస్టు చూపించే విధంగా వారిని ఎంకరేజ్ చేయగల్గితే, మండల స్థాయిలో జరిగే గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీల్లో పార్టిసిపేట్ చేసే దానికి వీలవుతుంది. కాబట్టి ఇప్పుడు కాకపోయినా మున్ముందు మండల స్థాయిలో మినీ స్టేడియాలను నిర్మిస్తే బాగుంటుంది. అంతేకాకుండా ఇంతవరకు మన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని మినీ స్టేడియాలున్నాయి ? ప్రకాశం జిల్లాలో అవి ఎన్ని ఉన్నాయో తెలియచేయవలసిందిగా కూడ మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇంకొకటి అధ్యక్షా, గిద్దలూరులో గతంలో టెన్నిస్ పోటీలు జరిగిన సందర్భంగా అప్పటి క్రీడల శాఖ మంత్రి తమ్మినేని సీతారాం వచ్చారు. అక్కడి ప్రజలు టెన్నిస్ ఆట పట్ల చూపించిన ఉత్సాహాన్ని చూసి 5 లక్షల రూ.లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా స్థానిక ప్రజలు 5 లక్షల రూ.లను కలెక్టు చేసి టెన్నిస్ స్టేడియం నిర్మించుకోవడం అయింది. 19 సంవత్సరాల నుండి అక్కడ రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు కూడ నిర్వహించడం జరుగుతున్నది. అందుకు వారికి ధన్యవాదాలు తెలియచేస్తూ, నేను చెప్పిన మినీ స్టేడియం ఇస్తారని ఆశ మాకు ఉంది. తప్పకుండా దానిని మంత్రిగారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. రాములు : అధ్యక్షా, రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక క్రీడా విధానాన్ని రూపొందించి, 2002నాటికి హైదరాబాద్ నగరంలో అన్ని స్టేడియాలను పూర్తి చేయాలని చెప్పి, ఆ విధంగా 2002 నాటికి అన్ని స్టేడియాలు పూర్తి చేయడం జరిగింది. అదే విధంగా 2005 సంవత్సరం నాటికి అన్ని జిల్లా కేంద్రాల్లో మల్టీ పర్పస్ స్టేడియాల నిర్మాణం పూర్తి చేయాలని చెప్పి నిర్ణయం తీసుకోవడం అయింది. అదే విధంగా 2010 నాటికి అన్ని మండల కేంద్రాల్లో స్టేడియంలను పూర్తి చేయాలని చెప్పి, విజన్ 2020 నాటికి గ్రామ స్థాయిల్లో కూడ ఆట స్థలాలను పూర్తి చేయాలనే విధానంతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. గౌ.సభ్యురాలు చెప్పారు, గిద్దలూరులో స్టేడియం నిర్మాణానికి ఇప్పటికే 5 లక్షలు మంజూరు చేయగా, స్థానిక ప్రజలు మరో 5 లక్షల రూపాయాలను డొనేషన్స్ ద్వారా కలెక్టు చేసుకొని, మొత్తం 14 లక్షల రూ.లతో అక్కడ టెన్నిస్ స్టేడియంను పూర్తి చేయడం జరిగింది. ఇంకా దానికి 3 లక్షల రూపాయాల అవసరం ఉంది. అది కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఆ డబ్బును కూడ విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నాం . గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, గిద్దలూరులో మంచి టెన్నిస్ క్రీడాకారులు ఉన్నారని, కాబట్టి అక్కడ ఒక టెన్నిస్ ఇండోర్ స్టేడియం ఇవ్వమన్నారు. తప్పకుండా నిధుల లభ్యతను బట్టి దానిని పరిశీలించి, సకాలంలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ప్రయివేటు ఇంజనీరింగు మరియు ఇతర విద్యా సంస్థలలో బోధన, బోధనేతర సిబ్బందికి ఉమ్మడి సర్వీసు నిబంధనలు

స్వల్పవ్యవధిప్రశ్న నెం. 120-బి(7616-ఎమ్)

శ్రీ నోముల నరసింహయ్య, సున్నం రాజయ్య – గౌ. సాంకేతిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ః

(అ) ప్రయివేట్ ఇంజనీరింగ్, ఇతర విద్యా సంస్థల బోధన, బోధనేతర సిబ్బంది కోసం సర్వీసు నిబంధనలు నిర్ధారించనందున నైతిక విలువలు, విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

(ఆ) అయితే, తగిన చట్టం ద్వారా ఉమ్మడి సర్వీసు నిబంధనలు నిర్ధారిస్తారా ?

**సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎస్. ఆంజనేయులు ):**

(అ) అవునండీ

(ఆ) టి.ఎం .ఏ. పాయ్ ఫౌండేషన్, ఇతరులు, కర్ణాటక రాష్ట్రం మరియు ఇతరుల మధ్య కేసులో 31-10-2002 తేదీ నాటి నెం .317 / 93 సివిల్ రిట్ పిటీషన్‌లో 11 సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు దృష్ట్యా, గౌరవ సుప్రీం కోర్టు గమనించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ విషయంలో వెంటనే ఉత్తరువలను జారీ చేయడానికి తగు చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. అయితే అది పేపర్లకే పరిమితం అయింది. కాలేజీలకు చేరలేదు. నేను కాలేజీ సిబ్బందిని అంతా తీసుకొని వెళ్లి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాను. ప్రయివేట్ కాలేజీల సిబ్బంది యొక్క సర్వీసు విషయాలను, జీతభత్యాలను పరిశీలించేందుకు ఒక సెపరేట్ వెంటెటీగల సంస్థను ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. మీ ద్వారా కోరేది మంత్రిగారు ఒక విషయాన్ని గమనించాలి. 221 కాలేజీలు, 63,770 సీట్లను మనం ఏర్పాటు చేసుకున్నాం . విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న ట్యూషన్ ఫీజుల్లో నుండి గాని ఇతర డబ్బుల్లో నుండి గాని 60 శాతంను సిబ్బంది కోసం ఖర్చు పెట్టాలనే నిబంధన ఉంది. అయినా సరే అయిదేళ్లు పూర్తి చేసిన వాళ్లకు పి.ఎఫ్. సౌకర్యం కల్పించాలి. అదీ లేదు. ఆడిట్ అయితే అసలు దిక్కేలేదు. ఇంకపోతే, ఇంజనీరింగ్‌కు సంబంధించి, విద్యా వ్యాప్తి కోసం కాలేజీలను కోకొల్లలుగా ఏర్పాటు చేసుకున్నాం . కాని వాటికి ఉండవలసిన వనరులు లేవు. ల్యాబ్‌లు లేవు. తమరి ద్వారా కోరేదేమిటంటే, ఒక వైపు సిబ్బంది అభద్రతా భావానికి గురవుతున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు అనే రా మెటీరియల్‌ను నాణ్యత కల్గిన మెటీరియల్‌గా సిబ్బంది తయారు చేయలేకపోతున్నారు. ఇంజనీర్లను తయారుచేసే సిబ్బంది అనే ఇంజన్‌కే ఈనాడు ఆయిల్ లేదు . కాబట్టి ఎప్పటిలోగా ప్రయివేట్ ఇంజనీరింగ్ సిబ్బందికి ఒక టైమ్ బౌండ్ ప్రకారం సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కలుగచేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayangutta): Madam Speaker, through you I would like to request the Government to please call for a meeting regarding the recent judgment of the Constitutional Bench which clearly states as to the right of admission, right of Management and right of Administration in the Minority Institutions. Clear-cut instructions have been given by the Supreme Court. I request through you the Government to please call for a meeting and remove the confusion. All the other States have already called for a meeting and had a strategy in this regard.

ఉ 11 . 20

శ్రీ ఎన్ ఆంజనేయులు : అధ్యక్షా, నర్సింహయ్యగారు మాట్లాడుతూ సిబ్బంది అభద్రతా భావం, కాలేజ్‌లలో ప్రమాణాలు సక్రమంగా లేవని చెప్పడం జరిగింది . దీని విషయంలో సుప్రీంకోర్టు జడ్జిమెంటు ద్వారా కొన్ని ఆదేశాలు రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది . దాని ప్రకారం మెజర్స్ ఆఫ్ కంట్రోల్ అతి స్వల్పంగా బయటివ్యక్తులతో, బయటి సంస్థలతో, గవర్నమెంట్‌తో ఉండాలని స్టాఫ్ నియామకాలు టీచింగ్, నాన్ టీచింగ్, ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ మేనేజ్‌మెంట్‌కు ఉండాలని చెప్పడం జరిగింది . ఎక్స్‌టర్నల్ ఏజెన్సీ ఉండరాదని చెప్పడం జరిగింది . ఈ విషయం ప్రభుత్వం పరిశీలించి టీచింగ్

స్టాఫ్ నియామకం, డిసిప్లినరీ యాక్షన్‌లకు సంబంధిం చి రేషనల్ పద్ధతి అవలంబించాలని నిర్ణయించింది . ఉద్యోగుల బాధలు, గ్రీవెన్సీస్ పరిష్కరించడానికి మెకానిజం ఏర్పాటుచేయడం జరుగుతుంది . దీనిపై ప్రభుత్వానికి నేరుగా ఎడ్యుకేషనల్ ట్రిబ్యునల్ జిల్లాలో ఏర్పాటుచేయాలని కోరడం జరిగింది . ఈ లోగా ఏ ఉద్యోగి అయినా అపీల్ చేసుకోవలసి ఉంటే నేరు జిల్లా జడ్జిని ఆశ్రయించవలసి ఉంటుంది . అయితే ఏ ఉద్యోగి ఏ జుడీషియరీ క్రిందకు పోవాలో ప్రభుత్వం నిర్ణయించాలని హైకోర్టు కోరింది . దీనిపై త్వరలోనే తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . ప్రమాణాలకు సంబంధించి ఎ ఐ సి టి గైడ్‌లైన్స్, రూల్స్ ప్రకారం బోధనసిబ్బంది పాటించాలని ఆదేశాలు ఇచ్చారు . మేనేజ్‌మెంట్ , ఎడ్మిషన్ల విషయం, టీచర్ల విషయం అక్బరుద్దీన్ గారు చెప్పారు . గతంలో ఈ విషయంపై ఒక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది . మరల దీనిపై ఒక సమావేశం ఏర్పాటుచేసి తగినచర్యలు తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ నోముల నర్సింహయ్య : ఎప్పటిలోగా చేస్తారు ? చెప్పమనండి . వేరే అవసరం లేదు .

మేడమ్ స్పీకర్ : కూర్చోండి నర్సింహయ్య గారూ, ఇంకా ఎన్నిగంటలు కూర్చుందాము . ఇప్పటికి 11 . 30 అయింది .

## జీరో అవర్

శ్రీ వనమా వెంకటేశ్వర రావు(కొత్తగూడెం) : మేడమ్ స్పీకర్, కొత్తగూడెం మునిసిపాలిటీ కొత్తగా ఏర్పాటయింది . దీనికి ప్రత్యేక నిధుల నిమిత్తం మునిసిపల్ పరిపాలన మంత్రిగారికి, కో ల్ అండ్ పవర్ మినిస్టరుగారికి ప్రపోజల్ పంపడం జరిగింది . అక్కడ వున్న 25 వార్డుల అభివృద్ధికి రు 20 కోట్లు కావాలని ప్రపోజల్ పంపాము . దయచేసి వెంటనే కొత్తగూడెం మునిసిపాలిటీ అభివృద్ధికి గాను సింగరేణి కాలరీ సంస్థ, ప్రభుత్వం కలిసి వెంటనే ప్రత్యేక నిధులు రు 20 కోట్లు మంజూరు చేయాలని ఇద్దరు మంత్రులను తమద్వారా కోరుతున్నాను .

శ్రీ బి వి మోహన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . దీనిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ కె హరిబాబు(విశాఖపట్నం) : అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం హోం, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులకు సంబంధించిన ది . భారతదేశంలో గురుశిష్యుల అనుబంధం చాలా పవిత్రమైనదిగా వుంది . ఈనాడు కొంత అశ్లీలంగా అభివర్ణించి వాడవాడలా సినిమాపాటగా వినిపిస్తుంది . నేను పాడలేను గాని భాష వివరిస్తాను . నేనేమో టీచర్, నువ్వేమో స్టూడెంట్ .......

మేడమ్ స్పీకర్ పదాలు వద్దు . విషయం మాత్రం చెప్పండి .

శ్రీ కె హరిబాబు : ఈ విధంగా పదాలు అశ్లీలంగా ఉంది కాబట్టి నేను విషయం జోలికి వెళ్లకుండా విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య చాలా అశ్లీలంగా ఉండే పాట గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వినిపించే పరిస్థితి ఉంది . దీనివలన లక్షలాది మంది విద్యార్థుల మనస్తత్వాలపైన ప్రభావం పడే అవకాశం ఉంది కాబట్టి ఈ సినిమా అన్నమయ్య లాంటి అధ్భుత కళాఖండం చిత్రీకరించి, మేజర్ చంద్రకాంత్ సినిమా ద్వారా పుణ్యభూమి నా దేశం నమో నమామి, ధన్యభూమి నాదేశం సదా స్మరామి అనే పాటను చిత్రీకరించి యువకులలో దేశభక్తి ప్రేరేపించిన ప్రముఖ దర్శకులు వారి నూరవ చిత్రం గంగోత్రి ద్వారా ఇటువంటి

ఆశ్లీలకరమైన పాట ప్రజలలో ప్రచారం చేయడం చాలా దురదృష్టకరం .   గౌరవ హోం శాఖ మంత్రిగారు  ఈ విషయం పరిశీలించి ఇటువంటి  ఆశ్లీల పాటల మీద  తగుచర్య తీసుకోవాలని మీద్వారా  కోరుతూ, ఈ సినిమా పాటల క్యాసెట్‌ను అందజేస్తున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః  గౌరవసభ్యులు పంపినది ఒకసారి చూస్తాను .  సెన్సార్ బోర్డు ఉంటుంది .  అయినా కూడా ఒకసారి చూచి  తగినచర్య తీసుకుంటాము .

جناب اکبرالدین اویسی-  محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاہتاہوں اس بات پر کہ ہم سب جانتے ہیں کہ ریاست کی سب سے زیادہ آبادی غربی کی نچلی سطح سے گذررہی ہے اور  برسہابرس سے خاص کراس سال ریاست آندھراپردیش خشک سالی سے گذررہی ہے لوگوں میں بہت ساری بیروزگاری ہے- ایسے حالات میں حکومت نے تقریباً 6سال سے نئے راشن کارڈکی اجرائی بند کردی ہے- جنم بھومی اسکیم کے تحت نئے راشن کارڈ اجراء کرنے کا اعلان کیا گیا-  لوگ 14 روپیے فی لیٹر مٹی کا تیل بلاک مارکیٹ میں خرید رہے ہیں اور چاول بھی بڑی بڑی قیمتیں دے کر خرید نا پڑ رہا ہے  -  میں حکومت سے پر زور مطالبہ کرتا ہوں کہ نئے راشن کارڈ فوری اجراء کئے جائیں-

శ్రీ సి ముత్య ం రెడ్డి ః గ్యాస్‌నూనె, రేషన్‌కార్డుల  గురించి వారు చెప్పింది నోట్ చేసుకున్నాను .  పరిశీలిస్తాము .

శ్రీ సున్నం రాజయ్య ః   అధ్యక్షా, ఈ అంశం హోంమినిస్టరుగారికి సంబంధించింది .  నా నియోజకవర్గం భద్రాచలం రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో వున్న పరిస్థితి పై చెప్పవలసి ఉంది .  బండారుగూడెం అనే గిరిజన గ్రామంలో   వుండే విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలో  చదువుకుని  తన ఇంటికి వచ్చిన తరువాత  తల్లి సత్తెమ్మ పిన్నమ్మ కూతురుని పిలుచుకుని రమ్మని చెప్పింది . తీసుకుని వస్తుంటే  దారిలో భూస్వామి, రైతు  సిహెచ్ జోగారావు, రాము, రఘు  ఇతనిని విపరీతంగా కొట్టి   పోలీసుస్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టారు .    6వ తరగతి  చదువుతున్నాడు ఈ పిల్లవాడు  కుంజా వీరభద్రం, ప్రస్తుతం  జైలులో నాలుగుగోడల మధ్య  ఉన్నాడు . వరంగల్ సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నాడు .     ఇతని తల్లిని ఇష్టం వచ్చినట్లు కొట్టి  ఇష్టం వచ్చిన పదజాలంతో హింసించారు .  దీనిపై ఎస్ ఐ కు రిపోర్టు ఇస్తే  ఎస్ ఐ రమేష్  ఇష్టం వచ్చినట్లు పరుష పదజాలంతో  నానా దుర్భాషలాడి  వీళ్లమీద తప్పుడు కేసు నమోదు చేశారు . గిరిజనులను కులం పేరుతో  దూషించిన వారి పేర్లు లేకుండా  వారి దగ్గర డబ్బుకు  అమ్ముడుపోయారు .    ఈ కుంజా వీరభద్రం, కారం సత్యనారాయణ, వెట్టి వెంకటేశు  అనే 6వ తరగతి చదువుతున్న వీరంతా  ఈ రోజు వరంగల్ సెంట్రల్ జైలులో రిమాండ్‌లో వున్నారు .  నేను రెండవ తేదీ వెళ్లినపుడు ఎస్ ఐ కి చెప్పాను .    పరిశీలించండి, అన్నెం పున్నెం ఎరుగని ఆదివాసులు కూలి నాలి చేసుకునే కుటుంబాల పిల్లలు అంటే పరిశీలించుతాను, పంపుతాను అని  నాతో ఒకమాట చెప్పి  రిమాండ్‌కు పంపాడు .

ఉ . 11 . 30

గిరిజన    గ్రామం బండారు గూడెంఈ రోజు బిక్కుబిక్కుమనే పరిస్థితి ఉంది .భూస్వాములకు, పెత్తందార్లకు బందీగా ఉంది .  ఈ ఎస్ ఐ చేసిన తప్పుడు కేసునుండి  విముక్తి చేయాలి .  అక్రమంగా కులంపేరుతో  దూషించి, హి ంసించి, దౌర్జన్యం చేసినందుకు,  ఆ తల్లి మొన్న రాత్రి నేను  హైదరాబాదుకు బయలుదేరి వస్తుంటే,  అక్కడ వున్న  బాధ వర్ణనాతీతం .   దానిని వర్ణించి చెప్పడానికి   వీలుకాదు .  ఏ భాషలో ఈ సభలో చెప్పడానికి వీలులేని పరిస్థితిలో  ఉంది .  వెంటనే  హింసించిన

భూస్వాముల మీద కేసు పెట్టాలి . ప్రలోభానికి లొంగి తప్పుడుకేసు పెట్టిన ఎస్ . ఐ ను వెంటనే బదిలీ చేయాలని మీద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః రాజయ్యగారు చెప్పిన వివరాలు రాసుకున్నాను . నేను ఎంక్వయిరీ చేస్తాను . సీనియర్ అధికారిని పంపి ఎంక్వయిరీ చేసి తప్పకుండా చర్య తీసుకుంటాను .

శ్రీమతి సిహెచ్ . జగదీశ్వరి (అల్లవరం)ః అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్ మంత్రిగారికి సంబంధించింది . మా అల్లవరం నియోజకవర్గం, అల్లవరం మండల హెడ్‌క్వార్టరులో 30 బెడెడ్ హాస్పిటల్‌కు టెండర్లు పిలిచి రెండు మూడు మాసాలు అయింది . ఇంతవరకు ఎటువంటి పనులు చేపట్టలేదు . దయచేసి త్వరగా ఈ పనులు చేపట్టాలని కోరుతున్నాను .

డా కోడెల శివప్రసాద రావు ః గౌరవసభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను . పరిశీలించి చర్యలు తీసుకుంటామని మీద్వారా తెలియచేస్తున్నాను .

శ్రీమతి ఎం మరియ కుమారి (నిడుమోలు)ః మేడమ్, నేను చెప్పబోయే విషయం పవర్ మినిస్టరుగారికి సంబంధించింది . కృష్ణాజిల్లా నిడుమోలు నియోజకవర్గం, చల్లపల్లి మండలం కృష్ణానది అవతలి వైపు ఆముదాల లంక గుంటూరు జిల్లాలో భాగంగా ఉంది . ఆ గ్రామంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు 300 ఉండి, అంతా చిన్న చిన్న రైతులు, వ్యవసాయం చేసుకోడానికి నీటి సౌకర్యం లేదు . బోర్ల మీద చేసుకుంటున్నారు . బోర్లు ప్రస్తుతం ఎండిపోయినందున, కరంటు సౌకర్యం ఏర్పాటుచేస్తే మోటార్ల ద్వారా చేసుకుంటారు . అది బ్లాక్ కాటన్ సాయిల్, లూజ్ సాయిల్ కాబట్టి కరంటుపోల్స్ నిలబడవు అందువలన టవర్స్ నిర్మించాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ కె సుబ్బారాయుడు ః గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను . తప్పనిసరిగా తగుచర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః వ్యాట్ వలన వస్తున్న ఇబ్బందులను పరిష్కరించవలసిందిగా గుంటూరు పట్టణ, ఫ్యాన్సీ, స్టేషనరీ అండ్ జనరల్ మర్చంట్స్ ఇచ్చిన అర్జీని సమర్పిస్తున్నాను .

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి ః సిడిసిఎంఎస్ ఉద్యోగులకు చాలాకాలంగా జీతాలు ఇవ్వనందున ఈ అర్జీని సమర్పిచడం జరుగుతున్నది .

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ కె ప్రభాకర రెడ్డి (తంబళ్లపల్లి)ః చిత్తూరు జిల్లాలోని పశ్చిమ మండలాల్లో తీవ్రమైన కరువు పై సహాయక చర్యల గురించి ఈ అర్జీ సమసర్పించడం జరుగుతున్నది .

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య ః జివో 14 ను రద్దుచేసి అన్‌ట్రైన్డ్ గిరిజన అభ్యర్థులను వెంటనే టీచర్లుగా నియమించాలి .

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

MADAM SPEAKER: I am to announce to the House that a working lunch has been arranged at 1.00 P.M in the Inner Lobby of the Assembly Buildings for the Members. Press is also invited.

Now, Tea break for ten minutes.

(The House then adjourned at 10.35 A.M for Tea)

**( సభ ఉదయం గం.11.55 ని.లకు తిరిగి సమావేశమైనది )**
**( మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )**

## ప్రభుత్వ తీర్మానము

## భారత క్రికెట్ జట్టును అభినందిస్తూ

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, మొన్న మార్చి 1వ తారీఖు, శివరాత్రి రోజున భారతదేశమంతటా, నగరాలూ పట్టణాలలో మాత్రమే కాకుండా, కారాగారాలలోనూ, మారు మూల గ్రామాలలో కూడా అశేష భారత ప్రజానీకంలో అత్యంత ఉత్కంఠ కలిగించింది. ఎందుకంటే, ఆ రోజున ప్రపంచ కప్‌లో భాగంగా భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో భారత క్రీడాకారులు అత్యంత ప్రతిభా పాటవాలతో సాధించిన వీరోచిత విజయం పట్ల, భారత జట్టు క్రీడాకారులకు ఈ సభ తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. సచిన్ టెండూల్కర్ బ్యాటింగ్ చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంది, భారత్ విజయానికి కారణభూతమైంది.

*'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'* అవార్డ్ తీసుకున్న టెండూల్కర్‌కు ప్రత్యేకమైన అభినందనలు. ముందు ముందు రాబోయే పోటీలలో భారత్ క్రీడాకారులు ఇదే స్ఫూర్తిని ప్రదర్శించి, ప్రపంచ కప్ పోటీలలో దేశానికి విజయాన్ని చేకూర్చుతారని మనస్ఫూర్తిగా

ఆశిస్తూ, వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆ రకంగా ఒక తీర్మానాన్ని కూడా చేసి వారిని అభినందించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

SRI K.R.SURESH REDDY: Sir, on behalf of Congress party, I congratulate the Indian cricket team for its splendid performance and for thrilling victory over Pakistan. ఈ విజయంతో మారుమూల గ్రామాలలో వున్న యువకులలోను, పట్టణాలలో వున్న యువకులలోనూ, పెద్దలలోనూ చాలా ఉత్సాహం కనిపించింది. అంతే కాక 'ఇండియన్ స్పిరిట్ ' అనేది కూడా చాలా స్పష్టంగా ప్రతిచోటా కనిపించింది. దీనికి ఒక పాప్యులర్ స్లోగన్ వుంది. మహా శివరాత్రి రోజున ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీకి ఇంకా చాలా సంతోషకరమైన రోజు. ఒకటి, ఇండియన్ క్రికెట్ టీమ్ స్ప్లెండిడ్ పెర్ఫార్మెన్స్. దానికి ఏదైతే స్లోగన్ వుందో, *"కమాన్ ఇండియా, కర్‌లో దునియా ముట్టీమే"* దానితోపాటు ఆ రోజు కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాలలో సాధించిన విక్టరీతో ఆ స్లోగన్ *"కమాన్ కాంగ్రెస్ పార్టీ, లేలో ఇండియా అప్నే హాథ్ మే"* అనే విధంగా ప్రజలు మా పార్టీకి చాలా స్ఫూర్తిని కల్పించారు అనే మాటను కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, on behalf of A.I.M.I.M., I congratulate the Indian cricket team for its wonderful innings and excellent performance by Sachin Tendulkar and also for their beautiful team spirit. All the players played wonderfully. Particularly Zahir Khan and Mohd.Kaif played very beautifully. Yuvraj Singh also did well. A.I.M.I.M. congratulates Indian cricket team and our best wishes are for them. We expect Indian cricket team to come back to India with World Cup.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, క్రికెట్ విజయోత్సవానికి సంబంధించి, దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఆనందోత్సాహాలతో ఉత్సవాన్ని జరుపుకోవడాన్ని అందరూ హర్షించాల్సిందే, ప్రత్యేకించి మతాలకు అతీతంగా అందరూ పెద్దఎత్తున టపాకాయలు కాల్చుకున్న పరిస్థితి కూడా వుంది. ఈ సందర్భంగా ఒక్క విషయాన్ని చెప్పదలచుకున్నాను. వారు ఇబ్బందులలో వుండి ఓడిపోతే ఇండియా మీద దాడి చేసే తీరు కూడా వుండకూడదని నా ఆలోచన.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, we share all the sentiments expressed here. We love sports. There is an old saying. 'Be sporting not be gaming.' So, we have no intention of gaming. We want to be sportive in all these things. We will be delighted so see the World Cup in India. So we are one with the House and the House is one with Indian cricket team. Either way it can be said. We wish our players all the best irrespective of whether they win or lose. We would be delighted if they win; we don't be uncivilised if they lose. That's all. We want to be sportive.
మ.12.00

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్దిపేట): భారత క్రికెట్ టీమ్ చాలా వీరోచితంగా పోరాడి జాతి పరువు నిలబెట్టే విధంగా బ్రహ్మాండమయిన విజయాన్ని సాధించినందుకు మా పార్టీ తరఫున అభినందనలు తెలియచేస్తూ, ప్రపంచకప్‌ను సాధించుకొని తిరిగి భారతదేశం రావాలనీ, భారతదేశ కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆశిస్తూ, నర్సింహయ్యగారు చెప్పినట్లు క్రీడాభిమానులకు ఒక సందేశాన్ని ఇవ్వాలని ఉంది. అది ఏమిటంటే, Sometimes we lose and sometimes we win. క్రికెటర్ మంచిగా ఆడితే బాగా పొగిడి, ఓటమి సంభవిస్తే, వారి మీద దాడి చేయడం కాదు. ఇది సరయిన సాంప్రదాయం కాదు. అటువంటిదానికి పాల్పడకుండా క్రీడాభిమానులు ఉండేటట్లుగా ఈ సందేశంలో జత చేస్తే మంచిది.

•శ్రీ పి. రాములు: మన భారత క్రికెట్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటి ప్రపంచంలో భారతదేశం తలెత్తుకునే విధంగా ఈనాడు విజయం సాధించిన సంధర్భంగా వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. అదే విధంగా ప్రపంచకప్‌ని

• An asterisk before the name indicates confirmation by the Member

మన భారత క్రీడాకరులు గెలుస్తారని, ఆ విధంగా మనందరి ఆశీర్వాదం ఉండాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అందరూ సమ్మతిస్తే, రెజల్యూషన్ పాస్ చేద్దాము.

SRI P.ASHOK GAJAPATHI RAJU: The House is unanimous, Sir. No problem on that. With suitable wording it can be drafted and passed.

శ్రీ వై. రామకృష్ణుడుః రెవెన్యూ మినిస్టర్‌గారు రెజల్యూషన్ పెట్టాలని నాకు చెప్పారు. So far as cricket match is concerned, I would like to move the resolution.

Sir, I beg to move:

" That this House resolves to congratulate the Indian cricket team who played magnificently and won the match against Pakistan team in the World Cup match and this House wishes the Indian team all success in their efforts to win the World Cup."

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That this House resolves to congratulate the Indian cricket team who played magnificently and won the match against Pakistan team in the World Cup match and this House wishes the Indian team all success in their efforts to win the World Cup."

(Pause)

The resolution was adopted.

## సభా కార్యక్రమము

డా. యం.వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, తమ ద్వారా హోమ్ మరియు సినిమాటోగ్రఫీ మంత్రిగారి దృష్టికి ఈవిషయాన్ని తేదలచాను. ఇటీవల కాలంలో సినిమాలలో వస్తున్న పదజాలం గురించి అందరికి చాలా బాధాకరంగా ఉంది. గతంలో సినిమాలలో సమాజంలో ఉండే రుగ్మతను చూపించి సొల్యూషన్ కూడా చుపేవారు. ప్రస్తుత సినిమాలు ఏదో ఒక విధంగా సొమ్ము చేసుకోవాలనే తపనతో ఉన్నాయి. వారికి ఎవరిని హర్ట్ చేస్తున్నామో అనేది కనబడడం లేదు. ఇటీవల కాలంలో మన్మధుడు సినిమాలో ఒక సీన్‌లో హీరోగారు హీరోయిన్‌ని ఉద్దేశించి ఉప్పరసంఘం మీటింగ్ పెట్టుకున్నారాఅని అంటారు. తరువాత హీరోయిన్ హీరోతో అదే రికార్డ్‌ను అంటే వాళ్లు సమావేశమయినప్పుడు మీరే ఉప్పర సంఘం మీటింగ్ పెట్టుకున్నారని అంటారు. ఆ పదాలు ఉప్పర సంఘాన్ని కించపరచే విధంగా ఉంది. సెన్సార్ బోర్డ్‌వారికి, సినిమా హీరోకి, నిర్మాతకు, ముఖ్యమంత్రిగారికి సదరు సంఘం వారు రిప్రజెంటేషన్స్ ఇచ్చారట. ఇక రెడ్లను గురించి చెప్పవలసిన అవసరం లేదు. అమ్ముకుంటున్నారు. ఈ విధంగా పేరు చెప్పుకుని సినిమాల ద్వారా వాణిజ్యం చేసుకుంటున్నారు. ఈ విధంగా కులాలు, మతాలు వచ్చినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందే. మంత్రిగారు దీని మీద ఏమయినా చ ర్యతీసుకుంటారా? కులాలకు, మతాలకు చెడుపేరు వచ్చేవిధంగా సినిమాలు డబ్బు కోసం తెస్తున్నారు. వీటి మీద చర్యలు తీసుకోవడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: మైసూరారెడ్డిగారు ఇప్పుడు వస్తున్న సినిమాల గురించి ప్రత్యేకంగా ఈ కులాల గురించి, ఇతర అంశాల గురించి లేవనెత్తారు. అందరికి తెలిసిన విషయమే. He is also an experienced legislator. వారు హోమ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు వారికి ఈ పోర్ట్‌ఫోలియో ఉందో లేదో, లేదనుకుంటా. ఇక్కడ గవర్నమెంట్ రోల్ లిమిటెడ్. సెన్సార్ బోర్డ్ చూసుకోవలసినదే. అయినా వారిని నా ఛాంబర్‌లో పిలిచి మాట్లాడతాను. ఈ విధంగా హౌజ్‌లో, హౌజ్ బయట సెంటిమెంట్స్‌కి సంబంధించి సమస్యలు వస్తున్నాయి. ఈ సెంటిమెంట్స్ వల్ల ఎవరూ హర్ట్ కాకుండా, ఎంటర్‌టైన్‌మెంట్ కోసం ఏమి చేసినా ఫరవాలేదు. సామాజిక విషయాలు అటెంప్ట్ చేసేటప్పుడు కొంత జాగ్రత్తగా తీయాలి. మనోభావాలను దెబ్బతీసే విధంగా తీయకూడదు. ఇదంతా చూసి తరువాత ఎలా చేయాలో పరిశీలన చేసి అలా చేయడం జరుగుతుంది..

MR.DEPUTY SPEAKER: All the 304's and 74's are postponed.

## 2003-2004వ సం .పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

### ( సాధారణ చర్చ)

శ్రీ వై. రామకృష్ణుడు: ఎట్టకేలకు జవాబు చెప్పడానికి సమయం దొరికినందుకు చాలా సంతోషం. ఛైర్‌కి మరీ మరీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. బహుశా ప్రధాన ప్రతిపక్షం వారు అడ్డంకులు పెట్టకుండా చెప్పింది వినినట్లయితే, ఏదయినా చివర్లో క్లారిఫికేషన్స్ అడిగితే దానికి కూడా నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. నిన్ననే చెప్పాను. ప్రసాదరావుగారు ఇక్కడ ఉండాలి. లేకపోతే బయట ఉండాలి. ప్రసాదరావుగారు ఆ కథ కొంత వరకూ చెప్పిన తరువాత , మిగతా బిజినెస్ ముగించాలనే ఉద్దేశ్యంతో నేను నిలబడితే నాకు సమయం దొరకలేదు. ఖచ్చితంగా ఆ కథ ముగించిన తరువాత బడ్జట్ రిప్లయి చెబుతామనుకున్నాను. ఆయన ముగించారు. Where he ended, there I will begin. ధర్మాన ప్రసాదరావుగారు మేక....

( అంతరాయం )

మ.12.10

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్):- అధ్యక్షా, నిన్న ప్యానల్ స్పీకర్ గారు చాలా క్లియర్‌గా రూలింగ్ ఇవ్వడం జరిగింది. దానిని ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. అందరం అంగీకరించాము. కావాలంటే మీరు రికార్డులు చూడండి. ప్యానల్ స్పీకర్ గారు కూడా హౌజ్‌లో ఉన్నారు. ఇప్పుడు మళ్లీ ఫైనాన్స్ మినిస్టర్ గారు కథ మొదలు పెట్టారు. స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చిన తరువాత, లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు ఆ రూలింగ్‌ని ధిక్కరించడమన్నది న్యాయం కాదు, సరైంది కాదు. This is the privilege of the House. ప్యానల్ స్పీకర్ గారుచాలా ఎంబరాసింగ్ పరిస్థితుల్లో ఉన్నారు. నిన్న సభని అడ్జర్న్ చేశారు. మేము లైటర్ వెయిన్‌లో తీసుకొన్నాము. రామకృష్ణుడు గారు టైర్డ్ అయిపోయారని, మూడ్‌లో లేరన్న భావనతో మీము కూడా అంత సీరియస్‌గా తీసుకోలేదు. మళ్లీ నేడు ఆయన మొదలుపెడతామంటే, ఈ రోజు రిప్లయి ఇచ్చే ఉద్దేశ్యం లేనట్లుగా కనిపిస్తోంది. ఈ రోజు మంత్రి గారు ప్రసంగం ప్రారంభిస్తూనే మేము (కాంగ్రెస్) సహకరిస్తే కొంత సేపట్లో సమాధానం అయిపోతుందని, లేకపోతే కొంత సేపు ఔతుందని, మమ్మల్ని బయటకు పంపించి టీవీల్లో చూసుకోమనా మీ ఉద్దేశ్యం. Kindly let us honour the ruling of the Chair.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ప్రసాదరావు గారు చెప్పిన తరువాత ప్యానల్ ఛైర్మన్ ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అన్ని పేపర్స్‌లో ఆ కథ గురించి రావడం జరిగింది. మనకున్న సిస్టమ్ ప్రకారంగా 'ఎక్స్‌పంజ్ 'చేస్తే మన రికార్డుల్లోకి రాదు. శాసనసభ కార్యక్రమాలు ప్రత్యక్ష ప్రసారం అవుతున్నందున ప్రజల్లోకి వెళ్లింది. Print media కూడా they have published it. ఎంత దారుణంగా క్యాబినెట్ పై మాట్లాడితే మేము రీబట్ చేయకుండా కూర్చొంటే ఎట్లా. మేము (కాంగ్రెస్ ) ఇష్టం వచ్చినట్లు మాట్లాడతామని, మీకు (ప్రభుత్వం) హక్కు లేదనే విధానం సరైనది కాదు. వారు కథ చెప్పారు. మీరు కూర్చోని వినాల్సిన అవశ్యకత ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను స్పీకర్ గారి తో డిస్కస్ చేశాను. ప్రొద్దున కూడా మాట్లాడాను. స్పీకర్ గారి పర్మిషన్ తీసుకొన్నాను. వారు నన్ను మాట్లాడడానికి పర్మిట్ చేశారు. నేను మాట్లాడతాను. మీకేమి భయం అక్కర లేదు. మీరు ధైర్యంగా కూర్చోండి. మీకేమీ కాదు. నేను అన్ పార్లమెంటరీ పదాలు మాట్లాడను. డీసెంట్‌గానే మాట్లాడతాను. రూల్స్ అండ్ ప్రొసీజర్ ప్రకారంగానే మాట్లాడతాను. నా లిమిట్స్ నాకు తెలుసు. నేను అన్ని మేకల గురించి మాట్లాడడం లేదు. కేవలం ధర్మానప్రసాదరావు గారి మేక గురించే మాట్లాడతాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, ఆయన అంత పర్టిక్యులర్‌గా ఉంటే, నిన్న ఛైయిర్‌లో ఉన్న ప్యానల్ స్పీకర్ గారు ఒక రూలింగ్ ఇచ్చిన తరువాత, రూలింగ్ మారుతుందంటే, రూల్స్ పర్మిట్ చేస్తాయంటే....ఆయన లెజిస్లేటీవ్ అఫైర్స్ మంత్రిగారు. మీరు కథ చెపుతామని అంటే మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము. ధర్మాన ప్రసాదరావు గారు కథని పూర్తి చేయాలి. ఆయన మొత్తం చెప్పిన తరువాత, మీరు చెప్పండి. న్యాయంగా నైతే This is the procedure. ఇక్కడ స్పీకర్ గారు ఇచ్చిన రూలింగ్‌కి వ్యతిరేకంగా పోవడం న్యాయం కాదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ధర్మానప్రసాదరావు గారు మాట్లాడిన మాటలనుచూస్తే ఆయన ముగించినట్లే నని ఆయన ప్రసంగంలో చెప్పడం జరిగంది. ఆయన ఆ అంశాన్ని ముగించి మిగతా ప్రసంగంలోకి వెళ్లారు. ఆయనకు నేడు కొత్తగా మాట్లాడే అవకాశం లేదు. అందుచేత సభ్యులు ధర్మానప్రసాదరావు చెప్పే కథ ఇంకో రకమైన కథ. అధ్యక్ష స్థానంలో ఉన్న ప్యానల్ ఛైర్మన్ గారు , ధర్మాన ప్రసాదరావు గారు శ్రీకాకుళం జిల్లాకి సంబంధించిన వారే. కాబట్టే వారి ప్రాంతంలో చెప్పుకొనే కధని చెప్పుకోవడంలో వారికి అబ్జక్షన్ వచ్చింది. నేను ఆ కథను చెప్పను. నా సొంత కథ ఆయన చివరలోకి వచ్చిన తరువాత మిగతాది చెపుతాను. మీరు నన్ను కథ చెప్పడానికి పర్మిట్ చేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రి గార్ని ఒక విషయం అడుగుతున్నాను. నోముల నర్సింహయ్య గార్కి మేకల గురించి బాగా తెలుసు. బయట మేక ఖరీదు ఎంతో నాకు తెలియదు కానీ, అసెంబ్లీ లోఈ మేక ఖరీదు చాలా ఎక్కువగా అవుతోంది. దీన్ని మరింత ఎక్కువ ఖరీదు చేయకుండా త్వరగా పూర్తి చేస్తే బాగుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఇంద్ర సేనారెడ్డి గారు మలక్‌పేట ఏరియాలో వెళుతుంటే ఎదో ఒక మేక వచ్చి పొడిచిందిట. ఆనాటి నుండి మేకలను నిషేధించాలని, మేకల ఖరీదు గురించి చెపుతున్నారు. చంద్రబాబునాయుడు గారు మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ మేకలను నిషేదించే వైపు వెళ్లకండి. వారి సలహాలు వినకండి. మేకల పెంపకం మా వృత్తి. దానిని రక్షించండి.

(అంతరాయం)

కులానికి మేము ఎప్పుడూ ప్రాధాన్యత ఇవ్వలేదు. వృత్తులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చాము. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న మొత్తం వృత్తులన్నింటి మీద, వారి వారి జీవనం మీద మాట్లాడుతున్నాము. ఇంద్రసెనారెడ్డి గార్కి ఆ వృత్తి చేసే వారిపైన గౌరవం లేదు. ఆ మేకలపై గౌరవం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, అడవులు, చెట్ల పెంపకం విషయమై ప్రస్తావన వచ్చినప్పుడు ఇంతకు ముందు సమావేశాల్లో మేకలను బ్యాన్ చేయాలని చెప్పాను. మేకలను చాలా దేశాలు బ్యాన్ చేశాయి. వీరు దీని విషయమై కామెంట్ చేశారు. నేను ఏదో కులం విషయంలో చెప్పలేదు. వారికి ఆల్‌టర్‌నేటీవ్ గా ఏదైనా ఇవ్వాలని కూడా చెప్పాను. వారు నన్ను తప్పుగా అర్థం చేసుకొనారని చెపుతున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: Government is specific. కుల వృత్తులు ఎవరివీ దెబ్బ తినవు. ఎన్విరాన్‌మెంట్ దెబ్బతినకుండా గవర్నమెంట్ అన్ని చర్యలు తీసుకొంటోంది. ధర్మాన ప్రసాదరావు గారి మేకరూమ్‌లో నుండి బయటకు వస్తోంది.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ :- అధ్యక్షా, before anything will be discussed, I want to ask... నిన్న ఛైయిర్‌లో ఉన్న ప్యానల్ స్పీకర్ గరు ఇచ్చిన రూలింగ్ సంగతి ఏమి చేశారు. ఆ రూలింగ్‌ని ప్రక్కన పెడుతున్నారా? ఏమి చేస్తున్నారు. మీ రూలింగ్ మాత్రం క్లియర్‌గా చెప్పండి.

(అంతరాయం)

మీరు ఊరుకోండి. విప్‌గా ఉంది దీనికి కాదు. ధర్మాన ప్రసాదరావు గారు కథ ముగించారని ఫైనాన్స్ మంత్రి గారు అన్నారు. ఆ తరువాత వేరే సబ్జక్టుపై మాట్లాడారన్నారు. ధర్మాన ప్రసాదరావు is a respectable Legislator of this House. ఆయన క్లోజ్ చేశారు. అంతే తప్ప ఆయన చెప్పే కథ అయిపోలేదు. ఎప్పుడైతే స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారో అప్పుడే మా పార్టీకి సంబంధించిన సభ్యుడు ఆ కథని ప్రక్కన పెట్టి అట్లా మాట్లాడారు. రామకృష్ణుడు గారు ఆత్రుతను నేను అర్థం చేసుకొంటాను. మేక గురించి, ధర్మాన ప్రసాదరావు గురించి రామకృష్ణుడు గారికి బాగా తెలుసు.

మ.12.20

దానిలో అనుమానం లేదు. ఈ కథల వ్యవహారంలో మనం అందరం స్పీకర్‌కు గౌరవం ఇవ్వాలి. రూలింగ్‌కు గౌరవం ఇవ్వాలి. కాబట్టి వారు ఏమి కథ చెబుతారో చెప్పనీయండి. మాకు అభ్యంతరం లేదు. కానీ మేక కథ మాత్రం It is the ప్రాపర్టీ ఆఫ్ ధర్మాన ప్రసాద రావు.

SRI Y. RAMAKRISHNUDU: అధ్యక్షా, శ్రీనివాస రావు చెప్పేదెలా వుందంటే కథలకు కూడా పేటెంట్ రైట్స్ వుంటాయని. కథలకు ఎక్కడా పేటెంట్ రైట్స్ వుండవు . ధర్మాన ప్రసాద రావుకే మేక కథ పై వారికి రైట్ ఉంది అన్నట్లు మాట్లాడుతున్నారు. కథ చెప్పుకోవడానికి అందరికీ రైట్ వుంది. ఆ కథ మీద ఒక్క కాంగ్రెసు పార్టీకే పేటెంట్ రైట్స్ వున్నాయి, ఇతరులకు లేవు అనడం కరెక్ట్ కాదు. We too have a right. They have told something and we have every right to rebut it and the Government is very committed on that.

శ్రీ డి. శ్రీనివాస్ ః- అధ్యక్షా, ఫైనాన్స్ మినిష్టరు మాటలు ఎలాగున్నాయంటే ... he is misleading the House. నేను ఏమన్నానంటే, ధర్మాన ప్రసాద రావు గారు కథ చెప్పే సందర్భంలో ప్యానెల్ స్పీకర్ గారు చాలా స్ట్రాంగ్‌గా కథను ఆపేసి వేరే సబ్జెక్ట్ మాట్లాడమనడం జరిగింది. ఆయన రూలింగ్ వల్ల వారు ఆ విధంగా చేశారు. అంతేగానీ మాకు పేటెన్సీ ఏమీ అవసరం లేదు. మీరు రికార్డు చూడండి . నేను ఇంకో మాట చెప్పాను. మీరు ఎన్ని కథలైనా చెప్పండి. మాకు అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది. కథలు చెప్పడానికి మీరు అడ్డంకులు పెట్టారు. మేము అలా అడ్డంకులు పెట్టము. అయితే ఇక కథ ప్రసక్తి వద్దు. ధర్మాన ప్రసాదరావు ఆ కథ పూర్తి చేయాలి అది పూర్తి కావాలి. తర్వాత రామకృష్ణుడు గారు ఏ కథ చెబుతారో ఆ కథ చెప్పనీయండి . అంతే గానీ మరోటి కాదు. మనమంతా కూడా సభా గౌరవాన్ని, హౌస్ యొక్క గౌరవాన్ని కాపాడాలి. స్పీకర్ గారి రూలింగ్‌ను గౌరవించాలి. ఇంకో రకంగా చేయడం మంచిది కాదు. Let us close this issue as per Speaker's Ruling.

శ్రీ కోటా శ్రీనివాస రావు (విజయవాడ-తూర్పు)ః- అధ్య క్షా, నేను కథ మీ అందరికంటే బాగా చెబుతానని మీ అందరికీ తెలుసు . దయవుంచి సభ్యులంతా ఈ గొర్రెల మేకల గురించి మాట్లాడటం మానేసి , మనం వాల్యబుల్ అసెంబ్లీలో వున్నాము. కాబట్టి కొంచెం మనుషుల గురించి మాట్లాడవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు ః- అధ్యక్షా, వాళ్లు చెప్పిన కథ వల్ల బహుశా కోటా శ్రీనివాస రావు గారికి ఏమీ డ్యామేజ్ లేదు. ఆ కథ రెఫర్ చేసింది మా క్యాబినెట్ గురించి. కాబట్టి దానిని గురించి చెప్పుకోవడానికి మాకు హక్కు వుంది. దీనిని చెప్పడానికి మీరు ఎవరు? నేను కథ చెప్పిన తర్వాత బడ్జెట్ రిప్లైలోకి వెడతానని చెప్పాను. వారు నాకు పర్మిషన్ ఇచ్చారు.
In the meanwhile, what right does he got to obstruct me.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః- మీరు మాట్లాడండి.

శ్రీ వై. రామకృష్ణుడు ః- Sir, it is not our fault. The Government is very committed to save the time of the Houe and present their views on the Floor of the House. అధ్యక్షా, ' మేక గదిలో నుంచి వస్తూ వుంది. అలా అది గది లోంచి వస్తూవుంటే ఒక పెద్ద మనిషి చూశారు. ఆయన అన్నారు, ' మేకగారూ, మేక గారూ మీరు బయటకు ఎందుకు వస్తున్నారు ' అని అడిగారు. అప్పుడు ఆ మేక సమాధానం ఈ విధంగా సమాధానం చెబుతూ ' నేను అనుకున్నటువంటి వారు వేరు, ఇప్పుడు ఆ గదిలో వున్న వారు వేరు. నేను అనుకున్న వారు ప్రక్క గదిలో వున్నారు. అందుచేత అక్కడికి వెళ్లాలన్న ఆలోచనతో అక్కడికి పోతున్నాను. బయటకు వచ్చాను ' అని అంది. అలా చెప్పి చెప్పి, ప్రక్క గదిలోకి దూరింది. ఆ మేక గదిలోకి దూరగానే తలుపులు మూసి వేయబడ్డాయి. ఎందుకు గది నుంచి బయటకు వచ్చావని మేకను అడిగిన ఆ పెద్ద మనిషి , ఆ గదిలో ఏమి జరుగుతోంది, ఎవరు వున్నారో తెలుసుకోవాలన్న ఉత్సుకతతో ఆ గది కిటికీ వద్దకు పోయి కిటికీలోంచి తొంగి చూశాడు . తొంగి చూస్తే, అక్కడ నలుగురు పెద్దలు కనిపించారు. వారు ఆ మేక గది లోనికి రాగానే తలుపులు బిగించారట. ఆ నలుగురూ కలసి ఆ మేకను సఫా చేశారట, అలా చేయడమే కాకుండా చక్కగా వాటాలు పంచుకోవడం కనపడిందట. అది చూసిన ఈ పెద్ద మనిషి , ' అయ్యో పాపం, మేకకు ఎంత అన్యాయం జరిగింది ' అని బాధ పడ్డారట. పాపం మంచి మనసు కలిగిన పెద్ద మనిషి కాబట్టి ఆ విధంగా వారు ఎంత పాపం చేశారను కుంటూ బాధపడుతూ, ఇక ఉండబట్టలేక ఆంధ్ర రాష్ట్రానికి వచ్చారు. ఆ విషయం ఆంధ్ర ప్రజలకు చెప్పాలని చూశారు. చెప్పారు. ఇది 1994 వ సంవత్సరం జరిగిన కథ. అక్కడ చూసిన ,జరిగిన సంగతిని ఆ మంచి మనిషి ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరికీ చెప్పడం జరిగింది. ఆ విధంగా ఆ గదిలో కూర్చుని మేకను సఫా చేసిన వారు బహుశా కాంగ్రెసు వారై వుంటారు. కాంగ్రెస్

నాయకులందరూ అక్కడ కూర్చుని  ఆ విధంగా దానిని  సఫా  చేశారు.  ఇక 1994 వ సంవత్సరంలో ఎన్నికలు వచ్చేసరికి ఆంధ్రలో వున్న ప్రజలంతా  అనుకున్నారు.  ఆ విధంగా చేసిన వారికి పనిష్మెంట్ ఇవ్వాలని.  అందువల్ల 26 సంవత్సరాలు వారికి శిక్ష  వేశారు.   అందులో ఇప్పటికే  8 సంవత్సరాలు  గడచి పోయాయి.  మిగతా ఎన్ని సంవత్సరాలు వుందో దానిని కూడా వారే అనుభవించాల్సి వుంది.   ఇప్పుడు కూడా వారు  ప్రజల తీర్పును గుర్తించి ముందుకు సాగకపోతే , మరో 26 సంవత్సరాలు పనిష్మెంట్  వుంటుంది.   ఆ విషయం ప్రజలే  నిర్ణయించడం జరుగుతుంది.  ఇప్పటికే వారు  ఆ మేకను సఫా చేయడం జరిగింది.  మేక వారికి ఆహారం అయింది.  అది వారి పొట్టలోకి పోయింది.  కథ కంచికి పోయింది.    నేను బడ్జెటులోకి వస్తున్నాను.

( అంతరాయం )

మీరు అంత ఇదిగా ఎంత తిన్నా మీకు  అంతా చాలా బాగా సులభంగా అరిగిపోతున్నాయి.  వారు ఏదో అనుకుంటున్నారు. ప్రజలు ఎన్నికలలో మీకు  అంత పనిష్మెంటు ఇచ్చారు.  అయినా  మీరు  అలాగే ఉన్నారు.

అధ్యక్షా,  బడ్జెటు మీద ఇప్పటి వరకూ 10 మంది దాకా మాట్లాడారు.   ఇంచు మించు అంతా నిన్న రాత్రి  9 గంటల వరకూ ప్రసంగించడం జరిగింది.   అందులో రెండున్నర గంటల పాటు ధర్మాన ప్రసాద రావు గారు,  గంటా 28 నిమిషాలు రెడ్యానాయక్ గారు,  అలాగే గంటా  పాతిక  నిమిషాలు హరిబాబు గారు, గంటా  ఎనిమిది  నిమిషాలు ప్రకాష్‌రెడ్డి గారు, 48 నిమిషాలు ఒవైసీ గారు, గంటా ఒక  నిమిషం నోముల నర్సింహయ్య గారు  మాట్లాడటం జరిగింది.   బడ్జెటు మీద  వారు మాట్లాడుతూ, కొందరు విమర్శలు, సూచనలు చేశారు.  కొందరు చాలా మంచి బడ్జెట్ అని ప్రశంసించారు.  కొందరు  మద్దతు పలికారు. చాలా సంతోషం .   అన్నిటినీ మేము  ఏ విధంగా తీసుకోవాలో  ఆ విధంగా తీసుకుంటాము.  ఎందుకంటే నిన్న జరగ వలసిన  బడ్జెట్ రిప్లై  కనీసం ఈ రోజు జరగడానికి  అవకాశం దొరికినందుకు  ప్రత్యేకంగా మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ రాష్ట్రం యొక్క పగ్గాలు  చేపట్టిన తర్వాత  ప్రభుత్వం ఒక నూతన  విధానం తీసుకు రావాలని,  traditional way of doing things .... స్వస్తి చెప్పాలని , మన సంప్రదాయం ప్రకారంగా ఒక సిద్ధాంత పరంగా నడుపుతున్నాము.   అదే విధంగా సిద్ధాంత పరంగా  ఇప్పుడున్నటువంటి  మోడ్రన్ ఐడియాలజీతో  మన విధానాలను  మార్చుకుని,  ప్రభుత్వం మరింత పారదర్శకతతో ఉంది.  ప్రభుత్వానికి కూడా అకౌంటబిలిటీ  పెరగాలి.  క్యాబినెట్‌కి అకౌంటబిలిటీ , ఆఫీసర్స్‌కు అకౌంటబిలిటీ, మనందరం కూడా  అంటే గౌరవ శాసన సభ్యులందరికీ కూడా అకౌంటబిలిటీ వుండాలి.  We are accountable to the people.  అందుచే, ఎక్కడ ఏ స్టేజ్‌లో అకౌంటబిలిటీ వుండాలో  చూసి ఆ విధంగా నూతన విధానాలను అడాప్ట్ చేసుకుని మన రాష్ట్రాన్ని అన్ని దిశలలోనూ ముందుకు తీసుకు పోవాలన్న ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చంద్ర బాబు గారి ఆధ్వర్యంలో ఆలోచిస్తున్నదని ఈ సభ ద్వారా ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.  అందుచేత రాష్ట్రం  ఏ కార్యక్రమాలను చేపట్టినప్పటికీ  కూడా వాటిని ఫుల్ ట్రాన్స్‌పరెంట్‌గా  వుండేలా చేయాలన్నదే  మా  ప్రధాన నిర్ణయం.
మ.12.30

ఈ రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్నటువంటి అందరు కూడా  ఎవరి స్థాయిన బట్టి  వాళ్ల ఎకౌంటబిలిటీ ఉండాలని  రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన అనేది ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.   ఈ యొక్క ట్రెండ్ మన దేశంలో చంద్రబాబునాయుడుగారి  పరిపాలనలో మొదలైన విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది.  ప్రపంచంలో వివిధ అభివృద్ధి చెందిన దేశాలలో  నూతన మార్పులు తీసుకొనివచ్చి ఆ మార్పుల ద్వారా  అభివృద్ధిలోకి వెళుతున్న సందర్భంలో  మన టెక్నాలజీ, ఆలోచనలు, సలహాలు చేపట్టి రాష్ట్రాన్నీ కూడా  ఆదర్శవంతమైనదిగా  తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉన్నది. వివిధ కోణాల్లో

వివిధ డిపార్టుమెంట్సులో వివిధ స్థాయిల్లో కొన్ని మార్పులు తీసుకురావడం జరుగుతోంది. ఆ మార్పులు ఎకనామిక్స్ రిఫార్మ్స్, బడ్జెటరీ రిఫార్మ్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్ రిఫార్మ్స్, ఐ.టి.ని ఎడాప్టు చేసుకోవడం, టూరిజంలో మార్పులు, ప్రయివేటు పబ్లిక్ పార్టనర్‌షిప్ కొన్ని కొన్ని నూతన విధానాలు మనం అవలంబించుకోవడంవల్ల రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైన స్థానం మన దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలోనే గుర్తింపు వచ్చిన సంగతిని ఈ హౌస్‌కి తెలియపరుస్తున్నాను. ఈనాడుబడ్జెటు మీద డిస్‌కషన్ అవుతుంది కాబట్టి బడ్జెటరీ రిఫార్మ్స్ తీసుకురావడం జరిగింది. మొదటగా బడ్జెటు రిఫార్మ్స్ చూసినట్లయితే మొట్టమొదటిసారిగా జీరో బేస్డు బడ్జెటు ప్రవేశపెట్టాము. జీరో బేస్డు బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత కొంతవరకు నిర్ణయాలు కఠినంగా తీసుకోవడం జరిగింది. దానివల్ల కొంత ఇంప్రూవ్‌మెంటు కనబడింది. దాని తరువాత మళ్లీ ప్రజలకు నూతన విధానాన్ని కల్పించాలనే ఉద్దేశ్యంతోటి గత సంవత్సరంలో ఓపెన్ బడ్జెటు ప్రవేశపెట్టాము. రాష్ట్రంలో బడ్జెటు ప్రిపరేషన్ చాలా సీక్రెసీ వుంది బడ్జెటు అంటే చాలా సీక్రెట్ ప్రజలు ఎవ్వరు తెలుసుకోడానికి వీలులేదు. పొలిటికల్‌పార్టీస్ తెలుసుకోవడానికి వీలులేదు. ప్రెస్ వాళ్లు తెలుసుకోడానికి వీలు లేదు బడ్జెటు శాసన సభలో ప్రవేశ పెట్టినప్పుడే తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ఒక ఆలోచనతోటి అప్పటివరకు నడిస్తే చంద్రబాబునాయుడు పరిపాలనలో బడ్జెటు ప్రాసెస్‌లో ఒక మార్పు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మార్పు తీసుకురావడం జరిగింది. మొట్టమొదటగా గత సంవత్సరం ఓపెన్ బడ్జెటు తీసుకురావడం జరిగింది. ఓపెన్ బడ్జెటు యొక్క ప్రధానమైన సారాంశం బడ్జెటుకు సీక్రెసీ ఉండడానికి వీలు లేదు. This is peoples' money. దేనికి డబ్బు ఎలాట్ చేస్తున్నాము ఏ విధంగా ఖర్చు పెడుతున్నాము తెలుసుకొనేటటువంటి హక్కు ఈ నాడు ప్రజలందరికి ఉందన్న విషయాన్ని గమనించినటువంటి ప్రభుత్వం ఈ ప్రభుత్వమే. ఓపెన్ బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత ప్రజలకు అడ్వాన్సుగా రిలీజ్ చేయడం జరిగింది. దానిని ప్రజలు తెలుసుకోవడం జరిగింది. బడ్జెటులో కొంతవరకు రిఫార్మ్స్ చేశాము, కొంతవరకు సింప్లిఫై చేశాము. వీలైనంతవరకు కొత్త విధానాలు కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాము. ఈ సంవత్సరం వచ్చేటప్పటికి దానిని కొంత మాడిఫై చేసుకోవడం జరిగింది. ఇంకా ఫర్దర్ ట్రాన్సుపెరెన్సీకి తీసుకురావడం జరిగింది. జనవరి 21, 2003 నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు, డ్రాఫ్టు బడ్జెటును రిలీజ్ చేసిన సంగతి మీ అందరికి తెలుసు. రీలీజ్ చేయడానికి ప్రధానమైన కారణం గవర్నమెంటు ఫైనల్ బడ్జెటు శాసన సభలో ప్రవేశపెట్టే ముందు అంద సలహాలు తీసుకోవాలని ఉద్దేశ్యంతోటి వీలైనంతవరకు వాళ్లయొక్క సలహాలు ఎంతవరకు వీలైతే అంతవరకు అబ్జార్బు చేయాలనేటటువంటి సదుద్దేశ్యంతోటి డ్రాఫ్టు బడ్జెటు ప్రవేశపెట్టడం జరిగింది. దానిని రిలీజ్ చేసి ఊరుకోకుండా జిల్లాలో వర్కుషాప్ పెట్టాము, రాష్ట్ర స్థాయిలో వర్కుషాప్ పెట్టాము, పొలిటికల్ పార్టీస్‌కి పంపించాము. గత సంవత్సరం పొలిటికల్ పార్టీస్ డ్రాఫ్టు బడ్జెటు మీద చర్చ చేయలేదు కాని ఈ సంవత్సరం కనీసం రెండు, మూడు గంటలు పొలిటికల్ పార్టీస్ అందరూ కుర్చొని డ్రాఫ్టు బడ్జెటు మీద చర్చలు జరపడం జరిగింది. దానికి సంతోషం . ఏ విధంగా వివిధ కోణాల్లో చర్చలు జరిగిన తరువాత ఫైనల్‌గా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో 7వ తారీఖున ఒక సెమినార్ కండక్టు చేయడం జరిగింది. మిగతా చోట్ల ఎక్స్‌పర్ట్సు రావడం కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది. ఇవి అన్నీ చేసిన తరువాత సిఫార్సులు అన్నీ కన్సాలిడేటెడ్ చేశాము, వాళ్ల అభిప్రాయాలు కన్సాలిడేటెడ్ చేయడం జరిగింది. పొలిటికల్ పార్టీస్ నుంచి వచ్చినటువంటివి తీసుకోవడం జరిగింది. వివిధ కోణాల నుంచి వచ్చిన ఒపినియన్సు తీసుకొని కన్సాలిడేటెడ్ చేశాము. ఫైనల్ బడ్జెటు తయారు చేసేటప్పుడు ఎంతవరకు మనం చేయగలం ఉద్దేశ్యంతోటి అన్నీ వర్కౌట్ చేసి , రెండు రకాలుగా మనకు సిఫార్సులు వచ్చాయి. ఫిసికల్ రిఫార్మ్స్ మీద పారా మీటర్సు మీద ఒకసెట్ ఆఫ్ రెకమెండేషన్సు రావడం జరిగింది. అట్లా ఒపీనీయన్ రావడం జరిగింది. సెక్టొరల్ యాలకేషన్సు మీద ఒక అదర్ ఆఫ్ ఒపినియన్ రావడం జరిగింది. ఇవి అన్నీ కూడా పరిధిలోకి తీసుకున్నాము. ఎంతవరకు చేయగలము. మనకు ఉన్నటువంటి రిసోర్‌సెస్‌లో ఎంత ఎఫెక్టుగా ఖర్చు పెట్టగలము, ఎంత ఎఫెక్టుగా యాలకేట్ చేయగలము, దానివల్ల ఎఫెక్టువ్ రిటర్న్స్ తీసుకురాగలము అనే దాని మీద ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం వర్కౌట్ చేసింది. అంతేకాని ఉన్న రిసోర్సెస్ అబ్‌నార్మల్‌గాపెంచే స్కోప్ లేదు. లేకపోతే ఎక్కడ నుంచో అల్లాఉద్దీన్ అద్భుత దీపంలాగా మనకు రిసోరెస్స్ వచ్చే అవకాశం కూడా లేదు. ఉన్నటువంటి రిసోర్‌సెస్‌ను ఎంత ఎఫెక్టువ్‌గా యాలకేట్ చేయగలము, ఏ ఏ ప్రయారిటీస్ చేయగలము, పబ్లిక్ ఒపీనీయన్ తీసుకొన్న తరువాత వారి ఒపీనీయన్ బట్టి ఎంతవరకు చేయగలము అనేటటువంటి దాని మీద ప్రభుత్వం కాన్‌సెంట్రేట్ చేయడం జరిగింది. కొంతమంది విమర్శించారు, పబ్లిక్

ఒపినియన్ తీసుకున్నారు, పబ్లిక్ రెస్పాన్సు చూశారు. ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు ఈ యొక్క డిబేట్ వృధా, డిబేట్ ఏ విధంగా ఉపయోగపడలేదు అనేటటువంటి విమర్శలు కూడా చూశాను. అందరియొక్క ఒపీనియన్ తీసుకోవడం ప్రధానమైనటువంటిది. వేల కోట్ల రూపాయల రికమెండేషన్సు వస్తే కొన్ని వేల కోట్ల రూపాయలు మనం చేయలేకపోయాము. వచ్చిన రికమెండేషన్సులో ప్రయారిటిస్‌ని ఫిక్సు చేసుకొని అవసరం ఉన్నదానికి అటెండు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఎంతవరకు ఈ బడ్జెటులో అబ్జార్బు చేయగలము లాంగ్‌రన్‌లో ఏవిధమైన పథకాలు చేపట్టగలము ఉన్నటువంటి రిసోర్‌సెస్ ఎంత ఎఫెక్టువుగా ఖర్చు పెట్టగలము. దాని మీద రాష్ట్ర ప్రభుత్వం వర్కౌట్ చేసింది. శాసన సభలో ప్రవేశపెట్టిన బడ్జెటులో మాత్రం కొంతవరకు మార్పులు తీసుకురావడం జరిగింది. వీలైనంతవరకు రెవెన్యూ పెంచాము. కొంతవరకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చేటటువంటి ట్రాన్స్‌ఫర్స్‌ను పెంచగలిగాము. పెంచిన దానిని ప్రయారిటీ పరంగా యాలకేట్ చేయగల్గాము. ఒకవైపు సెట్ ఆఫ్ రెస్పాన్సు చూసినట్లయితే ఫిసికల్ ప్యారా మీటర్సు నుంచి వచ్చింది. During the first set of response most of the experts expressed their opinion about the fiscal parameters. దాని గురించి చూసినట్లయితే కొంతమంది చెప్పారు డెట్స్ అవుతుందని, కొంతమంది ఎక్స్‌పర్ట్సు డెట్స్ పెరగడం అనేది అంత ఇది అయినటువంటిది కాదు అని కొంతమంది చెప్పారు. కొంతమంది డెట్స్ పెరిగినప్పుడుకూడా దానిని ప్రాపర్‌గా ఖర్చు పెట్టుకోవాలని కొంతమంది చెప్పడం జరిగింది. రెవెన్యూ డిఫిసెట్ తగ్గించాలని కొంతమంది చెప్పారు. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గించాలని కొంతమంది చెప్పారు. అన్‌ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్ తగ్గించాలని కొంతమంది చెప్పారు. ఉన్నటువంటి రిసోర్‌సెస్‌ని ఎఫెక్టువ్‌గా ఖర్చు పెట్టుకోవాలని కొంతమంది చెప్పడం జరిగింది. So far as fiscal parameters are concerned ఇవే ఎక్స్‌ప్రెస్‌చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జీరోబేస్డు బడ్జెటు ప్రవేశపెట్టిన దగ్గర నుంచి కూడా ఈ యొక్క పద్ధతిని అవలంబిస్తూ ఒక దిశకు ఈ ప్రభుత్వం వెళుతుంది . కొంతమంది ప్రస్తావించారు, రాష్ట్ర ప్రభుత్వానికి దిశలేదు అవగాహనతో పనిచేయడంలేదని చెప్పడం జరిగింది. దానికి నా సమాధానం ఒకటే. ఒకసారి జీరోబేస్డు బడ్జెటు ప్రవేశ పెట్టిన తరువాత ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ సబ్ కమిటిని వేసి ఆ సబ్ కమిటికి బాధ్యతలను అప్పచెప్పి ఆ జీరో బేస్డు బడ్జెటులో నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండించర్ తగ్గించుకోవాలని మొట్టమొదట ప్రతి డిపార్టుమెంటుని బడ్జెటు ప్రెపేర్ చేసేముందు స్క్రూటినీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మ.12.40

ఆనాడు బడ్జెట్ అంటే ఏమిటి, డిమాండ్ అంటే ఏమిటి, డిమాండ్ ఎట్లా ప్రిపేర్ చేయాలి, బడ్జెట్ ఎట్లా ప్రిపేర్ చేసుకోవాలి, దేనికి ప్రయారిటీ ఇవ్వాలనే వాటిపై క్యాబినెట్ సబ్‌కమిటి స్టడీచేసి నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌పై ప్రాపర్ స్క్రుటిని చేయటంవల్ల ఈనాడు నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతుందని, ఇది మా దిశ అని నేను తెలియచేస్తున్నాను. ప్రయారిటీస్ సెలెక్ట్ చేసుకుని వాటికి ప్రాపర్ ఎలొకేషన్స్ చేసుకోవటం జరిగింది. ఆ ప్రయారిటీ ప్రకారమే మన బడ్జెట్ ప్రిపరేషన్ జరిగింది. జీరోబేస్డ్ బడ్జెట్‌వల్ల కొన్ని పాజిటివ్ రిజల్ట్స్ కన్పిస్తున్నాయి. ఆవిధంగా బడ్జెట్ రిఫామ్స్‌లో కూడా అడగుముందుకువేశాము. ఒక దిశలో వెళ్లాలి, సిస్టమేటిక్‌గా వెళ్లాలి, 5 సంవత్సరాలకు ఒక సిస్టమ్ తయారుచేసుకోవాలనే ఉద్దేశ్యంతో మీడియమ్ టర్మ్ ఫిస్కల్ పాలసీని తయారుచేసుకోవటం జరిగింది. ఇది మేము తయారుచేసి మేము మా వద్ద పెట్టుకోలేదు, శాసనసభద్వారా మీ అందరికీ ఇచ్చాము, బయట రిలీజ్ చేశాము. రెవెన్యూ డెఫిసిట్ ఎట్లా ఉండాలి, ఏ సంవత్సరం ఎంత రెవెన్యూ డెఫిసిట్ ఉండాలి, ఏ సంవత్సరం ఎంత ఫిస్కల్ డెఫిసిట్ ఉండాలివంటి పారామీటర్స్ అన్నీ దీంట్లో పొందుపరచి మీఅందరికీ రెండు సంవత్సరాల క్రితమే ఆ డాక్యుమెంట్ ఇవ్వటం జరిగింది. మొదటి దఫాగా మేము చేపట్టిన దిశ, మా డైరెక్షన్ ఈ ఫిస్కల్ పారామీటర్స్ కంట్రోల్‌లో ఉండేవిధంగా, రీజనబుల్‌గా ఉండాలనేది ఒక పాలసీగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవటం జరిగింది. ఆ దిశలోనే ముందుకువెళ్లాము. ఆవిధంగా ఫిస్కల్ పారామీటర్స్ చేపట్టటం జరిగింది.

సెక్టోరల్ ఎలొకేషన్స్‌కు సంబంధించి రెండవ సెటాఫ్ రికమండేషన్స్ రావటం జరిగింది. దీంట్లో చాలా సుస్పష్టంగా చెప్పాము. గత సంవత్సరం ఓపెన్ బడ్జెట్ పెట్టినప్పుడు రెండు ప్రధానమైన అంశాల మీద రెస్పాన్స్ వచ్చింది. ఎగ్రికల్చర్‌కు తక్కువ ఉందంటే ఎగ్రికల్చర్‌కు ఎక్కువ ఎలొకేట్ చేశాము, వెల్ఫేర్‌కు తక్కువ ఉందంటే వెల్ఫేర్‌కు ఎక్కువ ఎలొకేట్ చేశాము, ఇరిగేషన్‌కు తక్కువ ఉందంటే ఇరిగేషన్‌కు ఎక్కువ ఎలొకేట్ చేశాము. ఆవిధంగా గత సంవత్సరం బడ్జెట్ అంతా పబ్లిక్ ఒపీనియన్ తీసుకుని ఆవిధంగా మాడిఫై చేసి పబ్లిక్‌నుండి వచ్చిన ఇండికేషన్స్‌కు అనుగుణంగా చేయటం జరిగింది. ఈ సంవత్సరం కూడా డ్రాఫ్ట్ బడ్జెట్ పెర్ఫార్మెన్స్‌పై జరిగిన డిస్కషన్, డిబేట్‌ల ఫలితంగా వచ్చిన రికమండేషన్స్ తీసుకుని చేయటం జరిగింది. సెక్టోరల్ ఎలొకేషన్స్‌లో ప్రధానంగా బి.సి. వెల్ఫేర్, ఎస్.సి. వెల్ఫేర్, స్కాలర్‌షిప్స్‌కు, ఇరిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు సరైన ఎలొకేషన్స్ చేయలేదని వచ్చింది. వాటన్నింటినీ ప్రయారిటీగా తీసుకోవటం జరిగింది. దాంట్లో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం క్రొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. నా బడ్జెట్ స్పీచ్‌లో కూడా క్రొత్తదనాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. ఎప్పుడూ ఈ రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే టేబుల్స్ మనం చూడము. ఈసారి బడ్జెట్‌లోని 1, 2, 3 టేబుల్స్ చూస్తే బడ్జెట్ అంతా దాంట్లోనే పొందుపరచటం జరిగింది. ఏ డిపార్ట్‌మెంట్‌కు ఎంత ఎలొకేట్ చేశామో దాంట్లోనే ఇచ్చాము. ఏ డిపార్ట్‌మెంట్‌కు ఎంత మొత్తం ఖర్చుపెడుతున్నామనేది దాంట్లోనే ఇవ్వటం జరిగింది. దాంట్లో ఉన్నదానిని వక్రీకరించి చెప్పవలసిన అవసరం లేదు. పబ్లిక్‌లో ఒక డిబేట్ అయిన తరువాత దాని రెస్పాన్స్ చూసుకుని బి.సి. వెల్ఫేర్‌కు, ఎస్.సి. వెల్ఫేర్‌కు, ఇరిగేషన్‌కు పెంచటం జరిగింది. Primary sector is very important sector which is contributing to our G.S.D. P. at a large scale. దానిని నెగ్లెక్ట్ చేయకూడదనే ఉద్దేశ్యంతో అది చేయటం జరుగుతోంది. రూరల్ ఎకానమి మనకు చాలా ఇంపార్టెంట్. మన పాప్యులేషన్‌లో 73% రూర ల్ ఏరియాస్‌లోనే ఉన్నారు. వారంతా అగ్రికల్చర్ మీదనే ఆధారపడి ఉన్నారు. అగ్రికల్చర్‌ను బాగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో దీనికి పెంచటం జరిగింది.

కరువువల్ల చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. అగ్రికల్చర్‌కు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వాటర్. ఇరిగేషన్‌కు ఎక్కువ కేటాయించాము. ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ కంప్లీట్ చేస్తే కొన్నికొన్ని ప్రాంతాల్లో మనకు కావలసిన ఎక్కువ ఏకరేజ్‌ను ఇరిగేట్ చేయటానికి అవకాశం ఉన్నది. డ్రైల్యాండ్ ప్రాంతాల్లో హార్టీకల్చర్, ఫ్లోరికల్చర్, వెజిటబుల్స్ మొదలైనవి పెంచాలనే విధంగా దానికి కావలసిన స్కీమ్స్‌కు దీంట్లో ఎలొకేట్ చేయటం జరిగింది. డెల్టా ఏరియాస్‌లో, అప్‌ల్యాండ్ ఏరియాస్‌లో ఒక్క ఇంచ్ భూమి కూడా వేస్టకాకుండా చేయటానికి అక్కడ హార్టీకల్చర్‌ను ఇంప్రూవ్ చేయాలని సంకల్పించటమైనది. అగ్రికల్చరల్ ఎకానమీని మనం పెంచుకోగలిగినట్లయితే ఒకవైపు పేదరికం నిర్మూలించబడుతుంది, మరొకవైపు ఆగ్రో ఎకానమి డెవలప్ అవుతుంది. ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్ వస్తాయి. దానికి కావలసిన సపోర్ట్ రాష్ట్రప్రభుత్వం ఇస్తోంది. భవిష్యత్తులో ఎకానమీ చాలా బాగుండేవిధంగా కార్యక్రమాలు చేపట్టాము. పబ్లిక్ రెస్పాన్స్ ఆధారంగా తీసుకుని కొన్నికొన్ని మేజర్ సెక్టార్స్‌కు ఛేజంస్ చేయటమేకాకుండా ఎక్కువ ఎలొకేషన్ చేశామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. ఇంత డిబేట్ బయట జరిగింది. బయట చక్కగా అందరూ మంచి సజెషన్స్ ఇచ్చారు. దానికి ప్రభుత్వం కూడా బాగా రెస్పాండ్ అయినది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయినుండి పైస్థాయివరకు, జిల్లాస్థాయినుండి రాష్ట్రస్థాయివరకు డిస్కషన్ జరిగితే మన హౌస్‌లో ప్రవేశపెట్టిన తరువాత మాత్రం 6 రోజులకుగాను 2 రోజుల డిస్కషన్ జరగలేదు. 6 రోజులు బడ్జెట్ మీద జనరల్ డిస్కషన్ జరగాలంటే 4 రోజులు మాత్రమే జరిగింది. బయట డిస్కస్ చేసినంత కూడా మనం ఇక్కడ హౌస్‌లో డిస్కస్ చేయలేదంటే హౌస్‌యొక్క శాంక్టిటీ ఏవిధంగా క్రిందికి తీసుకువస్తున్నామో ఒక్కసారి గౌరవసభ్యులందరూ ఆలోచించాలి. ఆ 4 రోజుల్లో కూడా ఎక్కువ టైమ్ ప్రధాన ప్రతిపక్షం తీసుకున్నది. 2 రోజులు డిస్కషన్ జరగలేదంటే దానికి కారణం ప్రధాన ప్రతిపక్షమే కారణమని నేను అనటం లేదు, మన రికార్డ్స్ చూపిస్తున్నాయి. టైమ్ సేవ్ చేసుకుని ఎక్కువ సమయం డిబేట్‌కు కేటాయించాలని చాలామంది సభ్యులు అభిప్రాయపడుతున్నారు. టైమ్ వృథా చేస్తున్నామని మన మీద బయట చాలా అపోహ లు వస్తున్నాయి. టైమ్ వృథా చేసుకోకుండా సబ్జెక్ట్ ప్రాపర్‌గా డిస్‌ప్లే చేసుకుని క్వాలిటీ డిబేట్స్ పెంచుకోవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. ప్రజలు మనం చేసేది ప్రతిదీ చూస్తున్నారు.

బడ్జెట్‌లో గవర్నమెంట్ ఎలొకేషన్స్ ఒక్కటే ఇంపార్టెంట్ కాదు. గవర్నమెంట్‌యొక్క పాలసీ అనేక సందర్భాల్లో చాలా సుస్పష్టంగా చెప్పటం జరిగింది. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ఉంది. ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ కూడా రావాలి. కావలసిన అవుట్‌సోర్సింగ్ మనం చేస్తున్నాము. కొన్నికొన్ని విధానాలవల్ల మనకు కావలసిన ఇన్‌వెస్ట్‌మెంట్ గవర్నమెంట్‌నుండేకాక ప్రైవేటువారినుండి కూడా వస్తుంది. టూరిజం ఇందుకు ఒక ఉదాహరణ. టూరిజంలో ప్రైవేట్ క్యాపిటల్ రావాలనేది రాష్ట్రప్రభుత్వ ఆలోచన. 1995కు ముందు టూరిజంలో కొన్ని కోట్లు మాత్రమే ప్రైవేటు వ్యక్తులనుండి రావటం జరిగింది. 1995-96లో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం చేసి సపోర్టింగ్ యాక్టివిటీ ఇచ్చిన తరువాత ఇప్పటికి 145 టూరిజం ప్రాజెక్ట్‌లు మనం క్లియర్ చేసుకున్నాము. ఈనాడు హుస్సేన్‌సాగర్ చుట్టూ ఎన్ని టూరిజం ప్రాజెక్ట్‌లు వస్తున్నాయో మనం చూస్తున్నాము. దీనివల్ల దాదాపు రూ.1300 కోట్లు ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ టూరిజం సెక్టార్‌లో రావటానికి అవకాశం ఉంది. This is in addition to our budget allocations. ఈ ఎక్స్‌పెండిచర్ అంతా టోటల్‌గా తీసుకోవాలి. బడ్జెట్‌లో ప్రధానమైన సెక్టార్స్ పెడుతున్నాము. గవర్నమెంట్ రెస్పాన్సిబిలిటీ ఉన్న సెక్టార్స్ అయిన వెల్ఫేర్, ఇరిగేషన్, అగ్రికల్చర్‌లు తీసుకోవటం జరుగుతోంది. ఎక్కడైతే ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్‌కు పాజిబులిటి ఉందో, ఎక్కడైతే ప్రైవేట్ క్యాపిటల్ ఎక్స్‌ప్లోర్ చేయటానికి పాజిబులిటి ఉందో అక్కడ రాష్ట్రప్రభుత్వం చేస్తోంది. టూరిజంలో కొంత ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చింది. మోర్ దేన్ రూ.1000 కోట్లు వచ్చింది. అదేవిధంగా ఐ.టి.లో కూడా మోర్ దేన్ రూ.1000 కోట్లు ప్రైవేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చింది.

ఇండస్ట్రియల్ క్లైమేట్‌ను కూడా మనం క్రియేట్ చేశాము. వైజాగ్‌లో ఎస్.ఇ.జడ్. పెట్టటంవలన, ఇండస్ట్రియల్ ప్రమోషనల్ యాక్టివిటీస్ చేయటంవల్ల, అనేక కార్యక్రమాలు చేపట్టటంవల్ల ఈనాడు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ పెరగటమేకాకుండా ఇండస్ట్రియల్ ఇన్‌వెస్ట్‌మెంట్ అధికంగా వస్తోంది. ఇవన్నీబడ్జెట్‌లో లేనటువంటి విషయాలే. ఉన్నటువంటి ఎక్స్‌పెండిచర్‌ను కూడా తగ్గించటానికి ప్రయత్నిస్తున్నాము. అవుట్‌సోర్సింగ్‌ద్వారా మనకు సేవింగ్స్ ఏర్పడతాయి. అవుట్‌సోర్సింగ్ కొన్నికొన్ని చోట్ల చేస్తున్నాము. నా మున్సిపాలిటీలోని కొన్నికొన్ని వార్డులలో చేశాము. ఎమ్.సి.హెచ్.లో కూడా చేశాము. కొన్నికొన్ని చోట్ల ఇంకా అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాము. గవర్నమెంట్ చేయనవసరం లేనిచోట్ల అవుట్‌సోర్సింగ్ చేయటంవల్ల తక్కువ ఖర్చుతో మనకు ఎఫెక్టివ్‌గా వర్క్ వస్తోంది. ఆవిధంగా గవర్నమెంట్ మనీ సేవ్ అవుతోంది. దానిని వెల్ఫేర్‌కు, అగ్రికల్చర్ ఇంప్రూవ్‌మెంట్‌కు, ఇరిగేషన్‌కు ఖర్చుపెట్టే అవకాశం ఉన్నది. ఉదాహరణకు ఈనాడు మనం పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో రిఫామ్స్ చేపట్టిన తరువాత రూ.200 కోట్ల పైచిలుకు మనం సేవ్ చేయటం జరిగింది. మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో రిఫామ్స్ చేపట్టింది మన చంద్రబాబునాయుడిగారి పరిపాలనలో మాత్రమే. వేరే రాష్ట్రాలవారు అంత ఎఫెక్టివ్‌గా చేయలేకపోతున్నారు. అక్కడి పరిస్థితులు వారికి అనుకూలించటంలేదు. ఇక్కడ సీరియస్‌గా తీసుకుని, ఛాలెంజ్‌గా తీసుకుని చేయటంవల్ల ప్రతిఒక్కరూ పెట్టుబడి పెట్టటానికి ముందుకువస్తున్నారు. హనుమాన్‌జంక్షన్, ఆదిలాబాద్‌లలో స్పిన్నింగ్ మిల్స్ ఎంత చక్కగా నడుస్తున్నాయో చూడాలి.
ము.12.50

ఆ విధంగా హనుమాన్ జంక్షన్, ఆదిలాబాదుల్లోని పబ్లిక్ సెక్టార్స్‌ను ప్రయివేట్ వారికి విక్రయించడం వల్ల మనకు రెండు విధాలా ఉపయోగాలు కలిగాయి. ఒకటి అక్కడ స్థానిక ప్రజలకు ఉపయోగం కలుగుతుంది. అంతే కాకుండా దానివల్ల గవర్నమెంటుకు కొంత సేవింగ్స్ వస్తాయి. కాబట్టి ఆ విధంగా వచ్చిన సేవింగ్స్ డబ్బును ప్రజల కోసం అగ్రికల్చర్, ఇరిగేషన్, వెల్ఫేర్ యాక్టివిటీస్ కింద ఖర్చు చేయడానికిప్రభుత్వానికి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి గౌ.సభ్యులు ఇందులో ఎటువంటి ఆదుర్దా చెందవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.Government policy is very clear అధ్యక్షా, we have gone for privatisation in industrial sector. ఒకవైపు ప్రయివేట్ సెక్టార్‌లో ఇండస్ట్రీస్ పెట్టడానికి ముందుకు రావాలని, మరోవైపు పబ్లిక్ సెక్టార్‌ను రీస్ట్రక్చర్ చేయాలనే ఉద్దేశంతో మనం నష్టాల్లో నడుస్తున్న వాటిని క్లోజ్ డౌన్ చేయాలని, రన్ చేసుకోవడానికి అవకాశముండి, కెపాసిటీ వున్నట్లయితే అలాంటి వాటిని transperant గా ప్రయివేటైజ్ చేయాలనే ఆలోచనతో ఒక పాలసీని పెట్టుకున్నాము. ఈ పాలసీని transperant గానే పెట్టాము. ఇందులో ఏవిధమైన అవకతవకలుకాని, secret కాని అనుమానం

కాని లేవు. అలాంటి వాటికి తావు లేకుండా full transperancy తో చేస్తున్నాము. first phase కింద 19 యూనిట్లు చేయాలని నిర్ణయించుకొని ఇంతవరకు 11 లేదా 13 యూనిట్లను చేయడం జరిగింది. second phase కింద 23 యూనిట్లు చెయ్యాలని పెట్టుకున్నాము. ఈ విషయంలో ఏవరేమి చెప్పినా ప్రభుత్వం వెనక్కుమళ్లే ప్రసక్తి లేదు. ఆ విషయంలో గవర్నమెంట్ ఒక కమిట్‌మెంట్‌తో వుంది. ఈ రోజు private sector లో రోజు రోజుకూ వస్తున్న మార్పులుకాని, వారుఅనుసరిస్తున్న technology కాని, ప్రయివేట్ రంగంలోని management skills కాని, technical skills కాని మనం కూడా అడాప్ట్ చేసుకోవలసిన అవసరముంది. మరోవైపు పబ్లిక్ సెక్టార్లను కూడా ఈ విధమైన పద్ధతుల ద్వారా డెవలప్ చేసుకోగలిగితే ఆ investment డబ్బు మనకు మిగిలిపోతుంది. ఇప్పటివరకు దాదాపు కొన్ని వేల కోట్ల రూపాయలు మనం పబ్లిక్ సెక్టార్లో invest చేయడం జరిగింది. అయినప్పటికీ వాటిపై కనీసం ఒక్క పర్సెంట్ అయినా మనకు రిటర్న్స్ రాలేదు. అయినప్పటికీ వాటిని వీలైనంతవరకు రన్ చేయాలని, అలా వీలుకాకపోతే , ప్రయివేట్ సెక్టార్లో అయినా రన్ చేయాలని ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకొని ముందుకుపోతున్నది. దీనిని ఎవరూ తప్పు పట్టడానికి లేదు. ఎందుకంటే this is the policy of the Government in the present structure. దీనిని full transperancyతో చేస్తున్నాము. ఆవిధంగా వచ్చిన సేవింగ్స్ డబ్బును ఇరిగేషన్, అగ్రికల్చర్, వెల్ఫేర్ రంగాలకు ఖర్చు పెడుతున్నాము. ఆ విధంగా మనకు రెవిన్యూస్ పెంచుకునే అవకాశముంది. ప్రభుత్వానికి రెవిన్యూస్ పెంచే విషయంలో కాని, సేవింగ్స్ వచ్చే విషయంలో కాని మన అభిప్రాయాలను, సూచనలు, సలహాలు పరస్పరం తెలుసుకోవడానికిఅందరూ ఈ శాసనసభను బడ్జెట్‌పై జరిగే చర్చ సందర్భంగా చక్కగా ఉపయోగించుకోవలసిన అవసరముంది. ప్రభుత్వానికి ఈ శాసన సభ ద్వారా అందరూ మంచి మంచి సలహాలు, సూచనలు ఇవ్వగలిగితే చాలా మంచిది. వాటిని అవలంబించడానికి ప్రభుత్వానికి అవకాశముంటుంది. అలా కాకుండా విషయాలను వక్రీకరించి దాని ద్వారా రాజకీయ లబ్ధిపొందాలనుకొని ఈ సభలో మీరు ఎటువంటి విషయాలను ప్రస్తావిస్తున్నారో వాటి వల్ల ఎవరికీ ఎటువంటి ఉపయోగం వుండదని తెలియజేస్తున్నాను. మీరు చెబుతున్న మాటలు, మీరు అనుసరిస్తున్న విధానాలు, మీ యొక్క కార్యక్రమాలు ఒకదానికొకటి పొంతన లేకుండా ఏ విధంగా ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోగలుగుతున్నారు కనుకనే ప్రజలు మంచి జడ్జ్‌మెంట్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాతనే ప్రజల్లో awareness వచ్చింది. మీ యొక్క మాటలు, మీ యొక్క విధానాలు ప్రజలు అర్థం చేసుకున్నారు కనుకనే వారు ఇప్పటివరకు మంచి జడ్జ్‌మెంట్ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇస్తారు. ఇందులో అనుమానం లేదు. అందుకే మీరు constructive criticism చేయండి. అంతేకాని destructive criticism మంచిది కాదు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా మానవ మేథస్సులోనూ, ఆలోచనా విధానాలలోనూ అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన యొక్క ఆలోచనల్లో కాని, ఆలోచనా విధానాల్లో కాని మార్పు రావలసిన అవసరముంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రపంచంలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని తన విధానాలను రూపొందించుకొని వాటిని అవలంబిస్తున్నది. అయితే దురదృష్టవశాత్తూ అటువంటి విధానాలను కూడా రాజకీయం చేస్తూ మాట్లాడే ఆలోచనా విధానం మన దగ్గర కొందరిలో వుంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల గురించి ఆలోచన లేకుండా అటువంటి విధానాలను అనుసరిస్తూ ముందుకుపోతున్న ప్రభుత్వానికి తమ రాజకీయ లబ్ధి కోసం అడ్డుపడుతున్న ప్రతిపక్షాల గురించి ఈ సందర్భంగా నేను ఒక కొటేషన్ చెప్పాలనుకుంటున్నాను. ఈ స్టాంజాను నేనే స్వయంగా రాయడం జరిగింది. ఆ స్టాంజా ఏమిటంటే 'Opposition is like clouds that never rains, but sounds like thunder-lightening that never serves.'

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి(బాలకొండ)ః అధ్యక్షా, మంత్రి గారు లైట్నింగ్ స్పీడ్‌తో చెప్పారు. అందువల్ల వారు చెప్పింది మాకు సరిగా వినపడ లేదు. మళ్లీ చెప్పమనండి.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, సురేష్‌రెడ్డి గారికి అపొజిషన్... అంటే అర్థం కాలేదేమో... అందుచేత దానిని దిస్ అపొజిషన్ అంటున్నాను. దిస్ అపొజిషన్ అంటే కాంగ్రెస్ అని అర్థం. ' This Opposition is like clouds that never rains, but sounds like thunder-lightening that never serves.'

SRI K.R.SURESH REDDY: That gives you warning. Be careful.

SRI Y. RAMAKRISHNUDU: Sir, బడ్జెట్ రిఫార్మ్స్ గురించి కూడా చెప్పాను. ఇందులో ఒకవైపు వివిధ డిపార్ట్‌మెంట్లకు సంబంధించి యాక్షన్ ప్లాన్స్ పెట్టటమే కాకుండా మరోవైపు ఆయా డిపార్ట్‌మెంట్ల బడ్జెట్ పాస్ అయిన వెంటనే మరుసటి రోజు నుండే అంటే ఏప్రిల్ ఒకటో తేదీ నుండే బీ ఆర్ ఓస్ (Budget Release Orders) ఇష్యూ చేయడం జరుగుతుంది. మొట్టమొదటిసారిగా గత సంవత్సరంలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. అదే పద్ధతిలో ఈ సంవత్సరం కూడా వచ్చే సంవత్సరానికి సంబంధించిన BROs. ఏప్రిల్ ఒకటో తేదీ నుండే issue చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారి సమక్షంలో జరిగిన సమావేశంలో all departments కు సబంధించి మినిస్టర్లు Secretaries, HODs. అందరినీ వారి వారి డిపార్టు మెంట్లకు సంబంధించిన యాక్షన్ ప్లాన్స్ తయారు చేసి మార్చి 30 నాటికి సబ్మిట్ చేయమని కోరడం జరిగింది. ఆ యాక్షన్ ప్లాన్లలో ఆయా డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన ప్రయారిటీస్‌ను వారే నిర్ణయించుకోవడం జరుగుతుంది. గత సంవత్సరం ఓపెన్ బడ్జెట్‌కు ఈ సంవత్సరం DPP కి చూసినట్లయితే ఈ సంవత్సరం ఏ డిపార్ట్‌మెంటుకు ఆ డిపార్ట్‌మెంటు individuality ఇచ్చి వారి ప్రయారిటీస్‌ను వారే ఫిక్స్ చేసుకునే choice ఇవ్వడం జరిగింది. ఎక్కడైతే inevitable వుందో దానిని వీలైనంతవరకు meet అయ్యేలా వారి ప్రయారిటీస్ వారే ఫిక్స్ చేసుకోవడానికి వీలుగా వారి వారి డిమాండ్ల మేరకు వారి యొక్క యాక్షన్ ప్లాన్స్ వారినే తయారు చేసుకోమనే వినూత్నమైన కార్యక్రమం పెట్టాము. ఇంతకుముందు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ తరఫున అన్ని డిపార్ట్‌మెంట్లకు మేమే రిలీజ్ చేశాము. ఈ సారి ఏ డిపార్ట్‌మెంటుకు ఆ డిపార్ట్‌మెంటే పబ్లిక్‌కు రిలీజ్ చేయడం జరుగుతుంది. దాని వల్ల concerned department is accountable to the people. ఆ డైరెక్ట్ ఛానల్‌ను ఏర్పాటు చేశాము. ఈ పద్ధతిలో ఏవైనా క్వెరీస్ వస్తే ఆయా డిపార్ట్‌మెంటే ఆన్సర్ చేసుకోవడానికి అవకాశముంటుంది. వారికి సంబంధించినబడ్జెట్, ప్రయారిటీస్ మొదలైన వివరాలను ప్రజల ముందు పెట్టి ప్రాపర్‌గా allocate చేసుకునే అవకాశం, అదేవిధంగా ప్రయారిటీస్ నిర్ణయించుకునే వీలు వుంటుంది. ఆవిధంగా వారి allocations, performance రెండూ కూడా co-incide కావాలి. ఆవిధంగా effectiveగా ఖర్చు కావాలి. more result రావాలని ప్రభుత్వ ఉద్దేశం.

ఇక బడ్జెట్ స్పీచ్‌లో కొన్ని విషయాలను టచ్ చేయలేదని గౌ.సభ్యులు అన్నారు. Budget speech is a novel Speech. ఈ బడ్జెట్ పుస్తకం గతంలో 60, 70 పేజీలుండేది. అది చదవడానికి దాదాపు గంట, గంటన్నర పట్టేది. ఇప్పుడు దాన్ని చాలా సింప్లిఫై చేయడం జరిగింది. దానిని చదవడానికి ఇప్పుడు 45 నిమిషాల కంటే ఎక్కువ పట్టకపోవడమే అందుకుదాహరణ. తెలుగులో చదివినందుకు అంత టైమ్ పట్టింది కాని ఇంగ్లీష్‌లో చదివి వుంటే ఇంకా తక్కువ టైమ్ పట్టి వుండేది. ఇక బడ్జెట్ స్పీచ్‌లో అన్ని అంశాలు ప్రస్తావించలేదనడం వాస్తవం కాదు. Table-II లోని సెక్టోరల్ అలొకేషన్స్ చూసినట్లయితే అన్ని వివరాలు కవర్ అయ్యాయి. అందులో అన్ని వివరాలు సుస్పష్టంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గవర్నర్ గారి ప్రసంగంలో కూడా అన్ని విషయాల గురించి పొందుపరచడం జరిగింది.

మ.1.00

గవర్నర్ అడ్రస్‌లో కూడా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాలసీ విషయం చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారి స్పీచ్‌లో అఛీవ్‌మెంట్స్, పెర్‌ఫార్మెన్స్, యాక్టివిటీ గురించి చాలా విపులంగా, సుస్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ స్పీచ్‌కు మీరు అడ్డుపడిన విషయం అందరికీ తెలిసిందే. నా బడ్జెటు స్పీచ్‌లో కూడా ప్రధానమైన విషయాలన్నింటినీ చెప్పడం జరిగింది. టోటల్ ఎలొకేషన్స్ గురించి నా బడ్జెటులో చెప్పడం జరిగింది. ఈరోజు నుంచే ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించిన డిమాండ్స్‌ను ఇక్కడ ప్రవేశపెడుతున్నారు. ఇక్కడ ఒక రీఫార్మ్ చేయడం జరిగింది. ప్రతి డిపార్టుమెంటుకు కావలసిన ప్రయారిటీస్‌ను తయారు చేసుకోమని చెప్పాం . బయటి నుంచి వచ్చిన సలహాలను పరిగణలోకి తీసుకుని కొంత మోడిఫై

చేసుకుని ఈరోజు నుంచే ఇక్కడ డిమాండ్స్ ప్రవేశపెట్టడం జరుగుతుంది. బయట ఏవిధంగానైతే గ్రూపువైజ్‌గా 8 గ్రూప్స్ జరిగాయో అదే విధంగా శాసనసభలో కూడా జరిగితే, మీ సలహాలు కూడా తీసుకుని భవిష్యత్తులో ముందుకు పోవడానికి అవకాశం వుంటుందనే ఉద్దేశ్యంతో ఆ 8 గ్రూప్స్ మీద డిబేటు రేపటి నుంచి స్టార్ట్ అవుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గవర్నర్ అడ్రస్, సిఎం గారు ఇచ్చిన రిప్లై, బడ్జెటు స్పీచ్, డిపార్టుమెంట్ల డిమాండ్స్ అన్ని కలిపి అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ నాలుగు కలిపి అర్థం చేసుకుంటే, గవర్నమెంటు ఏమి చేయబోతోందనే విషయంపై ఒక అవగాహన వస్తుంది. ఇవన్నీ కలిపి మీరు అర్థం చేసుకోవాలే తప్ప Government should not have an ostrich mind-set. ఆస్ట్రిచ్‌మైండ్ అంటే, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షానికి ఎంత చెప్పినా కూడా నెగెటివ్‌గా మాట్లాడడం, చెప్పడం అలవాటు. మంచి వుంటే చెప్పండి, చెడు వుంటే ఈవిధంగా చేసుకోండి, బాగుంటుందని చెప్పండి. మీరిచ్చే సలహాలు మంచివైతే తప్పకుండా స్వీకరించి పాటిస్తాం . అయితే I request that they should not have ostrich mind-set. ఇపుడున్న పొలిటికల్ థీరీకి అది తగదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అందుచేత we want to take the State into faster growth State అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డిః మా సలహాలను పాజిటివ్‌గా తీసుకోండి.

శ్రీ వై. రామకృష్ణుడుః మీరు ఇచ్చేవి మంచి సలహాలైతే తప్పకుండా పాజిటివ్‌గా తీసుకుంటాం . మీరే కాదు, మంచి సలహాలు ఎవరిచ్చినా స్వీకరించి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రయత్నాలు జరుగుతాయని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సురేష్‌రెడ్డిగారు ఏమీ బాధపడవలసిన అవసరం లేదు.

అధ్యక్షా, రిసీట్స్ విషయానిక వస్తే, ఇంతకుముందు చెప్పినట్లుగా వచ్చినటువంటి రిసీట్స్ అన్నింటినీ కాలిక్యులేట్ చేయడం జరిగింది . రిసీట్స్ కాలిక్యులేట్ చేసేటపుడు యాన్వల్ ఫిస్కల్ ఫ్రేమ్‌వర్క్‌కు, బడ్జెట్ ఎస్టిమేట్స్‌కు కొంత డిఫరెన్స్ వుందనే విషయం గురించి మాట్లాడారు. అవును, డిఫరెన్స్ వుంది. ఇంతకు ముందు కూడా చెప్పాను. మనకు కమిట్‌మెంట్స్ ఎక్కువ అయ్యాయి కాబట్టి కొన్ని కొన్ని ఏరియాలలో అడిషనల్‌గా రెవెన్యూ పెంచుకునే విధానాలు చేసుకోవడం జరిగింది. సెంట్రల్ ట్రాన్స్‌ఫర్స్ కొంచెం ఎక్కువగా వచ్చే అవకాశం వున్నపుడు వాటిని పెంచుకోవడం జరిగింది. బారోయింగ్స్‌ను కలుపుకుని ఎఎఫ్ఎఫ్‌లో టోటల్ రెవెన్యూస్ గా దాదాపు రూ. 42082 కోట్లు పెట్టుకోవడం జరిగింది. బడ్జెట్ ఎస్టిమేట్స్ చూస్తే అవి రూ. 43480కోట్ల వరకు రావడం జరిగింది. ట్యాక్స్ కలెక్షన్ విషయానికి వస్తే, దీన్ని ఫర్‌దర్‌గా స్ట్రీమ్‌లైన్ చేయడం వల్ల, ఎఫెక్టివ్‌గా చేయడం వల్ల ట్యాక్స్ కలెక్షన్ పెరిగే అవకాశం వుంది. నాన్‌ట్యాక్స్ రెవెన్యూ కూడా పెరిగే అవకాశం వుంది. ఫర్‌దర్ పర్స్‌వేషన్ వల్ల సెంట్రల్ గ్రాంట్స్ అధికంగా వచ్చే అవకాశం వుంది. ఇవన్నీ పరిధిలోకి తీసుకుని ఎఎఫ్ఎఫ్ కంటె బి.ఇ. కొంతవరకు పెంచుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇవన్నీ ఫిగర్స్ వాళ్ల దగ్గర వున్నాయి, టేబుల్స్ చూస్తే చాలా సుస్పష్టంగా కనబడుతుంది. నేను ఇప్పుడు ఫిగర్స్‌లోకి వెళ్లడం లేదు, ఎందుకంటె ఉన్నటువంటి సమయం చాలా తక్కువ. ప్రధానమైన విషయాల గురించి మాత్రమే చెప్పదలిచాను. ఈనాడు టోటల్ రెవెన్యూకు సంబంధించి కొంత కంపేరిజన్ చేసుకోవలసిన అవసరం వుంది. టోటల్ రెవెన్యూ 95-96లో 11.5శాతం పెరిగింది. 2003-2004 వచ్చే సరికి 15.33 శాతానికి పెంచుకోవడం జరిగింది. ఓన్ రెవెన్యూస్ కూడా పెంచుకోవడానికి కారణం చెప్పాను. కొంతమంది సభ్యులు దీనికి సంబంధించి రెయిజ్ చేసిన పాయింట్స్‌కు నేను చెప్పిన దాంట్లోనే ఆన్సర్ వుంది. మిగతా వాటికి లాస్ట్‌లో చెబుతాను. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, గత మూడు నాలుగు సంవత్సరాలుగా ట్యాక్సులు పెంచారని అన్నారు. వాస్తవాలు తెలుసుకోవలసిన అవసరం వుంది. ట్యాక్స్‌లను ప్రభుత్వం పెంచిందా లేదా? అనే వాస్తవాలను తెలుసుకోవాలి. ట్యాక్స్ వేరు, అడ్మినిస్ట్రేటివ్ ప్రైస్ వేరు. ట్యాక్స్‌కు సంబంధించినంత వరకు మూడు సంవత్సరాల క్రితం 2000 సంవత్సరంలో నేషనల్ లెవెల్‌లో

ఒక పాలసీ పెట్టారు. యూనిఫార్మ్ ఫ్లోర్ రేటు పాలసీని చేసిన తర్వాత దేశమంతా అదే పాలసీని అమలు చేశారు. దానివల్ల మనకు కొంత బయాస్సీ వచ్చే అవకాశం వుంది. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, రెవెన్యూ రిసీట్స్‌ను బాగా స్ట్రీమ్‌లైన్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎప్పటికపుడు ప్రతి పదిహేను రోజులకు, వారానికి ప్రతి స్టేజీలో సమీక్షచేస్తూ, అధికార్లకు టార్గెట్స్ ఇస్తూ, ఎక్కడా కూడా లీకేజెస్ లేకుండా ప్రాపర్‌గా మొత్తం డిపార్టుమెంటును స్ట్రీములైన్ చేసి, ప్రతి లెవెల్ లో కూడా స్ట్రేటజీని పెట్టుకుని ప్రతి అధికారి కూడా మానీటర్ చేయడం వల్ల ట్యాక్స్ కలెక్షన్ శాతం అధికంగా పెరిగిందే తప్ప ట్యాక్స్‌లు వేయడం వల్ల కాదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆవిధంగా పర్సంటేజ్ ఆఫ్ గ్రోత్‌ను పెంచాం . ఆల్ ఇండియా గ్రోత్ రేటు కంటె మనదే ఎక్కువగా వుంది. మిగతా స్టేట్ల కంటె మన గ్రోత్ రేట్ పర్సంటేజ్ ఎక్కువగా వుంది. మనం చేసిన ప్రయత్నాల వల్ల without imposing even a single pie on the common-man, the per centage of growth rate is being raised, అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ రూ. 3వేల కోట్ల ట్యాక్సులు వేశారన్నారు. ఎప్పుడూ ట్యాక్స్ వేయలేదు. గ్రోత్ రేట్ పర్సంటేజీ వల్ల ఏదైతే అడిషనల్ రెవెన్యూ వచ్చిందో, అది కేవలం ముఖ్యమంత్రిగారి చేసిన ఎఫర్ట్స్ వల్ల, సంబంధిత మంత్రి, అధికార్లు చేసిన ఎఫర్ట్స్ వల్లే వచ్చిందనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. ఇటువంటి వాటి పట్ల శ్రద్ధ పెట్టాం . వేరియస్ సెక్టార్లలో ఏఏ సెక్టారులో ఏవిధంగా ఎఫెక్టివ్‌గా అడ్మినిస్ట్రేషన్ తీసుకొస్తే, దాని వల్ల ఏవిధంగా మనకు లాభం వుంటుందో, అనుకూల పరిస్థితి ఏర్పడుందో దాని మీద వర్క్అవుట్ చేయడం వల్ల ఈ పర్సేంటేజ్ ఆఫ్ గ్రోత్ రేటు వచ్చిందే తప్ప ట్యాక్స్‌లు పెంచడం వల్ల కాదని మనవి చేస్తున్నాను. ఓన్ రెవెన్యూ చూస్తే, 95-96లో 6.32 శాతం, 2003-2004లో బి. ఇ. 9.96శాతానికి వచ్చింది. సెంట్రల్ నుంచి వచ్చే ట్రాన్స్‌ఫర్స్ 5.20 శాతం వుండేది, 2003-2004 బి.ఇ. 5.37 శాతం వుంది.

మ.1.10

ఓన్ రెవెన్యూ వర్క్ అవుట్ చేయడం వల్ల వచ్చిన ఫలితం తప్ప టాక్స్ పెంచడం వల్ల కాదని, టాక్స్ పెంచలేదు అనేది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . ఓన్ రెవెన్యూ చూసినట్లయితే 95,96 లో 6.32 శాతం వుంది. 2002 - 03లో బడ్జెట్ ఎస్టిమేట్ 9.96 శాతం వచ్చింది . అదే విధంగా సెంటర్ నుండి వచ్చినట్టయితే మనకు 5.20 శాతం వుండేది .బడ్జెట్ ఎస్టిమేట్స్ వచ్చినట్లయితే 2003-04 లో 5.37 శాతం అధ్యక్షా . కొంతమంది సభ్యులు మాట్లాడుతూ సెంటర్ నుండి చాలా ఎక్కువ గ్రాంటులు వస్తున్నాయని, తక్కువ అనేటటువంటిది లేనేలేదని వాళ్లు అబ్‌సొల్యూట్ టరమ్స్‌లో కోట్ చేయడం జరిగింది . మనము ఎప్పుడు చూసినా అబ్‌సొల్యూట్ టరమ్స్‌లో కోట్ చేయడం జరిగింది అధ్యక్షా . ఎప్పుడూ కూడా ఎక్కువగానే కనిపిస్తున్నాయి ఎప్పుడూ తక్కువగా కనిపించదు. అదేవిధంగా ఓవైసీగారు కూడా మాట్లాడారు . గవర్నమెంటు, ఫైనాన్స్ మినిష్టరు గారు అన్నీ పర్సెంటేజ్‌లో చెబుతారు ఎందుకంటే అబ్‌సొల్యూట్ టరమ్స్‌లో చెప్పరు అనే విధానంలో మాట్లాడారు . ఈ సందర్భంగా వారికి, అదే విధంగా సభ్యులు ఎవరైతే మాట్లాడారో వారికి మనవి చేస్తున్నాను . ఇంటర్నేషనల్ స్టాండర్డ్‌లో , ఇంటర్నేషనల్ కంపారిజన్స్ గాని, స్టేట్ కంపారిజన్స్ గాని కంట్రీస్‌తో కంపేర్ చేస్తే పర్సెంటేజ్‌తో చేస్తారు . ఎవరూ కూడా అబ్‌సొల్యూట్ టరమ్స్‌తో చేయరు . అందుచేత గ్రోత్ ఎట్లా వుందని ఎప్పుడూ కాలిక్యులేట్ చేస్తూ వుంటాము. ఆ గ్రోత్‌ను బట్టి ఫ్యూచర్‌లో ఎట్లా వుండాలో దాని మీద అందరూ కూడా వర్క్అవుట్ చేసుకుంటారు . ఆ విధంగా స్ట్రాటజీ ఫార్ములేట్ చేస్తారు . ఆ స్ట్రాటజీ ఫార్ములేట్ చేసిన తరువాత స్ట్రాటజీకి స్టిక్ ఆన్ అయి ఆ విధంగా ముందుకు వెళతారు . ఆ 5 సంవత్సరాలలో ఫిజికల్ పారామీటర్స్ ఏ విధంగా తీసుకురావాలి అనేది చూద్దాము. ప్రతి సంవత్సరము మళ్లా యాన్యువల్ ప్లాన్ తీసుకోవడం జరుగుతుంది . ఆ విధంగా పర్సెంటేజ్ చేసుకొని గ్రోత్‌ను కట్టినట్లయితే 2005-06కి రెవెన్యూ సర్‌ప్లస్ వస్తుందనేటటువంటిది మా ఆలోచన అని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అందుచేత ఆవిధంగా

పర్సెంటేజస్‌లో కడతారు గాని యాక్చువల్ టరమ్స్‌లో ఎవరూ కూడా ఇంప్రూవ్‌మెంట్ కట్టరు. ఆ రకంగా కట్టే విధం మన దగ్గరే కాదు , ఏ రాష్ట్రంలోఅయినా, ఏ దేశంలో అయినా, ప్రపంచంలో ఎక్కడ కూడా లేదు. వారు కూడా పర్సెంటేజెస్‌లోనే కట్టడం జరుగుతుందనేది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . ఆ విధంగా సెంటర్ నుండి తీసుకున్నట్లయితే సెంటర్ నుండి గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌లో పడుతున్నాయి. అదే విధంగా డివొల్యూషన్ గ్రోత్‌లో పడుతున్నాయి . I am talking about growth. అందుచేత గ్రోత్‌లో devolution growthలో పడుతున్నాయి. Last time 11th Finance Commission ముందు 27% devolutionలో వుంటే రాష్ట్ర ప్రభుత్వం 50% వరకూ కూడా పెంచి చెప్పడం జరిగింది. అయితే చివరికి 29.5% చేశారు . దానికి మళ్లా 35% లిమిటేషన్ దాటకూడదని చెప్పారు . అందుచేత దీనివల్ల ఈ percentages పెంచినప్పటికీ కూడా 2%, 2.5% పెంచడంవల్ల కూడా actual revenuesలో , actual devolutionలో మాత్రం పెద్ద మార్పు రావడం లేదు . మార్పు రావడమే కాకుండా ప్రతి సంవత్సరం devolutionలో మనకు లాస్ వస్తుంది. central taxes అనుకున్నంత మేరకు, వాళ్లు ఎస్టిమేట్స్ చేసినంత మేరక్కు collect చేయలేకపోవడం వల్ల సెంట్రల్ పూల్‌లో తక్కువ రావడం వస్తుంది . సెంట్రల్ పూల్‌లో ఎప్పుడైతే తక్కువ గ్రోత్ వచ్చిందో మనకు వచ్చేటటువంటి, expect చేసినటువంటి devolutions తగ్గిపోతున్నాయి . ఆ విధంగా 400 కోట్ల పై చిలుకు తక్కువ వచ్చింది . దానికి కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రిగారు మాట్లాడితే ' మార్కెట్ బారోయింగ్స్ తీసుకోవడం వల్ల మనకు అదనంగా debt పెరుగుతుంది తప్ప , లాభం వున్నప్పటికీ కూడా debt పెరుగుతుంది . మళ్లీ interest demands రేటు పెరుగుతుంది' అని చెప్పడం జరిగింది. ఫైనాన్స్ మినిష్టర్స్ కాన్ఫరెన్స్‌లో కూడా ఈ విషయం చెప్పడం జరిగింది . ఆ మేరకు బారోయింగ్స్ మాకు యివ్వడం కాదు, ఏదైతే డివొల్యూషన్‌లో short fall వస్తుందో ఆ short fall అంతా కూడా ఫుల్‌గా compensate చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని అడగడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . ఎందుచేతనంటే మార్కెట్ బారోయింగ్స్ వల్ల మనకు borrowings debt పెరుగుతుంది. ఆ విధంగా కాకుండా మీరే borrow చేసుకోండి . మొత్తం amountకి సంబంధించి దేశంలో ఏదయితే devolution shortfall వుందో అంతా borrow చేసి, మీరు మాత్రం compensate చేయండి . ఆ విధంగా state financeని improve చేయడానికి మీరు సహకరించండి అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ యొక్క కోరిక కూడా వారి ముందు వుందనే విషయాన్ని ఈసందర్భంగా స్పష్టంగా మనవి చేస్తున్నాను . ఆ విధంగా చేసినట్లయితే total revenues 15.33% వుంటే total expenditure 18.99% వుంది . ఎందుచేతనంటే రెవెన్యూస్ పెరుగుతున్నాయి. రెవిన్యూస్‌కి తగ్గట్లుగానే ఈనాడు social obligations వున్నాయి ప్రభుత్వం దగ్గర . అదే విధంగా డిమాండ్స్ వున్నాయి. లాస్ట్ టైమ్ 11వ ఫైనాన్స్ కమీషన్ ముందు 27 పర్సెంట్ డివొల్యూషన్ వుంది. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం వరకు కూడా పెంచాలని చెప్పడము జరిగింది . అయితే చివరకు 29.5 శాతం . అదిచూస్తే దానికి మళ్లా 35 శాతం లిమిటేషన్ దాటకూడదని పెట్టారు అధ్యక్షా . అందుచేత దీనివల్ల ఈ పర్సెంటేజస్ పెంచుకున్నప్పటికీ కూడా 2 శాతం నుండి 2.5 శాతం పెంచడం వల్ల కూడా యాక్చువల్ రెవిన్యూస్‌లో , యాక్చువల్ డివొల్యూషన్స్‌లో మాత్రం పెద్ద మార్పు రావడం లేదు. మార్పు రాకపోవడమే కాకుండా ప్రతి సంవత్సరము కూడా డివొల్యూషన్స్‌లో మనం లాస్ పొందాము . అందుచేత సెంట్రల్ టాక్సెస్‌లో వాళ్లు ఎస్టిమేట్ చేసినంత మేరకు వాళ్లు చేయలేక పోవడం వల్ల సెంట్రల్ పూల్‌లో తక్కువ రావడం వస్తుంది. సెంట్రల్ పూల్‌లో ఎప్పుడుఅయితే తక్కువ వచ్చిందో మనకు వచ్చేటటువంటి , ఎక్స్‌పెక్ట్ చేసినటువంటి డివొల్యూషన్స్ తగ్గిపోతున్నాయి . మళ్లీ contingency అనో, drought, cyclones అనో ఎన్నో వస్తున్నాయి . అందుచేత expenditure కూడా విపరీతంగా పెరుగుతుంది . ఈనాడు వెల్ఫేర్ కార్యక్రమాలు చేపట్టాలి . Irrigationకి priority ఇచ్చి irrigation projects పూర్తి చేయాలి. అదే విధంగా agricultureకి priority ఇవ్వాలి. ఇవన్నీ కూడా తీసుకొనేటప్పటికి మనకి ఈ top priority పెరిగి రెవిన్యూస్ ఒకవైపు బాగా పెరుగుతున్నప్పటికి కూడా, రెవిన్యూ కంటే expenditure కొంతవరకు ఎక్కువగా పెరుగుతుంది . ఈ expenditureలో కూడా చూస్తే ఒకవైపు non-plan expenditure ని, revenue expenditureని కొంతవరకు తగ్గించుకోగలుగుతున్నాము కాబట్టి ఎంత scope వుంటే అంత తగ్గించగలుగుతున్నాము. అదే విధంగా plan expenditure, capital expenditure పెంచగలుగుతున్నాము. దీనివల్ల ఈ total expenditure కూడా 18.99% కి 2003-04 బడ్జెట్ ఎస్టిమేట్స్ కి పెరగడం జరిగింది . ఈ రెండూ కూడా టాలీ చేసినట్లయితే టోటల్ రెవిన్యూ 15.33, అదే విధంగా total

expenditure 18.99గా వుంటూ, కాపిటల్ డెఫిసిట్ వచ్చేటప్పటికి 3.66 వుంది . అందుచేత ఈ కాపిటల్ డెఫిసిట్ ని ఎట్లా పూడ్చుకోవాలనేది మనం ఆలోచించవలసిన అవసరం వుంది . అందుచేత రెండూ పెరుగుతున్నప్పుడు డెఫిసిట్ అనేది సహజం . ఆ డెఫిసిట్ ఎట్లా పూడ్చుకోవాలనేటటువంటి దానిమీద తరువాత మనవి చేస్తాను . ఆ విధంగా చూసినట్లయితే రిసోర్సెస్ కూడా flow from the Centre to the States. Tax devolutionలో ఇందాక నేను చెప్పినట్లుగానే 2000-01 చూస్తే 19.02 గ్రోత్ వుంది . అదే విధంగా 2001-02 వచ్చేటప్పటికి 2.09 గా వచ్చింది. మళ్లా ఈ సంవత్సరం 2002-03 బడ్జెట్ ఎస్టిమేట్స్ వచ్చేటప్పటికి 12.63 వుంది . ఈ విధంగా fluctuation వుంది . అయితే 2000-01లో వచ్చిన గ్రోత్‌కి declining stageలోనే వున్నాము. అందుచేత మొత్తం tax devolutionలో ఈనాడు మనకు తగ్గేటటువంటి స్కోప్ కనపడుతుంది . ఎప్పటికప్పుడు కలెక్షన్స్ గ్రోత్ వుండడం వల్ల సెంట్రల్ పూల్ పడిపోవడం వల్ల మనకు వచ్చే పరిస్థితి అనేది కూడా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అదే విధంగా నార్మల్ ప్లాన్ అసిస్టెన్స్ వచ్చేటప్పటికి కూడా 2000-01లో 30.08 వుంటే అది 2002-03 వచ్చేటప్పటికి 1.02 వుంది . కాబట్టి ఆవిధంగా normal plan assistance తగ్గుతూ వుందనే విషయాన్ని గౌరవసభ్యులు గమనించవలసిన అవసరం వుంది . అదే విధంగా మనం చూసినట్లయితే share of central taxes కాని, అదే విధంగా grants under article 275 గాని, ప్లాన్ grants గాని, normal plan actions గాని, other actions కు సంబంధించి గాని గ్రోత్ పడిపోయిందనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను . అందుచేత ఎక్కువగా ఫిగర్స్‌లో వెయ్యడం లేదు. ఎందుచేతనంటే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటికే స్టేట్‌పైన All Finance Ministers Conferenceలు జరుగుతున్నాయి. దాంట్లో స్టేట్ యొక్క financial problems అన్నీ కూడా డిస్కస్ చేస్తున్నాము. ఆ డిస్కస్ చేసిన issues అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడడం జరిగింది. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లినప్పుడు, మొత్తం స్టేట్‌లో వుండేటటువంటి సమస్యలన్నీ చెప్పడం జరిగింది. దాంట్లో కొన్ని resolve చేశారు. ఇంకా కొన్ని resolve చేయవలసిన అవసరం వుందని కూడా గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దాంట్లో మొత్తం మీద చూసినట్లయితే ఈనాడు devolution అధ్యక్షా . మొదటి నుండి స్టేట్ గవర్నమెంటు ఆలోచన ఒక్కటే. ఎందుచేతనంటే ఈనాడు మొత్తం చూసినట్లయితే దాదాపు ఎక్కువ developmental activities అన్నీకూడా రాలేదు. డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ ఎప్పుడైతే మనం చేపడుతున్నామో మనం సెంట్రల్ పూల్ నుంచి రావాలనేది కూడా గవర్నమెంటు ఆలోచన అన్నది కూడా ఈ సందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను . అందుచేత దగ్గర దగ్గర 78% development అంతా స్టేట్ గవర్నమెంటు చేస్తున్నారు . 22% డెవలప్‌మెంటు అంతా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నారు. అయితే మనకి devolutions నుండి, సెంట్రల్ పూల్ నుండి చూసినట్లయితే మనకి 29.5% వస్తుంది as against our developmental activity of 78%. అదే విధంగా సెంట్రల్‌లో తీసుకుంటే వాళ్లు 71% రిటైన్ చేస్తున్నారు. అదే విధంగా development activitiesలో ఖర్చు పెడుతున్నారు. అదేవిధంగా వాళ్లయొక్క పేమెంట్‌ని మేము కాదనడం లేదు. ఈనాడు రాష్ట్రాలకు వున్నటువంటి పరిస్థితులను అర్థం చేసుకోమని స్టేట్ ఫైనాన్స్ మినిష్టర్స్ అంతాకూడా మాట్లాడడం జరిగింది. క్లియర్‌గా కూడా యూనియన్ ఫైనాన్స్ మినిష్టర్స్‌తో డిస్కస్ చేయడం జరిగింది. అదే విధంగా ఇంటర్ స్టేట్ కౌన్సిల్‌లో గాని, నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో గాని ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు మాట్లాడడం జరిగిందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దీంట్లో కొన్ని కొన్ని సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం కూడా పాజిటివ్‌గా ఆలోచించగలిగినట్లయితే రాష్ట్రాల యొక్క ఫైనాన్సెస్ ఎక్కువ అవడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా మనకు deficit తగ్గడానికి అవకాశం వుంటుంది. మనకు ఎక్కువగా డబ్బులు వున్నట్లయితే irrigation projects complete చేయడానికి గాని, అగ్రికల్చర్‌కి యింకా ఎక్కువగా మనము allocation చేయడానికి గాని, welfare activities యింకా పకడ్బందీగా చేయడానికి గాని మనకు ఎక్కువగా డబ్బులు వస్తాయనేటటువంటిది ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీంట్లో మనకు devolution ఏదైతే వుందో 29.5% నుంచి 50% చేయమని అడుగుతున్నాము. దానిని కూడా 12th Finance Commission వస్తుంది, దాని ముందు పెట్టాలనే ఆలోచన వుంది . దాని ముందు కూడా ఈ issueని పెట్టాలని వుందని కూడా గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . అదేవిధంగా last time 11th Finance Commission వాళ్లు రికమెండ్ చేశారు. అది 29.5% చేస్తున్నాము. 27% నుంచి దానిని gross proceeds నుంచి

తీసుకోమని వాళ్లు recommendation చేయడం జరిగింది . Once again, through the House I request the Government of India to take into consideration gross profits instead of net profits. అయితే gross proceeds నుండి interest తక్కువగా వున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం మాత్రం net proceeds నుండి తీసుకోమని అన్నారు. అయితే దీనితో కొంత ఇబ్బంది అనేది వుంది, కొంత వరకు రెవిన్యూ పోయేటటువంటిది వున్నది. అందుచేత, అదే విధంగా రాజా చెల్లయ్య గారు 33% వరకు చేయాలనేటటువంటిది అయన చెప్పడం జరిగింది. అంతే కాకుండా మధ్యలో యిస్తామనేటటువంటిది కాకుండా net proceeds నుండి యిస్తామని చెప్పారు. Gross proceeds అనేదాని మీద concentrate చేసి ఆ విధంగా రాజ్యాంగాన్ని amend చేసి instead of net proceeds, gross proceeds అని పెట్టినట్లయితే కొంత వరకు కూడా రెవిన్యూ పెరగడం వంటి అవకాశం వుందని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ. 1.20

ఆధ్యక్షా, రెండవది వచ్చినప్పటికి **సర్ ఛార్జీలు.** ఈ సర్ ఛార్జీలు అనేవి ఎప్పుడైన విఫరీతమైన పరిస్థితులు వచ్చి నప్పుడు సర్ చార్జీ వేసుకునేటువంటిది. Under Art.271, surcharge వేసుకునేటువంటి అధికారం గవర్నమెంట్ ఆ ఫ్ ఇండియాకి వుంది. దాంట్లో ఎవరి objection లేదు. అయితే సర్ ఛార్జ్ వేసిన తరువాత అది ఏదో కొద్ది కాలం మాత్రం వుంచి మిగతాది తీసి వేయాలి. లేకపోతే సెంటర్ పూల్‌లో మర్జ్ చేయవలసిన అవసరం వుంది. లేకపోతే సబ్ ఛార్జ్ వేసుకుంటూ పోతే ఈనాడు రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వుండదు. మరొక వెపు ప్రజల మీద కూడా భారం పడుతుంది. అందుచేత అది certain period అనేటువంటి limit పెట్టుకోవలసిన అవసరం వుంది. లేదంటే దానిని సెంటర్ పూల్‌తో మర్జ్ చేయగలిగినట్లయితే దాని మీద వచ్చి నటువంటి ఇన్‌కంలో కూడా స్టేట్స్‌కి షేప్ వుండదు. ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లు కూడా కొంత తగ్గుముఖం పడుతున్నాయి. అందుచేత గ్రోత్ ఎప్పుడైతే తగ్గుతుందో ఈ గ్రాంట్ కూడా ఎక్కువగా ఇచ్చేటువంటిది కేంద్రప్రభుత్వం చేసినట్లయితే మనకు రెవెన్యూస్ కూడా పెరుగుతాయి. ఈ బారోయింగ్ పవర్ దగ్గర Article 293(3) బారోయింగ్‌కి సంబంధించి ఇప్పుడున్నటువంటి రాజ్యాంగం ప్రకారం ఏ ఒక్క పైసా బారో చేసుకోవాలన్నా కూడా కేంద్రప్రభుత్వ permission కావాలి. ఆ విధంగానే నడుస్తుంది. దీంట్లో రెండు రకాలైనటువంటి ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. ప్రతిదానికి కేంద్రప్రభుత్వానికి వెళ్లాలి. మనకు వచ్చే external aid అంతా కూడా through కేంద్రప్రభుత్వం నుండి రావడం ఎప్పుడో అప్పుడు కొద్ది ఇబ్బందికరమైన లేట్ అయిన పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. అందుచేత దాంట్లో కూడా రాజ్యాంగంలో Article 293(3) కి amend చేస్తే బాగుంటుందని అనే సూచన కూడా కేంద్రప్రభుత్వానికి ఈ సభ ద్వారా ఇస్తున్నాను. అందుచేత దాంట్లో చూసినట్లయితే ఆ విధంగా amend చేసినట్లయితే వీలైనంతవరకూ రాష్ట్రప్రభుత్వానికి కూడా out right borrow ఉండడానికి ఈనాడు ఇష్టపడడం లేదు. మేము కూడా borrowings కూడా లిమిట్స్ పెట్టాము. అందుచేత బారోయింగ్స్ కూడా ఏ సంవత్సరం ఎంతవరకూ మనము బారో చేయగలము ఆ లిమిటేషన్స్ కూడా ఈనాడు MTFF చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎంతవరకు మనకు అవసరం వుంటే దాని వల్ల danger లేదు అనుకుంటే అంతవరకూ productive activities సంబంధించినంతవరకు బారో స్వంతంగా చేసుకునేటువంటి అవకాశం వుండాలి. ప్రతి ఒక్క విషయంలో కేంద్రప్రభుత్వంతో చర్చలు జరపాలని అనుకోవడం టైం వృధా . దీని వల్ల చాలా టైం వేస్ట్ అవుతుంది. వీలైనంతవరకూ రాష్ట్రప్రభుత్వాలకు అవకాశం ఇచ్చినట్లయితే రాష్ట్రప్రభుత్వాలు దాని లిమిటేషన్స్ వాడుకున్నట్లయితే, మనము empower చేయవలసిన అవకాశం వుంది. అదే విధంగా infrastructure development కి ఒక సెపరేట్ పాలసీ కావాలని ముఖ్యమంత్రి గారు వాళ్లకు చెప్పడం జరిగింది. మొన్న కూడా పి.యంతో మిగతా వాళ్లందరితో చెప్పడం జరిగింది. అందుచేత quality infrastructure అనేది చాలా ముఖ్యం . ఈ క్వాలిటీ infrastructure కు కావలసినటువంటి ఆర్థిక పరమైనటువంటి సదుపాయం చేసినా, చేయకపోయినా supporting activity government కి వుండాలి. కొన్ని కొన్ని ప్రధానమైనటువంటి నిర్ణయాలు తీసుకున్నట్లయితే ఆ విధాన నిర్ణయాల వల్ల పెద్ద financial commitments ఏమి వుండవు. ఆ విధానం నిర్ణయం చేసి supporting activity

నిర్ణయించినట్లయితే మనకు quality infrastructure రావడానికి అవకాశం వుంటుంది. ఆ quality infrastructure రావడం వల్ల industrial climate బాగుండం, దీని వల్ల economic growth పెరగడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా పర్ క్యాపిటా ఇన్‌కం కాని, అదే విధంగా పేదరికం తగ్గడానికి అవకాశం వుంటుంది. ఆ రకాలైన చర్యలు తీసుకోవాలనేటువంటి విషయం కేంద్రప్రభుత్వంతో చెప్పడం జరిగింది. దానిని కూడా మొన్న జశ్వంత్ సింగ్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వారు కూడా సూచన ప్రాయంగా చెప్పినందుకు చాలా సంతోషం . అదే విధంగా centrally sponsored schemes విషయం కూడా అంతే. Ours is a consistent policy on Centrally Sponsored Schemes. ఎందుచేత అంటే దీనివల్ల దాదాపు మరి చాలా వందల కోట్ల రూపాయలు సంటర్స్ నుండి వస్తున్నాయి. Policy scheme వాళ్లు frame చేస్తున్నారు. ఇక్కడ మనము మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వవలసి వుంటుంది. ఇది కూడా Finance Ministers' Conference లో డిస్కషన్ అయింది. ఒక స్టేట్‌లో వున్నటువంటి స్కీం రెండవ స్టేట్‌లో వుండవలసిన అవసరం లేదు. North Eastern Statesలో వున్నవి మనకు వర్తించవు. మనకు వున్నవి వాళ్లకు వర్తించవలసిన అవసరం లేదు. But overall policy ఇలా కాదనే ఉద్దేశ్యంతో centrally sponsored schemes కుడా వాళ్లు abolish చేసి ఆ amount ను కూడా స్టేట్స్ కి ట్రాన్స్‌ఫర్ చేస్తే బాగుంటుంది. State can select its priorities. ఆ ప్రయారటీస్ ని బట్టి మనం చేసుకోవడానికి అవకాశం వుంటుంది. Union list లో ఉన్నటువంటి వి మాత్రం వాళ్లకు కావాలంటే వాళ్లు CSS చేసుకోవచ్చు. అదేవిధంగా స్టేట్ లిస్ట్‌లో వున్నటువంటివి ఏదైతే centrally sponsored schemes వున్నాయో, అవి స్టేట్స్‌కి ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. దీనివల్ల ఉపయోగాలు కూడా వుంటాయి. రాష్ట్రానికి ఆర్థికశాఖ నిధులు రావడానికి అవకాశం వుంటుంది. ఎలక్షన్స్‌లో ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలుజరిపేందుకు ఎక్కువ నిధులు కావలసిన అవసరం వుంది. అదే విధంగా వ్యాట్ April 1st నుంచి introduce చేయాలని నిర్ణయించడం జరిగింది. మన బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత యూనియన్ ఫైనాన్స్ మినిస్టరు గారు కొన్ని విషయాలు చర్చించడానికి చూశారు. మనము స్టేట్ కమిట్‌మెంట్‌తో వున్నాము. ఏప్రిల్ ఫస్ట్ నుంచి వ్యాట్ ఇంట్రొడ్యూస్ చేయాలని అన్నాము. దీని వల్ల లాసెస్ వస్తాయని అందరికి భయంగా వుంది. కాబట్టి వీటిని మీట్ అవ్వాలి. అదే విధంగా మొన్న బడ్జెట్‌లో కూడా జశ్వంత్ సింగ్ గారు అనౌన్స్‌మెంట్ కూడా చేయడం జరిగింది. మొదటి సంవత్సరం 100% 2nd year 75%, 3rd year 50% చేసినట్లయితే మూడు సంవత్సరాలలో కొంత సెట్ అవడానికి అవకాశం వుంటుంది. తరువాత బయోన్సి అవకాశం వుంది. **ముఖ్య మంత్రి** గారు ఆ రోజు ఫైనాన్స్ మినిస్టరుగా వున్నప్పుడు యూరప్ లో ప్రవేపెట్టి న తరువాత వాళ్ల బయాన్సి abnormal గా ఉండడం జరిగింది. మనకు కూడా ఫస్ట్ 3 ఇయర్స్ కొన్ని క్రిటికల్ పొజిషన్స్‌లో వున్నప్పకి కూడా రాబోయేటువంటి సంవత్సరంలో మంచి బయాన్సీ తీసుకురావడానికి అవకాశం వుంటుంది. దాని వల్ల కూడా అడిషనల్ రిజర్వేషన్స్ పెరుగుతాయి. రెండవది గ్రాంట్ లోన్ రేషియో దీనిని కూడా మేము కేంద్రప్రభుత్వంతో చెప్పడం జరిగింది. ఇప్పటికి రాష్ట్రప్రభుత్వం యొక్క అప్పులు పెరుగుతున్నాయి అని అంటున్నారు. అప్పులు తగ్గడానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నాము. దాంట్లో కేంద్రప్రభుత్వం కూడా కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఇప్పడు ఏదైతే 70-30 రేషియో వుందో అది 50-50 కి చేయాలని జరిగింది. ఈ నిర్ణయాలు తీసుకున్నట్లయితే కొంతవరకు మన రాష్ట్రానికి అడ్వాంటేజ్ వుంటుంది. అదే విధంగా ఇంట్రా స్టేట్‌లు విపరీతంగా పెరిగాయి. ఇప్పుడు తగ్గుముఖం పట్టింది. ఈరోదు ఇంట్రా స్టేట్ చూసినట్లయితే మార్కెట్ బారోయింగ్స్ కాని స్మాల్ సేవింగ్స్ కాని అదే విధంగా సెంట్రల్ లోన్స్ చూసినట్లయితే 11.5% whereas small savings 10.5% వుంది . At least, it should be brought on par with small savings. వన్ పర్సేంట్ కూడా తగ్గించడానికి అవకాశం వుంది. దీని వల్ల సేవింగ్స్ వుంటాయి. ఇవన్నీ ఇష్యూస్ కూడా 12వ ఫైనాన్స్ కమీషన్ ముందు మళ్లీ ఒకసారి చేయాలనేటువంటిది ఈనాడు రాష్ట్రప్రభుత్వం యొక్క ఆలోచన అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా high cost borrowings గురించి కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటికి స్మాల్ స్కేల్ సేవింగ్స్ మీద అప్లై చేస్తున్నారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా సెంట్రల్ లోన్స్ మీద అదే విధంగా మార్కెట్ బారోయింగ్స్ మీద కూడా అప్లై చేస్తున్నారు. దాని వల్ల మనకు ఈ సంవత్సరం కొంత రిలీఫ్ వస్తుంది. మనకు సేవింగ్స్ ఇంట్రస్ట్ పేమెంట్స్‌లో డెట్ స్టాక్స్ తగ్గవు కాని ఇంట్రస్ట్ పేమెంట్స్ తగ్గుతాయి. ఆ ఇంట్రస్ట్ పేమెంట్స్ తగ్గడం వల్ల మనకు కొంత రెవెన్యూ సేవింగ్స్ వుంటుంది. దాని వల్ల కూడా మంచి కార్యక్రమాలు

చేయడానికి అవకాశం వుంటుంది. ఆ విధంగా చేసినట్లయితే ఇ.ఎ.పికి సంబంధించిన స్కీమ్స్ ఏవైతే వున్నాయో, అదే విధంగా మిగతా రాష్ట్రంలో వున్నటువంటి వి అన్ని కూడా ఇ.ఎ.పి స్కీమ్స్‌గా సొసైటీస్‌గాని డి.ఆర్.డి.ఎ.గాని కేంద్రప్రభుత్వం టార్గెట్‌గా స్టేట్‌ను బైపాస్ చేసి, స్టేట్ కానిసాలిడేట్ ఫండ్‌ను బైపాస్ చేసి డైరెక్ట్‌గా ఇచ్చేటువంటి పద్ధతులు మొన్నమొన్నటివరకు ఉండేవి. ఈ సంవత్సరం ప్రాధమిక నిర్ణయం తీసుకున్నారు. ఇ.ఎ.పి.పి.కి సంబంధించిన విగాని, సొసైటీస్‌కు డైరెక్ట్‌గా ఇచ్చేటువంటి మనీగాని రాష్ట్రాల కన్‌సాలిడేటెడ్ ఫండ్‌నుండి పంపించాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. ఇప్పటికే కేంద్రప్రభుత్వం ఆర్డర్స్ ఇష్యూ చేసింది. దానిని కేంద్రప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ఇంతకుముందు దాదాపు కొన్ని వందల కోట్ల రూపాయలు స్టేట్‌ను బైపాస్ చేసి వెళ్లిపోతూ ఉండేవి. మన రాష్ట్ర రెవెన్యూ లెక్కల్లోకి వచ్చేవి కావు. ఎప్పుడైతే కన్‌సాలిడేటెడ్ ఫండ్‌లోకి రావటం ప్రారంభించాయో అప్పుడు మన రెవెన్యూ లెక్కల్లోకి లెక్కగా వస్తున్నాయి. ఇంకా ఫర్దర్‌గా సెంట్రల్ ట్రాన్స్‌ఫర్స్ పెరిగేటువంటి అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను.

మ.1.30

ఇక సర్వీసెస్ మీద టాక్సేషన్ విషయంలో కొంతవరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ పార్లమెంట్‌లోనే చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎమెండ్ చేసిన తరువాత మళ్లీ సర్వీసెస్‌గురించి ఒక లెజిస్లేషన్ పెట్టవలసిన అవసరం ఉంది. లెజిస్లేషన్‌లో ఒక షెడ్యూల్ కూడా తయారుచేస్తారు. ఆ షెడ్యూల్ ఏమిటంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఏ కమొడిటీస్, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏ కమొడిటీస్ ఉండాలో డిసైడ్ చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటినుంచే అలర్ట్ చేస్తున్నాం . మేజర్ కమొడిటీస్ ఏవైతే ఉన్నాయో – ఇన్స్యూరెన్స్‌గాని, టెలీఫోన్ కమ్యునికేషన్స్‌గాని , బ్యాంకింగ్‌గాని, మేజర్‌గా రెవెన్యూ ఈల్డ్ చేసే సర్వీసెస్ ఏవైతే ఉన్నాయో All major services should be transferred to the State. The State should be empowered to levey tax on service.మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అదనపు సర్వీసెస్‌ను కూడా యాడ్ చేయడం జరిగింది, దానివల్ల కూడా కొంత రెవెన్యూ వస్తుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంవారు లెవీ విధిస్తున్నారు, వారే కలక్ట్ చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కాస్తో కూస్తో ఇవ్వమని అడుగుతున్నాం . అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపవర్ చేయమని అడుగుతున్నాం. లెవీ చేయడానికిగాని, కలక్ట్ చేయడానికిగాని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నట్లయితే మనకు మంచి ఇన్‌కం వచ్చే అవకాశం ఉందని కూడా నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అదేవిధంగా సెంట్రల్ సేల్స్ టాక్స్ (సిఎస్‌టి) అబాలిషన్‌గురించి కూడా డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఇప్పుడు సడన్‌గా వ్యాట్‌ను ఇంట్రడ్యూస్ చేసిన సందర్భంలో సెంట్రల్ సేల్స్ టాక్స్ ఉండడానికి వీలులేదని ఒక వ్యూ ఉంది. అది ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఒకవేళ దానిని అబాలిష్ చేసినట్లయితే ఎన్ని సంవత్సరాల కంపెన్సేషన్ ఇవ్వాలనేది నిర్ణయించవలసిన అవసరం ఉంది. ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్‌లో ఫస్ట్ ఇయర్ హండ్రెడ్ పర్సెంట్ కంపెన్సేషన్ ఇస్తామన్నారు. మన స్టేట్‌నుంచి అడుగుతున్నారు, మిగతా స్టేట్స్‌నుంచి కూడా అడుగుతున్నారు. ఫస్ట్ ఇయర్ హండ్రెడ్ పర్సెంట్, సెకండ్ ఇయర్ హండ్రెడ్ పర్సెంట్, థర్డ్ ఇయర్‌కూడా హండ్రెడ్ పర్సెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది వ్యాట్ పుంజుకొనేంతవరకు అని చెప్పడం జరిగింది. ఎందుకంటే మన రాష్ట్రానికి ప్రతి సంవత్సరం దాదాపు రూ.750 కోట్లు నష్టం వచ్చే ప్రమాదం ఉంది. ఈ సంవత్సరం హండ్రెడ్ పర్సెంట్ ఇచ్చి నెక్స్ట్ ఇయర్ 50 పర్సెంట్ ఇస్తే 50 పర్సెంట్ లాస్ వస్తుంది, అదేవిధంగా ఆ నెక్స్ట్ ఇయర్ 25 పర్సెంట్ ఇస్తే 75 పర్సెంట్ లాస్ వస్తుంది. 75 పర్సెంట్ లాస్ అంటే దాదాపు వెయ్యి కోట్లు దాటుతుంది. సి.ఎస్.టి. ఎబాలిష్ అయితే కేవలం మూడు సంవత్సరాలు కంపెన్సేషన్ ఇచ్చి తరువాత ఇవ్వకపోతే స్టేట్ గవర్నమెంట్‌కు పర్మినెంట్ లాస్ అది. అందువల్ల పర్మినెంట్ లాస్ కాకుండా ఏవిధంగా కంపెన్సేట్‌చేయాలనేదానిమీద ఇంకా డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఈవేళ కూడా డిస్కషన్ జరుగుతున్నది. దానిమీద కేంద్ర ప్రభుత్వం కూడా పాజిటివ్‌గా రెస్పాండ్ అవుతే బాగుంటుందని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ఆవిధమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. లాస్ట్ ఇయర్ కూడా 11వ ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ ఉంది. ఆ రిపోర్ట్ చూస్తే గ్యాప్ గ్రాంట్‌ను కొన్ని స్టేట్స్‌కు ఇవ్వలేదు. ముఖ్యంగా సౌత్ ఇండియన్ స్టేట్స్‌కు రాలేదు. సౌత్ ఇండియన్ స్టేట్స్ పర్‌ఫార్మెన్స్ బాగుంది, బాగా ముందుకు వెడుతున్నాయి కాబట్టి గ్యాప్ గ్రాంట్ ఇవ్వవలసిన అవసరంలేదనే భావంతో దానిలో

రెకమండ్ చేయకపోతే ముఖ్యమంత్రిగారు ప్రై మినిస్టర్‌ను, ఫైనాన్స్ మినిస్టర్‌ను, అదేవిధంగా ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌ను కలిస్తే తరువాత ఎడిషనల్ రిపోర్ట్ అని పెట్టారు. దానివల్ల స్టేట్ గవర్నమెంట్స్‌కు పెద్దగా లాభం రాలేదు. ఇది చాలా ఇంపార్టెంట్. ఎందుకంటే మనకు పెద్దగా రెవెన్యూ డెఫిసిట్ లేకపోయినా ఉన్న గ్యాప్‌ను పూడ్చుకోవలసిన అవసరం ఉంది. మనది వెల్ఫేర్ స్టేట్, ఇక్కడ కొన్ని రిఫామ్స్ చేసి ముందుకు వెడుతున్నాం, కొన్ని ఎడిషనల్ కమిట్‌మెంట్స్ ఉంటాయి. స్టేట్‌ను బాగా ముందుకు తీసుకుపోవాలనుకొన్నప్పుడు ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ ఉంటుంది. ఎడిషనల్ ఎక్స్‌పెండిచర్ ఉన్నప్పుడు గ్యాప్ కూడా ఉంటుంది. అందువల్ల రిఫామ్స్ చేస్తున్న స్టేట్స్‌ను ఇబ్బందిపెట్టవద్దు, కావాలంటే వెనుకబడిన స్టేట్స్ ఏవైతే ఉన్నాయో వాటికి ఇవ్వండి, మాకు అభ్యంతరం లేదు. అయితే రిఫామ్స్ చేస్తున్న స్టేట్స్‌కు కూడా మీరు ఆర్థికపరమైన సహాయాన్ని ఎక్స్‌టెండ్ చేయవలసిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. దానిమీద అందరం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని మళ్లీ 12వ ఫైనాన్స్ కమిషన్ ముందు చెప్పబోతున్నామని కూడాగౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా గ్యారెంటీస్‌కు సంబంధించినంతవరకు చూస్తే గ్యారెంటీస్ ఏవిధంగా తగ్గుతున్నాయో బడ్జెట్ స్పీచ్ బుక్‌లెట్‌లోని థర్డ్ టేబుల్‌లో ఇవ్వడం జరిగింది. ఒకప్పుడు 10 పర్సెంట్ ఉన్నదానిని ఈరోజున 8 శాతం పైచిలుకుకు తీసుకురావడం జరిగింది. ఆవిధంగా రాబోయే రోజులలో రాబోయే రోజులలో గ్యారెంటీస్‌ను తగ్గించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఒకవైపున మనకు పబ్లిక్ అండర్‌టేకింగ్స్ తగ్గిపోతున్నాయి. దీనివల్ల మనకు ఎక్కువ గ్యారెంటీస్ లేవు. అదేవిధంగా కోఆపరేటివ్ యూనిట్స్ కూడా తగ్గిపోతున్నాయి. ఈ ఆర్గనైజేషన్స్, యూనిట్స్‌కు ఫైనాన్షియల్ ఇనిస్టిస్యూ షన్స్ గ్యారెంటీ క్లెయిమ్ చేయకుండా ఉండాలని ఆనాడు రిప్రజెంట్ చేయడం జరిగింది. మనం గ్యారెంటీస్ ఇవ్వవలసిన అవసరంలేకపోయినట్లయితే – ఇటీజ్ వన్ ఆఫ్ ది ఫిజికల్ పేరామీటర్స్ – ఇది కూడా తగ్గిపోవడానికి అవకాశం ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా దానికి పాజిటివ్‌గానే రెస్పాండ్ అవుతోంది. అందువల్ల పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌గాని, కోఆపరేటివ్ యూనిట్స్‌గాని లోన్ తెచ్చుకోవాలంటే స్టేట్ గవర్నమెంట్ నుంచి గ్యారెంటీ అడుగుతున్నారు. గ్యారెంటీ అడిగినప్పుడు We cannot keep quiet because they are our sister organizations.అలా ఇచ్చినట్లయితే గ్యారెంటీస్ పర్సెంటేజ్ కూడా పెరిగే ప్రమాదం ఉంది. దీనిని కంట్రోల్‌లో పెట్టుకోవాలంటే ఒకటి, రెండు ఆర్గనైజేషన్స్‌కు – లైక్ హౌజింగ్ కార్పొరేషన్ revenues are part of appropriation.ఇలాంటి వాటికి కన్సిడర్ చేయవచ్చుకాని మొత్తం అన్నింటికీ ఫైనాన్షియల్ ఇనిస్టిస్యూషన్స్ గ్యారెంటీ అడిగితే ఆరకంగా అడగడం కరెక్ట్ కాదని చెప్పాం . వయబుల్ యూనిట్స్ వుంటే వాటికి గ్యారెంటీ లేకుండా ఫైనాన్స్ చేయడానికి అవకాశం ఉంటుంది, ఆవిధంగా చేయమని చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి కూడా చెప్పడం జరిగిందనిపా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

ఇక సి.ఆర్.ఎఫ్. అంటే కేలమిటీస్ రిలీఫ్ ఫండ్ కూడా సరిపోవడం లేదు, దీనిని కూడా పెంచవలసిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికి చాలాసార్లు రిప్రజెంట్ చేసాం. మన స్టేట్ చూసినట్లయితే గత 5 సంవత్సరాలలో 3 సంవత్సరాలు కేలమిటీగాని లేక డ్రౌట్‌గాని ఏదో ఒకటి రావడంవల్ల ఇ.ఎస్.పి. పడిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల దానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఇలా కొన్ని కొన్ని ఇష్యూస్ ఉన్నాయి. రెవెన్యూస్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ముందు ఉన్న కొన్ని కొన్ని ఇష్యూస్‌లో పాజిటివ్‌గా రియాక్ట్ కానట్లయితే దానివల్ల మనకు లాభం జరుగుతుందని కాంగ్రెస్ సభ్యులు భావించవద్దని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రెవెన్యూ ప్యారామీటర్స్‌కు సంబంధించినంతవరకు జీరో బేస్డ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరువాత ఎంటిటిఎఫ్‌ను ఏరకంగా కంట్రోల్ చేయడం జరిగిందో టేబుల్–3 లో చూడండి. మీరు పాజిటివ్‌గా అర్థం చేసుకొంటే ఫరవాలేదు కాని ప్రస్తుత పరిస్థితులలో ఎట్లా సర్‌ప్లస్‌లోకి తీసుకువస్తారని ప్రశ్న వేసారు. దీనిలో సుస్పష్టంగా చెప్పడం జరిగింది. రెవెన్యూ డెఫిసిట్ విషయానికివస్తే 2001-02 సంవత్సరపు బడ్జెట్ స్పీచ్‌లో టేబుల్–3 చూడండి. అప్పటినుంచి ఎంటిఎఫ్ఎఫ్‌ను తగ్గించుకొంటూ తగ్గించామా లేదా చూడండి.అదేవిధంగా జిఎస్‌డిపి 2.29 పర్సెంటేజ్ వుండేది 1.92 పర్సెంట్‌కు తగ్గించామా లేదా? అదేవిధంగా

2002-03, 2003-04 లో పర్సెంటేజ్ తగ్గింది. ఈ 5 సంవత్సరాలలో క్యాలిక్యులేట్ చేసి ప్రొజక్షన్స్ ఇచ్చాం, 2001-02 నుంచి ఏవిధంగా వర్కవుట్ చేసి ఎంటిఎఫ్ఎఫ్ను తగ్గిస్తూ వచ్చామో టేబుల్లో ఇవ్వడం జరిగింది. యాక్చ్యువల్స్ ఇచ్చాం, గవర్నమెంట్ స్ట్రాటజీ ఇచ్చాం, డైరెక్షన్ ఇచ్చాం . దీనిలో మనకు వచ్చిన ఫలితాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆవిధంగా చూసుకొంటే రెవెన్యూ డెఫిసిట్ తగ్గిపోయి 2005-06 నాటికి రూ.791 కోట్లు సర్ప్లస్ వస్తుందని చాలా సుస్పష్టంగా చెప్పడం జరిగింది. అందువల్ల We are sticking to these MTF actuals. We are not deviating. That is why, we are showing results. There is no doubt that we do not achieve this target. We will achieve these targets.. డెట్స్ పెరిగివుండవచ్చుకాని ఫిజికల్ డెఫిసిట్ మొదలైనని కంట్రోల్లో ఉన్నాయి. 2005-06 వరకు పరిస్థితి ఏవిధంగా ఉంటుందో , ఫిజికల్ డెఫిసిట్ మొదలైనవి ఏవిధంగా తగ్గుతూ వస్తాయో చెప్పడం జరిగింది. మా స్ట్రాటజీని, దిశను ఎనౌన్స్ చేయడం జరిగింది.
మ.1.40

ఒక వైపు డెవలప్మెంటు కావలసిన విధంగా చేస్తూ, మరో వైపు వెల్ఫేర్ చేస్తూ, జనరల్ సెక్టారులో ఇన్వెస్టుమెంటు చేస్తూ, మరొక వైపు ఫిస్కల్ పారామీటర్సు పెడుతున్నప్పుడు ఇవన్నీ గమనించాలి . అంతే కాదు, ఈ ప్రకారంగా, ఈ 2006 సంవత్సరానికి 791 నుంచి 775 కోట్లు సర్ప్లస్కు వచ్చాము . ఇందాక చెప్పాను . కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు సమస్యలు దాంట్లో, కొంతవరకు పరిష్కరించినప్పటికీ 2005 - 2006 లో ముందు ముందు ఇంకా సర్ప్లస్ రావడానికి అవకాశం వుంది . ఏ విధమైన డౌటు అక్కర లేదు . ఒక డైరెక్షన్తో, ఒక సిస్టమ్తో, ఒక స్ట్రెటజీతో ముందుకు వెళ్తుంది అనే విషయాన్ని గనించాలి . కేంద్ర ప్రభుత్వంతో పోల్చుతున్నారు ప్రతీది అంటున్నారు . కేంద్రప్రభుత్వంతో రెవిన్యూ డెఫిసిట్ పోల్చితే మనం చాలా తక్కువగా వున్నాము . చాలా పారామీటర్సులో యాక్సెప్టెడ్ కేంద్రప్రభుత్వ రెవిన్యూ డెఫిసిట్, జిఎస్డి తో న్యారోగా , తక్కువగా వున్నాము . కాని మిగతా రాష్ట్రాల కంటె, మనం బాగానే వున్నాం అనే విషయాన్ని గమనించాలి . అధ్యక్షా, ఈవిధంగా రెవెన్యూ డెఫిసిట్ను, ఫిస్కల్ డెఫిసిట్ను కంట్రోలు చేయడం జరిగింది . ఇవన్నీ తగ్గించాలని గవర్నమెంటు ఆలోచనగా వుంది . ద్రవ్యోల్బన రేటు స్థూల జాతీయోత్పతిలో 5.6 పెర్సెంటు వుంది . మనం 14 ప్లస్ వున్నాము . దగ్గర దగ్గర 40 పర్సెంటు జిఎస్డిపి వుంది . 30 పర్సెంటు మనది . కంపేరిజన్ చేసుకోవలసిన అవసరం వుంది . ఎక్కడ అయితే ఎక్కువ ఇబ్బందిగా వుందో తగ్గించుకోవలసిన అవసరం వుంది . ఊరికే, బారోయింగ్సు పెంచుకోవాలనే ఆలోచన లేదు . వీలైనంతవరకు తగ్గించుకోవాలని వుంది . బారోయింగ్సు చేయకపోతే డెవలప్మెంటుకు కాని, వెల్ఫేర్ ఎక్టివిటిస్కు గాని ఖర్చు చేయలేము . ఇవి రెండు కావాలన్నప్పుడు కొంతవరకు బారోయింగ్సు అవసరం . ఎక్కడ అయితే అవసరం వుందో, అక్కడ మాత్రమే బారోయింగ్సు చేయాలని ఆలోచన చేస్తున్నాము . ఆ విధంగా తెచ్చిన బారోయింగ్సు ప్రొడక్షన్ ఎక్టివిటిస్కు ఖర్చు చేయాలని ప్రభుత్వం యొక్క ఆలోచన వుంది మరొకటి కాదు . ఆ విధంగా ఖర్చు చేస్తున్నాము . తరువాత వచ్చే దాంట్లో చెపుతాను . ఇక్కడ చూడండి ఒకసారి . ఎపి.ని ఇండియాను చూస్తే రెవిన్యూ జిఎఫ్డి చూస్తే, 2001లో 49.21 వుంటె, అదే 2001-2002కు 43.69 కోట్లు తగ్గింది . 2001బి2002 చూస్తే 40.80 కు తగ్గింది . 2001-2002 చూస్తే 42.8 కోట్లు తగ్గింది . 2002-2003 బి.ఇ . చూస్తే 33.09 కోట్లు తగ్గింది . ఈవిధంగా స్టేటు గవర్నమెంటు యొక్క రెవిన్యూ డెఫిసిట్ జిఎఫ్డి చూసినట్లయితే తగ్గు ముఖం పట్టింది . ఇండియాతో ఆంధ్రప్రదేశ్ చూస్తే, ఒక ఎగ్జాంపుల్ చెప్పుతాను . 2003 బి.ఇ . చూస్తె, 33.09 అయితే, ఆల్ ఇండియా చూస్తే, 70.38 వుంది . ఫ్యాక్ట్సు ఈ విధంగా వున్నాయి . దీనిని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది . కొంత ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో మిగతా రెవిన్యూ డెఫిసిట్, ఫిస్కల్ డెఫిసిట్ రివైజ్ చేసి, పారామీటర్సును కంట్రోలులో పెట్టాలనే ఆలోచనతో చేయడం జరుగుతుంది . క్యాపిటల్ రేషియో, రెవిన్యూ డెఫిసిట్ టు ఫిస్కల్ డెఫిసిట్ స్టేట్సుతో మనం కంపేరిజన్ చేస్తే, మనది 24.8 పర్సెంటు వుంది . మనది లోయెస్టు . అస్సాం, బీహార్, హర్యానా, గుజరాత్, కేరళ, కర్నాటక, మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, ఒరిస్సా, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, వెస్టుబెంగాల్ అన్ని స్టేట్సు కంటె, తక్కువగా వుంది . వెస్టు బెంగాల్లో 769.6 పర్సెంటు వుంది . 2001 సంవత్సరంలో 43.8 పర్సెంటు వుంది . రేషియో ఆఫ్ రెవిన్యూ డెఫిసిట్ టు ఫిస్కల్ డెఫిసిటు 43.7 పర్సెంటు వుంది . ఒకటి, రెండు స్టేట్సు కంటె, తక్కువగా వుంది . కాని, సౌత్

ఇండియాలో చూస్తే మనది లోయెస్టు అనే విషయాన్ని గమనించాలి . రేషియా ఆఫ్ క్యాపిటల్ ఎక్సుపెండిచరు టు గ్రాస్ ఫిస్కల్ డెఫిసిట్ క్యాపిటల్ ఎక్సుపెండిచరు గురించి మాట్లాడారు . ఉన దగ్గర పెరుగుతా వుంది . బడ్జెట్ స్పీచ్‌లో చెప్పాము . చదువుకొని వుంటారు . చదువకపోతే మళ్లీ రెఫర్ చేయాలని అడుగుతున్నాను . ఒక వైపు రెవన్యూ ఎక్సుపెండిచరును తగ్గిస్తున్నాము . కొంతవరకు అన్‌అవాయిడబుల్ ఎక్సుపెండిచరు వుంటుంది . సాలరీస్‌ను, పెన్షన్‌ను తగ్గించలేము . అంతవరకు రెస్ట్రిక్టు చేయలేము కాని, అబ్‌నార్మల్‌గా తగ్గించే పరిస్థితిలో, అడ్మినిస్ట్రేషన్ కొలాప్సు అయ్యే ప్రమాం వుంది . ఎంతవరకు వీలు అయితే అంతవరకు కట్ చేస్తున్నాము . గ్రోత్ రేటు పెరుగుతుందని గౌరవసభ్యులు గమనించాలి . ఆ విషయం చూస్తే, 1999-2000, 2000-2001, 2002 లో బిఇ . గాని చూస్తే రేషియా ఆఫ్ క్యాపిటల్ ఎక్సుపిండిచరు 1999-2000లో 78.20 ఆంధ్రప్రదేశ్ వుంది . మిగతా అన్ని స్టేటుసు కంటె, హయెస్టు అని మనవి చేస్తున్నాను . రేషియో ఆఫ్ క్యాపిటల్ ఎక్సుపెండిచరు టు జిఎఫ్‌డి 66.3 పర్సెంటు , ఎక్సెప్టు హర్యానా – హర్యా నా స్మాల్ స్టేటు కంటె ఎక్కువగా వుంది . సౌత్ ఇండియన్ స్టేట్సు కంటె, మన ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ ఎక్సుపెండిచరు ప్రథమ స్థానంలో వుందా . చాలా మంది సభ్యుల నుంచి, బయట నుంచి కొంత రిమార్క్సు కూడా వచ్చాయి . ఓవరు డ్రాఫ్టు గరించి గత సంవత్సరం కొంతవరకు క్యాష్‌మేనేజ్‌మెంటులో ఇబ్బందా పడ్డాము . మనకు రావలసిన గ్రాంటు రాకపోవడం వల్ల రిలీజెస్ ఆలస్యం అవుతున్నది . 31 మార్చికి గ్రాంటు వస్తే రిలీజ్ చేశాము . లాస్టు ఇయర్ ఇబ్బంధి పడ్డాము . ఓవరు డ్రాఫ్టుకు వెళ్లాల్సి వచ్చింది . నంబరు ఆఫ్ టైమ్సు 22, 2001-2002లో 22 సార్లు, వెడితే ఈ సంవత్సరం , 2002-2003లో ఇప్పటివరకు 5 సార్లు వెళ్లాము . It is open to everybody. We want to maintain transparency. ఈ విషయన్ని కొన్ని సందర్భాలలో, కొన్ని సమయాలలో సీక్రెట్‌గా వుంచారు . We do not want to keep anything secret. People are supposed to know. Therefore, we do not want to keep secret as to what we are doing, how we are doing and how we are going ahead. తెలుసుకోవలసిన అవసరం వుంది . దాచాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు . నంబరు ఆఫ్ డేస్ చూస్తే, 2001-2002, లో 172 సార్లు ఒవరు డ్రాఫ్టుకు వెళితే, 2002-2003లో 34 సార్లు మాత్రమే వెళ్లడం జంగింది . దీని వల్ల మనకు కనిపిస్తున్నది ఏమిటంటె, క్యాష్ మేనేజ్‌మెంటు ఇంప్రూవ్ చేశాము . ఎవరికి కూడా ఇబ్బంధి లేకుడా చేయడం జరిగింది . ఇంకా కొన్ని రిమార్క్సు వచ్చాయి . కలక్టర్సును అడగడం జరుగుతుంది . బడ్జెట్ ప్రిపేర్ చేసేటప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్సు ఎట్లా వుంటుంది, అర్థం చేసుకోవలసన అవసరం ప్రభుత్వానికి వుంటుంది .

మ. 1.50

లేట్ అవుతోందే తప్ప రిలీజెస్ రావడం లేదనే మాట కరెక్ట్ కాదు. నాలుగవ క్వార్టర్‌కు మా డిపార్ట్‌మెంట్ బి.ఆర్.వోలు రిలీజ్ చేశాము. సంబంధిత శాఖలకు చెప్పాము. బి.సి., ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి స్కాలర్‌షిప్స్ పాతవి కూడా ఇవ్వమని చెప్పాము. అవసరమయితే కొత్తవి కూడా ఇవ్వాలని చెప్పాము. వాటికి కేటాయించడం జరిగింది. ఆ విధంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్, ఈ గవర్నమెంట్ ఎఫెక్టివ్‌గా క్యాష్ మేనేజిమెంట్‌లో, రెవెన్యూ ఎఫెక్టివ్‌గా యుటిలైజ్ చేసుకుంటున్నాము వెల్ఫేర్‌లో, అభివృద్ధిలో అనే విషయాన్ని మనవి చేస్తున్నాను.12 ఫిస్కల్ పేరామీటర్స్ ఉంటే, 8 పేరామీటర్స్‌లో ఇంప్రూవ్‌మెంట్‌లో ఉన్నాము. ఒక విధంగా చెప్పాలంటే ప్రాబ్లమ్ డెట్, ఇంట్రస్ట్ పేమెంట్ వల్ల వస్తోంది. ఏ విధంగా తగ్గించాలి, ఏ విధంగా పెరిగాయి అనేది తరువాత చెబుతాను. ఎకనమిక్ టైమ్స్‌లో వచ్చింది. Economic Times, dated 25.10.2002. "Improvements of fiscal discipline of States" by Amith Mithra, Secretary General, FICCI. "In 1999-2000 the deficit net State domestic product was 11.41% (Orissa), 9.7% (Bihar) 9.5% (West Bengal), 9.1% (Rajastan). In contrast the following States have held deficit down with Andhra Pradesh 4.5%, Tamil Nadu 4.7%, Karnataka 5% and Haryana 5.1%." నా పేపర్స్ కోట్ చేస్తే, అపోజిషన్‌కు కుక్డ్ అప్ అనే అనుమానం వస్తుంది. ఏ గవర్నమెంట్ చేసినా, సాధారణంగా అపోజిషన్ వారు విమర్శించడానికే చూస్తారు. ఎకనమిక్ టైమ్స్‌లోది చెప్పాను. ఏ విధంగా స్టేట్ డెఫిసిట్ తగ్గిస్తోంది, ఏ విధంగా రిఫార్మ్స్ చేస్తున్నది అనే సమాచారం గౌరవ సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది. ఇంటర్‌స్టేట్ కంపారిజన్ ఆఫ్ రెవెన్యూ డెఫిసిట్‌లో ఆంధ్రప్రదేశ్ 12.80 శాతం, హర్యానా 14.20 శాతం, కర్నాటక 15.80 శాతం, మహారాష్ట్ర 19.30 శాతం, హిమాచల్

ప్రదేశ్ 21.90 శాతం, రాజస్థాన్ 30.90 శాతం, పంజాబ్ 39.84 శాతం, గుజరాత్ 46.70 శాతం, వెస్ట్ బెంగాల్‌లో 60.10 శాతం ఉంది. ఈ విధమైన పరిస్థితి దేశవ్యాప్తంగా ఉంటే, మన రాష్ట్ర ప్రభుత్వం రిఫార్మ్స్ యాక్టివిటీస్‌ను చేసుకుని, సరిచేసుకునే ప్రయత్నంలో ముందుకు పోతున్నది. ఇప్పటికే కొంత రిజల్ట్ చూపాము. 100 శాతం రిజల్ట్ వస్తుంది. 100 శాతం రిఫార్మ్స్ చేస్తున్నాము. 100 శాతం రిఫార్మ్స్ వల్ల ఎవరికీ దడిసే అవసరం లేదు. సద్విమర్శ అయితే దానిని తీసుకుని, మంచి కార్యక్రమం తీసుకుంటాము. ఇంటెన్షల్‌గా విమర్శ చేస్తే, దానిని పక్కకు పెట్టే స్కోప్ ఉంటుంది. నిజంగా నిద్రపోయే వారినవి లేపవచ్చు. నిద్ర నటించే వారిని లేపలేరు. నిజంగా విమర్శిస్తే ప్రభుత్వం సరిచేసుకునేదానికి రెడీగా ఉంది. ప్రభుత్వంలో కొన్ని సంవత్సరాలు ఉండి, కావాలని విమర్శించడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం చేసే వారికి ఏ విధంగా ఆన్సర్ చెప్పాలో అర్థం కావడం లేదు. సద్విమర్శలు చెయ్యండి. ప్రభుత్వానికి అవి అంగీకారయోగ్యమవుతాయి. హిందూ పత్రికలో వచ్చింది. ఫిస్కల్ డెఫిసిట్ ఇష్యూ కాదని వచ్చింది. ఫిస్కల్ డెఫిసిట్ ఉన్నప్పుడు మూడు ప్రధానమైన కారణాలు ఉంటాయి. చర్యలు తీసుకోవాలి. 1) ఫిస్కల్ డెఫిసిట్ తగ్గించడానికి ట్యాక్సులు వెయ్యాలి. మనకు గల ఎక్స్‌పెండిచర్ కట్ చెయ్యాలి. లేకపోతే బారోయింగ్స్ తెచ్చుకోవాలి. ట్యాక్సేషన్ వెయ్యడానికి, ఫర్దర్‌గా ట్యాక్స్ రిఫార్మ్స్‌లో వ్యాట్, యు.ఎఫ్.ఆర్ తెచ్చాము. నేచురల్ బయాన్సీ పెరుగుతోంది. ఎక్కువగా ట్యాక్సేషన్ వేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి అంతగా లేదు. ట్యాక్సులు వెయ్యలేదు. మూడు, నాలుగు సంవత్సరాలలో ఎక్స్‌పెండిచర్ కొంతవరకూ కట్ చేశాము. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కి బారోయింగ్స్ ఇన్‌ఎవిటబుల్. ట్యాక్సులు వేస్తే, ప్రజల మీద డైరెక్ట్‌గా భారం పడే ప్రమాదం ఉంది. రీజనబుల్ బారోయింగ్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందనేది గమనించాలని కోరుతున్నాను. డెఫిసిట్ తగ్గించడానికి కొన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఎక్స్‌పెండించర్ తగ్గించుకోవాలి. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ తగ్గించాలి. అదే కాకుండా అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ కూడా తగ్గించాలనే ఆలోచన ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని మనవి చేస్తున్నాను. ట్యాక్స్ కలెక్షన్ ఎక్స్‌పెండిచర్ కూడా తగ్గించాము. ఒకప్పుడు 1.4 శాతం ఉండేది. ఈ రోజున 1.3 శాతానికి వచ్చింది. ఇంకా ఫర్దర్‌గా కలెక్షన్ ఛార్జిలను తగ్గించి, ట్యాక్స్ కలెక్షన్ ఎక్కువ చెయ్యాలని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మైన్యూట్ ఇష్యూను తీసుకుని, వీలయినంత వరకూ అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్, నాన్‌ప్రొడక్టివ్, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లో గల నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించడానికి ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మనవి చేస్తున్నాను. అంతే కాకుండాబ ఈ నాడు పెర్‌ఫామెన్స్‌ను పెంచుకునే అవసరం ఉంది. పెర్‌ఫామెన్స్ పెరగకపోతే ఇబ్బంది. ఇప్పటికే పెర్‌ఫామెన్స్ ఇండికేటర్స్ పెట్టారు. దాని ద్వారా కొంత ఇంప్రూవ్‌మెంట్ కనిపిస్తోంది. భవిష్యత్తులో ఇంకా ఎక్స్‌టెన్సివ్‌గా చేసి, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు టార్గెట్ ఫిక్స్ చేసిన తరువాత, ప్రతి నెలా, ప్రతి క్వార్టర్, ప్రతి హాఫ్ క్వార్టర్‌క రెవ్యూ చెయ్యడం, ప్రాపర్ ఇంప్లిమెంటేషన్ వల్ల మనకు ఇచ్చిన ఎలొకేషన్ కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఖర్చు చేసి, కావలసిన రిటర్న్ రాబట్టుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం చూస్తోంది. దానికి తోడు అవుట్ సోర్సింగ్స్ చేస్తున్నాము. కొన్ని కొన్ని ప్రైవెటైజ్ చేస్తున్నాము. పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్‌కి, ప్రజలలో ఎకనమిక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, ఎకనమిక్ యాక్టివిటీ పెరగాలి. ఈక్వల్ ఎకనమిక్ గ్రోత్ రావాలి. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలే కాకుండా వారి యొక్క సేవింగ్స్‌లో ఫర్దర్ ఇన్వెస్ట్‌మెంట్ చెయ్యడానికి కృషిచెయ్యాలి. డ్వాక్రా ద్వారా గవర్నమెంట్ తరఫున రు. 700 కోట్లు ఖర్చు చేశాము. వారి స్వంత డబ్బు రు. 1400 కోట్లకు పైగా సేవింగ్స్ వచ్చాయి. దానిని ఇన్వెస్ట్‌మెంట్ రూపంలో పెట్టి, వారి ఎకనమిక్ కండిషన్స్‌ను ఇంప్రూవ్ చేసుకోగలుగుతున్నారు. లార్జ్ స్కేల్‌లో బిలో పావర్టీ లెవెల్‌లో ఉండే కుటుంబాలు ఇటువంటి ఎకనమిక్ యాక్టివిటీ వల్ల ఎకనమిక్ గ్రోత్ వారికి పెరుగుతుంది. సెల్ఫ్ సఫిషియెన్సీ రావడమే కాకుండా, సేవింగ్స్ చేసుకునే కెపాసిటీ వస్తే, ఇన్వెస్ట్‌మెంట్ చేసుకోవచ్చును. పేద కుటుంబాలు కూడా జి.ఎస్.డి.పిలో కంట్రిబ్యూట్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మనవి చేస్తున్నాను. అందుచేత పెర్‌ఫామెన్స్ మేనేజిమెంట్ చెయ్యడం జరుగుతుంది. కొన్ని దేశాలలో పెర్‌ఫామెన్స్ ఎకౌంటబిలిటీ యాక్ట్స్ ఉన్నాయి. న్యూజిలాండ్, అమెరికా, ఆస్ట్రేలియాలో ఉన్నాయి. ఆ మోడల్ యాక్ట్స్‌ను తెప్పించి స్టడీ చేస్తున్నాము. ఆ రకంగా ఒక చట్టం ఇక్కడ తేవాలని లేదా దానిని మోడిఫై చేసి చెయ్యాలనే ఆలోచన ఉంది. ప్రతి స్టేజిలో, ప్రతి అధికారి స్థాయిలో, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు టార్గెట్స్ ఫిక్స్ చెయ్యాలి. పై నుంచీ డెప్త్ లెవెల్ వరకూ ఫిక్స్ చేసి, ఆ టార్గెట్స్ ప్రకారం ఎచీవ్ చెయ్యవలసిన బాధ్యత ఉందనవి అప్పుడప్పుడు రిమైండర్స్ చెయ్యడానికి ఈ చట్టం తీసుకురాబోతున్నాము అని మనవి చేస్తున్నాను. ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ రైట్ టు ఇన్ఫర్మేషన్ గురించి చెప్పారు. మైసూరా రెడ్డిగారు లేరు. ఆయన ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టారు. దానికి

ముందు, గవర్నమెంట్ క్యాబినెట్ సబ్ కమిటీ వేసింది. నేను దానికి ఛైర్మన్‌ను. స్టడీ చేశాము. స్టడీ చేస్తున్న సందర్భంలో అందరినీ కన్సల్ట్ చేసి, అన్ని చట్టాలను తెప్పించాము. రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ఆరేటు రాష్ట్రాలలో అమలులో ఉంది. తమిళనాడు, కర్నాటక, గోవాల నుండి తెప్పించి, స్క్రూటినైజ్ చేస్తున్నాము. పబ్లిక రెస్పాన్స్ తీసుకున్నాము. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశ పెట్టింది. పాస్ అయింది. లోకసభ, రాజ్యసభలలో పాస్ అయింది.

మ.2.00

దానిలో సుస్పష్టంగా చెప్పాము. దట్ ఈజ్ అప్లికబుల్ టు హోల్ ఇండియా. రూల్స్ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు యిచ్చారే తప్ప బిల్ మాత్రం ఇండియా అంతటికి అప్లయ్ అవుతుందని చెప్పడం జరిగింది. పార్లమెంట్ పాస్ చేసిన బిల్ వచ్చిన తరువాత స్టేట్ గవర్నమెంట్స్ బిల్ పాస్ చేయవలసిన అవసరం లేదు. That is applicable to even Andhra Pradesh అని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం వారు రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నారు. అది అయిన తరువాత రాష్ట్రాలు కావలసిన రీతిలో రూల్స్ ఫ్రేమ్ చేసుకోవచ్చని చెప్పారు. అది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందుచేత యింకా కొన్ని కొన్ని రెవిన్యూ ఎవేజన్స్ వుంటే ఎలిమినేట్ చేయండని అన్నాము. క్వాసీ జ్యుడిషియల్ పవర్ కేసెస్ వుంటే త్వరగా డిస్పోజ్ చేయండని అన్నాము. కోర్టులలో కేసులు వుంటే వీలైనంత త్వరగా సార్టవుట్ చేయండని అన్నాము. అందువల్ల కొంత రెవిన్యూ ఎక్స్‌ట్రా వచ్చే అవకాశం వుందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువల్ల ఎక్స్‌పెండిచర్ కట్ చేసుకోవడం, అడిషనల్ రెవిన్యూస్ పెంచుకోవడం, కావలసిన నిధులు సంపాదించుకోవడం, ఫర్దర్‌గా డెవలప్ చేసే తీరులో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెడుతుందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, బారోయింగ్స్‌కు సంబంధించినంతవరకు పబ్లిక్ డిబేట్‌లో గాని, మన శాసనసభలో గాని , ఎక్స్‌పర్ట్స్ గాని, మీరు గాని, అదే విధంగా మాట్లాడిన సభ్యులందరు డెట్ స్టాక్ గురించి ఎక్కువ మాట్లాడారు. ఇది అలార్మింగ్‌గా వుందన్నారు. డెట్ అలార్మింగ్‌గా వుంది. దీనివల్ల రాష్ట్రం దివాలా తీస్తుందని కొందరు నాయకులు వాదన చేశారు. నిజం చెప్పాలంటే రాష్ట్రాలను కానివ్వండి, మొత్తం దేశాన్ని కానివ్వండి అప్పులకు సంబంధించి తారాస్థాయికి తీసుకువెళ్లిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే. ఇందులో అనుమానం లేదు. మన స్టాటిస్టిక్స్ చూస్తే ఈ వివరాలు తెలుస్తాయి. సంబంధిత రికార్డ్స్ వున్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం మన దేశాన్ని రు. 2220 కోట్ల అప్పుతో మనకు అప్పగించడం జరిగింది. అప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో వుంది. పివి నరసింహారావు గారి ప్రభుత్వం దిగిపోయే టైమ్‌కు దగ్గర దగ్గర రు. 4 లక్షల కోట్ల అప్పుతో వేరే గవర్నమెంట్‌కు అప్పచెప్పారు. వీరి ఘనత రు. 2220 కోట్ల నుండి రు. 4 లక్షల కోట్లకు చేరింది. అంత అప్పు చేసి మరలా ఆ రాష్ట్రం అంత అప్పు చేసింది, ఈ రాష్ట్రం యింత అప్పు చేసిందని అంటున్నారు. అట్లా అడిగే హక్కు మీకు ఎక్కడిది? ఆరోజుల్లో మీరు అంత అప్పు ఎందుకు తెచ్చారు? ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం యింత అప్పు తెస్తోందని, కేంద్రం యింత అప్పు తెస్తోందని, దేశాన్ని అప్పుల ఊబిలోకి తెస్తున్నారని, డెట్ ట్రాప్‌లోకి తీసుకుపోతున్నారని పదేపదే చెబుతున్న నాయకులు ఇన్ని సంవత్సరాలు అధికారంలో వుండి, యిన్నిలక్షల కోట్ల అప్పులు చేసినప్పుడు, మమ్ములను విమర్శించే హక్కు ఎక్కడిది? మీరు చేసిన పాపాలు సరిదిద్దలేక చస్తున్నాము. సరిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాము. అప్పులు పెరుగుతున్నాయి. ఇంటరెస్ట్ రేట్స్ చూసినట్లయితే వీరు కేంద్ర ప్రభుత్వంలో వున్నప్పుడు బిఫోర్ 95, 96 ఇంటరెస్ట్ రేట్స్ ఎంతవరకు పెరిగాయి? ఈనాడున్న ప్రభుత్వం యింటరెస్ట్ రేట్ తగ్గించడానికి ప్రయత్నిస్తోంది. ఇంటరెస్ట్ రేట్స్ ఎక్కువ కావడం వల్ల పేమెంట్స్ భరించలేని పరిస్థితి వచ్చింది. కేంద్రంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాలు ఎప్పుడూ వారి డోర్ స్టెప్స్ దగ్గర వుండాలని, గ్రాంట్స్ తగ్గించేవారు, ట్రాన్స్‌ఫర్స్ తగ్గించేవారు. లోన్స్ ఎక్కువ ఎలౌ చేసేవారు. ప్రతిరోజు వారి దగ్గరకు వెళ్లాలనే ఒక ఫెడరలిజం యాస్పెక్ట్‌తో , వారు దేశంలో అప్పులు పెంచారు. ఇంటరెస్ట్ రేట్స్ విపరీతంగా పెంచారు. స్టేట్ గవర్నమెంట్స్ మీద ఇంటరెస్ట్ పడే విధంగా హై రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ చేశారు. ఈనాడు కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఇంటరెస్ట్ రేట్స్ తగ్గించడమే కాకుండా డెట్ రిలీఫ్‌ను ప్రవేశపెట్టి రాష్ట్రాలకు రిలీఫ్ యివ్వడానికి ప్రయత్నిస్తూ వుంది. అటువంటి ఆలోచన మీరు ఆనాడు చేసి వుంటే ఈనాడు రాష్ట్రాలకు ఈ పరిస్థితి వుండేది కాదనేది నా సబ్‌మిషన్. అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు సభలో లేరు. ఏ రాష్ట్రం అయినా, దేశం

అయినా, కంపెనీ అయినా, ఇండివిడ్యువల్ అయినా అప్పు తెచ్చుకోవడం సహజం . రాజశేఖర రెడ్డిగారు మనకు మంచి ఉదాహరణ. ఆయన అప్పు చేశారని అనడంలేదు. కాకపోతే ఆయన మమ్ములను వరల్డ్ బ్యాంక్ జీతగాళ్లు అని అంటారు. ఆయన వరల్డ్ బ్యాంక్ నుండి రు. 65 కోట్లు అప్పు తెచ్చారు కాబట్టి, రాజశేఖర రెడ్డి గారు పెద్ద జీతగాడని అనాలా? ఇంటరెస్ట్ రేటు తక్కువగా వుండి రీజనబుల్ ఫెసిలిటీస్ వుంటే గవర్నమెంట్ లేదా ప్రైవేట్ యిండివిడ్యువల్ లేదా కంపెనీలు అప్పు తీసుకోవడానికి అవకాశం వుంది. దాన్ని పకడ్బందీగా ఉపయోగించాలనే కండిషన్ వుంటుంది. ప్రొడక్టివ్ యాక్టివిటీకి పెడితే రిటన్స్ వస్తాయి. బయాన్సీ వస్తుంది. స్థూల ఆదాయం పెరుగుతుందని ఆలోచన చేస్తాము. ఆవిధంగా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది తప్ప , అప్పులు తేవడం తప్పని అనుకోవడం లేదు. తెచ్చిన అప్పు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన. మీరు చేసిన ఘనకార్యాల ఫలితాలు రాష్ట్రాలు అనుభవిస్తున్నాయి. ఇప్పుడు రాష్ట్రాలను ఆదుకోవడానికి కేంద్రం ముందుకు వస్తున్నది. ఈ విషయం మీరు గమనించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాలసీ చూసినట్లయితే, కొన్ని సోషల్ ఆబ్లిగేషన్స్ వున్నాయి. పేదరిక నిర్మూలన, లిటరసీ రేట్ పెంచడం, పాపులేషన్ గ్రోత్ తగ్గించడం, హ్యూమన్ యిండెక్స్ పెంచడం, ఈ విధంగా మనం చూస్తే, ఈ యాక్టివిటీస్‌ను పెంచడానికి హైయ్యర్ యిన్వెస్ట్‌మెంట్ కావలసిన అవసరం వుంది. మనది వెల్ఫేర్ స్టేట్. మనది వెల్ఫేర్ స్టేట్ అని రాజ్యాంగంలోనే చెప్పబడింది. అంతేకాకుండా యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ కావాలి. అదర్ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేపట్టాలి. అందుకు అప్పులు కావాలి. ఉన్న రెవిన్యూ సరిపోకపోతే ట్యాక్సెస్ వేయాలి. లేదా బారోయింగ్స్ చేయాలి. ట్యాక్సుల ద్వారా ప్రజలను యిబ్బందిపెట్టే ఆలోచన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. బారోయింగ్స్‌ను సక్రమంగా ఖర్చు చేసి వచ్చే రిటర్న్స్ ద్వారా అప్పులు తీర్చాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా ఎకనమిక్ గ్రోత్ కావాలన్నప్పుడు బారోయింగ్స్ యిన్‌విటబుల్ అని థియరీ చెబుతోంది. బారోయింగ్స్ తెచ్చుకోవడంలో తప్పు లేదు. కొంతవరకు రిస్ట్రిక్ట్ చేస్తున్నాము. రు. 51 వేల కోట్లకు డెట్ స్టాక్ పెరిగిందని మేము చెప్పాము. వారు కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. నేను రికార్డ్స్‌లో పెట్టిందే వారు చెబుతున్నారు. We know that problem. We are addressing that problem also. We are going to have restriction on borrowers. రీజనబుల్ బారోయింగ్స్ చేయడానికిఅవకాశం ఎంతవరకు వుందో అంతవరకు, ఎంతవరకు యిబ్బంది పడకుండా వుంటామో అంతవరకు పరిమితి చేసుకొని గవర్నమెంట్ ముందుకు పోతుందనే విషయం గమనించవలసిన అవసరం వుంది. వెల్ఫేర్‌తోబాటు డెవలప్‌మెంట్ చేయాలి. పవర్ విషయం మీకు తెలుసు. రు. 9000 కోట్లు యిన్వెస్ట్ చేశాము. ఈ ఎమవుంట్ ఎక్కడి నుండి తీసుకురావాలనేది ఆలోచన. పవర్ రిఫార్మ్స్ చేపట్టిన తరువాత సర్‌ప్లస్ వచ్చింది. దురదృష్ట వశాత్తు సివియర్ డ్రౌట్ వల్ల యిబ్బంది వచ్చింది. అదర్‌వైజ్ డిసెంబర్ వరకు సర్‌ప్లస్ పవర్ వుంది. 3000 మెగావాట్ల పైన జనరేషన్ పెరిగింది. ఈ రకంగా కొంతవరకు రిఫార్మ్స్ తీసుకురావడం జరిగింది. మన రాష్ట్రానికి యింటర్నేషనల్‌గా రికగ్నిషన్ రావడానికి కారణం మనం చేసే రిఫార్మ్స్. మనం అవలంబించే విధానం, మనం తీసుకువెడుతున్న విధానం, వీటివల్ల నేషనల్ మరియు యింటర్‌నేషనల్ లెవెల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రికగ్నిషన్ వచ్చింది. ఒకప్పుడు హైదరాబాదంటే ఎవరికీ తెలియదు. వీరి పరిపాలనలో మనలను మద్రాసీలని అనేవారు. యన్.టి రామారావు గారు పార్టీ పెట్టిన తరువాత, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత, మన రాష్ట్రానికి రికగ్నిషన్ వచ్చింది.ఈవిధంగా మనకు ఆత్మాభిమానం వచ్చింది.

మ.2.10

ఈనాడు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే మన హైదరాబాద్‌కు, మన ఆంధ్ర రాష్ట్రానికి మంచి రికగ్నిషన్ వచ్చింది. మీరు ఎప్పుడైనా అటువంటి కార్యక్రమాలు చేశారా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. నేషనల్ మ్యాగజైన్సే కాకుండా,ఇంటర్నేషనల్ మ్యాగజైన్స్ కూడ మన ఆంధ్రప్రదేశ్ గురించి, మన

హైదరాబాద్ గురించి, ఇక్కడ జరుగుతున్న డెవలప్‌మెంట్స్ గురించి చెపుతూ ఉంటే, మీరు తెలిసి కూడ మాట్లాడకపోవడం కరెక్టు కాదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఎక్స్‌పెండేచర్ పెరిగిపోవడం వల్ల మనం బారోయింగ్స్ చేసుకొంటున్నాం . అదే విధంగా ఎకనామిక్ స్టెబిలిటీ రావాలి. ఒకవైపున మనం ఎంత డెవలప్ చేసినా, ఎంత ఇన్వెస్ట్‌మెంట్ చేసినా కొంతవరకు రిటర్న్స్ రావడం లేదు. కారణం, గత అయిదారు సంవత్సరాలు చూస్తే, మూడు సంవత్సరాలు వరసగా నేచరల్ కెలామిటీస్ వచ్చాయి. మూడు,అయిదు సంవత్సరాలు అంటే ఇట్ ఈజ్ నాట్ ఏ స్మాల్ జోక్. కంటిన్‌జెన్స్ మీట్ కావాలి, రెగ్యులర్ డెవలప్‌మెంట్ మీట్ కావాలి, వెల్ఫేర్ మీట్ కావాలి, జిఎస్‌డిపి పెరగాలి. ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నప్పటికీ, మనం ఎకనామిక్ స్టెబిలిటీని మేయిన్‌టేయిన్ చేయడానికి ఎక్కువగా ఎక్స్‌పెండేచర్ చేస్తున్నాం .

ఎకనామిస్ట్స్ యొక్క అభిప్రాయాన్ని చూసినట్లయితే, the debit is proactive. There is no need to scale it down. అది ఎకనామిస్ట్స్ యొక్క ఒపీనియన్. అంచేత పక్కాగా ఖర్చు పెట్టాలనే ఆలోచనతో ఆ విధంగా ఎక్కువ ప్రొడక్టివ్‌లోకి తీసుకుని రావాలని ఆలోచిస్తున్నాం. కాంపోజిషన్ ఆఫ్ టోటల్ డెట్స్ చూస్తే, పర్సేంటేజ్ ఆఫ్ టోటల్ డెట్ ట్రాక్ 2003-04 చూస్తే, నేను అన్ని ఫిగర్స్‌లోకి పోవడం లేదు, సెంట్రల్ లోన్స్ టోటల్ చూసినట్లయితే, 53.62 పర్సెంట్. ఇపి 19.39 పర్సెంట్, అదే విధంగా మార్కెట్ లోన్స్ చూసినట్లయితే 27.24 శాతం . పి. ఎఫ్. 8.01 శాతం, అదర్స్ 11.13, పర్సేంటేజ్ టు జిఎస్‌డిపి టోటల్ వచ్చి 331.5 శాతం . ఈవిధంగా వివిధ యారియాల నుండి తీసుకొని వచ్చినటువంటి డెట్స్ షేర్స్ మీకు చెప్పడం జరిగింది. ఆ విధంగా యావరేజ్ రేట్ ఆఫ్ ఇంటరెస్టు చూసినట్లయితే, 13.9 శాతం ఉంది 2003-04 సంవత్సరానికి. ఇక్కడ ఇంటరెస్టు రేట్స్ చూసుకోవలసిన అవసరం ఉంది. ఏ విధంగా ఇంటరెస్టు రేట్స్ పెరిగాయో మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎంచేత అంటే, చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత, అంటే 1995-96 లో 11.7 శాతం ఉంటే, అది 2003-04 వచ్చేటప్పటికి 13.9 శాతం అయింది. ఈ విధంగా పెరగడం వల్ల ఇంటరెస్టు రేట్స్ పెరిగాయి. అంచేత డెట్స్ ట్రాక్ తీసుకొని వచ్చి ఇంటరెస్టు రేట్స్ తగ్గించడం జరిగింది. దాని వల్ల కూడ ఇంటరెస్టు పేమెంట్స్ మనకు తగ్గే స్కోప్ ఉంది. ఇంటరెస్టు పేమెంట్స్ తగ్గిపోతుంది . బారోయింగ్ చేసే స్కోప్ తగుతుంది. ఆ సేవింగ్స్‌తో ఇన్వెస్ట్‌మెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఎం .టి.ఎఫ్. ఏవయితే ఫ్యూచర్ బారోయింగ్స్ ఉంటాయో వాటిని ప్లాన్ చేసుకోవడం జరుగుతుంది.

ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ, అప్పులు తెచ్చుకొనే విషయంలో కొంత హేళనగా మాట్లాడారు. ఆయన తీరుని నేను ఏమి తప్పు పట్టడం లేదు. OK. He speaks as he likes. అయితే నేను బడ్జెట్ స్పీచ్‌లో చెప్పాను. అదే విధంగా బయట సెమినార్ కండక్టు చేసినపుడు చెప్పాను. అదే విధంగా ఇప్పుడు నేను చెప్పిన కొటేషన్ కూడ చూస్తే, 31.5% of GSDP is not a bad situation. అంచేత డెట్ ట్రాప్‌కు వెళ్లే పరిస్థితి లేదు. మనం ఎప్పటికప్పుడు ప్రాప్ట్‌గా రీ--పే చేస్తున్నాం . కాని సెంట్రల్ లోన్స్ ఏవయితే ఉన్నాయో వాటిని వారు కట్ చేసుకొని మిగతాది మనకు ఇస్తారు. కాబట్టి ఢిపాల్ట్ అయ్యే పరిస్థితి లేదు. అదే విధంగా ఓ.డి. కనుక చూసినట్లయితే, Government has the capacity to repay whatever it borrows. That shows that our revenue is going up and returns are coming. Because of GSDP growth we are getting our revenue. పర్సేంటేజ్ ఆఫ్ రెవెన్యూ పెరుగుతున్నాయి. అంచేత గౌరవ సభ్యులు ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. Once again I reiterate. You need not worry about our activity. We will take care of all parameters into consideration. We are very safe and soft in nature. అధ్యక్షా, అదే విధంగా యావరేజ్ గ్రోత్ రేట్ చూస్తే, డెట్ యావరేజ్ గ్రోత్ టు ఎస్‌ఎస్‌డిపి, 1990-91 నుండి 1994-95 వరకు 4.90 శాతం ఉంటే, 1995-96 నుండి 1999-2000 వరకు 5.50 శాతం పెరిగింది. అంటే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఎస్‌ఎస్‌డిపి పెరిగినట్లుగా కనిపిస్తున్నది. అదే విధంగా యావరేజ్ గ్రోత్ రేట్ ఆఫ్ డెట్ 1190-90 నుండి 1994-95 వరకు 17.26 ఉంటే, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1995-95 నుండి 1999 -2000 వరకు 17.52 పర్సెంట్ ఉంది. అంటే మార్జినల్ డెట్ గ్రోత్ రేట్ పెరిగింది, ఎస్‌ఎస్‌డిపి కొద్దిగా ఎక్కువగా పెరిగింది. ఆ విధంగా మన తెచ్చిన అప్పుల్ని ప్రొడక్టివ్ యాక్టివిటీస్ కొరకే ఖర్చు పెట్టడం అయింది. దాని వల్ల క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్ పెరగడం వల్ల మనకు వచ్చే రిటర్న్స్ కనిపిస్తున్నాయి. వాళ్ల హయాంలో జిఎస్‌డిపి పెద్దగా పెరగలేదు. డెట్ మాత్రం

ఇంచుమించు 17.9 శాతానికి పెరగడం జరిగింది. కాబట్టి ఎవరు ప్రొడక్టవిటీ గురించి ఎక్కువ ఖర్చు పెట్టారో చాల సుస్పష్టంగా అర్థం అవుతుంది.

ఇంటరెస్టు పేమెంట్స్‌చూసినట్లయితే, we agree that we are paying heavy amount of interest. 1994-95 వచ్చేటప్పటికి ఇంటరెస్టు రేటు పేమెంట్స్ , గ్రోత్ రేట్ చూస్తే, 17.88 ఉంది. 1995-96 అంటే చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చేటప్పటికి 21.96 . ఇప్పుడు చూస్తే, 2003-04 బి.ఇ. చూస్తే, ఇంటరెస్టు పేమెంట్స్ గ్రోత్ రేటు 13.6 తగ్గింది 21.96 ఉండేది 13.6 వస్తే, ఎట్లా ఇంటరెస్టు పేమెంట్స్ తగ్గుతున్నాయో గమనించవలసిందిగా కోరుతున్నాను.

ఇందాకే చెప్పాను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంకా ఒక శాతం తగ్గించవలసిన అవసరం ఉంది. స్మాల్ సేవింగ్స్ మీద 10.5 శాతం ఉండగా,సెంట్రల్ లోన్స్ 10.5 శాతం చేయాలి . ఇప్పుడు 11.5 శాతం ఉంది అని చెప్పడం జరిగింది. దాని వల్ల కొంత రిలీఫ్ రావడానికి అవకాశం ఉంటుంది. Government of India takes positively on that.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మార్కెటింగ్ బారోయింగ్స్‌ను కూడ పర్మిట్ చేస్తున్నది. ఈ మార్కెట్ బారోయింగ్స్ వచ్చినపుడు, ట్యాక్స్ డివల్యూషన్‌లో తక్కువ వచ్చినపుడు మార్కెటింగ్ బారోయింగ్స్‌ను స్టేట్స్‌కే పరిమితి చేయడం సరికాదు, దాని వల్ల స్టేట్స్ బారోయింగ్స్ డెట్ పెరిగే స్కోప్ ఉంటుంది. అంచేత మార్కెట్ బారోయింగ్స్‌ను కేంద్రప్రభుత్వమే తీసుకొని, డెవల్యూషన్ ఆఫ్ షార్ట్‌ఫాల్‌ను స్టేట్స్‌కు కాంపన్‌సేట్ చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను.

(శ్రీ ఎం .వి .కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

అదే విధంగా రీ-పేమెంట్స్ విషయానికి వస్తే, 9,10 ప్లాన్స్‌ల్లో ఇంటరెస్టు పేమెంట్స్ చూస్తే, గ్రోత్ రేట్ చూస్తే, 52.21 శాతం ఉంది. అది పదవ ప్లాన్‌కు వచ్చేసరికి గ్రోత్ రేటు 40.57 శాతం అంటే 11.64 తగ్గే స్కోప్ కనపడుతున్నది. ఆ విధంగా ప్రతి దానిని కంట్రోల్ పెట్టి, కావలసిన ఎఫిషయన్సీని అడ్మినిస్ట్రేషన్‌లో పెంచి, దాని వల్ల bad impact అని చూసుకోకుండా, ఫిస్కల్ ప్యారా మీటర్స్‌ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

అదే విధంగా డెట్ బర్డన్ పెరగడానికి గల కారణాలు చూస్తే, ఫిఫ్త్ పే కమీషన్ రికమండేషన్స్ అమలు చేయడం వల్ల కూడ బర్డన్ పెరిగింది. దాని వల్ల 1500 కోట్ల రూ .లు పైన మన మీద భారం పడింది. మన ఒక స్టేటే కాదు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలతోబాటు కేంద్ర ప్రభుత్వం కూడ అమలు చేసింది. ఎప్పుడైతే, కేంద్ర ప్రభుత్వం పి.ఆర్.సి. ఇంప్లిమెంట్ చేస్తుందో, ఆటోమేటిక్‌గా మిగతా స్టేట్స్ కూడ వాటిని ఇంప్లిమెంట్ చేయవలసి వస్తున్నది. దాని వల్ల విపరీతమైన ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయి. అంచేత భవిష్యత్‌లో ఎప్పుడైనా పి.ఆర్.సి. రికమెండేషన్స్ అమలు చేసే ముందు రాష్ట్ర ప్రభుత్వాలను కూడ సంప్రదించి చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. అంతేకాకుండా కొత్తగా ఎ.పి.జ్యుడీషియల్ ఆఫీసర్స్ పే రివిజన్ కమీషన్ కూడ కొత్తగా జడ్జిమెంట్ ఇచ్చింది. దానిని కూడ ఇంప్లిమెంట్ చేస్తే అది మన రెవెన్యూ మీద ఎఫెక్ట్ చూపించే ప్రమాదం ఉంది. దానిని కూడ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మ.2.20

కేంద్రప్రభుత్వం కొన్ని కొని తీసుకునే నిర్ణయాలు వల్ల కూడ అడిషనల్ బర్డెన్ పడుతోంది. దాని వల్ల కూడా డెట్ పెరిగే అవకాశం ఉంది. అవుట్‌స్టాండింగ్ పబ్లిక్ డెట్ అండ్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చూస్తే, దీనిలో అవుట్‌స్టాండింగ్ పబ్లిక్ డెట్ పర్సంటేజ్ ఆఫ్ ఇన్‌క్రీజ్ చూస్తే 1981-82 నుంచి 1990-91 టోటల్ 80వ దశకంలో పబ్లిక్ డెట్ ఆఫ్ గ్రోత్ రేట్ 13.31 పర్సంట్ ఉంటే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ 7.64 పర్సంట్ ఉంది. ఎంత డిఫరెన్సు ఉందో చూడండి. బారోయింగ్స్ గ్రోత్ రేట్

పెరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ తగ్గింది. 1991-92 నుంచి 1999-2000 చూస్తే అవుట్‌స్టాండింగ్ పబ్లిక్ డెట్ గ్రోత్ రేట్ 17.53 పర్సంట్ పెరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పర్సంటేజ్ గ్రోత్ రేట్ చూస్తే 102.15 పర్సంట్ పెరిగింది. ఎంత వైడ్ గ్యాప్ ఉందో చూడండి. 80లలో చూస్తే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ డెట్ గ్రోత్ రేట్ కంటే తక్కువ ఉంది. 90లలో క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ డెట్ గ్రోత్ రేట్ కంటే చాలా హై రేట్ ఉంది. 1995-96 నుంచి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయాల వల్ల బారోయింగ్ గ్రోత్ రేట్ పెరిగినప్పటికీ 4 టైమ్స్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెరిగినట్లు ఈ గ్రోత్ రేట్ చాలా సుస్పష్టంగా కనిపిస్తోందని గౌరవ సభ్యులు గమనించాలి. 2000-01 నుంచి 2003-04 వరకూ డెట్ గ్రోత్ రేట్ 18.4 పర్సంట్ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేట్ 24.92 పర్సంట్ ఉంది. ఏ పీరియడ్‌లో చూసినా రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న కొన్ని ప్రధానమైన నిర్ణయాల వల్ల ఈ గ్రోత్ రేట్స్ పెరుగుతున్నాయని గమనించాలి. ఈ విధమైన ట్రెండ్స్‌తో ముందుకు వెడితే ఈనాడు ఎకనామిక్ డెవలప్‌మెంట్‌తో గాని, పెర్‌క్యాపిటా ఇన్‌కంలో గాని ఈ గ్రోత్ రేట్స్ ఎక్సెప్ట్ ఇంట్రెస్ట్ పేమెంట్స్ డెట్ తప్ప మిగతా అన్నింటిలో ఒక పాజిటివ్ ఎట్మాస్ఫియర్ క్రియేట్ చేయడం జరిగింది. ఇంప్రూవ్‌మెంట్సు చేయడం జరిగింది. రాబోయే కొద్ది సంవత్సరాలలో మనకు ఫిస్కల్ ప్రూడెన్సీని ప్రూవ్ చేయడానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉంది. కొన్ని బాండ్స్ తీసుకోవడం జరిగింది. దాని వల్ల ఈ పొజిషన్ పెరగడం జరిగింది. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వాటర్ రిసోర్సెస్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్. గ్యారంటీస్ గురించి ఇంతకు ముందు చెప్పాను. కాబట్టి వాటి గురించి ఇక ప్రస్తావించడం లేదు.

ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ (ఇఏపి) గురించి చెప్పాలంటే, గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడేరు. తెచ్చిన అప్పులు అన్నీ అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ చేస్తున్నారని, జీతాలు, పెన్షన్సు ఇస్తున్నారని, ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ చేస్తున్నారని అన్నారు. వరల్డు బ్యాంకు నుంచి తెచ్చినవి అన్నీ టైఅప్ ప్రాజెక్టులు. అన్నీ ప్రాజెక్ట్ వైజ్ చూస్తే ప్రాజెక్టులకు కావలసిన ఎమౌంట్సు తెచ్చి డెవలప్ చేసి కంప్లీట్ చేయాలనే ఉద్దేశంతో ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెడుతోంది. వరల్డు బ్యాంకు నుంచి తెచ్చినవి చూస్తే 18 ప్రాజెక్టులు ఆ విధంగా చేపట్టడం జరిగింది. ఫైనాన్సు చేసిన ఏజెన్సీస్ వరల్డుబ్యాంకు, నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్, ఓవర్సీస్ ఎకనామిక్ కోఆపరేటివ్ ఫండ్, నెదర్లాండ్స్. ఈ విధంగా 18 స్కీమ్సు వరల్డు బ్యాంకు వంటి ఎక్సటర్నల్ ఏజెన్సీస్ నుంచి బారోయింగ్స్ తీసుకోవాలనుకున్నాము. వాటికి స్టేట్స్ మేచింగ్ షేర్స్ పెట్టడం జరిగింది. టోటల్‌గా ఈ 18 స్కీమ్సు చూస్తే రూ.16,639.45 కోట్లు ఇవన్నీ కలిపి. ఇంత ఎమౌంటు ఈ మొత్తం స్కీమ్సు మీద ఖర్చు చేయాలని ఆలోచించాం. ఎక్స్‌టర్నల్ ఏజెన్సీస్ నుంచి రూ.13,038 కోట్ల 2 లక్షల వరకూ వస్తుంది. దానిలో రూ.3,541.43 కోట్లు మనకు వస్తున్నది పక్కాగా స్కీమ్సుకు ఎటాచ్ చేయాలని, డెవలప్ చేయాలనే ఉద్దేశంతో వాటిని చేపట్టిన మాట వాస్తవం. కావాలనుకుంటే ఆ స్కీమ్సు నా వద్ద ఉన్నవి వరల్డుబ్యాంకువి 8. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు, గ్రౌండ్ వాటర్, సర్ఫేస్ వాటర్, ఎపి థర్డ్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎస్ఆర్‌బిసి, ఎస్ఆర్ఎస్‌పి, ఎపి హెజార్డ్ మిటిగేషన్, ఎమర్జెన్సీ సైక్లోన్ రికవరీ ప్రాజెక్టు, ఎపి స్టేట్ హైవే ప్రాజెక్టు, ఎపి ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్, ఎపి పవర్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్, డిపిఇపి, ఎస్‌డబ్ల్యుఓ, ఆర్ఇఐఎస్, ఏపి ఫారెస్ట్రీ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్, ఐఎఫ్ఐడి, ఎపి పార్టిసిపేటరీ ట్రైబల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్. ఇవన్నీ ప్రాజెక్టులే. మీరు చేస్తున్న విమర్శ ఏమిటంటే, మీరు చేస్తున్న ఖర్చు అభివృద్ధికి చేయడం లేదనే వారికి, అన్నెససరీగా వేస్టు చేస్తున్నారని విమర్శకు ఇది సమాధానం. తెస్తున్న ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు చేయాలని, ప్రతి పైసకు పది పైసలు రిటర్ను రావాలని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం గమనించి ముందుకు వెడుతున్నదని మనవి చేస్తున్నాను. అందుచేత నేను కాన్ఫిడెంట్‌గా చెబుతున్నాను. ఎంత అప్పు తెస్తున్నప్పటికీ ఖర్చు చేస్తున్నప్పటికీ రాబోయే రోజులలో స్వర్ణాంధ్రప్రదేశ్ వస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఓఇసిఎఫ్ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్స్, శ్రీశైలం లెఫ్ట్ పవర్ ప్రాజెక్ట్, జెబిఐసి, సింహాద్రి వైజాగ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, మోడర్నయిజింగ్ ఆఫ్ కెసి కెనాల్ ఎపి ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్టు, ఎపి అర్బన్ సర్వీసెస్ ఫర్ పవర్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, ఎఎన్‌టిడబ్ల్యుఎ, గ్రీన్ హైదరాబాద్ ఎన్‌వైరన్‌మెంట్ ప్రాజెక్ట్ . ఈ విధంగా ఎన్ని ప్రాజెక్టులంటే 18 ప్రాజెక్టులకు దాదాపు రూ.16 వేల కోట్లు తెస్తూ దానిలో రూ.13 వేల కోట్లు ఈనాడు ఎక్స్‌టర్నల్ ఏజెన్సీల నుంచి అప్పు తెచ్చి కంప్లీట్ చేయాలనే ఆలోచనతో ముందుకు వెడుతూ

వుంటే, అప్పు దుర్వినియోగం చేస్తున్నారని అనడం ఎంతవరకూ సబబు? నిజాలు తెలుసుకోకుండా మాట్లాడి, ప్రజలను ఆ విధంగా తప్పు దారి పట్టించవద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా, స్టేటస్ ఫోకస్ పేపర్ ఆఫ్ ఎపి. నాబార్డు వాళ్లు ఒక పేపర్ రిలీజు చేశారు. ఈ ఫంక్షనుకు నేను కూడా వెళ్లాను. నేనే ఆ పేపరును రిలీజు చేశాను. అది స్టేట్ గవర్నమెంటు పేపరు కాదు. నాబార్డు రిలీజు చేసింది ఈ పేపర్. తెచ్చిన దానిని రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదనడానికి ఉదాహరణ . ఈ స్టేటస్ పేపర్‌లో ఆర్ఐడిఎఫ్ కింద ఏ విధంగా సద్వినియోగం చేస్తున్నామో , భవిష్యత్తులో వేటికి కేటాయింపులు ఇచ్చి పక్కాగా చేయడమే కాకుండా వాటి గురించి చెప్పాలంటే అవి 2 వెరైటీస్. 1. మైక్రో క్రెడిట్. ఇందాకా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. మైక్రో క్రెడిట్ కింద నాబార్డు కొంత హెల్ప్ చేస్తున్నారు ఎకనామిక్ యాక్టివిటీ పెరగడానికి . అదే విధంగా మరొకవైపు డెవలప్‌మెంట్ యాక్టివిటీ డెవలప్ కావడానికి చేస్తున్నారు. Rural Infrastructure Development Fund was created in Andhra Pradesh to provide assistance to State Governments, State Government Corporations and Panchayat Raj Institutions. Nabard is financing a large number of probjects in the State under RIDF I, II, III, IV, V, VI, VII and VIII for various purposes like Roads, Irrigation Projects, Joint Forest Management Project, Watershed Development, Drinking Water supply etc. Our State Ranks first in the country in sanctions as well as disbursements of RIDF.
మ.2.30

అధ్యక్షా ఆర్ ఐ డి ఎఫ్ క్రింద దాదాపు 8 రకరకాల ప్రయోజనాలు కలిగించే 9829 స్కీములు ఉన్నాయి . ఇందులో రోడ్లు, ప్రాజెక్టులు, జాయింట్ ఫారెస్టేషన్ వంటి ఈ స్కీములన్నింటికీ రు 3206 .83 కోట్లు నాబార్డు ఫైనాన్స్ చేయడం జరిగింది . Is it not a development? Is it not a productive expenditure? Is it not an appropriate expenditure on the part of the State Government? Do they deny it? ఏ స్కీము ఎట్లా పెట్టాలి, , ఏ విధంగా టై అప్ చేయాలి, ఈ విధంగా ప్రజలకు సౌకర్యాలు అందజేయాలి అనే ఉద్దేశ్యంతో రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుంటే, దానిని కూడా విమర్శించాలనే ఆలోచన మంచిది కాదు . డబ్బులు తెస్తున్నా సకాలంలో, సరైన పద్ధతిలో, కావలసిన డెవలప్‌మెంటుకు ఖర్చుచేయడం, మైక్రో క్రెడిట్ ఆఫ్ నాబార్డ్ వలన సెల్ఫ్ హెల్ప్ పెరుగుతుంది, దానితో ఎకనమిక్ యాక్టివిటీ దానివలన వారి ఎకానమీ పెరగడమే కాకుండా సొసైటీ ఎకానమీ పెరుగుతుంది . రాష్ట్ర జిఎస్‌డిపి పెరిగి, దానితో పర్ క్యాపిటా ఇన్‌కం పెరగడం, స్టాండర్డ్ ఆఫ్ ఇనకం పెరగడం, కావలసిన సేవింగ్స్ రావడం వలన ఫర్‌దర్ ఇన్వెస్ట్‌మెంట్ పెరగడం అనేది సైకిల్ సిస్టం అని గౌరవసభ్యులు గుర్తుంచుకోవాలి . అందుకే ఎందుకు అప్పులు తెస్తున్నారు అంటే పేపరు నర్సింహయ్య గారికి చూపించాను . వరల్డ్ బ్యాంకు నుండి ఎంత తెచ్చామనేది చూపించాము . కొంతమంది సభ్యులు రాష్ట్రాన్ని ఎవరూ రక్షించలేరు అనేవిధంగా మాట్లాడారు . అప్పులు ఎక్కువై, వడ్డీ కట్టడం ఎక్కువ అవుతున్నది అనేవిధంగా మాట్లాడారు . ఈ రాష్ట్రాన్ని మరి ఎవరూ రక్షించలేరు ఒక్క చంద్రబాబు నాయుడు తప్ప అని మరొకసారి మనవిచేస్తున్నాను . గవర్నమెంట్ లైబిలిటీస్ ఏ విధంగా పెంచడం అనేది దేశం యొక్క లైబిలిటీస్ ఏ విధంగా పెంచారు అనేది ఇందాక చెప్పాను . అది రిపీట్ చేయాల్సిన పనిలేదు . I would like to refer to the Economic Times, dated 18-02-2003. " The result is that all the outstanding of Centre and the States, the net loans advanced by the Centre to the States totals to 76% of GSDP. This was as against the figure of 62% for 1990-91, which is a year of financial turbulence for the country. " మనకు 31 . 5 శాతం ఉంటే అన్ని రాష్ట్రాలకు ఇండియన్ గవర్నమెంట్‌కు కలిపి 76 శాతం ఉంది . 1990-91 లో 62 శాతం, మనది 31 . 5 శాతం రీజనబుల్ గ్రోత్ వరకు పర్మిజబుల్ లిమిట్ ఉంది . అది దాటి వెళ్లవద్దని మా ఉద్దేశ్యం . దానికి వర్రీ కావద్దని చెప్పినా కూడా సర్కాస్టిక్‌గా ఎంటర్‌ప్రెట్ చేసిన సందర్బ ం ఉంది . జిఎస్‌డిపి, జిడిపి రేషియో చూడండి 2002-2003 లో ఆల్ ఇండియా 5 . 3 ఉంటే, ఎపి 45 ఉంది జిడిపి రేషియో ఆ ఇండియా 59 .2 ఉంటే ఎపి 30 . 5 శాతం ఉంది . దీంట్లో ఏ పారా మీటర్స్ తీసుకున్నా ఇతర స్టేట్స్‌తో కంపేర్ చేసినా ఆల్ ఇండియాతో కంపేర్ చేసుకున్నా మనం ఇంకా కొన్ని దేశాలు చూస్తే రష్యా 85 జిఎస్‌డిపి, అర్జెంటీనా 185 శాతం ఉంది . అభివృద్ధి చెందిన దేశాలు ఫిలిప్పీన్స్, మలేషియా, థాయిలాండ్

చూస్తే 45 శాతం జిఎస్‌డిపి ఉంది . రష్యా , ఇండోనేషియా పరిస్థితి చాలా భయంకరంగా ఉంది . మనకంటే అమెరికా చాలా డెవలప్ అయిన దేశం వారి బడ్జెట్ 1 . 2 ట్రిలియన్ లక్షలయితే, డెట్ 1 . 3 ట్రిలియన్ డాలర్లు . డెవలప్ చేయాలంటే కొంతవరకు బారోయింగ్ చేసుకోవలసిన అవసరం ఉంది . దీనిని తప్పు పట్టే పరిస్థితి లేదు . నాన్ ప్రొడక్షన్‌కు ఖర్చు చేస్తున్నారు అనుకుంటే 1, 2 శాతం ఎడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ అవుతుంది . దానికి ఖర్చు చేసే సందర్భం ఉంది . భవిష్యత్తులో అది కూడా తగ్గించుకునే స్ట్రాటజీ తీసుకోవడం జరిగింది . 2000 -2001 లో ఉత్తరప్రదేశ్ డెట్ రు 70,796 కోట్లు . ఇది నా స్టేట్‌మెంటు కాదు . వెస్ట్ బెంగాల్ రు 46 .925 కోటు, మహారాష్ట్ర రు 45,624 కోట్లు . ఇప్పుడు మహారాష్ట్ర రు 80,000 కోట్లపైచిలుకుగా వారి డెట్ ఉంది . గుజరాత్ రు 90,29733, ఆంధ్రప్రదేశ్ రు 35,980 ఈ విధంగా ఎక్కువ డెట్ ఉన్న రాష్ట్రాలు కూడా వున్నాయి . 1995 నుండి 2000 సంవత్సరం వరకు డెట్ ఎస్ఎస్‌డిపి మన రాష్ట్రం 23.2 శాతం, మహారాష్ట్ర, పంజాబు 41 .4, రాజస్థాన్ 33 . 4, ఉత్తరప్రదేశ్ 33 . 1, వెస్ట్ బెంగాల్ 25 . 8, కేరళ 28 . 9, జమ్మూ అండ్ కాశ్మీర్ 63 .1, హిమాచల ప్రదేశ్ 58 . 5, హర్యానా 23 . 9 మనకంటే తక్కువ కర్ణాటక, మహారాష్ట్ర గుజరాత్ ఉండగా గత రెండు సంవత్సరాలుగా గుజరాత్‌లో జరిగిన అనేక ఇబ్బందుల వలన ప్రమాదకరమయిన పరిస్థితిలో ఉంది . దేశం మొత్తం మీద Andhra Pradesh has been recognized as one of the fast growing states of five -- మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఈ 5 రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలని అనడం ఎవరూ కాదనలేరు . డెట్‌కు సంబంధించినంతవరకు ఎక్కువగానే చెప్పడం జరిగింది . ఇప్పటికయినా గౌరవసభ్యులు అర్థం చేసుకుని కోపరేట్ చేస్తారని మాట్లాడుతున్నాను . రామనారాయణ రెడ్డిగారు పర్ క్యాపిటా డాటా గురించి చెప్పారు . మనం యుపితో పోల్చలేము . గోవా తీసుకుంటే వాళ్ల పర్ క్యాపిటా ఇన్‌కం చాలా ఎక్కువగా ఉంది . వారి పర్ క్యాపిటా డెట్ రు 21,015 . పర్ క్యాపిటా ఇన్‌కం అలాగే ఉంది . యుపి జనాభా చాలా ఎక్కువ . అందువలన పర్ క్యాపిటా డెట్ తక్కువగా ఉంటుంది మన జనాభా తగ్గుతున్నది . జిఎస్‌డిపి పెరుగుతుంది . పర్ క్యాపిటా డెట్ కొంతవరకు కనిపిస్తుంది కానీ , గత 4, 5 సంవత్సరాలుగా చూస్తే డెట్ కంట్రోల్‌లో ఉండడం వలన , పాప్యులేషన్ కంట్రోల్‌లో ఉండడం వలన పర్ క్యాపిటా డెట్ తగ్గే స్కోప్ ఉంది . ఇది నోషనల్‌గా లెక్క చూసుకోవాలి. మనకున్న పరిస్థితులను బట్టి ముందుకు వెళతాము తప్ప -- the debt will not be paid by the public. బారోయింగ్ చేయకపోతే ట్యాక్స్ వేస్తే ప్రజలమీద భారం పడుతుంది తప్ప అది సరైనది కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . This need not be considered as fiscal parameters.

మ.2.40

అందుచేత రామనారాయణ రెడ్డి గారికి చెప్పాలనే ఆలోచనతోనే చెప్పడం జరిగింది. అదే విధంగా ఇంటరెస్ట్ పేమెంట్స్ ఒకసారి చూస్తే, బడ్జెట్ ఎస్టిమేట్స్ కంపారిజన్స్ ఫైనల్‌గా మనకు రావు, 2002-03 సంవత్సరానికి సంబంధించినవి మాత్రమే దొరికాయి, వాటి నుంచే చెబుతున్నాను. బడ్జెట్ ఎస్టిమేట్స్ ఆఫ్ 2002-03 చూస్తే, ఆంధ్ర ప్రదేశ్ రు.6365 కోట్లు పెడితే, మహారాష్ట్ర రు.7,286 కోట్లు, ఉత్తర ప్రదేశ్ రు.9,736 కోట్లు, వెస్ట్ బెంగాల్ రు.7,488 కోట్లు పెట్టాయి, మిగతా స్టేట్స్ కూడా ఇంచుమించు రు.4000 కోట్ల చొప్పున పెట్టాయి. అటువంటి పరిస్థితి అన్ని చోట్లా, అన్ని స్టేట్స్‌లోనూ వున్నాయి.

అందుచేత, ఫైనాన్స్ మినిస్టర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. స్టేట్స్ యొక్క ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ మీద డిస్కస్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో కూర్చుని వీలైనంతవరకూ ఆ ప్రాబ్లమ్స్ అన్నీ సాల్వ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం పాజిటివ్‌గా రియాక్ట్ అవుతోంది. పర్సంటేజ్ టు టోటల్ రెవిన్యూ ఎక్స్‌పెండిచర్, ఇంటరెస్ట్ పేమెంట్స్ పర్సంటేజ్ టు టోటల్ రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ చూస్తే, ఆంధ్ర ప్రదేశ్ 19.27 %, బీహార్ 21.18%, హర్యానా 19.90%, హిమాచల్ ప్రదేశ్ 21.56%, పంజాబ్ 20.15%, రాజస్థాన్ 24.52%, ఉత్తర ప్రదేశ్ 27.25%, వెస్ట్ బెంగాల్ 28.71%, ఆల్ ఇండియా చూస్తే, 19.94%. But ours is 19.27%. This is the interest payments to total revenue expenditure.

ఎందుచేతనంటే, ప్రతి పారామీటర్‌నూ కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా కొంత యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా రేపు 12వ ఫైనాన్స్ కమీషన్ ముందు కూడా స్టేట్ ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వుంచాలనే ఆలోచన వుంది. అవన్నీ కూడా ఇప్పటికే చెప్పడం జరిగింది. వాటిని మళ్లీ రిపీట్ చేయదలచుకోలేదు.

అలాగే విజన్ గురించి కూడా కొంతమంది గౌరవ సభ్యులు విమర్శించారు. మనం విజన్ డాక్యుమెంట్‌ను తయరు చేసుకుని అందులో కొన్ని టార్గెట్స్ పెట్టుకోవడం జరిగింది. అయినప్పటికీ కొన్ని పరిస్థితులు అనుకూలించక పోవడంవల్ల, నేను ఇంతకు ముందే చెప్పాను, 5 సంవత్సరాలలో 3 సంవత్సరాలు వరుసగా కరువు రావడం జరిగింది. కొన్ని టార్గెట్స్‌కు ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చింది. అందువల్ల ప్రస్తుతం వున్న పరిస్థితిని రెవ్యూ చేసుకోవాలని గవర్నమెంట్ ఆలోచిస్తోంది. అప్పుడు లేని కొన్ని యాక్టివిటీస్ కొత్తగా ఇప్పుడు వచ్చాయి.

అవన్నీ ఇప్పుడు ఇన్‌కార్పొరేట్ చేసుకోవలసిన పరిస్థితి వుంది. అవన్నీ బేస్‌గా చేసుకుని, మళ్లీ ఫర్దర్ డవలప్‌మెంట్‌కు ప్లాన్ చేసుకుందాము. నేను లాస్ట్ సెషన్‌లోనే చెప్పాను, విజన్ లేకపోతే చాలా ప్రమాదం, విజన్ వుండాలి, విజన్ లేకపోతే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేము. అందుచేత మీరు విజన్ లేకుండా వుండకండి. విజన్‌తోనే వుండాలని మేము అనుకున్నాము. అదే మా కోరిక. ఇక్కడ హిజ్ ఎక్సలెన్సీస్ ప్రెసిడెంట్ గారు చెప్పారు. " A vision is not a project report or a plan target. It is an ambition of the desired end results in broader terms. "

అందుచేత విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేసుకోవడం జరిగింది. కొన్ని రిజల్ట్స్ తీసుకురావాలని, ఈ రాష్ట్రాన్ని 2020 వచ్చేసరికి స్వర్ణాంధ్రగా చేయాలనే ఒక డిజైర్ మన ముఖ్యమంత్రి గారికి వుంది. దానికి ఒక డాక్యుమెంట్‌ను తయారు చేసుకున్నాము. అది ఇంప్లిమెంటేషన్‌లో వుంది. ఫ్రమ్ టైమ్ టు టైమ్ అవన్నీ రెవ్యూ చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. ఏది ఏమైనప్పటికీ, విజన్ డాక్యుమెంట్ ప్రకారం స్టేట్ గవర్నమెంట్, తాను పెట్టవలసిన షేర్ కంటే ఇప్పటికే ఎక్కువగా పెట్టడం జరిగింది. అదే విధంగా ప్రైవేటు ఇన్‌వెస్టిమెంట్ కూడా రావాలి. 2, 3 పెద్ద ప్రాజక్ట్స్ వస్తూ వున్నాయి. ప్రైవేటు ప్రాజక్ట్స్ ద్వారా ఇన్‌వెస్ట్‌మెంట్స్ వస్తే, ప్రైవేటు ఇన్‌వెస్ట్‌మెంట్స్ ప్లస్ గవర్నమెంట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ కలిపి, దాదాపు రు.30 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే గవర్నమెంట్ షేర్ అనుకున్నదానికంటే ఎక్కువగానే పెట్టాము. ఈ ట్రెండ్ మెయిన్‌టెయిన్ చేస్తే, 2020 వచ్చేసరికి గవర్నమెంట్ షేర్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఎక్కువగా పెరుగుతుంది. ఈ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌తో రాష్ట్రాన్ని 2020 వచ్చేసరికి స్వర్ణాంధ్రగా చేయాలనేది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి విజన్ అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ విజన్, మీకు విజన్ లేకపోవడం వల్ల అర్థం కాకపోయినట్లయితే, అరువు తెచ్చుకున్న విజన్‌ను అయినా పెట్టుకొని చూస్తే, ఈ రాష్ట్రం హర్షిస్తుంది. హోమ్ మినిస్టర్ గారు ఏమంటున్నారంటే, మీకు విజన్ వచ్చేవరకూ చెప్పమంటున్నారు. మీకు విజన్ ఇప్పుడు వచ్చిందీ అంటే చెప్పండి, నేను కూర్చుంటాను.

రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ గురించి కూడా చాలా మంది కామెంట్స్ చేయడం జరిగింది. బయట జరిగిన వర్క్ షాప్స్‌లో కూడా కామెంట్ చేసారు. రెవిన్యూ ఎక్స్‌పిండిచర్‌ను ఒకసారి మనం చూసుకోవలసిన అవసరం వుంది. రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌లో నాన్ ప్లాన్ వుంటుంది, ప్లాన్ వుంటుంది. అదే విధంగా రెవిన్యూ ఎక్స్‌పిండిచర్‌లో డవలప్‌మెంట్ వుంటుంది, నాన్ డవలప్‌మెంట్ కూడా వుంటుంది. ఇవన్నీ కూడా కరెక్ట్‌గా కాలిక్యులేట్ చేసుకున్నట్లయితే, రెవిన్యూ ఎక్స్‌పిండిచర్ అంటే ప్యూర్‌లీ అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పిండిచర్ క్రింద కాలిక్యులేట్ చేసుకోవడం మంచిది కాదని చెప్పడానికే నా ప్రయత్నం.

రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌లో ఆర్.బి.ఐ. ఫార్ములా ప్రకారంగా రెండు క్యాటగిరీస్ వుంటాయి. ఒకటి డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ అయితే, రెండోది నాన్ డవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్. నాన్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ ఎంత వుందో చూసుకోవాలి. శాలరీస్ కాని, అటువంటి వాటిల్లో, nothing must be equal to non plan expenditure. అట్లా చూసినట్లయితే, రెవిన్యూ ఎక్స్‌పెండిచర్‌లో శాంపిల్‌గా రెండు, మూడు విషయాలను చెబుతాను.

రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ గురించి మాట్లాడేటపుడు ఎక్స్‌పర్ట్స్ కొంత చెప్పారు. మన సబ్సిడీస్ కాని, శాలరీస్ కాని, cannot be treated as unproductive expenditure. పని చేయడానికి మనుషులు వుంటేనే రిజల్ట్స్ వస్తాయి. వీకర్ సెక్షన్స్ వారికి సబ్సిడీస్ ఇస్తేనే వారు సస్టెయిన్ అవుతారు. ఈ రెండింటినీ ఐసోలేట్ చేసి రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ క్రింద, అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ క్రింద చూడడానికి వీలు లేదని కొంతమంది ఎక్స్‌పర్ట్స్ వ్యూ. మరి కొంతమంది ఎక్స్‌పర్ట్స్ ఇది కూడా అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అంటారు. అట్లా అయితే, సబ్సిడీలను తగ్గించమనా మీ వ్యూ ? మనం పవర్‌కు సబ్సిడీస్ ఇస్తున్నాము, రైస్‌కు కూడా సబ్సిడీలు ఇస్తున్నాము, మిడ్ డే మీల్స్ కార్యక్రమాలు చేపడుతున్నాము.

అటువంటి కొన్ని కొన్ని యాక్టివిటీస్ కూడా వస్తాయి. కొంత మెషినరీ గురించి ఖర్చు పెట్టవలసిన అవసరం వుంది. టోటల్ శాలరీస్ అంతా అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అని అనలేము. ఎవరైతే ఎంప్లాయీస్ వున్నారో, వారిని రేషనలైజ్ చేయాలనే ఆలోచన వుంది. టోటల్‌గా శాలరీస్, సబ్సిడీస్, ఇవన్నీ అన్ ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ అనే వాదన కూడా కరెక్ట్ కాదని అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. నాన్ ప్లాన్ ఒ అండ్ ఎం పెరుగుతోంది, ఇది తప్పని కొంత మంది సభ్యులు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. నాన్ శాలరీ ఒ అండ్ ఎం పెరగాలి. మనం క్రియేట్ చేసిన అసెట్స్‌ను మనం ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరం కూడా వుంది.

ఉదాహరణకు అసెంబ్లీ బిల్డింగ్ వుంది. దానిని మనం ప్రొటెక్ట్ చేసుకోవలసిన అవసరం వుంది, మెయిన్టెనెన్స్ కూడా చేసుకోవాలి. అది నాన్ ప్లాన్ ఒ అండ్ ఎం క్రిందకు వస్తుంది. అటువంటివి అన్నీ అవసరం. సబ్సిడీస్ ఎవరికి ఇస్తున్నాము ? వీకర్ సెక్షన్స్‌కూ, రైతాంగానికీ ఇస్తున్నాము. వారికి ఇవ్వవద్దంటారా, చెప్పండి. అట్లా ఇవ్వడంవల్ల కొంత భారం పడుతుంది, ఆ భారం పడడం వల్ల రెవిన్యూ ఎక్స్‌పెండిచర్ కూడా పెరిగే అవకాశం వుంది. శాలరీస్‌కు సంబంధించి కొంతవరకూ రిక్రూట్‌మెంట్స్‌లో రిఫార్మ్స్ తీస కురావడం జరిగింది. నీడ్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము, రాబోయే రోజులలో న్యూ బ్లడ్ తీసుకురావాలనుకుంటున్నాము. ఎగ్జిక్యూటివ్ పోస్ట్‌లను పెట్టుకోవాలనుకుంటున్నాం. మెడికల్‌లోనూ, పోలీస్‌లోనూ రిక్రూట్‌మెంట్స్ చేస్తున్నాము. వెటర్నరీలో కూడా రిక్రూట్‌మెంట్స్ చేయాలని ఆదేశాలను ఇచ్చాము.

మ.2.50

అదే విధంగా అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్‌ను, టీచర్స్‌ను రిక్రూట్ చేశాం . ఎక్కడ రిక్రూట్ చేయడం లేదు ? ఎక్కడ అవసరం ఉంటే అక్కడ రిక్రూట్‌మెంట్ చేస్తున్నాం . భవిష్యత్‌లో కూడ కొత్త రక్తాని అడ్మినిస్ట్రేషన్‌లోని తీసుకొని వచ్చేందుకు ఆలోచిస్తున్నాం. దాని గురించి క్యాబినెట్ సబ్ కమిటీ కూడ వేశాం . ఆ కమిటీ అంతా వర్కవుట్ చేస్తున్నది. సాలరీస్‌ను వీలైనంతవరకు తగ్గించి, మనకు ఉండేటటువంటి ఎంప్లాయిస్‌ను రేషనలైజ్ చేయాలని, రాబోయే రోజుల్లో వారి సేవలను సమర్థవంతంగా ఉపయోగించుకొంటూ, సాలరీస్ బిల్‌ను ఏ విధంగా తగ్గించుకోవాలి , మన రెవెన్యూస్ ఎట్లా పెంచుకోవాలో చూస్తున్నాం . వేజ్ బిల్లును తగ్గించుకోవడమే కాకుండా పెన్షన్ బిల్లు కూడ విపరీతంగా పెరిగిపోతున్నది, దానిని తగ్గించే పరిస్థితిలో

లేము. ప్రతి సంవత్సరం, ప్రతి నెల రిటైర్ అవుతూ ఉంటారు, వారందరికీ పెన్షన్ ఇవ్వవలసిందే . దానిని ఇస్తున్నాం . రానురాను పెన్షన్ బిల్ పేజ్ బిల్ కన్నా పెరిగిపోయే ప్రమాదం ఉంది. అయితే పెన్షన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడ మొన్నటి బడ్జెట్ సందర్భంగా రిఫామ్స్ తీసుకొని రాబోతున్నామని చెప్పడం జరిగింది. వారు ఎక్స్‌పరిమెంట్ చేయబోతున్నారు. మేము కూడ ఈ విషయంలో కన్సల్‌టెంట్‌ను నియమించడం జరిగింది. పెన్షన్‌లో ఏ విధంగా రిఫామ్స్ తీసుకొని రావాలి అనే ఆలోచనతో నియమించడం జరిగింది. ఈ లోపలే కేంద్ర ప్రభుత్వం కూడ అనౌన్స్ చేసింది.

చాల మంది చాల డిబేట్లు పెట్టారు, చాల విషయాలు చెప్పారు. వాటికి మేము స్పందించలేదన్నట్లుగా చెప్పడం జరిగింది. అగ్రికల్చర్ అండ్ అల్లాయిడ్ సర్వీసులను టోటల్‌గా తీసుకోవడం జరిగింది. ఈనాడుగవర్నమెంట్ ప్రయార్టీస్ చూస్తే మీకు తెలుస్తుంది. అగ్రికల్చర్ ప్లస్ అల్లాయిడ్ సర్వీసులను కలిపి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. 2000-01 లో ఈ రంగానికి 784.56 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం 11666.21 కోట్లకు పెంచడం జరిగింది. రూరల్ డెవలప్‌మెంట్ కు 2764.73 కోట్ల కేటాయిస్తే, ఈ సంవత్సరం 3567.50 కోట్లు పెంచడం జరిగింది. అదే విధంగా ఇరిగేషన్ గురించి మాట్లాడారు. రాబోయే రోజులో ఇరిగేషన్ సెక్టార్‌లో ఏమి చేయబోతామో శ్రీహరిగారు రేపు చెపుతారు. ఈ రోజున డిమాండ్ మూవ్ చేయబోతున్నారు. ఇరిగేషన్ అండ్ ఫ్లడ్ కంట్రోల్ సెక్టార్ చూస్తే, 2001-02 లో రూ. 2810.29 కోట్లు ఉంటే రాబోయే సంవత్సరానికి 3973.47 కోట్లు కేటాయించడం జరిగింది. కొంత మంది సభ్యులు మాట్లాడుతూ మీరు నిధులైతే బాగానే కేటాయిస్తున్నారు కాని ఖర్చు పెడతారా అని. ఎస్...తప్పకుండా గవర్నమెంట్ ఖర్చు పెడుతుంది. ఈనాడు కరవు ఉన్నప్పటికీ, రెవెన్యూ రిసీట్స్ తగ్గినప్పటికీ, రెవెన్యూ షార్ట్‌ఫాల్ వచ్చినప్పటికీ, ప్లాన్ ఎక్స్‌పెండేచర్‌లో కొంత కట్ చేసినప్పటికీ, ఇరిగేషన్ సెక్టార్‌కు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. కరవు అన్నది యూనివర్సల్ ఫెనామినన్, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే రాలేదు. ఎక్కడయితే రెవిన్యూ పడిపోతాయే అక్కడ ఇన్ఎవిటబుల్ ఎక్స్‌పెండేచర్ మనం కట్ చేయలేము. ఎక్కడ పాజిబిలిటీ ఉంటుందో అక్కడ కొంతవరకు తగ్గించే అవకాశం ఉంటుంది. అందుకే మేము రివైజ్డ్ ఎస్టిమేట్‌లో క్లియర్‌గా పెట్టాం . ఈ ఛార్ట్‌లో మేము క్లియర్‌గా పెట్టడం జరిగింది. ఇందులో బి.ఇ., ఆర్.ఇ. ఉంది. అదే విధంగా ఇండస్ట్రీస్ సెక్టార్ చూసినట్లయితే, గతంలో దీనికి అంత ప్రామినెన్స్ ఉండేది కాదు. అంచేత ఇండస్ట్రీయల్ ఇన్వెస్ట్‌మెంట్ పెంచి తద్వారా ఇండస్ట్రీస్ రావాలనే ఉద్దేశ్యంతో వాళ్లకు ప్రోత్సాహకరమైన కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రంలో -ఉన్న సిక్ యూనిట్స్‌ను మళ్లీ రివైవ్ చేయాలనే ఉద్దేశ్యంతో దానికి కావలసిన నిధులను కేటాయించడం జరిగింది.

అదే విధంగా మనకు ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్ రావాలి. దీని గురించి టూరిజం పాలసీలో చెప్పడం జరిగింది. ఈనాడు డొమస్టిక్ టూరిజంలో కాని, ఇంటర్నేషనల్ టూరిజంలో కాని పర్సేంటేజ్ ఆఫ్ గ్రోత్ పెరగవలసిన అవసరం ఉంది. డొమెస్టిక్ టూరిజంలో ఉత్తరప్రదేశ్ ఫస్ట్ సేట్ కాగా, ఆంధ్రప్రదేశ్ సెకండ్ స్టేట్ . ఆ విధంగా మనం ముందుకు పోతున్నాం . అందుకే మనం హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్టు వచ్చేందుకు చర్యలు తీసుకొన్నాం . దాని వల్ల ఇంటర్నేషనల్ టూరిజం పెరిగి, తద్వారా విదేశీ మారక ద్రవ్యం కూ డ లభించే అవకాశం ఉంది. అదే విధంగా హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించుకొన్నాం . తద్వారా ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసులను విస్తృతంగా ఉపయోగించుకొని, ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను, సర్వీసులను ప్రజలకు అందించడం జరుగుతున్నది. దాని గురించి ఒక పోర్టల్ కూడ క్రియేట్ చేశాం . గ్రాస్ రూట్ లెవల్‌లో ఏమి జరుగుతున్నదో కూడ తిరిగి ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా ఐ.టి.ని ఉపయోగించుకొని, తిరిగి ఆ ఫీడ్‌బ్యాక్‌ను ప్రజలకు అందించి, ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ఏ విధంగా గ్రౌండ్ లెవల్‌లో ఇంప్లిమెంట్ అవుతున్నాయో తెలియచేయడానికి ఐ.టి.ని ఉపయోగించుకొంటున్నాం . ఐ.టి. అంటే కేవలం హై క్లాస్ పీపుల్‌కే కాదు, రూరల్ పీపుల్‌కు కూడ ఉపయోగపడే ఒక యంత్రాంగం అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా జనరల్ ఎడ్యుకేషన్ చూసినట్లయితే, పట్టణ లిటరసీ గ్రోత్ రేట్ ఏ విధంగా పెరిగిందో తెలుస్తుంది. అదే విధంగా మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాల వరకు ప్రొవైడ్ చేశాం . ఇంకా ఎక్కడైనా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయవలసిన అవసరం ఉంటే అక్కడ అలోకేషన్స్ ఇవ్వడం జరుగుతుంది.

ఇందాక హౌజింగ్ గురించి సి.ఎం.గారు చెప్పారు. ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్రంలో హౌజింగ్ కార్యక్రమం చేపట్టడం అయింది. 83 సంవత్సరానికి ముందు ఒక్క ఇల్లు కూడ కట్టిన పాపాన పోలేదు. కట్టిన ఇళ్ల క్వాలిటీ కూడ ఏ మాత్రం బాగోలేదు. 1983-84 కు ముందు ఒక్కబి.సి.వాళ్లకు మీరు ఇళ్లు కట్టించి ఇచ్చారా ? ఎస్.సి., ఎస్.టి. వర్గాలకు కట్టించి ఇచ్చిన సెమీ పర్మినెంట్ హౌజింగ్ స్కీమ్ క్రింద కట్టిన ఇళ్లు కూడ గోడలు ఒక షేప్ అయితే, రూఫ్ ఒక షేప్ వేయడం వల్ల వీకర్‌సెక్షన్స్ పట్ల మీకు ఉన్న ప్రేమ ఏలాంటిదో అర్థం అవుతున్నది. అంచేత తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇబిసి లకు పక్కా హౌజింగ్ కార్యక్రమం తీసుకున్నది. ఇది కంటిన్యూస్ ప్రోగ్రామ్. ప్రతి రోజు ఈ ప్రోగ్రామ్ నడుస్తూ ఉంటుంది, ప్రతి రోజూ డబ్బులు కేటాయిస్తూనే ఉన్నాం . గత సంవత్సరంలో కొంత ఇబ్బంది వచ్చింది. కలెక్షన్స్ రికవరీ సరిగ్గా లేదు. బెనిఫిషరీస్ నుండి రాబట్టి వలసినది రాబట్టలేకపోవడం వల్ల కొంత రికవరీ తగ్గింది. అయినప్పటికీ ఆ ప్రోగ్రామ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం . 2002-03 సంవత్సరంలో ఆర్.ఇ. క్రింద రూ. 392.23 కోట్లు పెట్టడం జరిగింది. దాంట్లో ప్లాన్ వచ్చి 185.92 కోట్లు, నాన్ ప్లాన్ వచ్చి 266.31 కోట్లు . వీటిలో పాత పేమెంట్స్, ఆన్ గోయింగ్ స్కీమ్స్ కూడ చేరి ఉన్నాయి. వాటికి పే చేయడం అయింది. అయితే హడ్కో నుండి కూడ లోన్స్ తీసుకోవడం అయింది. వాటిని బెనిఫిషరీస్ పే చేయాలి. వారు దానిని పే చేయకపోవడం వల్ల మేము పే చేయడం జరిగింది. అంటే గవర్నమెంట్ ఎక్స్‌చెకర్ ద్వారా డబ్బు పే చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడ పక్కా హౌజింగ్ కార్యక్రమం క్రింద రూ. 537.34 కోట్లు కేటాయించడం జరిగింది. దాంట్లో నాన్ ప్లాన్ వచ్చి రూ. 282.16 కోట్లు, ప్లాన్ వచ్చి రూ. 25517 కోట్లు . దానిని బట్టే తెలుస్తుంది ఈ సంవత్సరం మేము తప్పకుండా లక్ష్యాన్ని సాధించగలమని. అయితే కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, ఈ సంవత్సరం 20 లక్షల ఇళ్లు కట్టాలి, 30 లక్షల ఇళ్లు కట్టాలని చెప్పారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇల్లు అయినా కట్టించి ఇచ్చారా? లేదే .మరి 20 లక్షల ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఏ విధంగా అడుగుతున్నారు. అది ఎంతవరకు సబబో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే 47 లక్షల ఇళ్లు కట్టించడం జరిగింది. బలహీన వర్గాల వారు కూడ మెరుగైన ఇళ్లల్లో, పక్కా ఇళ్లలో జీవించాలన్నదే ప్రభుత్వ పాలసీ. ఆ విధంగా మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే అని కూడ గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేసుకొంటున్నాను.

మ.3.00

వెల్ఫేర్‌కి ప్రియారిటీ ఇచ్చి, రూ.1538.26 లక్షలు కేటాయించాము. Social security and Welfare క్రింద Women Welfare కి గాను రూ.640 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా sectors ని finalise చేసుకొని, ఈ సెక్టర్స్ ద్వారా, ఈ కార్యక్రమాలను చేసుకొంటూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లే పద్ధతిలో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఎకనామిక్ గ్రోత్ గురించి చెపుతాను. చాలా డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి చెప్పాల్సి ఉన్నది. అప్రాప్రియేషన్ బిల్ అప్పుడు నాకు అవకాశం వస్తుంది కాబట్టి అప్పుడు చెపుతాను.

(అంతరాయం)

ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అంటున్నారు. మీరు మీ మీ నియోజకవర్గాలకు కారులోనో, సైకిల్ పైనో వెళ్లండి అప్పుడు ఎన్ని ఇళ్లు కట్టించి ఇచ్చామో కనిపిస్తుంది. ఎమ్.ఎల్.ఏ. లకు సైట్ ఇవ్వము. ఇల్లు ఇవ్వము. We are very clear in that. అధ్యక్షా, G.S.D.P., G.D.P. లను చూస్తే గత సంవత్సరాల్లోకి నేను వెళ్లను. ఈ సంవత్సరం ప్రత్యేకంగా చూస్తే, సివియర్ డ్రౌట్ ఉంది. దీని ప్రభావం ఎకనమిక్ గ్రోత్‌పై రిఫ్లక్ట్ ఔతోంది. దీనిని అం దరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌లో 2001-02 సంవత్సరం నుండి 2002-03 కి గ్రోత్ రేట్ చూస్తే, మనకు ఉన్న ప్రయిమరీ సెక్టర్, సెకండరీ సెక్టర్, టెరిషరీ సెక్టర్ ఫైనల్‌గా జిఎస్.డి.పి. మూడు క్వార్టర్స్‌లో జి.ఎస్.డి.పి. ని చూస్తే 4.1 శాతం ఉంది. Government of Indiaని చూస్తే 4.70 ఉంది. పెద్ద డిఫరెన్స్ కనిపించడం లేదు. ఈ slight difference రావడానికి వ్యవసాయమే ప్రధానమైన కారణంగా ఉంది. ఈ సంవత్సరంలో ఏర్పడ్డ కరువు వల్ల ఖరీఫ్, రబీ పంటలు రెండూ దెబ్బతిన్నాయి. all crops దెబ్బతినే ప్రమాదం కనిపించింది. ఇది క్లియర్ కట్‌గా రిఫ్లక్ట్ అవుతుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నా బడ్జెటు ప్రసంగంలోని టేబుల్ (1) లో క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. Agriculture growth rate ని current year లో చూస్తే అవి మూడు క్వార్టర్స్‌కి గాను మైనస్ 6.10 శాతం. All India లో same year growth rate చూస్తే మైనస్ 1.12 శాతం. మన కంటే వారి పర్ఫామెన్స్ బాగున్నట్లు కనిపిస్తుంది. మైనస్ గ్రోత్ రేటు వారికి తగ్గుతుంది. Forest and logging చూస్తే, 3.36 మనదైతే, వారిది 2.26. దాంట్లో మన గ్రోత్ రేటు ఎక్కువగా ఉంది. ఫిషింగ్‌లో మనది 19.08 శాతం ఉంటే, వారిది 4.01 శాతం. నేషనల్ ఆవరేజ్ కంటే మీరు తక్కువగా ఉన్నారని సభ్యులు అన్నందుకే ఈ కంపారిజన్ గురించి చెపుతున్నాను. ఇప్పటివరకు ఆర్.డి. గానీ ఎఫ్.డి. గానీ ఈ డెట్, ఫిస్కల్ పేరామేటర్స్ చెప్పిన అన్నింటికీ మనంబాగానే ఉన్నామని చెప్పడం జరిగింది. కొన్నింటిలో నేషనల్ ఆవరేజీ కంటే చాలా తక్కువగా ఉండడమన్నది ఇబ్బంది కరంగా ఉంది. ఎక్కువ వాటిల్లో మనం ప్లస్ లో ఉన్నామని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

అగ్రికల్చర్‌లో మన గ్రోత్ రేటు బాగా పడిపోయినప్పటికీ అంత బ్యాడ్‌గా లేదు. ఫారెస్ట్ అండ్ లాగింగ్, ఫిషింగ్, మైనింగ్‌లోమంచి గ్రోత్ రేటు ఉంది. ఆ విధంగా ప్రయిమరీ సెక్టర్‌లో చూస్తే మైనస్ 1.18 శాతం ఉంటే for the three quarters of 2002-03 వారిది ఆల్ ఇండియా లో చూస్తే మైనస్ 0.06 శాతం ఉంది. Manufacturing Industry చూస్తే Registered manufacturing industry లో all India లోమనం బాగానే ఉన్నాము. మనది 5.95 శాతం అయితే, వారిది 559 శాతం. un registered లో గ్రోత్ వారి కంటే మనదే బాగా ఉంది. 4.05 all India ది అయితే మనది 4.31 un registered, electricity, gas and water supply చూస్తే మన గ్రోత్ రేటు బాగా ఉంది. Secondary sector లో total గా చూస్తే, మనది 5.45 ఉంటే, వారిది 5.59 శాతం. gap is 0.14 percent. almost దగ్గర దగ్గరకి చేరుకోవడం జరిగింది. Trade, Hotel, Restaurant, transport, storage చూస్తే small point లో all India ఎక్కువగా ఉంది. Railways, transport means of transport and other means of storage Government f India Departments చూస్తే All India కంటే మనం బాగా ఉన్నామన్న విషయాన్ని గమనించాలి. కమ్యునికేషన్స్ లో మనకంటే All India బాగా ఉంది. Bank and Insurance, Real Estate చూస్తే మనకంటే వారిదే బాగా ఉంది. Dwellings లో మన కంటే వారి growth rate ఎక్కువగా ఉంది. Other Services చూస్తే మన కంటే వారిది ఎక్కువగా ఉంది. Public Administration చూస్తే, వారి కంటే మన State average ఎక్కువగా ఉంది. Tertiary Sector లో 5.99 ఉంటే వారి గ్రోత్ రేటు 6.90 ఉంది. Overall GSDP చూస్తే 4.1 మనది ఉంటే 4.70 వారిది ఉంది. ఈ slight gap రావడానికి కారణం main agriculture అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ అగ్రికల్చర్‌కి మన క్రాప్స్ దెబ్బతినడానికి కారణం severe drought. వర్షాలు లేకపోవడం వల్ల గత సంవత్సర ఖరీఫ్ పంట పోయినప్పటికీ , రబీ ఉంది. ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ రెండు పోయాయి. అది ఇక్కడ రిఫ్లెక్ట్ ఔతోందన్నది గౌరవ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, 7 growth rates లో మైనస్ వచ్చింది, 9 growth rates లో ప్లస్ వచ్చింది. కేవలం అగ్రికల్చర్‌లోనే ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈసంవత్సరం డ్రౌట్ సిట్యుయేషన్‌ని ఎదుర్కోవాలన్న ఉద్ధేశ్యంతో, డ్రిప్ ఇరిగేషన్‌కి, అగ్రికల్చర్‌కి, అలకేషన్స్ పెంచి various schemes ని చేపట్టాలనే ఉద్దేశ్యం ఉంది. ప్రతి ల్యాండ్‌ని ఇరిగేషన్ లోకి తసుకురావాలి. హార్టీకల్చర్‌కి గానీ, dry land farming ని, wet land farming లోకి తీసుకురావాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సభ్యులు National average, State average తో కంపేర్ చేస్తున్నారు. గత 20 సంవత్సరాల జి.ఎస్.డి.పి. గ్రోత్ రేట్, జి.డి.పి. గ్రోత్ రేటు తీసుకొంటే all Indiaది మన కంటే 11 సంవత్సరాలు ఎక్కువగా ఉంది. All India కంటే 9 సంవత్సరాలు మనం అధికంగా ఉన్నామని గమనించాలి. దీనిని బట్టి చూస్తే ఫ్లక్చుయేషన్స్ వస్తాయి. 1998-99, 2000-01 సంవత్సరాల్లో ఇండియా కంటే మనం ఎక్కువగా ఉన్నాము. 1997-98 వ సంవత్సరంలో ఆల్ ఇండియాది ఎక్కువగా ఉంది. గత 5 సంవత్సరాలలలో ఒక రెండు సంవత్సరాలు ఆల్ ఇండియా ఆవరేజ్ కంటే ఎక్కువగా ఉన్నాము. మిగతా మూడు సంవత్సరాల్లో ఆల్ ఇండియా కంటే తక్కువగా ఉన్నాము. ఫ్లక్చుయేషన్స్ వల్ల ఇది కనిపిస్తోంది. ఎక్కడైనా ఏదైనా దెబ్బతిన్నప్పుడు గ్రోత్ రేట్ పడిపోవడం వల్ల వారికి over all గా India అంతా కవరౌతుంది. కాబట్టి, ఆల్ ఇండియాది ఎక్కువగా ఉంటోంది. ఒక స్టేట్‌లో పోయినా, మరో స్టేట్ బాగుంటుంది. కాబట్టి ఆ పరిస్థితి ఆల్ ఇండియా లెవల్లో ఉంది.

మ. 3.10

మనకు మాత్రం మన స్టేట్ లెవెల్‌లో ఉన్న డ్రౌట్ కండిషన్స్ గత 5 సంవత్సరాలలో 3 సంతవ్సరాలు డ్రౌట్ కండిషన్స్ రావడం వల్ల మనం గ్రోత్ ఇన్వెస్ట్‌మెంట్ తీసుకునప్పటికీ ఎంత టేకప్ చేసినప్పటికీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాము. ఒక్క వ్యవసాయానికి వచ్చేసరికి ఆ ప్రైమరీ సెక్టార్‌లో వచ్చే తేడా, నేచురల్ కలామిటీస్ వచ్చే ప్రమాదం వల్ల దానిలో కొంతవరకు ఫ్లక్చ్యుయేషన్స్ కనిపిస్తున్నాయి తప్ప ఓవరాల్‌గా మనం చూసినట్లైతే , మిగతా సెక్టార్స్ గానీ, టెరిషయరీ గానీ సెకండరీ గానీ మనం చూసినట్లైతే అందులో ఇంప్రూవ్‌మెంట్ చూపుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఈ రెంట్స్ రేట్స్‌లో ముందుకు వెళితే బాగుంటుందన్న ఆలోచనతో మనం వున్నాము. అందుచేత అగ్రికల్చర్‌లో డ్రౌట్ వచ్చినప్పటికీ దెబ్బతినకుండా వుండాలన్న ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం అన్ని చర్యలు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. అలాంటిది ఈ రోజు గౌరవ సభ్యులందరూ ఈ డ్రౌట్‌ను రాజకీయం చేసి, దీని వల్ల వారికున్న డ్రౌట్‌ను పోగొట్టుకోవాలనుకుంటున్నారు. అది మంచి సంప్రదాయం కాదు. ప్రజా ప్రతినిధులుగా వున్నటువంటి హరు సమస్యలను అర్థం చేసుకుని ప్రవర్తించాలి తప్ప మరొకటి కాదు. మనం ఇంకా ఏ విధంగా చేస్తే, ఏ కార్యక్రమాలను ఇంకా ఎంత ఎఫెక్టివ్‌గా చేస్తే బాగుంటుందో ఆలోచించి, ప్రజలను ఆదుకునే విధంగా వారు సూచనలు ఇవ్వాలి. అలా కాకుండా డ్రౌట్‌ను రాజకీయం చేయకూడదని మనవి చేస్తున్నాను.

అదే విధంగా జిఎస్‌డిపి మిగతా రాష్ట్రాలతో పోల్చినట్లైతే 5 సంవత్సరాల యావ్‌రేజ్ తీసుకుంటే 1997-98 సంవత్సరం నుంచి 2001-02 వరకు జిఎస్‌డిపిలో పెద్ద గ్యాప్ లేదు. ఎందుకంటే ఆంధ్ర ప్రదేశలో 5.32 ఉంటే, కర్ణాటకలో 7.93 ఉంది. తమిళనాడులో 5.48 ఉంది. అలాగే మహారాష్ట్రలో 5.23 ఉంది. ఇవి మేజర్ స్టేట్స్ వీటిలో మనం జిఎస్‌డిపిలో మొదటి 4 లేక 5 రాష్ట్రాలలో గ్రోత్ రేట్‌లో మనం ముందు ఉన్నామనే విషయాన్ని వారు గమనించాలి. ఆ విధంగా అగ్రికల్చర్‌లో ప్రతి సెక్టార్‌లోనూ వర్కౌట్ చేస్తున్నాము. ఒకప్పుడు జిఎస్‌డిపి ని ఎవరూ పట్టించుకునే వారు కాదు. అన్ని సెక్టార్స్ మైన్యూట్ సెక్టార్‌లో కూడా ఈ నాడు ఈ ప్రభుత్వం స్క్రూటినైజ్ చేస్తున్నది. అందువల్ల 24 గ్రోత్ ఇంజెన్స్‌ని సెలక్ట్ చేసుకున్నాము. ఈ 24 గ్రోత్ ఇండస్ట్రీస్‌కి ఎంత కాంట్రిబ్యూషన్ చేస్తున్నాయి. జిఎస్‌డిపికి దీని విల్ల మనకు ఫర్దర్‌గా యాడ్ అవుతుందా అన్న మైన్యూర్ డీటేల్స్ పోయి ప్రతి సబ్ సెక్టార్‌ను తీసుకుని దానిని ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఉదాహరణకు ఫిషరీస్, డెయిరీ వుంది. ఒక వేళ క్రాప్స్ పోయినట్లైతే డెయిరీని ఇంప్రూవ్ చేస్తే దాని కాంట్రిబ్యూషన్ పెరిగితే మనకు ప్రెయిమరీ సెక్టార్ గ్రోత్ రేట్ పడిపోదు. అందువల్ల ఆల్టర్నేట్ గ్రోత్ రేట్ ఎలా వుండాలన్న ఉద్దేశ్యంతో ఈ 24 ఇంజన్స్‌ను గుర్తించడమే

కాకుండా హంటి మీద స్పెషల్ కాన్‌సన్‌ట్రేషన్ పెడితే మిగతా వాటి గ్రోత్ రేట్ పడిపోకుండా వుండే విధంగా కార్యక్రమం చేస్తున్నాము. అదే విధంగా ఈ నాడు మన రాష్ట్రాన్ని, ఇతర రాష్ట్రాలతో ఇతర దేశాలతో పోల్చడమే కాదు , మన రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ జిఎస్‌డిపి తీసుకోవడం, స్థూలాదాయాన్ని తీసుకున్నాము. ఆ విధంగా చేయవలసిన అవసరం వుంది. 2000-01 సంవత్సరంలో జిల్లాల వారిగా జిఎస్‌డిపిని తీసుకోవడం జరిగింది. అందువల్ల మనకు ఉపయోగం వుంది. బ్యాక్‌వర్డ్ ఏరియాలలో అగ్రికల్చర్ అభివృద్ధి చేయాలి, ఇండస్ట్రీస్‌ని అభివృద్ధి చేయాలి. ఆ విధంగా చేయాలంటే ప్రైయిమరీ సెక్టార్‌లో ఎక్కడెక్కడ లోపాలు వున్నాయో , సెకండరీ మరియు టెరిషయరీ లలో ఎక్కడెక్కడ లోపాలు వున్నాయో ఓవరాల్‌గా స్టడీ చేసి , ఏఏ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయో, ఆయా జిల్లాలలో ఫర్దర్‌గా ఏ క్యాటగిరీలో ఇన్వెస్ట్ చేయడం చేయాలి అన్న విషయాలు చూడాలి. ఈ విధంగా ఒక విజన్‌తో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నది. అందుచేత జిల్లాలలో స్థూలాదాయ ఉత్పత్తిని తీసుకోవడం జరిగింది. గతంలో ముఖ్యమంత్రి గారు తమ సమాధానంలో గ్రోత్ ఎంత శాతం, ఏవిధంగా వుందో చెప్పారు. ఈ నాడు అగ్రికల్చర్‌లో ప్రైయిమరీ సెక్టారును తీసుకుంటే కోస్టల్ బెల్ట్‌లో బాగుంది. ఇండస్ట్రీస్ బెల్ట్ తెలంగాణాలో బాగుంది. అదే విధంగా కరీంనగర్ వంటి కొన్ని జిల్లాలలో ఇండస్ట్రీస్ మరియు అగ్రికల్చర్ రంగాలలో బాగుంది ఆ విధంగా టెరిషయరీ బాగుంది . ఇటువంటి ఇంటర్నల్ కంపారిజన్ చేసుకుంటూ ముందుకు పోతున్నాము. నల్గొండ, రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ జిల్లాలలో చూసినట్లైతే కొన్ని చోట్ల మంచి గ్రోత్ కనపడుతున్నది. అలాంటి వాటిని అన్నింటినీ ఐడింటిఫై చేయడం జరుగుతోంది. సైంటిఫిక్ మెథడ్‌తో వాటిని గుర్తించి అందులోని లోటుపాట్లను సరిదిద్దడానికి , అలాగే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇప్పటికే జిల్లాలలో స్థూలాదాయాన్ని తీయడం జరిగింది. రాబోయే రోజులలో మండలాన్ని యూనిట్‌గా తీసుకుని , మండలాల వారీగా దీనిని తీసుకోవాలన్న ఆలోచన చేస్తున్నాము. ఆ విధంగా చేయడం ద్వారా మనం అన్ని ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేయగలుతాము అన్న ఉద్దేశ్యంతో వున్నాము.

జిల్లాల వారీగా చూసినట్లైతే కొన్ని అప్ ల్యాండ్ మండలాలు, మరి కొన్ని డెల్టా మండలాలు అంటూ వున్నాయి. ప్రతి మండలంలోనూ ఎంతో కొంత ఇబ్బందులు వున్నాయి. కాకపోతే ఒక్కో జిల్లాకు కొంత తేడా వుంటుంది. అందువల్ల మండలాన్ని యూనిట్‌గా చేసుకుని ప్రతి ప్రాంతాన్ని సమతుల్యంగా అభివృద్ధి చేయవచ్చుని, మండల స్థూలాదాయాన్ని తీసుకునేందుకు మేము ప్రయత్నిస్తున్నాము. అందుకోసం కావలసిన విధంగా అడ్మినిస్ట్రేషన్‌లో మార్పులను తీసుకు రావడం జరిగింది. అవసరమైన మిషనరీని పెడుతున్నాము. అందుకోసం కావలసిన విధంగా ఒక విధానాన్ని అవలంభించ చడం జరుగుతోంది. జాతీయ, అంతర్జాతీయ లెవెల్‌లో , రాష్ట్ర , జిల్లా మరియు మండల లెవెల్‌లో దీనిని ఒక క్రైటీరియాగా పెట్టుకుని వెనుకబడిన మండలాలను తీసుకుంటున్నాము. అవి ఎందులో వెనుకబడి వున్నాయో గమనించి, ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలో ఏ విధంగా ఇన్వెస్ట్ చేయాలన్న విధంగా ఒక భవిష్యత్ ప్రణాళికను, యాక్షన్ ప్లాన్‌గా తయారు చేసి దానిని విజన్ డాక్యుమెంట్ ఆధారంగా చేసుకుని చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్ అన్నది చాలా ముఖ్యమైంది. గౌరవ సభ్యులు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గురించి చెబుతూ అప్పులు తెస్తున్నారు, అది తప్పు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తప్పు, అసెట్స్ క్రియేషన్ లేదని, అప్పులు పెరుగుతున్నాయని చెబుతున్నారు. గ్రాస్ ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఫార్మేషన్‌ను మనం చూసే ముందు దీనితోబాటు క్యాపిటల్ గ్రోత్ రేట్‌ను కూడా చూడాలి, అప్పుడే మనం అసెట్స్ ఏ విధంగా రాష్ట్రంలో క్రియేట్ చేయబడుతున్నాయన్న విషయం సుస్పష్టంగా కనపడుతుంది. బహుశా వారు ఎకనమిక్ సర్వే రిపోర్ట్ చూడలేదనుకుంటాను. దానిని చూసినట్లైతే , మనం ఈ క్యాపిటల్ ఫార్మేషన్ ఎంత చేయగలిగితే ఎస్సెట్స్ చేయగలము. This is our basic policy. The growth of the productive capacity of the economy of a state depends on its rate of capital accumulation and it is assessed by estimating the capital formation of that state. The higher the rate of capital accumulation, the higher would be the growth of the productive capacity of the economy. Thus Capital Formation assumes paramount

importance in the context of policy making by the State and Central Governments. It reveals the potentiality of the investments in the public as well as in the private sectors and gives net addition of the assets created during the year. దీనిలో మనం చూస్తే పాజిటివ్‌గా ఒక నేషనల్ యావరేజ్ గ్రోత్ రేట్ కంటే మనం చాలా తక్కువగా వున్నాము. గత రెండు సంవత్సరాల కంటే మన నేషనల్ యావరేజ్ గ్రోత్ రేట్ ఇప్పుడు పెరిగింది. ఈ విషయం Table 2.2 gives the Gross Fixed Capital Formation in Andhra Pradesh and All India at current prices. గత సంవత్సరం కంటే గ్రోత్ రేట్ ఈ సంవత్సరం పెరిగింది. 1999-2000 సంవత్సరంలో 22.82 ఉంది, 2000-01 సంవత్సరంలో అది 9.13 గా వుంది. గ్రోత్ రేట్‌ను ఆల్ ఇండియాతో చూసినట్లైతే 5.22 గా ఉంది. 1999-2000లో 2.11 ఉంది. ఈ రెండు సంవత్సరాలు చూసినట్లైతే ఏ విధంగా మన క్యాపిటల్ ఎసెట్స్, ఎక్స్‌పెండిచర్ ఏ విధంగా ఇంప్రూవ్ అవుతున్నదో తెలుస్తుంది. అది 1999-2000 నుంచి రిఫ్లెక్ట్ అవుతున్నాయి. We have started from the bottom. ఆ బేస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన లో లెవెల్ బేస్. ఆ విధంగా లో లెవెల్ నుంచి పైకి రావడానికి కొంత సమయం పడుతుంది. అది ఇక్కడ 1999 నుంచి ఈ విధంగా రిఫ్లెక్ట్ అవుతోందని చెప్పాలి. ఎ.పి 1999-2000 జిఎఫ్‌సిఎఫ్ 22 .82 వుంటే ఆల్ ఇండియాలో 2.11 ఉంది. అదే విధంగా 2000-01 లో 9.13 వుంది. ఆల్ ఇండియాలో 6.4 ఉంది.

మ.3.20

రాబోయో రోజుల్లో 18 ప్రాజెక్ట్సు వరల్డు బ్యాంక్ నుంచి అదర్ ఫండింగ్ ఏజన్సీల నుంచి తీసుకొనివచ్చి ఇన్‌వెస్టుమెంటు చేస్తున్నాము. ఈ ప్రొడక్టివిటీ ఎక్స్‌పెండిచర్‌వల్ల ఎసెట్సు క్రియేషన్ అవుతున్నాయి మనకు క్రియేషన్సు క్లియర్‌గా కనిపిస్తుంది. మరొకవైపు క్యాప్టిల్ ఎక్స్‌పెండించర్ ఏ విధంగా పెరిగిందో గమనించవలసిన అవసరం వుంది. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం కమిటిమెంటుతో ఉన్నది . ఈ నాడు అన్నీ రంగాలలో అభివృద్ధి చేయాలనే ఆలోచనతో చేస్తున్నాము. ఇది ఒక మంచి నిదర్శనం, ఎంత క్యాప్టిల్ ఎక్స్‌పెండించర్ వున్నదో, ఎంత గ్రోత్ రేటు ఉన్నదో ప్రాక్టికల్‌గా చూడండి. రియాలిటీస్‌లోకి వెళ్లినట్లయితే ఎప్పుడైనా గ్రామాల్లో సిమెంటు రోడ్లు చూశారా? బహుశ (అధ్యక్షుల వారిని ఉద్దేశించి) మీ నియోజకవర్గంలో ఉండే వుంటుంది. That is the quality of administration. That is the quality of development we are doing. ఇంత కంటే నేను చెప్పేది ఏమి లేదు. పర్‌క్యాపిటా ఇన్‌కం గురించి చాలామంది మాట్లాడారు. పర్‌క్యాపిటా ఇన్‌కం రియల్ టర్మ్స్‌లో నేషనల్ యావరేజ్ కంటే మనకు తక్కువ వుంది. ఎస్ ఐ డూ ఎగ్రీ, గత 5 సంవత్సరాలుయొక్క నేషనల్ యావరేజ్ స్టేట్ యావరేజ్ తీసుకొన్నట్లయితే నేషనల్ యావరేజ్ కంటే స్టేట్ యావరేజ్ తగ్గినట్లు గమనించవలసిన అవసరం వుంది. ఎప్పుడైతే పర్‌క్యాపిటా గ్రోత్ రేటు పెరుగుతుందో పాపులేషన్ పెరుగుతుందో ఈగ్యాప్ వచ్చింది. కాంగ్రెస్ వారు ఉన్నప్పుడు గ్యాప్‌బాగా ఉండేది. తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి, పాపులేషన్ బాగా తగ్గిస్తున్నాము. పాపులేషన్ గ్రోత్‌రేటు బాగా తగ్గింది. పర్‌క్యాపిటా ఇన్‌కం పెరిగితే ఇంకా పెరుగుతుంది ఈరోజు చూసినట్లయితే ప్యూ రూపీస్ గ్యాప్. నేషనల్ యావరేజ్ అంత కంటే ఎక్కువ లేదు. ఇంతకుముందు చూసినట్లయితే వంద రూపాయలు గ్యాప్ ఉండేది ఇప్పుడు ప్యూ రూపీస్ గ్యాప్ మనకు కనిపిస్తుంది ఆర్‌బిఐ రిపోర్టులో చాలా క్లియర్‌గా చెప్పారు. పర్‌క్యాపిటా ఇన్‌కం, గ్రోత్‌రేటుపై అన్నీ రాష్ట్రాల లిస్టు ఇవ్వడం జరిగింది . మన పర్ క్యాపిటా ఇన్‌కం, గ్రోత్ రేటు 5.4 శాతం వుంది. ఇవి అన్నీ గమనించవలసిన అవసరం వుంది. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రం కంటే ఎక్కువగా ఒరిస్సా 5.7 శాతం వుంది. మన గ్రోత్ రేటు ఎస్టిమేట్‌చేసుకొని భవిష్యత్తులో మనయొక్క ట్రెండును మెయిన్‌టైన్ చేయగల్గితే కొద్ది సమయంలోనే ఇతర రాష్ట్రాలకంటే, ఎక్కువ ఉంటామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్సు, సిఎంవై గ్రూప్సు, వివిఎస్ఎస్ అటువంటి గ్రూప్సు రావడంవల్ల ఎకనామిక్ యాక్టివిటీస్ పెరగడంవల్ల గ్రాస్ రూట్ లెవెల్లో వాళ్లయొక్క ఆదాయం కొంతవరకు పెరగడమే కాకుండా కొంతవరకు సేవింగ్ చేసుకుంటూ ఫర్దర్‌గా ఇన్‌వెస్టుమెంటు చేసుకోవడంవల్ల ఈ యాక్టివిటీస్ వల్ల మనకు కనిపిస్తుంది ఏమంటే ఈ నాడు పర్‌క్యాపిటా, గ్రోత్‌రేటు జిఎస్‌డిపి యాడ్‌అవడమే కాకుండా మన స్థూలాదాయంలో అతని పేరు కూడా వున్నది అనే ఫీలింగ్‌తో కూడా ఉంటాడు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. దానిని కూడా నిన్నటి నుంచి విమర్శిస్తూనే ఉన్నారు. ఈ నాడు సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్సు పెడితే విమర్శిస్తున్నారు, వాళ్లకి ఫండ్సు ఇస్తే విమర్శిస్తున్నారు. వాళ్లు పైకి వస్తే విమర్శిస్తున్నారు. రాష్ట్ర

ప్రభుత్వం యొక్క కమిట్‌మెంటు ఈక్వెల్ ఎకనమిక్ గ్రోత్ చూశారు.ఈ నాడు కొద్దిమంది మాత్రం జిఎస్‌డిపి కాని జిడిపికి కంట్రిబ్యూషన్ కాదు. ఈ నాడు కామన్‌మ్యాన్ కంట్రిబ్యూషన్ కూడా ఉన్నట్లయితే అతనియొక్క పర్‌క్యాపిటా ఇన్‌కం పెరిగినట్లయితే తను కూడా సంతోషంతో మంచి ఇంటిలో, మంచి భోజనం చేసే విధంగా మంచి బట్టలు కట్టుకొనే విధంగా ఉండాలని, తిండి, ఇల్లు, బట్ట ఈ మూడు కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీయొక్క లక్ష్యం అని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చాలా విషయాలు ఇంచుమించు మెంబర్సు మాట్లాడిన అన్నీ పాయింట్సుకు సమాధానాలు చెప్పాను, ఒక రెండు, మూడు పాయింట్సుకు తప్పా. హరిబాబుగారు అసెంబ్లీకి సంబంధించిన రెండు, మూడు విషయాలు నా పరిధిలో లేవు కాని కొంతవరకు రియాక్టు కావాలి. నేను స్టాండింగ్ కమిటీస్ పెడితే బాగుంటుందని ఆలోచన, అకౌంటుబిల్టి పెరుగుతుంది. ఇది స్పీకర్‌గారి ఆధ్వర్యంలో వుంది. నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు ఒక కమిటీని వేశాను, కమిటీ స్టడీ చేసింది రిపోర్టు కూడా ఇచ్చారు. స్పీకర్‌గారు డిసిషన్ తీసుకోవాలి. దాని మీద పొలిటికల్ పార్టీస్‌తో డిస్‌కషన్ చేయవలసిన అవసరం వుంటుంది. ఎంఎల్‌ఎలకు ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్, ట్రైనింగ్ ప్రోగ్రామ్ అన్నారు ఎవరికి తెలియదు? అందరికి తెలుసు, అందరికి తెలిసి వుండే అట్లాగే చేస్తున్నారు, రూల్సు ఎవరికి తెలియవు, రాజశేఖరరెడ్డిగారికి తెలియదా? నాకు తెలియదా? లేకపోతే సాంప్రదాయాలు తెలియవా, మనకు తెలియవా? సాంప్రదాయాలు తెలుసు, రూల్సు తెలుసు,అన్నీ తెలుసు, తప్పులు చేయడం కూడా తెలుసు. ప్రతి సంవత్సరం ట్రైనింగ్ క్యాంపులు ఎవేర్‌నెస్ ప్రొగ్రామ్స్ స్పీకర్‌గారు పెడుతున్నారు. నేషనల్ లెవెల్లో ఎవేర్‌నెస్ ప్రొగ్రాములు పెడుతున్నారు, ఇంటర్‌నేషనల్ లెవల్లో ఎవేర్‌నెస్ ప్రోగ్రాములు పెడుతున్నారు. On behalf of the Hon'ble Members, I request the Hon'ble Speaker to conduct Awareness camps for the Members.

(INTERRUPTIONS)

SRI D.NAGENDER: You have enough time. We are enjoying.

SRI Y.RAMAKRISHNUDU: I think they are very happy with my answer. మనం చదవుకున్న వాళ్లం రూల్సు చదువుకుంటాము అన్నీ చేస్తాము. అన్నీ చేస్తున్నప్పుడు చేసేటటువంటి తప్పులు మంచిది కాదు. దీనికి మన కాన్షెషన్‌నెస్ ఒప్పుకుంటుందా? లేదా? ఆలోచన చేసుకోవాలి. ప్రతి ఒక్కరు కూడా ఎంత గౌరవంగా ఈ సభలో మనం ప్రజంటేషన్ చేస్తున్నాము, మన క్వాలిటీ డిబేట్ ఏ విధంగా పెరుగుతుంది. మనం ఎలా అప్రిషియేట్ చేస్తారో చేయాలి తప్ప దీంట్లో నేను చెప్పేటటువంటి సమాధానంలో my good friend నేను మర్చిపోయానని రిమైండ్ చేస్తున్నారు. మైక్ విరగకొట్టడం, పేపర్లు విసరడం మనకు వద్దు. ఇంతకుముందుకూడా కొంత మంది చేశారు ఇవి అన్ని మానుకోవాలి, స్వస్తి చెప్పాలి. నేను ఎవరి పేరు ఉద్దేశించి మాట్లాడడం లేదు. పేపర్లు విసరడాలు, మైక్ విరగకొట్టడాలు, వెల్‌లోకి రావడాలు ఇవి అన్నీ కూడా మనం మానుకోవాలి, హరిబాబుగారు చెప్పిన దానికి నేను సమాధానం చెబుతున్నాను.

మ.3.30

శ్రీ డి. నాగేందర్: క్లారిఫై చేయనీయండి. ఇటు చూడండి, మీకు ఇటుచూసే అలవాటు లేదా? (గౌరవ ఛైర్మన్‌ను ఉద్దేశించి)

శ్రీ వై. రామకృష్ణుడు: తరువాత మాట్లాడమనండి, I have no objection. Don't break my continuity please. I request Nagendar to please take your seat.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఎవరి పేరూ చెప్పలేదు, జనరల్‌గా చెబుతున్నాను. హరిబాబుగారు మన ప్రొసీడింగ్స్‌గురించి మాట్లాడారు, ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌గురించి మాట్లాడారు. అన్నీ తెలిసి ఉండి కూడా తప్పులు చేస్తున్నామన్న భావన మనకు, బయటవారికి కూడా కలుగుతుంది. మనది ఒక ఆదర్శవంతమైన శాసనసభ. మిగిలిన సభలన్నింటికీ ఆదర్శవంతంగా మనం ఉండాలి. ఈనాడు జిల్లాపరిషత్, మండల, పంచాయితీ స్థాయిల్లో సభలు జరుగుతున్నాయి. మనం ఎంత ఆదర్శవంతంగా ప్రవర్తిస్తే అంత ఆదర్శవంతంగా అక్కడ జరుగుతాయి. మనం ఇక్కడ ఆదర్శవంతంగా ప్రవర్తించకపోతే అక్కడ ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. అందుచేత మనం ఆదర్శవంతంగా ఉంటే బాగుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆవిధంగా ఆదర్శంగా ఉండటానికి కనీసం ఇప్పటినుండైనా ప్రయత్నం చేస్తే బాగుంటుందని అందరినీ కోరుతున్నాను. అదేవిధంగా session at Vizag అని అన్నారు. వైజాగ్‌లో కూడా సెషన్ పెట్టుకోవాలని హరిబాబుగారు చెప్పారు. ఇంతకుముందు 1, 2 సందర్భాలలో వైజాగ్‌లో సెషన్ పెట్టినట్లుగా నాకు ఇన్ఫర్మేషన్ ఉన్నది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వైజాగ్‌లో సెషన్ పెట్టుకోవటమనేది ఎంతవరకు పాజిబుల్, ఎంతవరకు ఎడ్మిజబుల్, ఎంతవరకు ఫీజిబుల్ అనేది కూడా పరిశీలించుకోవలసిన అవసరం ఉన్నది. It is not a small thing and it has to be discussed at the government level. సి.ఎమ్.గారు, అదేవిధంగా ఫ్లోర్ లీడర్స్ కూడా ఇక్కడే ఉన్నారు. ఆ రోజులు వేరు, ఈ రోజులు వేరు. ఆ రోజులకు, ఈ రోజులకు చాలా డిఫరెన్స్ ఉన్నది. ఎస్టాబ్లిష్‌మెంట్ కాస్ట్ మొదలైన ప్రాబ్లమ్స్ కూడా ఉంటాయి. అందువల్ల ఫీజిబులిటి వర్కౌట్ చేయాలి. అదేవిధంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ క్రియేట్ చేయాలని హరిబాబుగారు సూచించారు. ఇంతకుముందు కూడా చాలా కేటగారికల్‌గా చెప్పాము. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పుడు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఒక రిహాబిలిటేషన్ సెంటర్‌గా తయారైనదని భావించి దానివల్ల మనకు ఎంతవరకు ఉపయోగం, రాష్ట్ర ప్రజలకు ఎంతవరకు ఉపయోగం అనేది ఆలోచన చేసిన తరువాత దీనిని ఎబాలిష్ చేయటం జరిగింది. ఎబాలిష్ చేయటానికి, క్రియేట్ చేయటానికి రాజ్యాంగపరంగా గవర్నమెంట్‌కు హక్కు ఉన్నది, కాదని అనలేము. అయితే దానిని క్రియేట్ చేయవలసిన అవసరం ఏమిటనేది ఆలోచించాలి. పొలిటికల్ రిహాబిలిటేషన్ సెంటర్‌గా తయారయ్యేదానిని మరలా మనం క్రియేట్ చేసుకోవలసిన అవసరం లేదు, it is a very clear view of the government that we need not reintroduce or create this Legislative Council. అదేవిధంగా release of grants గురించి చెప్పారు. టైమ్‌లీ రిలీజెస్ చేస్తున్నాము. ఏప్రిల్ 1 నుండి వి.ఆర్.ఓ.లు ఇష్యూ చేస్తాము. ఆల్ డిపార్ట్‌మెంట్స్ యాక్షన్ ప్లాన్‌తో రెడీగా ఉంటే ద్ద ఏప్రిల్ 1 నుండి రిలీజెస్ అన్నీ మొదలవుతాయి. డిపార్ట్‌మెంట్స్ అన్నీ ఆ రిలీజెస్ తీసుకుని ఖర్చుపెట్టే చర్యలు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోందని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఒవైసీగారు మాట్లాడుతూ ఫిస్కల్ కరెక్షన్స్‌కు ఇంకా 10 సంవత్సరాల రిక్వైర్‌మెంట్ ఉన్నదని చెప్పారు. విజన్ 2020 డాక్యుమెంట్ అయిన తరువాత, నేను ఇప్పటివరకు చెప్పిన పారామీటర్స్ ఏవిధంగా ఇంప్లిమెంట్ అవుతున్నాయనేదానిపై ఒక ఛానెల్ చూపించిన తరువాత ఇంకా 10 సంవత్సరాలు అవసరంలేదు. 2005,2006 సంవత్సరాలకల్లా రీజనబుల్‌గా మొత్తం ఎఛీవ్ చేయగలమనేది చాలా కేటగారికల్‌గా చెప్పాము. దీనిని డీవియేట్ అయి మరో 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలు అనే లైన్‌లోకి వెళ్లటం కరెక్ట్ కాదు. Government is going to have fiscal prudence in a short while అని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. While taking up large scale developmental activities, priority will be given to the welfare sector అనేది కూడా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అదేవిధంగా యూజర్ ఛార్జెస్‌గురించి చాలామంది మాట్లాడారు. యూజర్ ఛార్జెస్ టాక్స్ అనే విధానంలో మాట్లాడారు. యూజర్ ఛార్జెస్ ఇంట్రడ్యూస్ చేసేప్పుడే చాలాచాలా స్పష్టంగా చెప్పటం జరిగింది. ఒక హాస్పటల్‌లో ఒక డిపార్ట్‌మెంట్ అది కలెక్ట్ చేసుకోగలిగినట్లయితే ఆ డిపార్ట్‌మెంట్‌గాని లేకపోతే ఆ యూనిట్‌గాని అది ఖర్చుపెట్టటానికి అవకాశం ఉన్నది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కొరకుగాని, ఇంప్రూవ్‌మెంట్ కొరకుగాని ఖర్చుచేయటానికే ఉద్దేశించింది కాబట్టి ఎలొకేషన్స్‌లో దీనిని

తీసుకురావటంలేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. బడ్జెట్‌లో యూజర్ ఛార్జెస్ చూపించాము. ఏ డిపార్ట్‌మెంట్ అయితే యూజర్ ఛార్జెస్ కలెక్ట్ చేస్తుందో ఆ డిపార్ట్‌మెంట్ వారే ఉపయోగించుకోవటానికి అవకాశం ఉన్నది. ఏ యూనిట్ యూజర్ ఛార్జెస్ కలెక్ట్ చేస్తుందో ఆ యూనిట్‌కు ప్రయారిటీ ఇచ్చి చేసుకుంటే అది మరీ బాగుంటుంది. టాక్సెస్ వేరు, యూజర్ ఛార్జెస్ వేరు. టాక్స్ అనేది ఒకసారి గవర్నమెంట్ డెసిషన్ తీసుకుంటే, చట్టాన్ని ఎమెండ్ చేస్తే టాక్సెస్ అందరికీ అప్లై అవుతాయి. మీకు అప్లై అవుతుంది, నాకు అప్లై అవుతుంది, అందరికీ అప్లై అవుతుంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌గురించి చెప్పారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా స్కూటర్ మీద డ్రైవ్ చేస్తే అతనిని పట్టుకుంటే అతనే యూజర్ ఛార్జెస్ కట్టాలి. It is nothing but a kind of fine. లైసెన్స్ లేకుండా అతను డ్రైవ్ చేయటానికి వీల్లేదు. అటువంటివారు దొరికినప్పుడు తప్పకుండా ఫైన్ రూపంలో వారివద్ద నుండి యూజర్ ఛార్జెస్ కలెక్ట్ చేస్తారు. మీ మోటారు సైకిలు పట్టుకుని ఫైన్ నన్ను కట్టమని అడగటం జరగదు. That is the difference between tax and user charges. ఎవరైనతే దానిని ఉపయోగించుకుంటారో ఆ ఉపయోగించుకునేవారే కట్టాలి. ఫర్‌దర్‌గా ఇంప్రూవ్‌మెంట్ కోసం ఈ యూజర్ ఛార్జెస్ కలెక్ట్ చేస్తున్నాము. మిగిలిన డిపార్ట్‌మెంట్‌వారు కూడా ఖర్చుపెడుతున్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా యూజర్ ఛార్జెస్ అనే కాన్‌సెప్ట్ ఉంటుందనేది మరొక్కసారి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎక్కడైతే టోటల్ హెరాస్‌మెంట్ ఉందని మెంబర్స్ ఎక్స్‌ప్రెస్ చేశారో అక్కడ మాత్రం రెవ్యూ చేస్తాము. పబ్లిక్‌కు ఏవిధమైన హెరాస్‌మెంట్ లేకుండా చూస్తాము. తక్కువ ఖర్చుతో వారికి సౌకర్యాలు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

ఒవైసీగారు మాట్లాడుతూ "Government of the borrower, by the borrower and for the borrower" అని మాట్లాడటం జరిగింది. మనకు ఇంగ్లీష్ ప్రావీణ్యం ఉందని ఏదిపడితే అది మాట్లాడటం మంచిది కాదు. Government is for activities. "Government is of the people, by the people and for the people." రాజ్యాంగంలో చెప్పిన ప్రకారంగానే యాక్ట్ చేస్తాము. ఆయన చాలా స్పీడ్‌గా, చాలా విస్తృత స్థాయిలో, హైపిచ్‌లో ఈవిధంగా విమర్శించటం కరెక్ట్ కాదు. దానికి నేను రిబటల్ చెప్పవలసిన అవసరం ఉన్నది. "Opposition of smother, opposition by sullness, opposition for liquidation."

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మీరైతే ఇది చెప్పొచ్చు.

శ్రీ వై. రామకృష్ణుడు: మీరు ఏవిధంగాపడితే ఆవిధంగా మాట్లాడి గవర్నమెంట్‌ను బద్నాం చేయాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. బాష ఒక్కరికే కాదు, బాష అందరికీ వచ్చు. ఆ భాషను మనం ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకు ఉపయోగించుకోవాలి. మీరు మాత్రమే మాట్లాడుతూ 'మేమే మాట్లాడతాము, మీరేమీ మాట్లాడకండి, మీకు రైట్ లేదు, మాకే అన్ని రైట్స్ ఉన్నాయి'' అని అనుకోవటం కరెక్ట్ కాదు. మీకు డిక్షనరీ ఎంత ఉపయోగపడుతుందో, మాకు కూడా అంతే డిక్షనరీ ఉపయోగపడుతుంది. అయితే మేము కొంత రిస్ట్రైంట్‌గా ఉండి దానిని ఉపయోగించుకునే పరిస్థితిలో ఉన్నామని గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: మాకు మైక్ ఉండదు, మీకు మైక్ ఉంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు: అదేవిధంగా సి.ఎస్.ఎస్. ఇన్‌ఫ్లేట్ చేశామని అంటున్నారు. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఒకచోట చూపించాము, ఒకచోట చూపించలేదు. బడ్జెట్ ఇన్ బ్రీఫ్ వచ్చేసరికి ప్లానింగ్ కమిషన్ ఫార్మాట్ వేరేగా ఉంటుంది. ప్లానింగ్ కమిషన్ ఫార్మాట్ ప్రకారం బడ్జెట్ ఇన్ బ్రీఫ్ తయారుచేస్తాము. మామూలుగా తయారుచేసే బడ్జెట్ మనం రెగ్యులర్ ఫార్మాట్‌లో తయారుచేస్తాము. ఒకచోట చూపించినట్లుగా ఉంటుంది, ఒకచోట చూపించనట్లుగా ఉంటుంది. మొత్తం ఓవరాల్‌గా సుమారు

రూ.13,000 కోట్లు పైన ఖర్చుపెడుతున్నామనేది గమనించాలి. ఆవిధంగా చేస్తున్నాము. తరువాత గవర్నర్స్ అడ్రస్‌కు, బడ్జెట్ స్పీచ్‌కు ఏదో కాంట్రడిక్షన్ వచ్చింది, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల విషయంలోకాంట్రడిక్షన్ వచ్చింది అన్నారు. There is no contradiction at all. అవన్నీ మేము క్లియర్‌గా పెట్టటం జరిగింది. దాంట్లో కొంత పోర్షన్ లోన్ ఉంటుంది, కొంత పోర్షన్ గవర్నమెంట్ ఫండింగ్ ఉంటుంది, కొంత పోర్షన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుండి వస్తుంది. ఇవన్నీ కూడా కాలిక్యులేట్ చేసి పెడతాము. ఎక్కడా కాంట్రడిక్షన్ ఉండదు, ఆ అనుమానమే అవసరం లేదు. ఒక రికార్డ్‌లో ఒకవిధంగా, మరొక రికార్డ్‌లో మరొకవిధంగా ఉండదు. ఫిగర్స్ ఒకచోట ఒకటి, మరొకచోట మరొకటి ఉన్నప్పటికీ ఓవరాల్‌గా స్కీమ్స్‌కు రూ.1200 కోట్లు ఏవిధంగా ఖర్చుపెడతామనేది ఫైనల్‌గా గవర్నర్స్ అడ్రస్‌లో చెప్పటం జరిగింది. స్కాలర్‌షిప్స్‌ను, పవర్‌సెక్టార్‌ను ప్లాన్‌లోకి తీసుకునిరావటం జరిగిందని విమర్శ చేశారు. లాస్ట్ ఇయర్‌నుండి స్కాలర్‌షిప్స్‌ను, అదేవిధంగా పవర్‌ను ప్లాన్ బడ్జెట్‌లోకి సకురావటం జరిగింది. హ్యూమన్ క్యాపిటల్ ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈనాడు స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. అదేవిధంగా పవర్ సెక్టార్‌కు సబ్సిడీ ఇస్తున్నాము. పవర్ సెక్టార్‌లో చాలా ఇన్‌వెస్ట్‌మెంట్ పెడుతున్నాము. ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్‌స్టేషన్లు మొదలైనవన్నీ చేస్తున్నాము. ఇదంతా subsidy for the development of the activity చేస్తున్నాము కాబట్టి దాని మీద కేంద్రప్రభుత్వంతో కూడా టేకప్ చేస్తున్నాము. సి.ఎ.జి. అబ్జక్ట్ చేసిన తరువాత కేంద్రప్రభుత్వంతో టేకప్ చేసి యూనిఫామ్ పాలసీగా చేయమని అడుగుతున్నాము. ఒకవేళ కేంద్రప్రభుత్వం ఒప్పుకోకపోతే అప్పుడు పాత సిస్టమ్‌కు వెళ్లాలా లేక ఏమి చేయాలనేది ఆలోచిస్తామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.
మ.3.40

అధ్యక్షా నరసింహయ్య గారు పస్తుతం ఇక్కడ లేరు. కాని ఆయన వరల్డ్ బ్యాంక్ కండిషనాలిటీస్ గురించి అడిగారు. వరల్డ్ బ్యాంక్ కండిషనాలిటీస్ ఏమీ లేవని లాస్ట్ సెషన్‌లో కూడా చెప్పాను. మనం ఒక స్కీమ్‌ను తయారు చేసి ఫండింగ్ కోసం వారికి పంపి ఫైనాన్స్ చేయండి అనే విధానంలో చేస్తున్నాము. వారికి వీలైతేనే ఫండింగ్ చేస్తున్నారు. మిగతా ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు, వరల్డ్ బ్యాంకుకు ఫండింగ్ విధానంలో కాని యావరేజ్ ఇంటరెస్ట్ విషయాలలో కాని మారటోరియం లాంటి other advantages ఉన్నాయి. మిగతా బ్యాంక్స్ నుండి తీసుకున్నట్లయితే తీసుకున్న రోజు నుండే నిబంధనలు అమలులోకి రావడం జరుగుతుంది. అందుచేత వరల్డ్ బ్యాంకు నుండి ఎటువంటి కండిషనాలిటీస్ లేకుండానే ఈ లోన్స్ తీసుకురావడం జరుగుతున్నది. వాటిని తీసుకువచ్చేది unproductive expenditure కోసం కాదని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా కొంతమంది గౌ.సభ్యులు లోకల్ బాడీస్ గురించి అడిగారు. వాటిని ఏవిధంగా strengthen చేయాలన్న అంశానికి సంబంధించిహోమ్ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో ఒక కేబినెట్ సబ్ కమిటి వేయడం జరిగింది. ఆ కమిటీ లోకల్ బాడీస్‌కు సంబంధించి నిధులు, విధుల గురించి సమగ్రంగా పరిశీలిస్తున్నది. జన్మభూమిలో ప్రతి గ్రామానికి సంబంధించి గ్రామసభలు నిర్వహించడం ద్వారా ఆ గ్రామ ప్రజలు, ఎలెక్టెడ్ మెంబర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మరియు దాదాపు 24 మంది ప్రభుత్వ అధికారులు హాజరై ఆ గ్రామం యొక్క సమస్యల గురించి తెలుసుకొని వాటికి సంబంధించి చేపట్టవలసిన వర్క్స్‌ను ఆ గ్రామసభల్లో నిర్ణయించడం జరుగుతుంది. గ్రామాలకు ఇంతకంటే గౌరవం ఏముంటుంది? మొత్తం ఆ గ్రామానికి సంబంధించి ఇంటిగ్రేటెడ్ సర్వీసుల గురించి కన్వర్‌జెంట్ గురించి అన్ని చర్యలు తీసుకోవడం కోసమే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి ఆ పనులన్నిటినీ చేయడానికిగ్రామ కార్యదర్శులను నియమించడం జరిగింది. ఇంతకంటే empowerment లోకల్ బాడీస్‌కు ఏంకావాలి? గ్రామాలు లోకల్‌బాడీస్ కాదా?అదేవిధంగా ఇతర లోకల్ బాడీస్ అయినటువంటి మండల్స్‌ను, జిల్లా పరిషత్తులను, మునిసిపాలిటీలను ఏవిధంగా strengthen చేయాలన్న విషయాల గురించి Cabinet Sub Committee work out చేస్తున్నది.

అదేవిధంగా voluntary teachersకు జీతాలు చెల్లించడం లేదని కొంతమంది చెప్పారు. ఆ విషయాన్ని పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది. రేవతీపతి గారు చక్కగా దాదాపు గంటపైగా మాట్లాడారు. ధర్మాన ప్రసాద రావు గారు కూడా చాలా విషయాలు చెప్పడం జరిగింది. ఎక్కువగా కథలు చెప్పారు. నేను కూడా వాటికి suitable replies చెప్పడం జరిగింది. వారు ఎలొకేషన్స్‌కు ఎక్స్‌పెండిచర్‌కు చాలా గ్యాప్ ఉందన్నారు. అదేవిధంగా పన్నులు పెంచి ప్రజలరక్తం పీల్చారన్నారు. విజన్-2020 గురించి, డెయిరీస్ గురించి, చేనేత కార్మికుల గురించి, ఆర్టిజాన్ సెక్షన్స్ గురించి ప్రస్తావించారు. కులవృత్తులపై ఆధారపడిన వారికి స్పెషల్ కేర్ తీసుకోవడం జరుగుతుంది. వారికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకున్నదీ ఆయా శాఖలకు సంబంధించిన డిమాండ్లను సంబంధిత సంక్షేమ శాఖలమంత్రులు ప్రవేశపెట్టినప్పుడు చెప్పడం జరుగుతుంది. సభ్యులు అప్పుడు వాటిపై మాట్లాడవచ్చు. విశాఖ వాటర్ గురించి కొంతమంది మాట్లాడారు. దానిపై ముఖ్యమంత్రి గారు ఇదివరకే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

నేను కూడా మొన్న అక్కడికి వెళ్లినప్పుడు పరిస్థితి మెరుగైందని అక్కడి ప్రజలు చెప్పారు. దానికి కావలసిననిర్ణయాలు తీసుకొని financial allocations కూడా చేయడం జరిగింది. అదేవిధంగా హౌసింగ్ గురించి ఇప్పటికి రెండుసార్లు చెప్పాను. గౌ.సభ్యులు అడిగిన పాయింట్స్‌కు స్థూలంగా జవాబు చెప్పాను. ఎవరూ అధైర్యపడనవసరం లేదు. ఈ రాష్ట్రాన్ని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో 2020 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. Thank you very much.

SRI K.R. SURESH REDDY: Sir, I compliment the Hon'ble Finance Minister for a record breaking reply. During the course of his reply the Hon'ble Finance Minister did make a mention about linking up the opposition parties with clouds. The Opposition is like thunder and lightening అనే మాట చెప్పారు. Definitely, the initiation and winding up by the Congress Party was like thunder and lightening. It sent shivers down to the Hon'ble Finance Minister. We are definitely in the limelight. We are shining after what happened in Himachal Pradesh and other results. But, let me caution the Hon'ble Finance Minister that clouds are looming large over their Government. To put in one word. వారు చెప్పిన ప్రకారం చూస్తే The growth rate of agriculture is (-) 6%.అగ్రికల్చర్ గ్రోత్ రేట్ మైనస్ సిక్స్ పర్సెంట్ వుంది. దాదాపు 70 శాతం మంది ఆధారపడిన వృత్తి మైనస్ సిక్స్‌లో నడుస్తుందంటే మీ పర్ఫార్మెన్స్ ఏవిధంగా వుందో ఒకసారి గమనించాలని కోరుతున్నాను.That itself, spells out the performance of this Government. సెకండ్ యాస్పెక్ట్‌లో అధ్యక్షా, వారి యొక్క పర్ఫార్మెన్స్ బడ్జెట్ గురించి చాలా చెప్పారు. దాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లి we have taken a lot of feed-back అన్నారు. మాది very transperant government అన్నారు. As far as debt is concerned the Finance Minister makes us to believe that nothing is wrong if the debt goes up అనే మాట కూడా చెప్పారు.I do not want to go into what is happening at the Central level because my limitations are only to the State. The kind of assets which we have created with those borrowings has been reflected in the CAG report. మీ పర్ఫార్మెన్స్ బడ్జెట్‌పై ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ పొందినట్లే CAG reportను కూడా ప్రజల ముందు పెట్టి ఫీడ్ బ్యాక్ పొందుతారా? మేము మీకు అధికారం అప్పగించినప్పుడు 11 వేల కోట్ల రూపాయలుమాత్రమేఅప్పులుండేవి. It was very comfortably placed in 1990-94 మీరు అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో అప్పులు తీసుకొచ్చారు.You have taken up a debt of almost Rs. 50,000 crores. అయినప్పటికీ మీ అసెట్స్ పడిపోయాయి. liabilities పెరిగాయి. అయినా ఫరవాలేదనే మాట చెప్పారు. ఇంత అప్పు తెచ్చినప్పటికీ ఈ రాష్ట్రంలో Farmers' suicides, weavers' suicides, starvation deaths and kidney sales are there. ఎన్నో రిఫార్మ్స్ తెచ్చామని మీరు చెబుతున్నప్పటికీ ఇటువంటివి జరిగాయంటే there is something wrong with your reforms అని మీరు గమనించాలి. Another important aspect what the Finance Minister, while replying, said is about debt swaping. సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రస్తుతం వస్తున్న సెంట్రల్ ఫండ్స్ వల్ల మేము

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నామని కూడా చెప్పారు. రీజనల్ పార్టీస్ అధికారంలో వున్న చోట అవి జాతీయతా భావంతో వ్యవహరించవు కాబట్టి ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు వస్తాయని మేము మొదటి నుండి చెబుతూనే వున్నాము. ఈ విషయాన్ని వారి జవాబులో ఒప్పుకున్నారు. అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు తక్కువ వడ్డీకి అప్పులు తీసుకురావడం వల్ల ఎన్నో సేవింగ్స్ వస్తున్నాయని చెప్పారు. అలా వచ్చిన సేవింగ్స్‌తో వెనుకబడిన ప్రాంతాలలోని ఫార్మర్స్‌కు, వీవర్స్‌కు, ఫిషర్‌మెన్‌కు ఏదైనా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడతారా? అదేవిధంగా వీకర్ సెక్షన్ హౌసింగ్ క్రింద ఈ సంవత్సరం ఎన్ని ఇళ్లు కట్టిస్తారో చెప్పాలని కూడా మంత్రి గారిని కోరుతున్నాను.

మ. 3.50

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఇరిగేషన్ డిపార్టుమెంటులో మనకు ఇప్పుడు తక్కువ ఫండ్స్ వున్నాయి కాబట్టి అన్ని ప్రాజెక్టులను ఒకేసారి తీసుకోలేకపోతున్నామని చెప్పారు. Alternate mode of system ను ఆలోచన చేయమని మా పార్టీ నుంచి సజెస్ట్ చేశాము. అంటే చిన్నచిన్న ఇరిగేషన్స్ ప్రాజెక్టులను, ప్రాజెక్టుల విషయంలో రైతులను భాగస్వాములను చేయడం, అదే విధంగా ఇంకా ఎవరైనా భాగస్వాములైతే వారిని చేసి వాటిని టేకప్ చేసే దిశలో ఆలోచన చేయాలని గత బడ్జెటు సమావేశాల సందర్భంగా కూడా మేము చెప్పడం జరిగింది. ఈసారి కూడా మాపార్టీ తరపున దాన్ని రెయిజ్ చేశాం, కాని ప్రభుత్వం నుంచి దానిపై ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. అదే రకంగా ఫిషరీస్‌కు సంబంధించి machanised boats విషయంలో డీజిల్, ఆయిల్ పైన సేల్స్ ట్యాక్స్ exemption అడిగాము. అదే విధంగా poultry forms విషయం కూడా చెప్పాం . వీటి మీద కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. సీనియర్ సిటిజన్స్ గురించి, రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు డి.ఏ. ఇచ్చే విషయం గురించి గవర్నర్స్ స్పీచ్‌పై మాట్లాడినపుడు రెయిజ్ చేశాం . దాని విషయంలో కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. అనవసరమైన ఖర్చు, గవర్నమెంటు యొక్క ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకోమని చాలాసార్లు రెయిజ్ చేశాం . ఉదాహరణకు మా దగ్గర మలక్‌పేటలోని దబీల్‌పురాలో ఒకే కాంపౌండులో నాలుగు హాస్పిటల్స్ వున్నాయి. ఒక్కొక్క రూములో ఒక్కొక్క హాస్పిటల్ వుంది. దాంట్లో ఒక స్వీపర్, ఒక అటెండర్ ఈవిధంగా ఎనిమిది మంది పని చేస్తున్నారు. ఈ రకమైన wasteful expenditure ను తగ్గించాలి, తగ్గించాలని అనేకసార్లు చెప్పాము. ప్రభుత్వపరంగా దాన్ని తగ్గించడానికి ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. అథవా మాదగ్గర వున్న మున్సిపాలిటీలకు వద్దంటే ఎంప్లాయిస్‌ను పంపిస్తున్నారు. ఈ విషయం గురించి ఇంతకుముందు ముఖ్యమంత్రిగార్కి కూడా లెటర్స్ వ్రాశాను. మాకు ఇంజినీర్స్ వున్నారు, వద్దనని చెబుతున్నా ఇంజినీర్స్‌ను పంపిస్తున్నారు, చీఫ్ ఇంజినీర్లను కూడా వేస్తున్నారు. మాదగ్గర టౌన్ ప్లానింగ్ అధికారులున్నారు, వద్దని చెబుతుంటే వినకుండా మేము వేస్తాం, పంపిస్తున్నాం, తీసుకోండని అంటున్నారు. Is it not a wasteful expenditure? ఒక రూములో ఒక డాక్టర్, కాంపౌండర్ ఈవిధంగా ఎనిమిది మంది పని చేస్తున్నారు. ఎందుకండీ ఇంతమంది? ఒక్క కాంపౌండులో ఒకే రకమైన రెండు హాస్పిటల్స్ యొక్క అవసరం ఏమిటి? మాదగ్గర డబీల్‌పురాలో సిటీ నుంచి టి.బి. హాస్పిటల్, రంగారెడ్డి నుంచి టి.బి. హాస్పిటల్, అదే రకంగా మున్సిపల్ హాస్పిటల్, సెంట్రల్ హాస్పిటల్ ఈ నాలుగూ ఒకే కాంపౌండులో వున్నాయి. వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించవలసిన అవసరం వుంది. ఎంక్వైరీస్, సజెషన్స్, కన్సల్టెన్సీలను పెట్టుకుంటున్నామన్నారు. ఒక క్లాసిక్ కేసు క్రింద గడ్డి అన్నారం మున్సిపాలిటీలో ఏవిధంగా వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ జరిగిందో చెప్పాం . కన్సల్టెన్సీ క్రింద రూ. 5.5 లక్షలు ఖర్చు పెట్టాం . ఇంద్రసేనారెడ్డిగారూ, మీరు చెబుతున్నది తప్పని అయినా చెప్పండి, లేదా చర్యలు తీసుకుంటామనైనా చెప్పండి. మూడు సంవత్సరాల నుంచి రూ. 3కోట్లు బ్యాంకుల్లో పెట్టుకున్నాం . డ్రెయిన్ గురించి టెక్నికల్ శాంక్షన్ ఇవ్వమని అడిగాం . డిపార్టుమెంటు వాళ్లు టెక్నికల్ శాంక్షన్ ఇచ్చారు. అయితే ఆ టెక్నికల్ శాంక్షన్ బాగాలేదని చెప్పి కన్సల్టెన్సీ కి పోమని చెప్పారు. కన్సల్టెన్సీకి రూ. 5.5 లక్షలు పే చేశాము. టెక్నికల్ శాంక్షన్ గురించి హౌస్‌లో రెయిజ్ చేసిన తర్వాతే నిన్ననో, మొన్ననో టెక్నికల్ శాంక్షన్ ఇచ్చారు. అయితే పనిని ఎవరు చేయాలన్నది పెండింగులో వున్నది. డబ్బులున్నాయి గాని ప్రజలకు సర్వీసు చేయలేకపోతున్నాం . ఎన్నో పాజిటివ్ సజెషన్స్ ఇచ్చాం, రిప్లై వస్తుందని ఆశించాం కాని రాలేదు . కనీసం ఇప్పుడైనా చెప్పాలి. కేంద్రంలో చేసిన 73,74 వరాజ్యాంగ సవరణల ప్రకారం స్థానిక సంస్థలకు నిధులు, విధులు ట్రాన్స్ ఫర్ చేయాలని కోరాము.

మేము జన్మభూమికి పంపించాం, అక్కడ అధికారులందరూ వున్నారు, 24 డిపార్టుమెంట్లను చర్చిస్తారని చెప్పడం కరెక్ట్ కాదు. అక్కడ వున్న సర్పంచ్‌కు అన్ని పవర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలి. నిధులు, విధులను ఆవిధంగానే ట్రాన్స్‌ఫర్ చేయండి. అధికారులు అక్కడికి వెళ్లి డిస్‌కస్ చేసి రాగానే ట్రాన్స్‌ఫర్ అయిపోయిందంటే మంచిది కాదు. దీని విషయంలో పాజిటివ్‌గా స్పందించాలని ఆశిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఆర్థికశాఖా మంత్రిగారు సుదీర్ఘమైన జవాబు చెప్పినప్పటికీ మేము ప్రత్యేకంగా అడిగిన అంశాలకు సంబంధించి మాత్రం ఎక్కడా సమాధానం చెప్పలేదు. ఇరిగేషన్‌కు ప్రాధాన్యత పెరిగిందని వారు చెప్పారు. మేము ఇచ్చిన ఫిగర్స్ బట్టే ఇరిగేషన్ పెరిగిందని చెబుతున్నానన్నారు. మా సొంత కవిత్వం చెబితే మీరు వింటారా? మీ లెక్కల ప్రకారమే చూస్తే 1989-90 లో వున్నటువంటి సేద్యానికి 2000-2001 లో వుండే సేద్యాన్ని పోల్చి చూసినపుడు, 2000-2001 నాటికి సుమారుగా మూడు లక్షల హెక్టార్ల ఇరిగేషన్ తగ్గిపోయింది. చేస్తున్నాం, చేస్తున్నాం, ఇరిగేషన్ పెరిగిందని అంటున్నారు, ఎక్కడ పెరిగింది? ఎంత పెరిగిందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ హార్టికల్చర్ గురించి ఎంతో చెప్పారు. ఈ ఫ్రెష్ ఫ్రూట్స్ ఉత్పత్తికి సంబంధించి 2000-2001 లో 4,65,351 మెట్రిక్ టన్నులు వుంది. 2001-2002 కు వచ్చే సరికి అది తగ్గిపోయి 4,30,351 మెట్రిక్ టన్నులకు వచ్చింది. కూరగాయల పరిస్థితి కూడా అంతే. 2000-2001 లో 31,47,660 మెట్రిక్ టన్నులు కాగా, 2001-2002 లో 28,38,017 మెట్రిక్ టన్నులకు తగ్గిపోయింది.

మన ఆస్తులు పెరిగాయని అంటున్నారు. గత సంవత్సరం రూ. 25వేల కోట్ల ఆస్తులుంటే అవి ఈ సంవత్సరానికి వచ్చేసరికి రూ. 20వేల కోట్లకు వచ్చాయి. దాపరికమేమీ లేదు, అంతా అమ్మే కార్యక్రమాలేనని చెబుతున్నారు. దానికి ధన్యవాదాలు చెబుతున్నాం . పవర్ సర్‌ప్లస్ వుందని చెప్పారు. మనకి తెలిసిందే, అందరూ దాని ఎఫెక్ట్‌ను అనుభవిస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించి పవర్ లేదు, రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారంటే, లేదు హైడల్ కంప్లీట్‌గా పడిపోయింది, ఇవ్వడానికి నీలు లేదు, ఏప్రిల్ తర్వాత పూర్తిగా బంద్ చేస్తామంటున్నారు. పరిస్థితి ఎటువైపు పోతోంది? అప్పు క్రింద తెచ్చిన డబ్బు లను సక్రమంగా ఖర్చు పెట్టలేదు. మీరు చెబుతున్న సర్‌ప్లస్ ప్రజలకు ఉపయోగపడే సర్‌ప్లసా? లేక పేపర్ మీద ఉపయోగపడే సర్‌ప్లసా? దాని గురించి చెప్పాలి.

టూరిజానికి సంబంధించి మొత్తం అభివృద్ధి చేసే దిశలో ముందుకు పోతున్నాం, మేము ఈ బడ్జెటు ఎలోకేషన్స్ చూపించాం కాబట్టి బయట నుంచి రూ. 1300 కోట్ల పైచిలుకు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. దేవతా వస్త్రాల పెట్టుబడా లేకపోతే వాస్తవంగా ప్రజలకు ఉపాధి, ఆదాయం పెంచే పెట్టుబడా? ఈవిషయం చెప్పమంటే చెప్పే పరిస్థితుల్లో వాళ్లు లేరు. స్వర్ణాంధ్రవైపు పోతున్నాం, వేరే ఆంధ్ర కానేకాదు అంటున్నారు. సంతోషం . స్వర్ణాంధ్ర అయితే సంతోషించే వాళ్లం, గోల్డెన్ ఆంధ్ర అయితే బాగుంటుంది, కాని రోల్డ్ గోల్డ్ ఆంధ్ర అవుతోంది. రోజురోజుకు పెట్టుబడులు తగ్గిపోతున్నాయి. వాస్తవిక పరిస్థితులను ఆలోచించాలి. ఏదేమైనా కనీస అవసరాలు తీర్చడంలో, విద్య, వైద్యం, కనీస పని కల్పించడంలో మనం విఫలమవుతున్నాం . వీటికి సంబంధించి ఆర్థిక మంత్రిగారు ఏవైనా సూచనలు చేస్తారనుకుంటే అవి రాలేదు.

సా. 4.00

వృత్తిదారులకు సంబంధించి ఆదుకుంటామని చెప్పి అన్నారు. మరి ఆ వృత్తిదారులను ఆదుకోవడానికి పెట్టినటువంటి అమౌంట్ ఏ విధంగా ఖర్చు పెట్టారు. అది ఎక్కడా కనిపించడం లేదు. మేము ఒక్కటే అడుగుతున్నాము. మేము బయట వేసాము బడ్జెట్ అని చెబుతున్నారు. ఎన్ని సూచనలు వచ్చాయి. ఎన్ని సూచనలను మీరు పరిగణనలోకి తీసుకుంటున్నారని చెప్పమంటున్నాను. మేము ముందే చెప్పాము. మీ మెటీరియల్‌కి సంబంధించి కనీసం information ఇవ్వమని చెబితే ఇవ్వలేదు.

ఈ economic survey కి సంబంధించి ముందు విడుదల చేయడంలో ఏమి ఇబ్బంది వచ్చింది బడ్జెట్‌ను బయట వేసిన వాళ్లు కదా, మీరు దీనిని కూడా బయట వేసి వుంటే ఇంకా ఎక్కువ సలహాలు ఇచ్చేవారు కదా. అందుకే ఈ విషయాలన్నిటిని ఆశించిన మేరకు వాస్తవంగా వున్న పరిస్థితిని ఇంత మంది మాట్లాడిన తరువాత కూడా ఆ ర్థిక మంత్రి గారు ఏదో పద్ధతిలో సమాధానం చెప్పి ప్రజలకు అసంతృప్తి కలిగే విధంగా ప్రజలకు మేలు కలిగేలా ఉంటుంది అనుకుంటే ప్రజల ఆశలన్నీ అడియాశలు చేశారు. ఇప్పటికైనా, సరే మీరు చేస్తునటువంటి దానికి ప్రధానమైన వ్యవసాయ రంగం మునిగిన విషయం మరచిపోతున్నారా. 80వ దశకంలో 6% పెట్టుబడులు వున్నాయి. 90 వ దశకానికి వచ్చేసరికి 1.5% కి పడిపోయాయి. ఇది వాస్తవం కాదా చెప్పండి? ఇకపోతే వడ్డీకి సంబంధించి చెబుతున్నాను. వ్యవసాయానికి సంబంధించినటువంటి పంట రుణాల వడ్డీ విషయంలో పార్లమెంట్‌లో ప్రధాన మంత్రి గారు ప్రకటించారు. 20% మొత్తాన్ని మొత్తంగా ఇస్తునట్లుగా చెప్పారు. ఇది నిజమేమో అనుకున్నాము. మరి అది total గా పోయి 20% అ యినది. పోయినసారి మీరు 5% rebate ఇచ్చారు. పన్నెండు రూపాయలు నెలకు వంద ఒక్కింటికీ అయితే అయిదు రూపాయలు ఇస్తూ ఏడు రూపాయలు ఇవ్వండి అన్నారు. ఈసారి రెండు రూపాయల యాభై పైసలు అయింది. ఆఖరికి ఉప ప్రధాని గారు ఇక్కడికి వచ్చినప్పుడు చెప్పారు. మమ్ములని ఏ రాష్ట్రం అడగలేదు , అందుకోసమని చెప్పి మేము ఇవ్వలేకపోతున్నామని చెప్పారు. ఒక రెండు మూడు వందల కోట్ల రూపాయలు రాష్ట్రానికి సంబంధించి వచ్చాయి. మరి దాని విషయంలో ఎందుకు మీరు నిమ్మకు నీరెత్తినట్లుగా వున్నారు? దొంగకు తేలు కరిస్తే కదలకుండా వున్నట్లుగా వున్నారు. మీకు ఏ ఇబ్బంది వుంది. ఒక వైపు నుంచి సాక్షాత్తుగా ఉపప్రధాని గారు చెబుతున్నారు. మమ్ములను ఎవరూ అడగలేదని అన్నారు. ఎందుకు అడగరూ? ఎందుకు ఈ విషయంలో మాట్లాడరని తమరిని కోరుతున్నాను. వ్యవసాయం కార్మికులను వలసలకు పోకుంటా ఆదుకుంటామని చెప్పారు. మీరు ఏ రకంగా ఆదుకున్నారు? ఈ విషయంలో స్పష్టమైన సమాధానం చెప్పలేదు. అప్పులు తెచ్చుకుంటూ మేము పైకి వెళ్తున్నామని చెప్పారు. ఆ రాష్ట్రం, ఈ రాష్ట్రం అని ఏ రాష్ట్రం గురించి మీరు మాట్లాడవద్దు. మనము అంతా ఈ రాష్ట్ర ప్రజలతో ఎన్నుకోబడి ఈ రాష్ట్రంలో ప్రజల సమస్యల గురించి ఇక్కడ మన అసెంబ్లీలో చర్చించుకుంటున్నాము. బయట రాష్ట్రాల గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు మనము మాట్లాడుదాము. బయట రాష్ట్రాల కంటే మేమైనా తక్కువా అని చెపుతున్నారు. మనగురించి మాట్లాడమంటే బయట రాష్ట్రాల గురించి మాట్లాడేటువంటి పరిస్థితి వుంది. ఇది చాలా బాధాకరం . ఈ విషయాలను ఇప్పటికైనా సరే ఆర్థిక మంత్రి గారు తెలియజేయవలసిందిగా తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, నాకు ఆ ర్థిక మంత్రి గారంటే చాలా గౌరవం వుంది. అయితే వారు చెప్పినటువంటి విషయాల గురించి నేను మాట్లాడదలచుకున్నాను. వారు కొన్ని విషయాలు చెప్పిన తరువాత సభా సాంప్రదాయాల గురించి చెప్పారు. ఆ పాయింట్ గురించి చెబుతాను. ఆర్థిక మంత్రి గారు మాట్లాడుతూ, user charges విషయంలో ఎవరైనా టూరిస్ట్ గాని, ఎవరైనా లైసెన్స్ లేకుండా వెళ్లినట్లయితే వారు ఫైన్ కట్టవలసిన అవసరం వుంది అని చెప్పారు. మనము చాలా appreciate చేయాలి. ఎందుకంటే ఈ police department మీద వారికి అమితమైన ప్రేమ వుంది. user charges మనం ఎవరైనా పొరపాటు చేస్తే కలెక్ట్ చేయాలని అన్నారు. ఇది ఒక మంచి కాన్సెప్ట కాబట్టి ఈ సందర్భంలో అభినందించవలసిన అవసరం ఎంతైనా వుంది. అయితే వారిని అభినందిస్తూ, at the same time నేను ఒకటి అడగదలచుకున్నాను. మీరు ఈ మధ్యకాలంలో వరంగల్‌లో వరంగల్ డిక్లరేషన్ అనేటువంటి కార్యక్రమం మీరు చేశారు. Large scale లో police department ని మీరు వాడుకున్నారు. మీరు user charge క్రింద మీరు ఎకత డబ్బు కట్టారు? నేను తమరి ద్వారా అడుగుతున్నాను. హోం మినిస్టర్ గారు కూడా ఈ హౌజ్ లో వున్నారు. దయచేసి హోం మినిస్టరు గారు చెప్పాలని అడుగుతున్నాను. రెండవది మేము చాలా పొరపాట్లు చేస్తునామన్నారు. కొన్ని సంధర్భాల్లో girl child programme క్రింద పుట్టిన ప్రతి బిడ్డకు అయిదు వేల రూపాయలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటను మేము నిజంగా తప్పుపట్టినందుకు మాకు కూడా చాలా బాధాకరంగా వుంది. కాని వాళ్లు actual గా ఇచ్చింది పదివేల రూపాయలు. ఇవి ఏ

విధంగా ఇస్తారంటే World Bank ద్వారా తీసుకొచ్చి నటువంటి అప్పులు . పుట్టిన ప్రతి బిడ్డ పది వేల రూపాయల ప్పు రూపంలో చెల్లిస్తుంది. అది మీరు ఇచ్చినది.

(Interruptions)

It is left to you. Now you have to tell your people. This is the behaviour of your members. నేను ఇంకొకటి అడుగుతున్నాను. అయితే సభా సాంప్రదాయాల విషయంలో గౌరవ మంత్రి గారు చెప్పారు. కాబట్టి with due respects to him-- నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. Opposition లో వున్నప్పుడు ఎన్ని సందర్భాలలో పోడియం దగ్గర ,పెద్ద పెద్ద నాయకులు ఎవరైతే ఈరోజు వున్నారో, మనకు ఎవరైతే నీతులు చెపుతున్నారో వాళ్లు పోడియం దగ్గర కూర్చొని స్పీకరు గారిని కొట్టినంత పని చేశారు if I am not wrong, subject to correction. నేను ఒక వేళ పొరపాటు చెబితే ఈ సభ ముందు అపాలజీ చెబుతున్నాను. ఈ యొక్క సభలో మార్షల్స్ ద్వారా గెంటేసే దాకా బయటకు వెళ్లినటువంటి సంధర్భాలు చాలా వున్నాయి. ఎప్పుడూ, కూడా మార్షల్స్ పర్సనల్‌గా వచ్చి వారిని లిఫ్ట్ చేసే దాకా బయటకి పోలేదు. మరి ఏ సాంప్రదాయం ప్రకారం వారు చేసేవారు? అని నేను అడుగుతున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : ఫైనాన్స్ దాని మీద క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ డి. నాగేందర్ : వారు సభా సాంప్రదాయాలు నేర్చుకోమన్నారు. నేర్చుకోవాలి కదండి. వారిని చూసైనా మేము నేర్చుకుంటాము. అయితే నేను ఒక్కటే కోరుతున్నాను. ఏదైతే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇంజనేరింగ్, మెడికల్ కాలేజీలు వేము ఇచ్చినప్పుఖు ఎంత రాద్ధాంతం చేశారు మీరు. నిన్న చెప్పారు, మెడికల్ మినిస్టర్ గారు 23 ఇంజనేరింగ్, మెడికల్ కాలేజీలు ఇస్తారంట. నేను తేజా టీవీలో చూసినప్పుడు జరిగింది. అయితే eradication of corruption గురించి చెప్పారు. ఇదే సభలో ఒక క్వశ్చిన్ వచ్చినప్పుడు ఈ ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్‌లో large scale corruption జరుగుతుందని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తే మీరు ఏమి చేశారు. ఈనాడు పేపర్‌లో నిన్న ఇంత పెద్ద ఆర్టికల్ వచ్చింది. ENC లో దరుగుతున్నటువంటి రాద్ధాంతం గురించి ముఖ్యమంత్రి గారు నిన్న react అయి దాని మీద enquiry చేయమన్నారు. మేమ ఒర రోజు ముందే సభ దృష్టికి తీసుకొచ్చాము. ఏదైతే సభ దృష్టికి constructive suggestions మేము సభ దృష్టికి తీసుకొని వస్తే అప్పుడు మీరు చెప్పండి. కాని ఏదైనా మేము మాట్లాడితే రన్నింగ్ కామెంట్రీ అని అంటున్నారు. మీరు sportsman spirit లో తీసుకోవాలి. మీరు ట్రెజరీ బెంచ్‌లో వున్నారు. ఏదైనా కామెంట్ పాస్ అయినా కూడా కామెంట్‌ని కూడా మీరు కాన్ఫిడెన్స్ తీసుకొని ఏదైనా పొరపాటు చేస్తే మీరు పొరపాటు చేశారని చెప్పాలి. అంతేకాని, మైక్ చేతిలో వుంది కదా అని ఇష్టం వచ్చి నట్లు మాట్లాడం మంచిది కాదు. This is very unfortunate. This is not good on your part. నేను ఒకటి కోరుతున్నాను. ఏదైతే, మీరు చెప్పినటువంటి మాటలు వున్నాయో, ఫైనాన్స్ మినిస్టర్ గారు హైదరాబాదు సిటీకి సంబంధించినటువంటి డ్రింకింగ్ వాటర్ వాటర్ విషయంలో వంద కోట్ల రూపాయలు లాస్ట్ ఇయర్ కూడా పెట్టారు. మీరు ఎంత డబ్బు రిలీజ్ చేశారు. కేవలం ఇరవై కోట్ల రూపాయలు చేశారు. ఫైనాన్స్ సెక్రటరీ గారు కూడా ఇక్కడే వున్నారు ఛాంబర్స్‌లో కూర్చొని వున్నారు. కావాలంటే వారిని అడగండి . ఫైనాన్స్ మినిస్టర్ గారి దగ్గర రిపోర్ట్ వుంది. మీరు తెప్పించుకొని చూడండి ఇరవై కోట్ల రూపాయలు ఎంత కాలం అని అడిగితే మీరు మమ్మల్ని మభ్య పెడుతున్నారు. ఈ రకమైన స్టేట్‌మెంట్స్ ఇచ్చి అంకెల గారడీగా చెస్తున్నారు కాని ప్రాక్టికల్‌గా మీరు ఏమి చేయడం లేదు.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు మాట్లాడినప్పుడు నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతారు అనుకున్నాను. కాని చాలా వాటిలో రిప్లై రాలేదు. దయచేసి చెప్పాలని అడుగుతున్నాను. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయం ముప్పై శాతం వుందని గౌరవ ఆర్థిక మంత్రి గారు చెప్పారు. మరియు ఈ రాష్ట్రంలో వున్నటువంటి డెబ్బది శాతం

జనాభాకు భోజనం పెట్టునటువంటిది వ్యవసాయ శాఖ అనిచెప్పారు. అటువంటి శాఖకు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నిధులు తక్కువ కేటాయించడం జరిగింది. అది ఏమైనా ఎక్కువ చేస్తారా? గవర్నర్ గారి ప్రసంగంలో బిందు సేద్యానికి పన్నెండు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. అది వంద కోట్లకు కుదించారు. దీనిని తగ్గించవలసిన అవసరం ఏమిటని అడుగుతున్నాను.

సా.4.10

అదేవిధంగా మన పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, కేరళలో ఎస్.సి., ఎస్.టి. లలో అక్షరాస్యతా శాతం మనకంటే ఎక్కువగా ఉంది. ఇక్కడ అక్షరాస్యతను పెంపొందించడానికి ఏం చర్యలు తీసుకొంటున్నారు.

ఇక మన రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి. లకు జీవన్‌ధార పథకం క్రింద మంజూరైన బావులలో సుమారు 50 వేల బావులకు విద్యుత్ కనక్షన్లు లేవు. దానివల్ల అవి నిరుపయోగంగా ఉన్నాయి. అంతేకాకుండా కరెంటు సరఫరా వున్న బావుల విషయం తీసుకొన్నా ప్రభుత్వం 9 గంటలపాటు కరెంట్ సరఫరా చేస్తామని చెప్పినా సక్రమంగా సరఫరా చేయకపోవడంవల్ల పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారు. కరెంట్ సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదు.ఇప్పటికైనా వారికి సక్రమంగా కరెంట్‌ను సప్లయి చేస్తారా?

అదేవిధంగా రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ ఖాళీలు 50 వేలు ఉన్నాయి, ఇక ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్‌ను అమలుచేయవలసిన అవసరం ఉంది. ఖాళీలను ఎప్పటివరకు భర్తీ చేస్తారో దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో రైతులకు 4 సంవత్సరాల క్రితం హెచ్.పి.కి రూ.1100 , 3 హెచ్.పి.కి రూ.3300 , 5 హెచ్.పి.కి రూ. 5500 ల చొప్పున రెండు లక్షల మంది రైతులు సుమారు వంద కోట్ల రూపాయలు కట్టివున్నారు. అయినా ఇప్పటికీ విద్యుత్ కనక్షన్స్‌కోసం వారికి పోల్స్‌గానీ, వైర్స్‌గానీ ఇవ్వలేదు. ఎప్పటివరకు వారికి పోల్స్, వైర్స్, తదితర మెటీరియల్ ఇచ్చి వాళ్లకు కనక్షన్స్ ఇస్తారో దయచేసి చెప్పాలి, ఎప్పటివరకు రెగ్యులరైజ్ చేస్తారో చెప్పాలి. ప్రతి సంవత్సరంపా మీరు చెపుతూనే ఉన్నారు, కాని వారికి విద్యుత్ కనక్షన్లు ఇవ్వడంలేదు.

అదేవిధంగా రాష్ట్రంలో తెల్లకార్డ్ తీసుకొని వాటి స్థానంలో కూపన్స్ ఇస్తామన్నారు. ఈ రాష్ట్రంలో తెల్లకార్డ్ హోల్డర్స్ 10 లక్షల మంది ఉన్నారు, వారికి కూపన్స్ ఇవ్వలేదు. ఉదాహరణకు నా నియోజకవర్గంలోనే తెల్లకార్డ్స్ కలిగిన పేదలు 4000 మంది ఉన్నారు, వారెవరికీ తెల్లకార్డ్స్ స్థానంలో కూపన్లు ఇవ్వలేదు. ఈరకంగా రాష్ట్రంలో 10 లక్షల మందికి ఇవ్వలేదు. వారికి ఎప్పటివరకు కూపన్స్ ఇస్తారో చెప్పవలసిన అవసరం ఉంది. అదేవిధంగా 1980వ సంవత్సరంనుంచి గిరిజన విద్యార్థులకు – బ్రైట్ స్టూడెంట్స్‌కు బెస్ట్ ఎవలబుల్ స్కూల్ స్కీమ్ ఉంటే గత సంవత్సరం మీరు ఎత్తివేసారు. ఎందుకు ఈ స్కీమ్‌ను ఎత్తివేసారు? ఈ రాష్ట్రంలోని గిరిజన పిల్లలందరూ విద్యావంతులైపోయారా? ఈ స్కీమును కొనసాగిస్తారా అని అడుగుతున్నాను. అదేవిధంగా 18వ విడత జన్మభూమిలో లక్షలాది మంది పేదలు, వృద్ధులు ఓల్డ్ ఏజ్ పెన్షన్స్‌కోసం
దరఖాస్తులు చేసుకొన్నారు. వారికి ఇప్పటివరకు పెన్షన్లు మంజూరు చేయలేదు. ఇప్పుడైనా మంజూరు చేస్తారా లేదా? పెన్షన్ల కొరకు ఎందరు దరఖాస్తు చేసుకొన్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు దాదాపు నాలుగు గంటలసేపు ఈ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకొనడానికి , తప్పులను కప్పిపుచ్చుకొనడానికి అవస్థలు పడి పాపం సొమ్మసిల్లిపోయాడు. ఎమ్టీ వెసల్స్ మేక్ మచ్ నాయిస్ అన్నట్టుగా ఆర్థిక మంత్రిగారు నాలుగు గంటల సేపు మాట్లాడినా చివరకు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోలేక చాలా అవస్థపడ్డారు. వారు మేక విషయం బయటపెట్టారు, కాని పిల్లి లోపలికి వచ్చింది, సభలోకి ఇప్పుడే వచ్చి పోయింది. నేను మీద్వారా

ఆర్థిక మంత్రిగారిని అడిగేది ఏమిటంటే మీరు 294 మంది శాసన సభ్యులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొనడానికి తయారుగా ఉన్నారా లేదా? ఈవేళ ముఖ్యమంత్రిగారు తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏలతో ముఖాముఖికి కూర్చుంటున్నారు. ..

( ''షేమ్'' ''షేమ్'' అని కాంగ్రెస్ పక్ష సభ్యులనుంచి )

అధ్యక్షా, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు....

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రఘువీరారెడ్డిగారూ, చాలా చెప్పుకోవచ్చు కాని సబ్జక్ట్‌గురించి మాట్లాడండి. క్లారిఫికేషన్స్‌కు కూడా ఇంత సమయం తీసుకొంటే ఎట్లా? ఏమైనా క్లారిఫికేషన్స్ ఉంటే అడగండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మేము అనుకొంటున్నాం, నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అని మేము అనుకొంటున్నాం, తెలుగుదేశం పార్టీకి కాదు. మేము చాలా మంది ముఖ్యమంత్రులను చూసాం, చెన్నారెడ్డిగారుగాని, జనార్ధన్‌రెడ్డిగారుగాని, విజయభాస్కర్‌రెడ్డిగారు గాని ఎం .ఎల్.ఏ. లతో సమీక్ష చేస్తే అధికారులను కూర్చోబెట్టి పార్టీ రహితంగా జిల్లాలవారీగా అందరు ఎం .ఎల్.ఏ.లతో సమావేశమై సమస్యలను పరిష్కారం చేసినటువంటి పద్ధతిని మేము చూసాం . లాస్ట్ ఇయర్ కూడా ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేసినప్పుడు ఈ సభలో మేము రిక్వెస్ట్ చేసాం, స్పీకర్‌గారిని కూడా అడిగాం, ప్లీ కం టు అవర్ రెస్క్యూ అన్నాం . అయితే ముఖ్యమంత్రిగారి ఆలోచనలో ఏమాత్రం మార్పు రాలేదు. ముఖ్యమంత్రిగారు లాస్ట్ టైం అన్నారు, కాంగ్రెస్‌వారు కూడా వస్తే రావచ్చు, రిప్రజెంటేషన్స్ ఇవ్వవచ్చు అన్నారు. అది నిరంతరం జరిగే ప్రక్రియ. అయితే మేము అనేది ఏమిటంటే ముఖ్యమంత్రిగారు ఈరోజునుంచి ప్రత్యేక కార్యక్రమం పెట్టుకొన్నారు. అసెంబ్లీలో పెట్టుకొంటే విమర్శ వస్తుందేమో అని ఇంట్లో పెట్టుకొన్నారు. నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నా, మీకు ఆ ఫీలింగ్ ఉందేమో కాని మాకు ఆ ఫీలింగ్ లేదు. మమ్ముల్ని పిలవండి, మేము ఇంటికి వస్తాం . మీరు ఈరోజున నియోజకవర్గానికి 10 సమస్యలు ఐడెంటిఫై చేయమన్నారు. 90 మంది కాంగ్రెస్ ఎంఎల్ఏలు వున్న చోట, బిజెపి ఎంఎల్ఏలు ఉన్నచోట, సిపిఎం ఎంఎల్ఏలు ఉన్నచోట, మజ్లిస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌లు ఉన్నచోట వారినుంచి ప్రతిపాదనలను తీసుకొంటామన్నారు, ఆయా కలక్టర్లను పిలుస్తామన్నారు, మీ మంత్రుల ఇండ్లలో మీటింగ్స్ పెడతామన్నారు. కాని ఇప్పుడు ఈవిధంగా చేయడం న్యాయమా? కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏలు ఉన్నచోట ప్రజలు టాక్స్‌లు కట్టడంలేదా దయచేసి ఆలోచన చేయమని అడుగుతున్నాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సబ్జక్ట్‌కు రండి....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : వారు ఇంత ఇంపేషెన్స్‌గా ఉంటే ఎట్లా? ఇందాకా ఫైనాన్స్ మినిస్టర్‌గారు ఒక విషయం చెప్పారు. నాబార్డ్ క్రింద 9 వేల పనులు చేసామంటున్నారు. 57 వేల కోట్ల రూపాయల అప్పులగురించి వదలివేయండి, కాని నాబార్డ్ నిధులతో 9 వేల పనులు చేసామని మీరు అంటున్నారు కదా? అంటే యావరేజ్‌న నియోజకవర్గానికి 30 పనులు రావాలి. నేను అడుగుతున్నాను – ఐ యామ్ గోయింగ్ ఆన్ రికార్డ్ – నా నియోజకవర్గంలో నాబార్డ్ క్రింద మూడుకు మించి పనులు చేయలేదు. What is your answer for that? Is it because I am Congress MLA? నేను అడుగుతున్నాను, ఈరోజున మీరు తెచ్చిన అప్పులతోగాని లేదా ఈ రాష్ట్రంలో జనరేట్ అవుతున్న డబ్బుతోగాని మీరు నియోజకవర్గాలవారీగా, జిల్లాలవారీగా ఏమి పనులు చేసారో ఒక శ్వేత పత్రాన్ని తీసుకురాగలుగుతారా? ఒక శ్వేత పత్రాన్ని తీసుకురండి అని మేము డిమాండ్ చేస్తున్నాం . కెన్ యు డు ఇట్? ముఖ్యమంత్రిగారికి గుడ్‌సెన్స్ ప్రివేల్ కావాలని ఆ భగవంతుడిని నేను కోరుతున్నాను.

దయచేసి ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు మమ్ములను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. మీరు కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి అక్షరాస్యత విషయంగాని, ఎయిడ్స్ విషయంగాని ఎంఎల్ఏ లది బాధ్యత అంటారు.

సా.4.20

మీరు చెప్పినా, చెప్పకపోయినా, ఇది రెస్పాన్సిబులా? మీరు ఏమి ఇండికేషన్సు పంపిస్తున్నారు . దయచేసి, ఆలోచించాలి. ఈరోజు నుంచి జిల్లాలలో చేసున్నారో ఇప్పటికిప్పుడు చెప్పండి? ఓపెన్‌గా చెప్పండి? కాంగ్రెసు ఎంఎల్ఏలను కూడా రండి అని పిలువండి? వస్తాము . బిజెపి, ఎంఐఎం, సిపిఐఎం, అందరిని పిలువండి. డివలప్‌మెంటు గురించి మాతో కూడా మాట్లాడండి? మీ పార్టీ గురించి అయితే సెపరేట్‌గా మాట్లాడండి? మాకు ఇబ్బంధి లేదు . దయచేసి, మమ్మల్ని పిలువండి? అనేక రిప్రజెంటేషన్స్ ఇచ్చాము . ముఖ్యమంత్రికి, మంత్రులకు ఇచ్చాము. ఇంతవరకు ఏమీ పరిష్కారం కాలేదు . చాలా బాధగా వుంది . ఆర్‌వి నాట్ ఎంఎల్ఏస్. రాజ్యాంగంలో ఏమీ అవకాశాలు లేవా సార్ ....జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారిని అడ్డం పెట్టుకుని, కలక్టరుకు ఆదేశాలు ఇస్తున్నారు . కలక్టరు ద్వారా జరిగినా, అది జరుగకుండా మంత్రులు అడ్డం పడుతున్నారు . కొత్త కొత్త స్కీములు చేస్తున్నారు . ఇది న్యాయమా? ..... నేను విమర్శించడం లేదు .

(అంతరాయం )

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- విమర్శలు చేయవద్దు అనడం లేదు . వారు మాట్లాడిన దానికి క్లారిఫికేషన్ అడిగితే బాగుంటుంది .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి:- ఒకటి రెక్వెస్టు చేస్తున్నాను . బడ్జెట్‌ను గమనించాలి . ఆర్థిక మంత్రి గారు మా ముందు పెట్టారు . వారు గమనించాలి . మాకు ఏమి వుంది, మాకు మంద బలం వుంది, ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా పాసు చేసుకొంటామని అనుకుంటారు . ఆర్థిక మంత్రిగారు పదే పదే ఇన్‌సిస్టు చేశారు . దయచేసి, అందరు కూడా సహకరించాలని, బడ్జెట్‌ను పాసు చేయాలని అన్నారు . మేము సహకరించడానికి రెడిగా వున్నాము . మీరు మమ్మల్ని కాన్‌ఫిడెన్సులోకి తీసుకోండి . అందుకు అడుగుతున్నాను . ఏ పార్టీ వారు అయినా , రాజకీయాలతో నిమిత్తం లేకుండా అందరు ఎంఎల్ఏలను సమానంగా డెవలప్‌మెంటు విషయంలో ఇన్‌వాల్వు చేయాలి . ఆ విధంగా చేయనప్పుడు మీకు ఏ నైతిక హక్కు వుంది? ఈ బడ్జెటును ఆమోదించాలనే నైతిక హక్కు మీకు వుందాయని అడుగుతున్నాను . పార్టీకి లీడరు అంటె చెప్పగలిగేది ఏమి లేదు . మనం పవిత్రమైన శాసనసభలో వున్నాము . ఈ శాసనసభ మొత్తానికి వున్నారని అనిపించుకొని, మమ్మల్ని కాన్‌ఫిడెన్సులోకి తీసుకోవాలని రెండు చేతులు జోడించి అడుగుతున్నాను . ఇప్పటికైనా మార్పు రావాలి . ఫైనాన్సు మినిష్టరుగారిని అడుగుతున్నాను . కరప్షన్ గురించి చెప్పారు . ముఖ్యమంత్రిగారు చాలా చర్య తీసుకుంటామన్నారు . సహకరించండి సమస్య లేదు అంటున్నారు తప్ప, ఈరోజు ముఖ్యమంత్రిగారు ఎక్కడ అయినా పోతే, ఎ.ఇ . ని సెస్పండు చేసారు . విలేజి ఎసిస్టెంటును సస్పెండు చేసారు . మళ్లీ కారణాలు కూడా అడుగరు . నిన్నటి రోజు కూడా ఒక ఊరిలో ఎ.ఇ.ని సస్పెండు చేశారు . అతను చేసిన తప్పు ఏమి లేదు . ఈ విధంగా వుంటె..... కరప్షన్‌కు సంబంధించి, 53 కోట్లు ముఖ్యమంత్రిగారి ఆఫీసులో వున్నవారు దొంగతనం చేశారు . అది ఎవరి డబ్బు? బీదవారికి సంబంధించిన డిఆర్‌ఎఫ్ . రు . 53 కోట్లు దొంగతనం జరిగితే ......

(అంతరాయం )

ముఖ్యమంత్రిగారికి అందరు ఎంఎల్ఏలు రావాలనే స్పిరిట్ వుండాలి . ఈరోజు కరప్షన్ గురించి ఏమి చేస్తున్నారు .

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- శ్రీ రఘువీరారెడ్డిగారు ఏమీ తెలియకుండా చాలా విషయాలు అనవసరంగా చెప్పి, చాలా అవేధన పడున్నారు . ముఖ్యమంత్రిగారితోపాటు మా పార్టీ అధ్యక్షులుగా వున్నారు . మా పార్టీ లీడరు ఆయన . మా పార్టీ అధ్యక్షులుగా వుండి, అందుబాటులో వున్న మా యొక్క ఎంఎల్ఏలను పిలిచి మాట్లాడుతున్నారు . మొన్నటివరకు మెంబరుషిప్ చేసుకున్నాము . ఎలక్షన్స్ పెట్టుకున్నాము . రకరకాలుగా పార్టీ కార్యక్రమాలు చేసుకుంటున్నాము . మేము ఒకసారి కూర్చుని మాట్లాడితే మీకు ఇంత ఆవేధన ఎందుకండి? అర్థం కావడం లేదు . ఇది అఫిషియల్ మీటింగు కాదు . అఫిషియల్ మీటింగు జరిగితే , డిస్కషన్ జరిగితే అర్థం వుంది . పొలిటికల్ పార్టీ కింద ఇంటిదగ్గర మీటింగు పెట్టుకొనడం జరిగింది . కొత్తగా ఈరోజు కలిసినట్లు కాదు . మా నాయకుడు మా వారితో మాట్లాడితే ఎందుకు అంత ఆందోళన చెందుతున్నారో? మాకు అర్థం కావడం లేదు . పార్టీ అధ్యక్షులుగా పార్టీ మీటింగు పెడుతున్నారు . పార్టీ లోపల ఇది జరుగుతూ వుంది తప్ప ఇంకొకటి కాదు . డి .నాగేందర్‌గారు మాకు వరంగల్లులో జరిగిన సమావేశంలో పోలీసు శాఖ ఎందుకు యూజర్ ఛార్జెస్ వసూలు కాలేదని అడుగుతున్నారు . యాజ్ ఎ మినిష్టరు, చీఫ్ మినిష్టర్‌గారు పాలు పంచుకున్నారు . ఇన్ ఎ కెపాసిటి ఆఫ్ పార్టీ లీడరు- సెక్యూరిటి అనేది వుంటుంది . జడ్ క్యాటగిరిలో వున్న వ్యక్తులు అక్కడ అటెండు అయ్యాము . కనుక ఇట్ ఈజ్ ది ప్రైమరి డ్యూటి ఆఫ్‌ది పోలీసు . మీ మీటింగులలోగాని, రేపు సోనియాగాంధీగారి మీటింగు జరిగినప్పుడుగాని, వి ఆర్ నాట్ గోయింగు టు కలెక్టు యూజర్ ఛార్జెస్ . కనుక మీరు అంత ఆందోళన చెందవలసిన అవసరం లేదు . ఇంకా చాలా రోజులు వున్నాయి . అప్పుడే ఉలికి పడకూడదు .

మిస్టర్ డిప్యూటీ స్పీకరు (శ్రీ ఎన్. ఠఘువీరారెడ్డిని ఉద్దేశించి):- ఇప్పుడు కేవలం క్లారిఫకేషన్ అడగండి? .....

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :- తె లివి అంతా హోం మినిష్టరుగారికి వుండవచ్చు . పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగినట్లు, ....

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- బడ్జెట్‌లో మీ ఇష్టం వున్నట్లు చెప్పండి . ఇప్పుడు క్లారిఫికేషన్ అడగండి ...

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- ఒకటి అడుగుతున్నాను సార్ . దయచేసి చెప్పండి . నిన్నటిరోజు కరువు జన్మభూమి లాస్టు రోజు . అది వదిలి కలక్టర్లు ఇక్కడికి వచ్చారు . పత్రికల్లో ప్రముఖంగా వచ్చింది . మా ఎంఎల్ఏలు కూడా మాట్లాడారు . ఈ విధంగా మాట్లాడితే ఎట్లా? కలక్టర్లను పెట్టుకుని ......

మిస్టర్ డిప్యూటీ స్పీకరు(శ్రీ ఎన్. రఘువీరారెడ్డిని ఉద్దేశించి) :- కరువు చర్చ వుంది దాంట్లో మాట్లాడండి?......

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి:- ఈరోజు ఆఫీసర్లను ఇక్కడ పెట్టుకుని వున్నారని, చాలా మంది తెలుగుదేశం ఎంఎల్ఏలు మాతో చెప్పారు . 10 సమస్యలు అడగాలి . మమ్మల్ని కూడా అడగండి, మేము ఇస్తాము . మేము ఇదివరకు నోటు ఇచ్చాము . ఎందుకు చేయలేదని అడుగుతున్నాము . ప్రజాస్వామ్యంలో సరైంది కాదు . మీరు ఈ విధంగా చేస్తు పోతే, యు హావ్ టు పే ఇట్ ... సర్, ఈరోజు కరప్షన్ గురించి ఇంకొకటి అడుగుతున్నాను . ఏసిబి వారు మిమ్మల్ని వారి మీద చర్య తసుకోవాలని అడుగుతున్నారు .

సా. 4.30

40 మంది ఆల్ ఇండియా సర్వీసెస్‌లో గల అధికారుల మీద ఎందుకు చర్య తీసుకోలేక పోతున్నారు? రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. వారి వివరాలు చెబుతామని పోయిన అసెంబ్లీలో హామీ ఇచ్చారు. ఎందుకు ఆ విధంగా చేస్తున్నారు? ఎప్పుడు, ఎవరి మీద చర్య తీసుకుంటారో చెప్పండి.

(ఇంటరప్షన్స్)

ఎందుకు అంత ఉలిక్కిపడుతున్నారు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు: హౌస్‌కి ఇచ్చిన హామీ నెరవేర్చాను. అబ్‌స్ట్రాక్ట్ పెట్టాము. క్లారిఫికేషన్ అంటే ఏమిటి? గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు దయగల వారు. సబ్‌స్టాన్షియల్‌గా రెయిజ్ చేసిన పాయింట్స్‌కు సమాధానాలు ఇస్తారు. తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి. క్లారిఫికేషన్స్‌లో రెండు, మూడు పాయింట్స్ ఉంటాయి. నాలుగు గంటలు ఆయన చేత సమాధానం ఇప్పించి, బి.ఎ.సిలో ఫిక్స్ చేసిన ప్రకారం డ్రౌట్ మీద డిస్కషన్ రానివ్వకుండా చేసేందుకు కుట్ర.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మంత్రిగారు బాధ్యతారహితంగా ఉన్నారు. అబ్‌స్ట్రాక్ట్ పెట్టామంటున్నారు. ఎవరి చెవిలో పూలు పెడతారండీ? డీటెయిల్స్, పేర్లు, వారి మీద తీసుకున్న యాక్షన్ గురించి అడిగాము. ఎంత కాలం నుంచీ పెండింగ్ ఉంది? చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? అబ్‌స్ట్రాక్ట్ అంటూ చేతులు దులుపుకుంటూ ఎందుకు కొమ్ము కాస్తారు? చిన్న అధికారులను బలి వేసినట్లు చేస్తారు. వీరి మీద ఇంత అనూహ్యమైన ప్రేమ ఎందుకు? ఇది మంచి సిగ్నల్ కాదు. మార్చుకోండి. గౌరవ రెవెన్యూ మంత్రిగారు అన్నారు. కరవు మీద ఈ రోజు చర్చ జరగాలని మేము ఎంతో ప్రయత్నం చేశాము. ఫైనాన్స్ మినిస్టర్ గారు కాదు అన్నారు. అసలు కాదు అన్నారు.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఫైనాన్స్‌కు సంబంధించి మాట్లాడండి. సబ్జెక్ట్ లేకుండా ఏదో మాట్లాడితే ఎట్లా? ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పిన దానిపై అడగాలి. అరగంట తీసుకున్నారు. కోఆపరేట్ చెయ్యకపోతే ఎట్లా? స్పెసిఫిక్‌గా వారు చెప్పిన దాని మీద అడగండి.

శ్రీ రఘువీరారెడ్డి: నేను ఒకటే అడుగుతున్నాను. కరవు గురించి రెవెన్యూ మంత్రిగారు మాట్లాడుతున్నారే. రెవెన్యూ మంత్రిగారు కరవు గురించి సమీక్ష చెయ్యాలి. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క చోటికయినా వారు కరవు సమీక్షకు ఏదయినా ఒక జిల్లాకు వెళ్లారా? చెప్పమనండి. 25 సంవత్సరాలుగ ఉన్నారు. సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ అంటారు. ఎక్కడకు వెళ్లారు? రైతుల కంట్లో నీరు వస్తోంది. కరవు ప్రాంతాలలో రైతులు కన్నీరు కారుస్తున్నారు. రక్తం వస్తోంది. ఈ రోజు కరవు గురించి మాట్లాడుతున్నారు. ఏం మాట్లాడుతున్నారు? రెవెన్యూ మినిస్టర్‌గా మా ప్రభుత్వంలో కూడా చేశాము. కరవు వస్తే ఆ జిల్లాలకు పోయాము. సమీక్షలు చేశాము. కానీ వారు ఇంత వరకూ సమీక్షలు చెయ్యలేదు. ఏం మాట్లాడుతున్నారు?

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

కరవును డైల్యూట్ చెయ్యడానికి కుట్ర పన్నుతున్నారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః నా పైన వ్యక్తిగత ఆరోపణ చేశారు. కరవు గురించి ఏం చేస్తున్నామో ఇక్కడ నోట్ పెట్టాము. డిస్కషన్ వస్తుంది. అది అట్లా ఉంచితే, వ్యక్తిగత ఆరోపణలు ఏమిటి? వ్యంగంగా 25 సంవత్సరాలు మా నియోజక వర్గంలో ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారని అన్నారు. రఘువీరా రెడ్డిగారితో చెప్పాలి. నేను ఖచ్చితంగా ఎం.ఎల్.ఏగా చాలా సంవత్సరాలుగా ఉన్నాను. ప్రతిపక్షంలో ఉన్నాను. డెప్యూటీ లీడర్‌గా ప్రతపక్షంలో 5 సంవత్సరాలు చేశాను. కాంగ్రెస్ వారు మాట్లాడిన దానికీ, నేను మాట్లాడిన దానికీ ఎనలైజ్ చెయ్యండి. రిలవెంట్ తీసుకోండి. రిపిటిషన్స్ ఎట్లా ఉన్నాయి, అప్రస్తుత ప్రసంగాలకు ఎట్లా చేస్తారు అనేది వారికే అర్థం అవుతుంది. ఒక విషయం మాత్రం గర్వంగా చెప్పగలను. మా ప్రాంతంలో కరవు ఉండవచ్చును. కానీ ఫ్యాక్షన్ ప్రాంతం మాత్రం మాది కాదు. మా ప్రాంతంలోని ప్రజలకు బాధలు ఉండవచ్చును కానీ ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యం ఉన్న వారు. ఫ్రీ వోటింగ్ అంటూ అక్కడ జరుగుతుంది. I am proud to be a representative from Vizianagaram. I can assure you one thing that the day I do not work for my people, they will throw me out. వారి ప్రాంతలలో మాదిరిగా మొహమాటాలు ఉండవు. కర్ర పెత్తనం ఉండదు. ఫ్రీ ఏరియా అని మనవి చేస్తున్నాను. ఆరు సార్లు ఫ్రీ ఎలక్షన్స్‌లో గెలవడం అనేది, నేను అనుకుంటాను బహుశా ఇదొక స్మాల్ రికార్డ్. దానిని వ్యంగంగా మాట్లాడడం ప్రజాస్వామ్యం మీద ఆయనకు గల అవగాహనను బయట పెడుతుంది. I request the Hon'ble Members that please do not insult my constituency. You can pull me over polls for whatever you like but don't insult my constituency.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

Don't insult the people of my constituency. If you have any thing against me then it is o.k. and you can call me corrupt or useless but don't insult the judgement of my constituency people.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఫైనాన్స్ మినిస్టర్ గారుచెప్పిన దానికే కన్‌ఫైన్ అయి మాట్లాడండి రఘువీరా రెడ్డిగారూ. కోపరేట్ చెయ్యకపోతే ఎట్లా? తరువాత డిమాండ్స్ వస్తాయి. కరవు మీద మాట్లాడవచ్చు .

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మీకు వినడానికి ఓపిక ఉండాలి. రెవెన్యూ మంత్రిగారి మీద మాకు చాలా గౌరవం ఉంది. 25 సంవత్సరాలుగా అతను ఒక పదవిలో నిరంతరం, నిరాఘాటంగా ఎన్నిక అవుతున్నందుకు హృదయపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ వారిని అభినందిస్తున్నది. అదే విధంగా వారి నియోజక వర్గ ప్రజలు ఎవరున్నారో , వారు అతనిని అభినందించడం చాలా మంచిది. దానిని తప్పు పట్టడం లేదు ఎందుకు అతని మీద తీసుకుంటున్నారు? మీరు వెళ్లారు. తప్పు లేదు. వారి అభిమానం చూపారు. మంత్రిగారి కంట్లో నీరు వచ్చింది. రెవెన్యూ మంత్రిగా సమీక్ష చెయ్యడం వారి బాధ్యత. రాష్ట్ర మొత్తం మీద కరవుగా ప్రకటించారు. అన్ని జిల్లాలుకు వెళ్లి సమీక్ష చేశారా అని అడుగుతున్నాను. తప్పా? చెప్పండి. తప్పయితే నేను విత్‌డ్రా చేసుకుంటాను. వారు జిల్లాలకు వెళ్లాలి. సమీక్షలు చెయ్యాలి. కానీ జరుగుతున్నదేమిటి?
సా.4.40

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, చాలా ఎక్కువ సేపు అన్ని డిటెయిల్స్, గవర్నమెంట్ యాక్టివిటీస్, గవర్నమెంట్ పెర్‌ఫార్మెన్స్ అన్నీ చెప్పడం జరిగింది. ఇంచుమించు గౌరవసభ్యులు అడిగిన మేజర్ పాలసీస్‌కు సంబంధించిన, మేజర్ యిస్యూస్‌కు సంబంధించిన యిస్యూస్ అన్నిటికి సమాధానం చెప్పాను. రేపటి నుండి డిమాండ్స్ మీద డిస్కషన్స్ మొదలు కాబోతున్నాయి. వ్యవసాయం, వైద్యం మొదలైన అన్ని డిమాండ్స్ డిస్కషన్‌కు వస్తున్నాయి. 8 గ్రూప్స్ పెట్టాము. సంబంధిత మంత్రులు యింకా డిటెయిల్డ్‌గా జవాబులు చెబుతారు. కాగ్ రిపోర్ట్‌ను గురించి డిస్కస్ చేయడానికి సపరేట్ ఫోరం వుంది. పియుసి, పిఎసి వున్నాయి. మీరు డిస్కస్ చేయండి. డిస్కస్ చేసి రిపోర్ట్ యివ్వండి, చూస్తాము. వారు రెయిజ్ చేసిన ఆబ్జెక్షన్స్‌ను మా పరిధిలోకి తీసుకుంటున్నాము. రెక్టిఫై చేసుకుంటూ, యింప్రూవ్ చేసుకుంటూ ముందుకు పోతున్నాము. అపోజిషన్ సభ్యుడే పిఎసి చైర్మన్‌గా వుంటాడు. మీరు క్షుణంగా పరిశీలించండి. మినీ అసెంబ్లీకి పరిశీలించే అవకాశం వుంది. డెట్ శ్వాప్ గురించి చెప్పారు.

సేవింగ్స్ గురించి చెబుతూ, రైతులకు , వీవర్స్‌కు ఖర్చు చేస్తే బాగుంటుందని అన్నారు. We are assuring that if there is any saving out of this scheme, definitely we will take care of other affected parties. వీవర్స్, రైతుల విషయంలో ఇప్పటికే చర్యలు తీసుకున్నాము. సపరేట్‌గా బడ్జెట్‌లో వారికి కావలసిన విధంగా ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఇంకా ఫర్‌దర్‌గా తీసుకుంటాము. అంతే కాకుండా రీజినల్ పార్టీస్ గురించి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో రీజినల్ పార్టీ పెట్టిన తరువాతే కాంగ్రెస్‌కు అధికారం లేకుండా పోయింది. కేంద్రంలో కాని వివిధ రాష్ట్రాలలో కానీ వారికి అధికారం లేకుండా పోయింది. ఏ రీజినల్ పార్టీని దగ్గరకు తీసుకోవాలా, వారిని పిల్లర్స్‌గా వాడుకొని ఎలా పైకి రావాలా అని వారు ఆలోచిస్తున్నారు. తమిళనాడులో ఒక రీజినల్ పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. రీజినల్ పార్టీలు అధికారంలో వుంటేనే రాష్ట్రాలు డెవలప్ అవుతాయనే ఆలోచన రాష్ట్ర ప్రజలలో వుంది. బీహార్, యుపి, కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ చూడండి. తమిళనాడు చూడండి. ఈరకంగా చెప్పుకుంటూ పోతే చాలా స్టేట్స్‌లో రీజినల్ పార్టీస్ వచ్చాయి. రాబోయే రోజుల్లో కూడా యింకా చాలా రాష్ట్రాల్లో రీజినల్ పార్టీస్ వస్తాయి. స్థానిక పరిస్థితులు, సమస్యలు, స్థానిక అభివృద్ధి రీజినల్ పార్టీలు మాత్రమే చేయగలవనే దానికి మన రాష్ట్రం బెస్ట్ ఎగ్జాంపుల్ అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఇంద్రసేనారెడ్డిగారు కొన్ని విషయాలు మాట్లాడారు. డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి, యిండివిడ్యువల్ విషయాలు మాట్లాడారు. నేను నోట్ చేసుకున్నాను. చర్య తీసుకోవడం కోసం సంబంధిత మంత్రులకు పంపుతాను. సీనియర్ సిటిజెన్స్ గురించి చెప్పారు. డిఎ టు పెన్షనర్స్ యిస్యూ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో వుందని సమాధానం చెప్పాను. అది తేలిన తరువాత we will take a decision. నోముల నర్సింహయ్యగారు కూడా డిపార్ట్‌మెంట్స్ గురించి మాట్లాడారు. వారు యిప్పుడు సభలో లేరు. డిమాండ్స్ సందర్భంగా సంబంధిత మంత్రులు జవాబు చెబుతారు. ముఖ్యంగా వారు కొన్ని సూచనలు చేశారు. నోట్ చేసుకున్నాము. మంచి సూచనలను తీసుకోవడం జరిగింది. ప్రతిపక్షాల సూచనలను తీసుకున్నాము. మిత్రపక్షాల సూచనలు తీసుకున్నాము. అవి మన రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడేట్లయితే ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఎకనమిక్ సర్వే రిపోర్ట్ ముందుగా యివ్వలేదనేది నర్సింహయ్య గారి పాయింట్. ఒక రోజు ముందుగానే పెట్టాలని అనుకున్నాము. ప్రిపరేషన్‌లో లేట్ అయింది. అసెంబ్లీ నడుస్తుండగా , హౌస్‌లో కాకుండా బయట పెట్టడం సాంప్రదాయం కాదని, కొంత ప్రొసీజర్ మార్చాము. బడ్జెట్ స్పీచ్‌తోబాటు ఎకనమిక్ సర్వే రిపోర్ట్ కూడా గౌరవసభ్యులకు హుందాగా సప్లయ్ చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం నుండి వారం, పది రోజులముందే రిలీజ్ చేయడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా వ్యవసాయ కార్మికులను గురించి చెప్పారు. డ్రౌట్ గురించి డిస్కషన్ జరుగుతుంది. వ్యవసాయ కార్మికులకు ఏమి చేసిందీ, డ్రౌట్ రిలీఫ్ యాక్టివిటీస్ ఏమి చేసిందీ ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు జవాబులో చెబుతారు. అదే విధంగా ఎపి గురించి మాత్రమే చర్చించండి, ఇతర రాష్ట్రాలను గురించి చర్చించరాదు అని నర్సింహయ్యగారు అన్నారు. ఆయన అవసరం అనుకుంటే చైనా వెడతారు, కేరళ వెడతారు. ప్రపంచ కమ్యూనిజం గురించి మాట్లాడతారు. మేము మాత్రం కంపేర్ చేయకూడదట. వెస్ట్ బెంగాల్‌తో కంపేర్ చేస్తే వారికి ప్రాబ్లం వస్తుంది. మీరు ఎక్కడ ఏవిధంగా చేశారనేది రికార్డు వుంటుంది. గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. నాగేంద్రగారు అడిగిన దానికి నేను ఎగ్జాంపుల్ చెప్పాను. హాస్పిటల్స్‌లో ఔట్ పేషెంట్స్‌కు యింత అని డబ్బు వసూలు చేస్తారు. కొన్ని యాక్టివిటీస్ కోసం డబ్బు కలెక్ట్ చేస్తారు. అది ఎగ్జాంపుల్‌గా చెప్పాను. ఇంప్లిమెంటేషన్‌లో ఎక్కడైనా యిన్‌కన్వీనియెన్స్ ఎవరికైనా వుంటే we will once again review the whole concept. యూజర్ ఛార్జెస్ కాన్సెప్ట్ రాబోయే సంవత్సరాల్లో కూడా వుంటుంది. ఇబ్బందికరంగా వుంటే రివ్యూ చేస్తాము. పర్ క్యాపిటా డెట్ గురించి అడిగిన దానికి ఆల్‌రెడీ సమాధానం చెప్పాను. అదేవిధంగా నాగేందర్ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అపోజిషన్‌లో వున్నప్పుడు చాలా చేసినట్లుగా చెప్పారు. యస్, చేయడం జరిగింది. ఎందుకు జరిగింది అధ్యక్షా? ఆనాడు సంవత్సరానికి యిద్దరు ముఖ్యమంత్రులను మార్చారు.

(ఇంటరప్షన్స్)

మీరు నిత్యం చేస్తున్న తప్పులను బయటపెట్టడానికి చేశాము. మమ్మల్ని బుల్‌డోజ్ చేయడానికి ప్రయిత్నిస్తే ఉపయోగం లేదు. ఇంజనీరింగ్ కాలేజెస్ గురించి చెప్పారు. జనార్దనరెడ్డి గారిని, చెన్నారెడ్డిగారిని ముఖ్యమంత్రులుగా ఎందుకు దించారు? అది డెమాక్రసీ కాదు. ఇంకా చెప్పాలంటే చాలా వున్నాయి. అవన్నీ నేను చెప్పదలచుకోలేదు. వారికి పరిపాలించుకోమని 5 సంవత్సరాల టైమ్ యిచ్చారు ప్రజలు. నేను డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. అప్పుడున్న పరిస్థితులు, ఆనాడు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఎండగట్టడానికి అది మేము చేసిన ప్రయత్నం . కరప్షన్ గురించి చెప్పారు. కరప్షన్‌కు సంబంధించి హోప్ అనే సంస్థను క్రియేట్ చేశాము. కరప్షన్ తగ్గించి కరప్షన్ ఫ్రీ సొసైటీ ఏర్పాటు చేయడం కోసం ఈ ఆర్గనైజేషన్ క్రియేట్ అయింది. కరప్షన్ యాక్టివిటీస్‌లో యిన్‌వాల్వ్ అయిన వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతోంది. హౌస్‌లో పరిస్థితులు మనం చూస్తున్నాము. ఎవరినైనా సస్పెండ్ చేస్తే ఎందుకు చేశారంటారు. చేయకపోతే ఎందుకు చేయలేదంటారు. ఎసిబి ఎందుకు పర్మిషన్ యివ్వలేదంటారు. డ్యూయల్ రోల్ పే చేస్తే ఎట్లా? సస్పెండ్ అయిన వారిని సపోర్ట్ చేసే విధంగా మాట్లాడితే వారిని ఎలా అర్థం చేసుకోవాలో నాకు అర్థం కావడంలేదు.

డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి రు. 100 కోట్లు యిచ్చి మార్చ్ 2004 నాటికి హైదరాబాదు, సికిందరాబాదు ట్విన్ సిటీస్‌కు నీరు యివ్వడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఆ ప్రాజెక్ట్ కంప్లీట్ చేస్తామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా రెడ్యానాయక్ గారు మాట్లాడుతూ పవర్ సప్లయ్ గురించి, బ్యాక్‌లాగ్ పోస్టులను గురించి అడిగారు. బ్యాక్‌లాగ్ పోస్ట్‌లను స్లోగా ఫిలప్ చేస్తున్నారు. మిగతావి త్వరగా కంప్లీట్ చేస్తాము. ప్రమోషన్స్‌కు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వం డెసిషన్ తీసుకుంది. జీవో కూడా యిస్యూ చేశాము. ఇంప్లిమెంట్ చేస్తున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదేరకంగా యిండివిడ్యువల్ యిస్యూస్ చాలా చెప్పారు. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ గురించి , వైద్యం గురించి యితర విషయాలను గురించి అడిగారు. అవన్నీ సంబంధిత మంత్రులు డిమాండ్స్ సందర్భంగా చెబుతారు. ముఖ్యంగా రఘువీరారెడ్డి గారు ముఖ్యమంత్రితో ముఖా ముఖి విషయంలో అభ్యంతరం తెలిపారు. ఈయనకు ఏమిటి అభ్యంతరం ? మాకు అంత స్వాతంత్ర్యం వుంది. వారు మా ముఖ్యమంత్రి, మా పార్టీ అధ్యక్షు లు .

శ్రీ యన్. రఘువీరారెడ్డి: వారు '' మా ముఖ్యమంత్రి '' అంటారు. వాట్ ఈజ్ దిస్? మీకేనా ముఖ్యమంత్రి? మాకు కాదా?

సా.4.50

శ్రీ వై. రామకృష్ణుడు: కంగారు పడితే ఎలా? నేను అభ్యంతరకరంగా మాట్లాడితే చెప్పండి.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, నేను వాదోపవాదాలకు పోదలచుకోలేదు. నాకు ఫైనాన్స్ మినిస్టర్ గారంటే రెస్పెక్ట్ వుంది. నేను పొద్దున మాట్లాడాను. నేను పొరబాటుగా ముఖ్యమంత్రిగారు నాతో వచ్చారని చెబితే, వారికి బాధ కలిగింది. నేను చిన్న వాడిని, నాతో వస్తే వారికి నామోషీ. నేను ప్రజాప్రతినిధిని. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను కోరేది ఒకటే. నిన్న ముఖ్యమంత్రిగారి ఛాంబర్‌లో జరిగిన టిడియల్పి సమావేశంలో తెలుగుదేశం శాసనసభ్యులు పది సెలెక్టెడ్ వర్క్స్ తమకు ఐడెంటిఫై చేసి యివ్వమని అడిగారు. ఇది అన్‌ఫెయిర్ అవునా, కాదా? మేము కూడా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడిన వారమే. నేను కాంట్రవర్సీగా మాట్లాడడం లేదు. మీరు ముఖ్యమంత్రి పైన మీరు మాట్లాడేది మీరు మాట్లాడుతున్నారు. వారు బయట ఒకటి, లోపల ఒకటి మాట్లాడతారు. ముఖ్యమంత్రిగారు వినాలని రన్నింగ్ కామెంటరీలు

చేస్తారు.  బయటకుపోయిన తరువాత మర్చిపోతాము.  కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడిన పార్టీ.  రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు  పాల్పడితే వాటిని ఎండగట్టడం మా కర్తవ్యం .  అందుకే యిక్కడ ఎలాబరేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నాము. మీరు రాంగ్‌గా లీడ్ చేస్తున్నారు కాబట్టి విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు:  అధ్యక్షా ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మాత్రమే కాదు, మా పార్టీ అధ్యక్షులు కూడా .  మా పార్టీ అధ్యక్షునిగా మేము వారిని కలుసుకుంటాము.  వారు మమ్మల్ని పిలుస్తారు.  మాకు ఆ స్వేచ్ఛ వుంది.  ఏ రోజు కలవాలంటే ఆరోజు, ఏ గంట కలవాలంటే ఆ గంట మా పార్టీ లీడర్‌ను కలిసే స్వేచ్ఛ మాకు వుంది. మీకు మీ పార్టీ లీడర్‌ను కలవడానికి యింటర్‌వ్యూ దొరుకుతుందా?  ఎందుకండీ ఈ డిస్కషన్?  ఎన్ని రోజులు వెయిట్ చేస్తే యింటర్‌వ్యూ దొరుకుతుంది?  మాకు నేరుగా మాట్లాడే స్వేచ్ఛ వుంది.  అది మా  సంస్కృతి.  దాన్ని గురించి మీరు మాట్లాడవలసిన అవసరం లేదు.  మా మీటింగ్స్ గురించి మాట్లాడుతున్నారు.  మేము పార్టీ అధ్యక్షుడిని, ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు మా సమస్యలను గురించి ఆయన అడగడం సహజం .  మేము సమస్యలను గురించి రిప్రజెంటేషన్స్ యిస్తే తప్పుపట్టవలసిన  అవసరం లేదు.  రఘువీరారెడ్డి, మమ్మల్నెందుకు పిలవలేదని అడుగుతారు.  ''పానకంలో పుడకలాగా'' వాళ్లెందుకు?  మేము మంచిగా బ్రతుకుతున్నాము.  అదంతా పాడుచేయడానికా, ఎందుకు?

(ఇంటరప్షన్స్)

మిష్టర్ డెప్యూటీస్పీకర్(కాంగ్రెసు పక్ష సభ్యులను ఉద్దేశించి): మంత్రిగారిని చెప్పనీయండి.

శ్రీ వై. రామకృష్ణుడు:   ఏ వైట్ పేపర్ అక్కరలేదు.  ప్రతి సంవత్సరం పేపర్స్ పెడుతున్నాము. 1998లో పెట్టాను. కావలసిన పేపర్స్ అన్నీ ముందు పెట్టడం జరిగింది.  ఆర్ఐడియఫ్ గురించి చెప్పారు.  ఆర్ఐడియఫ్ అనేది బడ్జెట్‌లో పోర్షన్ మాత్రమే.  ఆర్ఐడియఫ్ క్రింద కాకుండా బడ్జెట్‌లో కూడా చాలా ఖర్చు పెడుతున్నాము.  దాని గురించి వేరే ఆలోచించవలసిన పనిలేదు.  అంతే కాకుండా మా లీడర్‌ను కలుసుకోవడం మా ధర్మం .  ఆవిధంగా చేస్తూ వుంటే, మమ్మల్ని కూడా పిలవండి అనడం ఏమీ బాగా లేదు.  ఇది మంచి పద్ధతి కాదు.  గవర్నమెంట్ ఫంక్షన్స్ జరిగినప్పుడు , గవర్నమెంట్ యాక్టివిటీస్ జరిగినప్పుడు , ప్రొటోకాల్ ప్రకారం మిమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( ఇంటరప్షన్స్)

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, నాపేరు తెచ్చారు, నాకు అవకాశం యివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:  ప్లీజ్, మీరు కూర్చోండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: వారు యిష్టం వచ్చినట్లు మాట్లాడారు.  వారికి అవకాశం యిచ్చి మాకు ఎందుకు యివ్వరు? ఏమనుకుంటున్నారు మమ్ములను?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, విత్ డ్యూ రస్పెక్ట్ టు ఫైనాన్స్ మినిష్టర్, ఏమిటి సర్ అతను మాట్లాడే మాటలు? మేము పానకంలో పుడకలమా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఒక్క విషయం చెప్పడం మరచాను. డ్రౌట్ గురించి ఒక విషయం చెప్పడం మరచాను. డ్రౌట్ సివియర్‌గా వుందనే వుద్దేశంతో ముఖ్యమంత్రిగారు టీమ్స్ ఏర్పాటు చేశారు. రెవిన్యూ మంత్రిగారు కూడా కొన్ని జిల్లాలు తిరిగారు. అదర్ మినిష్టర్స్ కూడా తిరుగుతున్నారు. మనకు ఈనాడున్న పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవాలని, ఈ రాష్ట్రాన్ని రక్షించాలని, పరిస్థితులను మెరుగుపరచాలని, డ్రౌట్ ప్రాంతాల్లోని ప్రజలను ఆదుకోవాలనే వుద్దేశంతో గ్రౌండ్ లెవెల్ నుండి , అంటే విలేజ్ లెవెల్ నుండి, మండల్ లెవెల్ నుండి, జిల్లా లెవెల్ నుండి టీమ్స్ ఏర్పాటు చేస్తున్నాము. మంత్రులను కూడా టీమ్స్‌గా ఏర్పాటు చేశాము. ప్రతి జిల్లాకు మంత్రిని పెట్టడం జరిగింది. ప్రతి జిల్లాలో మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఆఫీసర్స్ పర్యటించడం జరుగుతోంది. సియం కూడా ప్రతి ఆల్టర్‌నేటివ్ డే జిల్లాలలో పర్యటిస్తున్నారు. ఈవిధంగా ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకొని మంత్రులు పూర్తిగా కాన్‌సెన్‌ట్రేట్ చేసి , దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొని కరువుపీడిత ప్రాంతాలలోని ప్రజలను ఆదుకోవాలనే వుద్దేశంతో డ్రౌట్ రిలీఫ్ కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని విమర్శించడం సరి కాదు. రెవిన్యూ మంత్రిగారు యిప్పటికే రెండు, మూడు జిల్లాలు తిరిగారు. ఎప్పటికప్పుడు అందరూ రెవ్యూ చేస్తున్నారు. ఈ యాక్టివిటీ ముందుకు పోతోంది. మీరు సజషన్స్ యివ్వండి. మంచివి అవుతే యింప్లిమెంట్ చేస్తాము.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మంత్రిగారు నా పేరు తీసుకున్నారు. నాకు అవకాశం యివ్వండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ఇప్పటికే రెండుసార్లు అవకాశం యిచ్చాను, కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: బిఏసి మీటింగ్‌లో 4వ తేదీ డ్రౌట్ పై డిస్కషన్ అన్నారు. మనం మాట్లాడే విధానం చూస్తే డిస్కషన్ చేయలేదనే అభిప్రాయం వస్తుంది.

సా.5.00

## 2003-04వ సం.పు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక(బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XI (11) – రోడ్లు, భవనాలు, ఓడరేవులు
అభ్యర్థన నెం. XXXIV (34) – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. XXXIII (33) – పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం. XXXV(35) – ఇంధనము

(ప్రతిపాదించబడినవి)

SRI TUMMALA NAGESWARA RAO : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 2014,86,03,000/- under Demand No.XI (11) - Roads, Buildings and Ports."

SRI K.E. PRABHAKAR : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.302,98,43,000/- under Demand No. XXXIV (34) - Minor Irrigation."

SRI KADIAM SRIHARI : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3722,71,78,000/- under Demand No. XXXIII (33) - Major and Medium Irrigation."

SRI K. SUBBARAYUDU : Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2100,75,67,000/- under Demand No. XXXV(35) - Energy."

( సభ్యులు శ్రీ జక్కంపూడి రామమోహనరావు, శ్రీ వై.జి. శివరామిరెడ్డి, డా.ఎం. తిప్పేస్వామి స్పీకరు పోడియం వద్దకు వెళ్లి తమకు అవకాశం ఇవ్వాలని గట్టిగా కోరారు. )

( అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరిక్కడకు రాకూడదండి.

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, మీ ద్వారా ఒక క్లారిఫికేషను. తెలుగు వెర్షన్‌లో 2-3 కొన్ని పొరబాట్లు దొర్లాయి. 3వ పేజీలో 2000 వ సంవత్సరానికి బదులు 2001 అని పడింది. 7వ పేజీలో 2003 కి 2042 అని, 28వ పేజీలో 31-1-2003కి బదులు 31-1-2002 అని పడింది. ఈ క్లారిఫికేషను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Demands moved. Cut motions are deemed to have been moved.

The House is adjourned to meet again at 08-30 AM tomorrow.I

(The House then adjourned at 05.02 PM to meet again at 08.30 AM on Wednesday, the 05th March, 2003.)